ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


సోమవారము, ఏప్రిల్ 9, 2007

12 వ శా. స. X స. వాల్యూం -- VI నంబరు --2

శక సంవత్సరము - 1929, చైత్రం - 19

**MONDAY, THE 9th APRIL, 2007**

**12 L.A. X S. VOL-- VI No. - 2**

**19 - Chaitra, 1929 - S.E.**


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదవ సమావేశము ః రెండవ రోజు )
సోమవారము, ఏప్రిల్ **9, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. ప్రకటన (గౌరవ శాసన సభ్యుల అరెస్టు మరియు విడుదల గురించి)
2. సభా కార్యక్రమము(వాయిదా తీర్మానముల గురించి)
3. ప్రభుత్వ తీర్మానము (టి.ఆర్.ఎస్. శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి)
4. సభా కార్యక్రమము
5. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై చర్చ
6. ప్రకటన (గౌరవ సభ్యులు **XI** టీం మరియు సినీ ఆర్టిస్ట్స్ **XI** టీం ల మధ్య క్రికెట్ మ్యాచ్ గురించి)
7. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)
8. కమిటీ రిపోర్టు సమర్పణ

   ప్రభుత్వ హామీల సమితి యొక్క **4**వ రిపోర్టు సమర్పణ
9. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)
10. ప్రభుత్వ బిల్లు

    **2007,** ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు

    (2007/ఎల్.ఎ.బిల్లు నెం.7)(సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేయబడింది)
11. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరం
12. ప్రకటన
13. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరం(కొనసాగింపు)
14. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై అనధికార సవరణలు
15. పన్నెండవ శాసన సభ పదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక


----------------

## ప్రకటన

## గౌరవ శాసన సభ్యుల అరెస్టు మరియు విడుదల గురించి

MR. SPEAKER : Let me first read out an Announcement.

I am to announce to the House that Sri E. Rajender, Sri Nayani Narsimha Reddy, Sri E. Ravinder Reddy, Dr. G. Vijaya Rama Rao, Sri K. Nagesh, Sri Nomula Narsimhaiah, Sri Julakanti Ranga Reddy, Sri Sunnam Rajaiah, Sri Chada Venkat Reddy, Sri Palla Venkata Reddy, Sri R. Ravindra Kumar, Sri Payam Venkateshwarlu and Shaimk Nasar Vali, MLAs were arrested at about 10-50 Hrs. on 4-4-2007 under Section 151 Cr.P.C. by Railways PS, Hyderaqbad and released on personal bond on the same day. "

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

Now, let me read out the notices given for various Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy Garu and others regarding the " Injustice to the poor and weaker section students due to alleged large scale irregularities in the utilization of DPEP Funds."

2) An Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the " Need to allocate 200 TMC of Krishna Waters additionally to Nalgonda District to meet the irrigation requirements and the Fluorocis Problem."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the " Need to solve the pending problems of Grama Sevakas."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the " Large scale irregularities in the implementation of DPEP and Sarva Siksha Abhiyan Programme."

5) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding the " Problems of Below Poverty Line Families due to shortage of cooking gas and Kerosene."

6) An Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu and others regarding the " SSC Spot Valuation."

All the Adjournment Motions have been disallowed.

( At this juncture, Members from the various Opposition Parties stood up from their seats and started pleading with the Chair to allow the notices given by them for various Adjournment Motions.)

గౌరవ సభ్యులందరికీ నేను తెలిపేది, ఈ రోజు లాస్ట్ డే. ఏదైతే మీరు ఎడ్జోర్న్‌మెంట్ మోషన్సు ఇచ్చారో.... మీరు చర్చించే స్కోప్ ఈ రోజు ఉంది. ఎందుకంటే ఈ రోజు లాస్ట్ డే . గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతున్నారు. Reply to the Motion of Thanks will be given by the Hon'ble Chief Minister. తీర్మానంపై మాట్లాడటంలో చాలా వైడ్ స్కోప్ ఉంటుంది. Kindly avail the opportunity to make best use of it. వైడ్ అంటే దానిలో అనేక అంశాలు చర్చించుకోవడానికి అవకాశం ఉంది. ఆ అవకాశాలను మీరు ఉపయోగించు కోవచ్చు. ఇప్పుడు మీకు చర్చ కావాలి, దానిపైన మాట్లాడండి. మీరు వెళ్లి కూర్చోండి.

( గౌ. ప్రతిపక్ష సభ్యులు తెలుగు దేశం , టి.ఆర్.ఎస్ మరియు సిపిఎం పార్టీలకు చెందిన సభ్యులంతా నిలబడి సభకు అంతరాయం కల్పించారు. ఈ కింది ప్ల కార్డులను ప్రదర్శించారు. )

" రాజకీయ సరసం ' ,

' డిసెప్ మబ్బుల్లో సూరీడు '

' పోతిరెడ్డిపాడుకు కృష్ణా మిగులు జలాలను ఇస్తూ ఉండగా , ఫ్లోరైడ్ ఒక నల్గొండకు ఇవ్వడానికా? '

' గ్రామ సేవకుల వేతనాలను పెంచాలి. '

(అంతరాయం)

( గౌ. టి.ఆర్.ఎస్ మరియు సిపిఎం పార్టీలకు చెందిన ప్రతిపక్ష సభ్యులంతా స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు. శ్రీ పి. రామయ్య, శ్రీ ఎస్. రాజయ్య, శ్రీ ఎ. గోవింద నాయక్, డా. జి. నగేష్, శ్రీ టి. హరీష్ రావు, శ్రీమతి యం. పద్మా దేవేందర్ రెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

రామయ్య గారూ మీకు చర్చ కావాలా? చర్చ కావాలంటే వెళ్లి కూర్చోండి. Please go back to your seats. What is this? ఈ రోజు శాసన సభ సమావేశాల చివరి రోజు. చివరి రోజు చర్చకు అనుమతిస్తున్నాను. దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి. నేనేమి చెప్పానండీ, ఈ రోజు గవర్నరు గారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం ఉంది. ఇంత మంచి అవకాశం మీకు ఉంది. కాబట్టి ఈ అవకాశాన్నీ మీరు ఉపయోగించుకోండి. మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. రామయ్య గారూ మీరు సీనియర్ మెంబర్. ఇక్కడ ప్రతి ఒక్క అంశాన్ని చర్చించే స్కోప్ ఈ రోజు మీకు ఉంది. మీకు సమయం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. అన్నింటికీ ప్రభుత్వం సమాధానం చెబుతుంది. ఇందులో యాంబిగ్విటీ ఏమీ లేదు. మీరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. మీరు అవకాశం వచ్చినప్పుడు మీరు చెప్పదలచుకున్నది చెప్పండి. మీరు చెప్పదలచుకున్నది మీరు మాటలలో చెబితే అర్థం అవుతుంది. ఈ విధంగా చేయడం పద్ధతి కాదు. దయ చేసి మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి. Let us not make it an every day issue. I am making an appeal to all of you. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్సు మీద మాట్లాడటానికి ఈ రోజు మీకు అవకాశం ఉంది. ఎందుకంటే గవర్నర్ అడ్రెస్ తీర్మానంపై మాట్లాడటానికి మీకు అవకాశం ఉంది. అనేక

అంశాలను చర్చించుకోడానికి స్కోప్ ఉంది. దానిలో భాగంగా మీరిచ్చిన అడ్జర్నుమెంటు మోషన్సుపై కూడా మాట్లాడటానికి అవకాశం ఉంది. దయచేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోండి. రోశయ్య గారూ ఈ రోజు మల్టిపుల్ అంశాలున్నాయి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నా సబ్మిషన్, తమరు చాలా వివరంగా చెప్పారు. నేను మనవి చేసేది, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రపోజ్ చేయడం, సెకండ్ చేయడం అయిపోయింది. టర్న్ వారిది. వారు మాట్లాడిన సందర్భంలో ఎవరు ఎంత సమయం తీసుకుంటారో, తాము నిర్దేశించిన ప్రకారంగా స్ట్రెయిట్ ఎవే వారు అడ్జర్నుమెంటు మోషన్సులోని అంశాలను డిస్కస్ చేయదలచుకున్నదానిని డిస్కస్ చేయవచ్చు. డిపెప్‌ను గురించి గాని, మిగతా అంశాలను గురించి గాని, ఏ విషయమైనా వారికి ఉన్న సమయంలో మాట్లాడవచ్చు. ఈ రోజు అజెండాలో వేరే బిజినెస్ లేదు కాబట్టి, స్ట్రెయిట్ ఎవే మాట్లాడవచ్చు. తర్వాత ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతారు. అందువల్ల ఇందులో వివాదం ఏమీ లేదు. కానీ, ఉన్నటువంటి ఈ కొద్ది సమయాన్ని చర్చ కోసం వినియోగించుకోకుండా మాట్లాడవలసిన విషయాలను మాట్లాడకుండా, వుంటే సమయాన్ని వృధా చేసిన వాళ్లం అవుతాము. దీని వల్ల ప్రయోజనం లేదు, టెక్నికాలిటీ తప్ప. అధ్యక్షా, అంటే ఒకరకంగా ఏమనిపిస్తోందంటే, వారు మాట్లాడటానికి ఆ ప్లకార్డులపై ఉన్నది తప్ప, వారి వద్ద మెటీరియల్ ఏమీ లేదేమో. అందువల్ల ఈ రకమైన మాటలు మాట్లాడుతున్నారు కాని, చర్చ చేయడానికి తమరు సంపూర్ణ అవకాశం ఇచ్చారు. ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. అందరూ, మాట్లాడండి, అని. తీర్మానాన్ని మేము ప్రపోజ్ చేయడం, సెకండ్ చేయడం అయిపోయింది. మీరు మాట్లాడటానికి సంపూర్ణమైన అవకాశం తీసుకోండి. ఎవరికి ఏ అంశం మీద ఇష్టం అయితే అది మాట్లాడండి. నేను కంపెల్ చేయడం లేదు. మీరు మాట్లాడండి, ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతారు. ఆ విధంగా చేస్తే, అర్థవంతంగా ఉంటుంది. లేనిపక్షంలో ముఖ్యమంత్రి గారు లేచి రెండు మాటలు జవాబు చెప్పి, సభను అడ్జర్న్ చేసుకుని వెళ్లిపోతే దీని వల్ల ఏం ప్రయోజనం వస్తుంది?

ఉ.8.40

మీరు ప్రతిరోజు సమయాన్ని వృధా చేసుకుని బయటకు వెళ్లి చర్చకు అవకాశం ఇవ్వలేదని అంటున్నారు. ఈరోజు మాట్లాడటానికి సంపూర్ణమైన అవకాశం ఉన్నది, చర్చించటానికి అవకాశం ఉన్నది. దయచేసి స్పీకర్‌గారు మనందరకు చెప్పిన సలహాను పాటించి మీరు మాట్లాడండి. మీకు మాట్లాడటానికి అవకాశం ఉన్నది. మీరు ఏ అంశాన్ని లేవనెత్తాలని అనుకుంటున్నారో ఆ అంశాన్నిగురించి మాట్లాడటానికి అవకాశం ఉన్నది. దయచేసి మాట్లాడండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ తరపునుండి సమాధానం వచ్చిన తరువాత కూడా ఏమిటి ఇది? మీకు చర్చలు కావాలా, వద్దా? మొదట మీరు మాట్లాడండి.

(అంతరాయం)

సభలో కొన్ని సాంప్రదాయాలు ఉంటాయి. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేప్పుడు కృష్ణా జలాలు, గ్రామసేవకలు, డిపెప్ మొదలగు అన్ని అంశాలపైన మాట్లాడండి. But, this is not the way. Let us rise to the occasion. Let our House set a good example to other Houses in the Country. But, this is not the way.

(అంతరాయం)

I am sorry. It cannot be allowed. మీకు చర్చ కావాలా? చర్చకు స్కోప్ ఉన్నది. మీరు మాట్లాడండి. That is the way House can function, not like this.

డా. కె. నగేష్: (ఆలేరు)అధ్యక్షా,.................. (అంతరాయం)

MR. SPEAKER: If you are serious on this subject, please go back to your seats. I am sorry. This is not proper. This is not good. This is very very bad practice. What is this clumsy?

శ్రీ టి. హరీష్‌రావు:(సిద్దిపేట): మా ఆవేదనను చెప్పనీయండి సర్.

మిస్టర్ స్పీకర్: మాట్లాడమంటుంటే ఇంకా ఆవేదన ఏమిటండీ? What is this? ఇది కేవలం అల్లరే.

(అంతరాయం)

ప్రతి పొలిటికల్ పార్టీ ఒక్కొక్క ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది. వాటిపైనే మాట్లాడమని అంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: ఏమి మాట్లాడమంటారు?

మిస్టర్ స్పీకర్: మీరేమి మాట్లాడాలో నేనెట్లా చెబుతాను?

(ఈ సందర్భంగా పోడియంవద్ద గుమిగూడిన టి.ఆర్.ఎస్. పార్టీ గౌరవసభ్యులు "నల్గొండ జిల్లాకు 200 టి.ఎమ్.సి.ల కృష్ణా జలాలను వెంటనే కేటాయించాలి" అని నినదించారు)

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 8.45 AM for 15 minutes)

-------

**(విరామానంతరం సభ ఉదయం 9.32 గంటలకు తిరిగి సమావేశమయింది)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

( తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన గౌరవ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ " ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లా ప్రజలను కాపాడాలి" అంటూ నినాదాలు చేయసాగారు.)

MR. SPEAKER: Now, we will take up the Motion of Thanks to Governor's Address. The motion is already proposed and seconded. The Government has moved the motion.

(అంతరాయం )

(ఈ దశలో తెరాస సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని" కాపాడాలి.... కాపాడాలి.... నల్గొండ జిల్లా ప్రజలను కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు )

My last appeal is that we cannot afford to waste the time. నా రిక్వెస్ట్ ఏమిటంటే గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో మాట్లాడడానికి తెలుగుదేశం పార్టీ వారు స్టార్ట్ చేస్తారు. వారి తరువాత నెక్స్ట్ మీ పార్టీ వారే మాట్లాడతారు. So you avail that opportunity. సెకండ్ స్పీకర్గా మీ పార్టీ వాళ్లే వుంటారు. ఆ అవకాశాన్ని మీరు వినియోగించుకోండి. మీరు చెప్పదలచుకుంది ఆ సమయంలో చెప్పండి. I request the agitating Members to go back to their seats. After Telugu Desam Party, you will be given opportunity to speak. I do not want to waste the time of the House any more on this disrruptions. Kindly cooperate.

డా.జి.విజయరామారావు: (ఘనాపూర్) ఈ అంశం ఈ సభలో అనేకసార్లు చర్చకు వచ్చింది సార్...... ఇది ప్రభుత్వానికి తెలియని అంశం కాదు సార్........ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరమున్నది సార్.......

MR. SPEAKER: I request the Members to please go back to your seats. విజయరామారావు గారు మీరు సీనియర్ మెంబర్. Today, is the last day. I request you to avail the opportunity. ఈ సమయాన్ని చర్చలకు ఉపయోగించుకోవాలి కాని ఈ విధంగా అల్లరి చేయటం బాగుండదు.

(పోడియం వద్ద నున్న తెరాస సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)

My last and final appeal to the T.R.S. Members is to kindly go back to your seats, otherwise I will be forced to name you for disrrupting the House. Pandemonium is not allowed.

(ఈ దశలో స్పీకర్ పోడియం వద్ద నున్న తెరాస సభ్యులు స్పీకర్తో వాగ్వాదానికి దిగారు)

అవునండీ..... మీకు చర్చించటానికి అవకాశమున్నప్పుడు ఎందుకు ఉపయోగించుకోరు?

("నల్గొండ జిల్లాకు 20 టిఎంసిల క్రిష్ణా జలాలు కేటాయించాలి" అంటూస్పీకర్ పోడియం వద్దనున్న తెరాస సభ్యులు నినాదాలు చేశారు.)

The Members, who are trying to disrrupt the House, are named.

(అంతరాయం)

మిమ్మల్ని మాట్లాడమని చెబుతున్నాను. సస్పెండ్ చేయాలని ఎవరికీ ఇష్టం లేదు. అవకాశమున్నప్పుడు మీరు మాట్లాడండి. మీరు మాట్లాడకుండా ఇలా అల్లరి చేస్తే ఎలా? మీరు ఈ విధంగా అల్లరి చేస్తుంటే సభ నడవాలంటే ఇకచేసేది ఏమి వుంది? మిమ్మల్ని మాట్లాడమనే చెబుతున్నాను. అవకాశాన్ని మీరు వాడుకోండి. మీరేమి చెప్పదలచుకుంది మీరు మాట్లాడేటప్పుడు చెప్పండి. తరువాత ముఖ్యమంత్రి గారి రిప్లయ్ వుంటుంది.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చ సందర్భంగా ఆ చర్చలో పాల్గొని నల్గొండ జిల్లా ప్రజలను వేధిస్తున్న సమస్యలపైన మీరు మాట్లాడండి. లేని పక్షంలో స్పీకర్గారి ఆదేశాల మేరకు మిమ్మల్ని బయటికి పంపవలసివస్తే అంతకంటే బాధాకరమైనది లేదు. మాకెవరికీ ఇష్టం లేదు. మీరు సభలో వుండి మాట్లాడాలి అని పదేపదే కోరుతున్నాను. కాని మీరు దీనికి అంగీకరించని పక్షంలో ....అధ్యక్షా, తమరి ఆదేశాల ప్రకారం I beg to move:

## ప్రభుత్వ తీర్మానము

## టి.ఆర్.ఎస్. శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, the following Members named by the Speaker be suspended from the service of the House for today:

Sri A. Chandrasekhar
Sri K. Eshwar
Sri A. Govind Naik
Sri V. Laxmikantha Rao
Dr. K. Nagesh
Sri Nayani Narsimha Reddy
Smt. M. Padma Devender Reddy
Sri K. Prathap Reddy
Sri E. Rejender
Sri S. Ramalinga Reddy
Dr. G. Vijaya Rama Rao
Sri T. Harish Rao "

MR. SPEAKER: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, the following Members named by the Speaker be suspended from the service of the House for today:

Sri A. Chandrasekhar
Sri K. Eshwar

Sri A. Govind Naik
Sri V. Laxmikantha Rao
Dr. K. Nagesh
Sri Nayani Narsimha Reddy
Smt. M. Padma Devender Reddy
Sri K. Prathap Reddy
Sri E. Rejender
Sri S. Ramalinga Reddy
Dr. G. Vijaya Rama Rao
Sri T. Harish Rao "

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

(At this stage, with the permission of the chair, the Marshalls cleared the suspended Members from the House. సస్పెండ్ అయిన సభ్యులను మార్షల్స్ బయటికి తీసుకెళ్తున్న సందర్భంలో "ఇదేమి రాజ్యం...... ఇదేమి రాజ్యం.....దోపిడి రాజ్యం-దొంగల రాజ్యం"...... అంటూ నినాదాలు చేశారు. )

## సభా కార్యక్రమము

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, if you permit me, I would like to give clarification on this subject. టిఆర్ ఎస్ సభ్యులు సస్పెండైన విషయంలో నా క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరముంది. అధ్యక్షా, టిఆర్ఎస్ సభ్యులు సమస్య లేని చోట సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కానే కాదు. Infact, ఫ్లోరోసిస్ వల్ల నల్గొండ జిల్లా విపరీతంగా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నదన్న విషయం ఇవ్వాల్టిది కాదు అధ్యక్షా మేం ప్రతిపక్షంలో వున్నప్పుడు నల్గొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఈ సమస్యను ఇక్కడికి తీసుకువస్తే ఆరోజే మేం అంటే మేం అధికారంలోకి రాకముందు ఒక సంవత్సరం క్రితం అనుకుంటాను ...... most likely in the year 2003 - 2003వ సంవత్సరంలో ఈ సమస్యను ఆరోజున నల్గొండ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు కొంతమంది కాళ్లు వంకర పోయిన వాళ్లను, నడుం వంకరపోయిన వాళ్లను, చాలా తొందరగా వృద్ధాప్యం వచ్చిన వాళ్లను, ఇటువంటి వాళ్లను ఒక 20, 30 మందిని తీసుకువస్తే సిఎల్పిలో ఆరోజే ఒక ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించాము.
ఉ.9.40

సిఎల్పి లో ఆరోజు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించాం . తర్వాత గవర్నర్ గారి దగ్గరికి వీళ్లందరినీ తీసుకెళ్లి ప్రెజెంట్ చేశాం . ఆరోజున్న ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం ఎంత వీలైతే అంత చేశాం . మేమైతే ఆ కార్యక్రమం చేశాం గానీ, ఆరోజున్న ప్రభుత్వం ఈ విషయం మీద అంత పెద్దగా స్పందించలేదు, పెద్దగా కార్యక్రమాలు కూడా తీసుకోలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

పోనీ మీరు ఎంత ఖర్చు చేశారో చెప్పండి, మేము ఎంత ఖర్చు చేశామో చెబుతాం .

డా. యన్. జనార్ధన్ రెడ్డి :(నాగర్‌కర్నూల్) ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వమని అంటున్నారు, ఇస్తాం, మాదగ్గర సమాధానం వుంది సార్.

శ్రీ నోముల నర్సింహయ్య : (నక్రెకల్) ఈ విషయం మీద సిపిఎం పార్టీ రాష్ట్రపతి దగ్గరికి కూడా పోయింది సార్. మేమందరమూ చెప్పిన అంశాన్నే కాంగ్రెస్ పార్టీ కూడా చెప్పింది.

మిస్టర్ స్పీకర్ : మీరందరూ మోషన్ ఆఫ్ థ్యాంక్స్ లో ఎలాగూ మాట్లాడుతారు కదా, అప్పుడు ఈ ఇష్యూలన్నింటి మీద మాట్లాడండి.

డా. యన్ . జనార్ధన్ రెడ్డి : సార్, గత ప్రభుత్వంలో మంచినీటి కోసం నల్గొండ జిల్లాలో ఏమి చేశాం, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కారం చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నాం, ఎన్ని నిధులు మేము ఖర్చు చేశామో చెప్పడానికి సిద్ధంగా వున్నాం .

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నాకు అభ్యంతరం లేదు. గత ప్రభుత్వంలో నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారం కోసం ఏమేమి చర్యలు తీసుకున్నారో ఆయనగారిని చెప్పమనండి. దాని తర్వాత మేము ఏమి చేశామనే విషయాన్ని చెబుతాను. నేను మీ పర్మిషన్‌తో ఫ్లోరోసిస్ సమస్య పట్ల నల్గొండ జిల్లాకు మేము చేసిన పనుల గురించి మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను. దానికి గౌరవ సభ్యులు నాగం జనార్ధన్‌రెడ్డిగారు అడ్డు తగులుతూ – మేము చాలా చేశామనే పద్ధతిలో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే నేను కూర్చుని ఆయన మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. మీరు ఆయనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ నివారణకు ఏమేమి ప్రయత్నాలు చేశారో చెప్పమనండి, వారు చెప్పిన తర్వాత నేను మాట్లాడతాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఆయనను మాట్లాడమని చెప్పండి. నల్గొండ జిల్లాలో గత ప్రభుత్వం ఫ్లోరోసిస్ నివారణకు తీసుకున్న చర్యల గురించి చెప్పమనండి. మాట్లాడతామంటే still I yield. మాట్లాడతారా? రైట్ .

MR. SPEAKER : I have a suggestion on this. నోముల నర్సింహయ్యగారు, ఇతర పార్టీల వారందరూ కూడా దీనిపై మాట్లాడాలని అంటున్నారు కాబట్టి గవర్నర్ అడ్రస్‌పై మాట్లాడడానికి అవకాశం వచ్చినపుడు ఈ విషయాలన్నింటినీ మాట్లాడండి. You kindly avail it there. To facilitate your discussion, సిఎంగారు చెబుతారు, after that you can express, అందరూ మాట్లాడండి దీనిపై . ముఖ్యమంత్రిగారి తర్వాత all of you can speak. I will give an opportunity to all the Members.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్‌లో వున్న సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు పరస్పరం ఏవో వ్యాఖ్యలు చేసుకున్నారు. )

దివాకర్‌రావుగారూ, దయచేసి కూర్చోండి. నరేంద్ర కుమార్‌గారూ, ఏమిటిది? దయచేసి అందరూ కూర్చోండి. we will begin the debate. Please, sit down.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, 2004 సంవత్సరంలో ఏప్రిల్, మే నెలల్లో ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే ఇటువంటి ప్రధానమైన సమస్యల పట్ల స్పందించాలనే ఉద్దేశ్యంతో , ఆ సంవత్సరం బడ్జెటులో ప్రొవిజన్స్ కూడా లేవు, ఎందుకంటే రోశయ్యగారు ఫైనాన్స్ మినిష్టర్ అయినా కూడా అంతకు ముందు జరిగిన ఎక్సర్‌సైజెస్సే కంటిన్యూ చేయబడ్డాయి. బడ్జెటులో పెద్దగా నిధులను ప్రొవైడ్ చేసుకోలేకపోయాం . ఎన్నికల కంటె ముందు దీన్ని ఒక పెద్ద ఇష్యూగా ప్రొజెక్ట్ చేశాం కదా, ఎన్నికలైన తర్వాత దీని గురించి తప్పకుండా తగు విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని భావించాం . చాలా చోట్ల మేజర్ ప్రాబ్లమ్స్ ఎందుకు వస్తున్నాయంటే, గ్రౌండ్ వాటర్ డిప్లీట్ కావడం వల్ల . మరీ ముఖ్యంగా నల్గొండ జిల్లాలో నాకు తెలిసినంతవరకు రెండు లక్షలకు పైగా బోర్‌వెల్స్ వున్నాయి. ఒక్కొక్క బోర్‌వెల్ డెప్త్ 150, 200, 300, 400 అడుగుల వరకు వుంటుంది. నాకు తెలిసినంత వరకు రాష్ట్రంలో రిగ్ ఆపరేటర్స్ ఒక్క నల్గొండ జిల్లాలోనే ఎక్కువగా వున్నారని అనుకుంటా . ఆవిధంగా రిగ్ ఆపరేటర్స్ ఎక్కువగా వుండడం వల్ల, నీటి కోసం వారు వీలైనంత లోతుకెళ్లడం, వరుస కరువుల వల్ల భూగర్భ జలాలు క్రిందికి ఇంకిపోవడం, నీరు ఇంకా లోపలికి వెళ్లి బోర్లు వేయడం వల్ల మొత్తం మీద మంచినీటి బోర్లు కూడా పూర్తిగా ఫ్లోరైడ్‌తో కలుషితమైపోవడం జరిగింది. గడచిన కొన్ని దశాబ్దాలుగా జరిగిన పరిస్థితి ఇది. దాదాపు 20 సంవత్సరాల నుంచి జరుగుతున్న పరిస్థితి ఇది. ఈరోజున్న పరిస్థితి ఏమిటంటే, గ్రౌండ్ వాటర్ పూర్తిగా కలుషితమై పోయింది. అందుకే మేము కొత్తగా ఆలోచన చేశాం మేజర్ రిజర్వాయర్స్ నుంచి సర్ఫేస్ వాటర్‌ను తీసుకరావాలని. ఈ మేజర్ రివర్స్ నుంచి, మేజర్ ప్రాజెక్టుల నుంచి ఎంత ఖర్చయినా సరే సర్ఫేస్ వాటర్ ను తీసుకొచ్చి మంచి నీటి సరఫరా చేయాలని నిశ్చయించాం . ఈ విధంగా సర్ఫేస్ వాటర్‌ను తీసుకరానిదే ఈ సమస్య పరిష్కారం పూర్తిగా కాదనే విషయాన్ని గమనించాం . ఒక్క నల్గొండ జిల్లానే కాదు, రాష్ట్రంలో చాలా చోట్ల ఈ కార్యక్రమాలు చేస్తున్నాం . ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ. 20కోట్లు, 40 కోట్లు, 60 కోట్లు, 100 కోట్లు ఖర్చు పెట్టయినా మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం . ఎన్నడూ ఊహించని విధంగా ఈ ప్రాజెక్టులను టేకప్ చేశాం . అందులో భాగంగా మేము ప్రతిపక్షంలో వున్నపుడు ఎన్నికలలో ఈ అంశాన్ని ప్రొజెక్టు చేశాం , నల్గొండ జిల్లాలో ఈ సమస్యను పరిష్కరించాలని గవర్నర్‌గారికి కూడా రెప్రజెంట్ చేశాం . మేము అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పట్టించుకోకపోతే మాకు మర్యాదగా ఉండదనే ఉద్దేశ్యంతో బడ్జెటులో ప్రొవిజను లేకపోయినా కూడా ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించడం కోసం కమర్షియల్ బ్యాంక్స్ నుంచి లోన్లు తీసుకొచ్చయినా సరే ఈ కార్యక్రమాలు మొదలు పెట్టమని రోశయ్యగారికి, దివాకర్‌రెడ్డిగారికి చెప్పడం జరిగింది. ఈ సమస్యను ఏదో ఒక విధంగా పరిష్కారం చేసుకోవాలి, డబ్బు లేదనే అంశం దీనికి అడ్డం రాకూడదనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు మొదలుపెట్టమని చెప్పాం . దీనికి గాను రూ. 276 కోట్లతో వివిధ స్కీములు మొదలు పెట్టాం . ఈ పథకాల క్రింద ఫ్లోరోసిస్‌తో బాధ పడుతున్న 690 గ్రామాలను గుర్తించడం జరిగింది. ఈ 690 గ్రామాలకు సంబంధించిన మంచి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో కృష్ణా నదికి సంబంధించిన సర్ఫేస్ వాటర్‌ను ఏదో ఒక విధంగా తీసుకొచ్చి వివిధ స్కీములను రూ. 276 కోట్లతో ప్రారంభిస్తే, 690 గ్రామాలలో 356 గ్రామాలకు సంబంధించిన వివిధ స్కీములు ఇప్పటికే పూర్తి అయ్యాయి.

ఉ.9.50

ఈ 356 గ్రామాలలో వారు పూర్తిగా రక్షిత మంచినీటి సరఫరా పథకాల ద్వారా స్వచ్ఛమైన కృష్ణా జలాలను మంచినీరుగా త్రాగుతున్నారు. మరో 282 గ్రామాలలో ఈ కార్యక్రమం వివిధ స్టేజిలలో అమలులో ఉంది. ఇంకా మూడు లేక ఆరు నెలలో ఆ కార్యక్రమం పూర్తి కావచ్చు. ఇంకా 52 గ్రామాలలో ఈ స్కీము తీసుకోబడ లేదు. వీలైనంత త్వరలో అక్కడ కూడా తీసుకునే కార్యక్రమం చేస్తాము. ఇవన్నీ మేము చేశాము.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా ........

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మీరు అధికారంలో ఉన్నప్పుడు, పంచాయితీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్ని గ్రామాలలో చేశారో చెప్పండి. నల్గొండ పరిస్థితి చాలా దారుణంగా ఉందని కృష్ణా నది నుండి 197.5 టిఎమ్‌సిల నీరు ఇప్పుడున్న ప్రాజెక్టుల ద్వారా, ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ద్వారా కాని కాంటెమ్ప్లేటెడ్ ప్రాజెక్ట్స్ ద్వారా సేద్యపు నీరు, త్రాగునీరు నల్గొండ జిల్లా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. అనంతపురమునకు 10 టిఎమ్‌సిల నీరు ఇవ్వాలంటే ఎంత కష్టంగా ఉందో చెప్పక్కరలేదు. అన్ని రాజకీయ పార్టీల ఒప్పందంతో కెసి కెనాల్ నీళ్లు 10 టిఎమ్‌సిల నీరు అనంతపురం జిల్లాకు తుంగభద్ర నుండి తీసుకువచ్చే ప్రయత్నాన్ని మన రాష్ట్రానికి సంబంధించిన అన్ని రాజకీయ పార్టీలు (టిఆర్ఎస్ తప్ప) ఈ కార్యక్రమం చేస్తే బాగుంటుంది. దురదృష్టం ఏమిటంటే కర్నాటక దానికి తల ఊపడం లేదు. తుంగభద్ర నీరు కెసి కెనాల్ ద్వారా సుంకేశుల ఆనకట్ట ద్వారా కాకుండా తుంగభద్ర నుండి హై లెవెల్ కెనాల్ ద్వారా తీసుకువద్దామంటే కూడా సిద్ధపడడం లేదు. కర్నాటక ముఖ్యమంత్రిగారికి మేము వస్తామని చెప్పి పంపితే వారు మాకు సమయం కూడా కేటాయించడం లేదు. అనంతపురంనకు ఉన్న భయంకరమైన పరిస్థితులు అలాంటివి. ఎన్ని ప్రయత్నాలు చేసినా కావడం లేదు. నల్గొండలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయని మేము అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో చాలా మేరకు పూర్తి చేయగలిగాము. ఇంకా కొంత బ్యాలెన్స్ ఉంది . అది కూడా త్వరలో పూర్తి చేస్తాము. ఇంకొకరిని విమర్శించడానికి ప్రయత్నం చేయడం లేదు. ఇటువంటి విషయాలను రాజకీయ చేయవలసిన పని లేదు. నాలుగైదు సంవత్సరాల క్రితం నల్గొండలోని ఫ్లోరైడ్ బాధితులను కోమటి రెడ్డి వెంకటరెడ్డి తీసుకువచ్చారు. మరల వారినే నెల రెండు నెలల క్రితం తీసుకురావడానికి మరొక రాజకీయ పార్టీ కూడా ప్రయత్నం చేసింది. మరల అదే బ్యాచ్‌ని నిన్న, ఈ రోజు కూడా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా చూపిస్తున్నారు. ఈ సమస్యను ప్రాజెక్ట్ చేసింది మేము, పరిష్కారం చూపిస్తుంది మేము. వారు నిన్న టివిలలో మాట్లాడుతూ మమ్ములను అవసరమైనప్పుడు వాడుకుంటున్నారని ఇప్పుడు మాకు సమస్యలు లేవని చెప్పారంట. మిగిలిన 52 గ్రామాలలో కూడా పనులు మొదలు పెట్టే కార్యక్రమం చేస్తాము , థాంక్యూ.

స్పీకర్ః అర్ధ గంటలో కంప్లీట్ చేయాలండీ జనార్ధన్ రెడ్డిగారు. గం . 11.30లకు you have to finish.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః ఈ రోజు సాయంత్రం వరకు కూర్చుందాము.

మిస్టర్ స్పీకర్: తక్కువ సమయంలో ఎక్కువ చెప్పే శక్తి మీకు ఉంది.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, ముందుగా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే ముందుఫ్లోరైడ్ సమస్య గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దానికి వివరణ ఇచ్చి ముందుకు కదులుతాను. దివాకర్ రెడ్డిగారు ఆర్‌డబ్ల్యుఎస్ మంత్రి కాదు, శ్రీనివాస్‌గారు. ముఖ్యమంత్రిగారు దివాకర్ రెడ్డిగారని చెబుతున్నారంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. మంత్రులకు కేటాయించిన శాఖలు ముఖ్యమంత్రిగారికి తెలియని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. నా వైపు అలా చూస్తారేమిటండీ మీరు (ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి ) చెప్పారండీ.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: ఆయన ఎన్ని సంవత్సరాలు మంత్రిగా ఉన్నారో నాకు తెలియదు కాని ఒక మంత్రికి సంబంధించిన విషయం ఇంకొక మంత్రి మాట్లాడకూడదని చట్టం ఉందా? క్యాబినెట్ అనేది కంబైండ్ రెస్పాన్సిబిలిటీ అనే విషయం నేను చెప్పాలా?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: ఈ ప్రభుత్వంలో పని తీరు ఎలా ఉందంటే ఆ మంత్రులు వారి శాఖల గురించి మాట్లాడకుండా వేరే శాఖ గురించి మాట్లాడుతారు. ఎస్ఎల్‌బిసి సొరంగం మూడు అంగుళాలు కూడా మీరు చేయించలేదు. తాము సర్‌ఫేస్ వాటర్ తీసుకువచ్చామన్నట్టు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. రు.750కోట్లు ఖర్చు పెట్టి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు తీసుకువచ్చి సర్‌ఫేస్ వాటర్ ఇప్పించింది తెలుగు దేశం ప్రభుత్వం అనే విషయం మరిచిపోయి ముఖ్యమంత్రిగారు తాము ఇచ్చామని అనడం కరెక్ట్ కాదు. ప్రజలకు మరొకసారి వివరణ ఇవ్వండి. ఆనాడు నేను ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదువుకునేటప్పుడు ఆ జనాన్ని చూశాను. అది చూసిన తరువాత పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు అంతకుముందు కూడా ఈ రాష్ట్రంలో ఫ్లోరోసిస్ కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నది తెలుగుదేశం ప్రభుత్వం . 1985లో నల్గొండలో రు.18.2 కోట్లతో ఫ్లోరోసిస్ నివారణ పీడిత ప్రాంతాలలో నెథర్‌ల్యాండ్స్ సహకారంతో ఆరు పథకాలు ప్రారంభించి 1990లో పూర్తి చేయడం జరిగింది. 1987లో నెథర్‌ల్యాండ్స్ సహకారంతో నాలుగు పథకాలు 1993 నుండి 1996 లోపల రు.51.70 కోట్లు వ్యయం చేసి 274 జనావాసాలకు లబ్ధి చేకూరేలా చేయడం జరిగింది. నెథర్‌ల్యాండ్స్ మూడవ ప్రాజెక్ట్ క్రింద రు.125 కోట్ల అంచనా వేసి 226 గ్రామాలకు 37 మండలాలకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం చేపట్టడం జరిగిదది 2002-2003లోపల ఈ ఫ్లోరైడ్ కోసం 16 మండలాల్లో 60 శాతం సబ్సిడీతో ఫిల్టర్సు సప్లై చేయడం జరిగింది. షెడ్యూల్డ్ తెగలకు 90 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరిగింది.
ఉ.10.00

ఈ నాబార్డ్, ఆర్ఐడియఫ్., 6,7,8 క్రింద 297 కోట్ల రూపాయల వ్యయంతో 730 ఫ్లోరైడ్ పీడిత జనావాసాలకు లబ్ది చేకూర్చే 28 పథకాలను 2001లో చేపట్టి, పూర్తి కావడం జరిగింది. దాని గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ రోజున ఇంకొకరు సర్ఫేస్ వాటర్ గురించి చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా డాక్టర్. ఇది ఒక్క నీటితోనే కాదు. అక్కడ మనం భూగర్భ జలాల లోపలకు పోయిన తరువాత ఐరన్ గాని, ఫ్లోరైడ్ గాని బాగా పెరిగి, ఆఖరుకు ఏమవుతుందంటే మనం తినే తిండిలో, పండే పంటలో, గింజలలో కూడా ఫ్లోరైడ్ వచ్చి అంగవికలురు అవుతున్నారు. దాని కోసం సర్ఫేస్ వాటర్‌ను తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది గాని, వీరికి కాదని మనవి చేస్తున్నాను. ఆనాడు నేను పంచాయితీరాజ్ శాఖా మంత్రిని అయిన తరువాత 149 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగింది. ఈ రోజున సొరంగమార్గం కూడా

9.2 మీటర్లు పెట్టారు. ఆ జిల్లావాసులు పదమూడు మీటర్లు కావాలని అంటున్నారు. అక్కడ వారు ఎంత మొత్తుకున్నా జానారెడ్డి గారు గాని, ముఖ్యమంత్రి గారు గాని వినడం లేదు. అందుకోసం పదమూడు మీటర్లు అయినా కనీసం పెట్టండి. పాపం, ఒకాయనకు ఇప్పుడు బాగా ఫ్లోరైడ్ జ్ఞాపకం వచ్చింది. కేంద్రములో మంత్రిగా వున్నప్పుడు ఆయనకు ఫ్లోరైడ్ సమస్య జ్ఞాపకం రాలేదు. రూరల్ డెవలప్‌మెంట్‌కి ఉపమంత్రిగా వున్న నరేంద్ర గారికి కూడా జ్ఞాపకం రాలేదు గాని ఈ రోజు మాత్రం వాళ్లు ప్రజల దగ్గరకు వెళుతున్నారు. నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఫ్లోరైడ్ సమస్య చాలా తీవ్రమైన సమస్య. ఇప్పుడు సర్ఫేస్ వాటర్ వుంది కాబట్టి ఎట్‌లీస్ట్ మేము ప్రారంభం చేసిన, ఆ రోజు నకిరేకల్లు వెళ్లినప్పుడు నర్శింహయ్య గారు అడిగితే తక్షణమే మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి, అక్కడ కూడా నీళ్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే. ఎక్కడా కూడా మీరు చేసింది లేదు. వట్టిగా చెప్పుకోకండి. ఆరువందల కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి మీరు ప్రగల్భాలు పలికి, ఎందుకు ఇవ్వలేకపోయారు? దానికి కూడా సమాధానం చెప్పమని చెప్పి ముఖ్యమంత్రి గారికి మేము మనవి చేస్తున్నాము.

MR. SPEAKER : You please complete. I have already made it clear.

డా. యన్. జనార్ధన రెడ్డి : సార్, ఇప్పుడు పదిన్నర అయింది. నేను పదకొండున్నర, పన్నెండు గంటల లోపల ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్ : సభను మీరు నడిపిస్తున్నారా, నేను నడిపిస్తున్నానా?

డా. యన్. జనార్ధన రెడ్డి : సార్, మీ సహకారం, మీ చల్లని చూపులు మాకు వుంటే పన్నెండున్నర వరకూ అయినా మాకు ఇస్తారు. అది మాకు తెలుసు. ఈ సభలో ఇప్పుడే నాకు అవకాశం దొరికింది.

MR. SPEAKER : One minute Janardhana Reddy garu, the time given to you is already over.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, టైం అనేది ఎవరెవరికి ఎంత అనేది ముందే చెబితే ఈజీగా వుంటుంది.

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, సభను మీరు నడిపించండి, ముఖ్యమంత్రి గారు కాదండి. మాకు ఒకటిన్నర గంట టైం ఇవ్వండి.

MR. SPEAKER : One and half an hour cannot be considered.

డా.యన్. జనార్ధన రెడ్డి : ఒక గంటా ఇరవై అయిదు నిమిషాల సమయం ఇవ్వండి.

MR. SPEAKER : You are very capable. ఎజెండా ప్రకారం అరగంట, నలభై నిమిషాలు మాత్రమే.

డా.యన్. జనార్ధన రెడ్డి : సార్, ఇప్పుడు పదిగంటలా అయిదు నిమిషాలు అయింది.

మిస్టర్ స్పీకర్ః సబ్జెక్ట్ మీదకి రండి. At least by 12.00 Reply will have to begin.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై చర్చ

డా.యస్. జనార్థన రెడ్డి ః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మేము బలపరచలేకపోతున్నాము. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ప్రభుత్వ పనితీరును సమర్థించలేకపోతున్నాము. ఈ మా నిర్ణయానికి అనేక కారణాలు వున్నాయి. ప్రభుత్వం తయారుచేసిన ప్రసంగాన్ని గవర్నరు గారు చదివి వినిపించారు. గవర్నరు గారి ప్రసంగాన్ని పాలసీ డాక్యుమెంట్‌గా భావిస్తాము. కాని ఈ రోజు గవర్నరు గారు చేసిన ప్రసంగం నిస్సారంగా వుంది. దీనికి ఒక దశ, దిశ వుంది. ఈ ప్రసంగం అర్థసత్యాలతో, అసత్యాలతో కూడుకున్నది. ఈ రోజున దేశ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నటువంటి ఓబిసి., రిజర్వేషన్‌లకు సంబందించి ఒక్క మాట కూడా దానిలో మాటమాత్రంగా ప్రస్తావించకపోవడం విచారకరం. వెనుకబడిన తరగతుల పట్ల ఈ ప్రభుత్వం యొక్కచిత్తశుద్ధిని తెలియజేస్తుంది. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక ప్రతిపక్ష పార్టీగా గాక ఈరోజున ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము. ఇది మాకు ఏమీ సంతోషంగా లేదు. దీనిని వ్యతిరేకించడానికి కారణం ఈ ప్రభుత్వం యొక్క పోకడలు, చేస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు. ఈ ప్రభుత్వంలోని వ్యక్తులు పాల్పడుతున్న అవినీతి, అక్రమాలు, మీరు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు. దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, మహిళలు, కార్మికులు, కర్షక వర్గాల వ్యతిరేక చర్యలు నిరశించడానికే ఈ నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, వాటి ప్రేరణ అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో అవినీతి తారాస్థాయికి చేరింది. మేము ఒక కుంభకోణాన్ని బయటపెట్టి, దాని పైన మాట్లాడడానికి మేము సంసిద్ధులమయ్యేలోపల మరొక కుంభకోణం బయటకు వస్తుంది. ఈ ప్రభుత్వంలో తాజాగా బయటపడింది ఈ డిపెప్ సార్. దీనిని ప్రభుత్వమే వెలికి తీసిందని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఇది పత్రికల యొక్కగొప్పదనం కాదు, వాళ్ల పాత్ర లేదని అంటున్నారు. ఈ రోజున మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఈ ఫ్లోరైడ్ విషయం చెప్పారు గాని ప్రభుత్వం వెలికితీసింది ఏమిటి? ఏ విధంగా ప్రభుత్వం దానిని కప్పిపెట్టడానికి చూసింది. ఏ విధంగా ఆ యొక్క వాస్తవాలను సమాధి చేయడానికి చూసింది. వాటిని కూడా ఏ విధంగా చేస్తున్నారో తెలియజేయాలని ముఖ్యమంత్రి గారితో నేను మనవి చేస్తున్నాను. 1952లో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఇక్కడ డమ్మీ ఖాతాలు వచ్చాయి. డమ్మీ ఖాతాలతో సొమ్మును దోచుకుంటున్నటువంటి ప్రభుత్వం రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం. ఇంత పారదర్శకంగా దోపిడీ జరుగుతుంది ఇక్కడ.. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెబుతున్నారు. ఎప్పుడూ వారి వెనుక ఒకాయన వుంటారు, ముఖ్యమంత్రి గారికి ముఖ్య అనుచరుడు, ముఖ్య బంటు. ఆ బంటుమీద పత్రికలలో పుంఖాను,పుంఖాలుగా వచ్చింది. అక్కడ ఎవరినైతే వాళ్లు అరెస్ట్ చేశారో పత్రికలలో బయటపడిన తరువాత గత్యంతరం లేని పరిస్థితులలో అరెస్ట్ చేశారు. ఆ యొక్కపరిస్థితులను తట్టుకోలేక సుబ్రహ్మణ్యం అని చెప్పి ఒక కేసు పెట్టినప్పుడు, ముఖ్యమంత్రి గారి అనుచరుడి యొక్క మిత్రురాలు సరసాదేవి గారని సుబ్రహ్మణ్యం చెప్పాడు. దీనిలో పూర్తిగా సూరీడు పాత్ర వుందని చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఏమి చెబుతున్నారు? ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఒక కొత్త నిర్వచనం ఇస్తున్నారు. రాష్ట్రంలోపల విచారణ పూర్తి అయిన తరువాత మాత్రమే కేసులు బుక్ అవుతున్నాయని అంటున్నారు. అంటే ఈ రాష్ట్రంలో దోపిడీలు చేసిన వారు గాని, మానభంగాలు చేసిన వారుగాని, దోచుకునే వాళ్లు గాని, అక్రమాలు చేసే వాళ్లు గాని, వారు ఎన్ని అక్రమాలు చేసినా విచారణ పూర్తి అయిన తరువాతనే కేసులు పెట్టడం జరుగుతుందని చెబుతుంటే ఇటువంటి సందేశం ప్రజలకు మీరు ఇవ్వదలచుకున్నారా? ఈ రోజున ఇంకొక భాష్యం చెప్పారు. ఎందుకింత అవినీతి

జరుగుతుంది, ఎందుకీ పొరపాట్లు జరుగుతున్నాయంటే ముఖ్యమంత్రి గారు చెప్పింది ఒక్కటే. అభివృద్ధి పనులు అధికంగా చేస్తున్నాము కాబట్టి దోపిడీలు, అవినీతి జరుగుతుందని అంటున్నారు. చిన్న చిన్న తప్పులను సరిదిద్దడానికి రెమిడియల్ స్టెప్స్ తీసుకుంటామని చెబుతున్నారు. పోనీ, ఎన్ని కోట్లు మింగితే అది పెద్ద తప్పు అవుతుందనేది చెప్పమని నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేసుకుంటున్నాను. ఇవి 8 కోట్లు, 10 కోట్లు, 20 కోట్లు, 100 కోట్లు, 390 కోట్ల రూపాయలు జరిగితే ఈ రోజున అవి కూడా చిన్న, చిన్న పొరపాట్లు అయితే, ఈ రోజున ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి 390 కోట్ల రూపాయల చిన్న పొరపాటు జరిగితే అది ముఖ్యమంత్రి గారి స్కేల్ లోపల అది పొరపాటు క్రిందకు వస్తుందా, లేదా అనేది వారి జవాబులో చెప్పమని నేను స్పెసిఫిక్‌గా మనవి చేసుకుంటున్నాను. వారు ఇంకొకటి చెబుతున్నారు. ఏ పనీ చేయనివాడు తప్పు చేయడు. మేము పని చేస్తున్నాము కాబట్టి తప్పులు చేస్తున్నామని చెప్పారు. ఇది సమంజసం కాదు అధ్యక్షా. ఈ రోజున హైకోర్టులో జడ్జి చెబుతున్నారు. చీఫ్ జస్టిస్ చెబుతున్నారు. వంద రూపాయలైనా, వంద కోట్ల రూపాయలైనా అది అవినీతి అని. హైకోర్టు చెప్పింది కూడా ఈ ముఖ్యమంత్రి గారి దృష్టిలో వున్నట్లు లేదు. ఈ డిపెప్‌లో అసలు సూత్రధారులు ఎవరు? నేను ఒక రాయిని మాత్రమే అని, రాయిని తీస్తే కొండలు కదులుతాయని నిన్న సరసాదేవి గారు చెప్పారు. ముఖ్యమంత్రి పేషీ ఇన్‌వాల్వ్ అయినప్పుడు ఆ కొండలను కదిలించాల్సిన అవసరం వుంది. సరైన విచారణ జరిపించవలసిన అవసరము వుంది. సరైన రీతి లోపల, ఈవెన్ సుబ్రహ్మణ్యం అయితే మమ్ములను అడగలేదు, మమ్ములను విచారించలేదని చెబుతున్నాడు. మేము విచారణలో చెబుదామని అనుకుంటే, అడిగే దిక్కులేదంటే ఏ విధంగా దీనిని, ఈ విచారణకు సమాధి చేసే ప్రయత్నం చేస్తున్నారో ఒకసారి మీరు అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారు దీనికి కూడా సమాధానం చెప్పాలి. ఎందుకంటే మేమే బయటకు తీసామని అన్నారు. ఏం బయటకు తీశారు? సవివరంగా తెలియజేయమని నేను కోరుతున్నాను.

ఉ.10.10

ఇంత రాజకీయ సరసం ఈ ఇద్దరితో ఈ డిపెప్ కేసుకు సమాధి. ఈ రోజు ఇది సమాధి చేయవచ్చు. దీనిలో ఎవరెవరు వున్నారు? నాడు బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీ, నేడు టాప్ లిస్ట్‌లోకి పెట్టారు. ఈ రోజున ప్రయివేటు బ్యాంకులకు, ప్రయివేటు లేకపోతే ఖాతా లోపలికి, డమ్మీ ఖాతాలలోకి డబ్బు ఎలా పోయింది? ఎవరు బాధ్యులు? వాళ్లమీద చర్యలు తీసుకోదా ఈ ప్రభుత్వం? ఎంత సమయం పడుతుంది ఈ ప్రభుత్వానికి? సరసాదేవి ఇంటిలో ఏమేమి రికవరీ చేశారు? వాటిని కూడా బహిర్గతం చేయవలసిన అవసరముంది. లేకపోతే ఆ సాక్ష్యాలు అన్నీ కూడా తారుమారు చేసి, మూసివేసే ప్రయత్నం జరుగుతుందని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను.

( శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి గారు అధ్యక్ష స్థానంలో వున్నారు )

అధ్యక్షా, సి.డి.,లు వున్నాయని అంటున్నారు. ఎవరో మంత్రులు వున్నారని అన్నారు. ఎవరెవరు వున్నారో మాకు తెలియదు. ఐఏయస్., ఆఫీసర్స్ వున్నారని అంటున్నారు, వారు ఎవరెవరు వున్నారో మాకు తెలియడం లేదు. ఒకసారి ఆ సిడి.,లు అన్నిటినీ కూడా బహిర్గతం చేసి, వారి పారదర్శకతను చూపించుకోవాలని చెప్పి మనవి చేస్తున్నాను. రోశయ్య గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఏమి చెబుతున్నారంటే పేదల మీద భారం పడకూడదని చెప్పి ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెచ్చామని అన్నారు. కాని ఈ అప్పు తీర్చేదెవరు? పేద ప్రజలు కాదా అధ్యక్షా. మూడు సంవత్సరాలలో ముప్ఫయి మూడు వేల కోట్ల రూపాయల అప్పు పెరిగిపోయింది. ఈ రోజున ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు చెబుతున్నారు. గతంలో ఇదంతా

ఖర్చు పెట్టామని అంటున్నారు. ఈ 33 వేల కోట్ల రూపాయలు దేనికి ఖర్చు పెట్టారు? ఈ సరసాదేవి లాంటి వారికి ఇచ్చారు. ఈ సరసాదేవి లాంటి వారికి ఇవ్వడానికా మనం ఈ 33 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చింది. ఆ రోజున మేము ఏమి చేశాము. ఊరికి రోడ్లు వేశాము, మంచి నీళ్లు ఇచ్చాము, స్కూల్ బిల్డింగ్‌లు ఇచ్చాము, హాస్పిటల్ ఇచ్చాము, కరెంటు ఇచ్చాము.

( అంతరాయం )

బియ్యం గురించి కూడా నేను చెబుతాను. ఇవాళ మూడు సంవత్సరములు దాటిపోయింది. మూడు సంవత్సరములు దాటి పోయినా మీరు వేసిన విచారణ ఏమైంది? నేను ఇదే చెబుతున్నాను. ఇదే ముఖ్యమంత్రి ఆ రోజు నా పేరు తీసుకున్నాడు కాబట్టి, ఆ విచారణలో నా దోషత్వం బయటపడితే క్షమాపణ చెప్పి తెలుగుదేశం పార్టీని వదిలి పెడతానని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ కథేంటో నేను తేలుస్తాను.

( అంతరాయం )

అధ్యక్షా, ఈ 33 వేల కోట్ల రూపాయలలో ఎంత కమీషన్ వుందో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎంత కమీషన్ వుందో, ఈ మంత్రులకు ఎంత వుందో, ఈ శాసనసభ్యులకు ఎంత వుందో అది కూడా బయటపెట్టవలసిన అవసరం వుందని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యమైనది, వీళ్లు చెప్పుకుంటున్నది ఏమిటంటే 12వ శాసన సభలో అత్యంత ప్రాముఖ్యం కలిగినదైన జలయజ్ఞం ఈనాడు ఏమైంది? ఈనాడు జల యజ్ఞంనకు సంబంధించిన ప్రశ్న వస్తేనే మంత్రులు వెళ్లిపోయి కూర్చుంటున్నారు. ఈ సభలో ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పలేదు. ఈనాడు జరుగుతున్న వాటికి జవాబు ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం పడిపోయింది. ఈ జల యజ్ఞం లోపల అవినీతి ఇంత తారాస్థాయికి పెరిగింది. ఈ రోజు లోకాయుక్తకు కూడా అందలేదు. 390 కోట్ల రూపాయలు ఎట్లా నిరూపిస్తారు? అనేది ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పమనండి. మేము ఏదో తప్పు చేశాము, తప్పుడు సమాచారం ఇస్తామని చెప్పి ఆనాడు మా నాయకుడి మీద లేచారు. రేపు లోకాయుక్తలో బయట పడిన తరువాత ఈ ముఖ్యమంత్రి ఏమి సమాధానం చెబుతారో ప్రజలకు తెలియజెప్పవలసిన అవసరం వుందని చెబుతున్నాను. రెండు నెలల్లోపల పూర్తి చేస్తామని అన్న ప్రాజెక్టులు 8. ఈ రోజున 16 ప్రాజెక్టులకు మరలా 5 సంవత్సరములు అని అన్నారు. ఎక్కడికి పోయాయి ఆ ప్రాజెక్టులు? ఈనాడు చెప్పుకోలేని దీనస్థితిలో ఈ ప్రభుత్వం వుంది. ఈనాడు ఒక్కటే ఒక్కటి అధ్యక్షా. వీళ్ల టార్గెట్ ఎఛీవ్ అయిపోయింది. ఎందుకంటే వచ్చే పర్సెంటేజీలు ఏమేమి రావాలో వాళ్ల టార్గెట్ వచ్చేసింది. ఇక వాటిని గాలికి వదిలేశారు. నిన్న సెక్రటరీలను మార్చారు. ఎందుకు మార్చవలసి వచ్చింది సెక్రటరీలను? ఈ రోజు వాళ్లు మంచిగా, అవినీతికి అడ్డం పడి మంచిగా పనిచేస్తుంటే......

( అంతరాయం )

నేను ఇస్తాను అధ్యక్షా, మీకు పంపిస్తాను. మెమోలు ఎన్ని ఇచ్చారు ఆ సెక్రటరీలకు. అవినీతిని అడ్డుకొనేందుకు ఆ సెక్రటరీలు అడ్డం పడితే, ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. మంచిగా, హాయిగా వాళ్ల మీద దెబ్బ వేశారు. మీకు ఒక బండిల్ పంపిస్తాను. ఇవాళ సమారియా గారు ఏమేమి ఇచ్చారు, సతీష్ గారు ఏమేమి ఇచ్చారు? దోచిపెట్టడంలో సీతాపతి మీకు పూర్తిగా సహకరిస్తున్నాడు. ఒక్క సీతాపతి వుంటే చాలు, ఏ ఐఏయస్., ఐపియస్.,లు కూడా మీకు పనికి రారు. ఇప్పుడు, ఇక్కడ తొమ్మిది గ్రహాలను, నవ గ్రహాలను వీళ్లు ఫిలప్ చేశారు. ఈ రోజున ముఖ్యమంత్రి గారితో నేను ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. తొమ్మిది గ్రహాలు వున్నాయి. దానికి ప్రీ–క్వాలిఫికేషన్‌కు కొన్ని నిబంధనలు పెట్టారు. వాళ్లు ఏవైతే సర్టిఫికేట్‌లు పెట్టారో నా దగ్గర సమాచారం వుంది.

రైట్ ఇన్ఫర్మేషన్ కొరకు 35 వేల రూపాయలు ఖర్చు పెడితే నాకు వచ్చింది. వట్టిగా రాలేదు సార్. ఒక శాసన సభ్యుడిగా సిగ్గు పడుతున్నాను. ఒక శాసన సభ్యుడికి ఇవ్వవలసిన అవసరమున్నది ఈ ప్రభుత్వానికి. అటువంటిది డబ్బులు ఖర్చు పెట్టి తీసుకున్నాను. గత్యంతరం లేదు. నేను ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి చెబుతున్నాను. ఆ సర్టిఫికేట్లు అన్నీ సరిగా లేకపోతే ఆ టెండర్లు అన్నీ రద్దు చేస్తారా? వాళ్లను బ్లాక్ లిస్ట్‌లో పెడతారా? దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ ప్రభుత్వంలో ఇంకొక వింత వుంది. మంత్రిగారు మాకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చి ఏపియస్‌యస్., కోడ్స్ గాని, ఫైనాన్షియల్ కోడ్స్ గాని ఈ డిపార్టుమెంట్‌లో ఏవీ కూడా ఎమెండ్ చేయలేదు. అవి చట్ట పరంగా, రూల్స్ ప్రకారంగా వచ్చిన కోడ్స్. వీళ్లు ఇంటర్నల్ బెంచ్ మార్క్‌ను తెచ్చారు. 390 కోట్ల రూపాయలు ఒకేసారి పెంచినా, ఆ ఐబియం., ఏమీ చేయలేకపోతుంది. ఈ రోజు, ముఖ్యమంత్రి గారూ కొద్దిగా వినండి. కిరణ్‌కుమార్ రెడ్డి గారూ, ముఖ్యమంత్రి గారిని కొద్దిగా విననీయండి. కిరణ్ కుమార్ రెడ్డి గారూ, మీరు మళ్లీ మాట్లాడుకోండి, ముఖ్యమంత్రి గారిని విననీయండి. సార్, దీనిలో మీరు ఇచ్చినటువంటి టెండరు డాక్యుమెంట్స్ వున్నాయి. దానిలో బిల్ ఆఫ్ క్వాంటిటీస్, కాస్ట్ ఎస్టిమేట్స్ వుంది. ఎట్లా పేమెంట్ ఇవ్వాలో వుంది. దానికి ఎనెక్సర్ 1 అండ్ 2 ఎట్లా వున్నాయో వుంది. దీనిలో A,B.C.D.E.F అని వున్నాయి. సార్, ఒక్క దానిని అయినా మీరు ఇచ్చిన టెండరు డాక్యుమెంట్స్‌ను ఏమీ పరిశీలించకుండానే మీరు టెండర్లను అంటగడితే అవన్నీ రేపు ప్రొద్దున తప్పు అని తేలితే సార్, మీ మీద అంటే మీరు తప్పుకొని పోతారు.

ఉ.10.20

ఈరోజు వేల కోట్ల రూపాయలు వచ్చాయి, ఎలా అయినా బ్రతుకుతారు. పాపం అధికారులు ఏమి కావాలి? అధికారుల మీదకు చివరకు కేసులు వస్తాయి. అధికారులమీద కేసులు పడతాయి కదా సర్? అధ్యక్షా, మీకు ఒక ఉదాహరణ యిస్తాను. అధ్యక్షా, నంబర్ 5217 మెమో యిచ్చారు. ఆఫ్టరాల్ ఒక సెక్రటరీ , ఎగ్రిమెంట్‌లోతప్పులు వుండనీ, బ్యాంక్‌గ్యారంటీస్‌లో తప్పులు వుండనీ, లేకపోతే మీరు చేస్తున్నటువంటి, ఈ ప్రభుత్వాధికారుల ప్రబల్యంలో టెక్నికల్ విషయాలలో, ఇయండిలో, బ్యాంక్ గ్యారంటీలో కానీయండి, రిటెన్షన్ ఎమవుంట్స్‌లో కానీయండి, మెజర్‌మెంట్స్‌లో కానీయండి – అధ్యక్షా, నేను యిది రు. 70 పెట్టి రైట్ టు యిన్ఫర్మేషన్ క్రింద తీసుకున్నాను – అనేక తప్పిదాలు దొర్లాయి. దీనికి సంబంధించి క్లియర్‌గాఒక కమిటీ వేస్తే , ఆ కమిటీలో 11 మంది సభ్యులు వుంటే , వీరు చేసిన దానిలోఒప్పుకున్నది కేవలం ముగ్గురు. కేవలం ముగ్గురు మాత్రమే సంతకాలు పెట్టారు సర్. 11 మంది సభ్యులు వుంటే ముగ్గురివి మాత్రమే సంతకాలు వున్నాయి సర్. ఈ 5217 చెల్లుతుందా ముఖ్యమంత్రిగారూ? మీ చట్టాలు వుండగా, డిపార్ట్‌మెంట్ కోడ్స్ వుండగా వాటిని అతిక్రమిస్తూ యిచ్చిన మెమో చెల్లుతుందా అని అడుగుతున్నాను. అది కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం చేసిన దానికి ఒక ఉదాహరణ మాత్రం యిస్తాను. ఈ ప్రభుత్వం కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్‌కు సంబంధించి లిఫ్ట్ టు లో ఇ అండ్ యం ఎక్విప్‌మెంట్ కొరకు రు. 164 కోట్లు టెండర్ వేసిన దానిక రు. 231 కోట్లకు టెండర్ పెంచారు రివైజ్డ్ అంటూ. ఆవిధంగా ఎవరైనా రేటు పెంచుతారా అధ్యక్షా? ఎన్ని కోట్లు పెంచారంటే రు. 67 కోట్లు పెంచారు అధ్యక్షా.

( ' నీరు మాత్రం నీవు తీసుకుపోతావు' అంటూ శ్రీ వై . కిష్టారెడ్డి నుండి కామెంట్స్ )

ఈరోజు నీరు నేను తీసుకుపోతానో, కృష్ణారెడ్డీ, నువ్వు కక్కుర్తితో రైతులను ఎండపెడతావో అవన్నీ కూడా బయట పడతాయి. నేను ఈ పేపర్స్ ముఖ్యమంత్రి గారికి తమ ద్వారా పంపుతున్నాను.

(శ్రీ పై. కిష్టారెడ్డి నుండి యింటరప్షన్స్ )

తగ్గవయ్యా, తగ్గు . మీ ముఖ్యమంత్రికి చెప్పు.

అధ్యక్షా, మరొకటి, ఈ ప్రభుత్వంలో ఇపిసి విధానంలో ఈ మూడవ లిఫ్ట్ ఏదయితే వుందో దానికి సంబంధించి సెర్జ్ పూల్‌కి 10 లక్షల క్యూబిక్ మీటర్స్ పని వుందని టెండర్ వేశారు. మట్టికి రు. 280 చొప్పున 9 మీటర్స్‌కు ఫిషరీ రాక్‌కు రు.480, హార్డ్ రాక్‌కు రు. 580 చొప్పున వేశారు. వేసిన తరువాత ఈ ప్రభుత్వం కోరిన విధంగా 10 లక్షల క్యూబిక్ మీటర్స్‌కు గుంట తవ్వకుండా 3 లక్షల క్యూబిక్‌మీటర్లే సరిపోతుంది ఇపిసి కాబట్టి , దీనిమీద రు. 73 కోట్లు పెంచాలంటే క్యూబిక్‌మీటర్‌కు రు.2000 చొప్పున అంగీకరిస్తూ 25 మంది సంతకాలు పెట్టారు సర్. మట్టి కాని, రాయి కాని 100 మీటర్స్ క్రింద నుండి వస్తే రు. 2000 అట. ప్రపంచ ంలో ఎక్కడయినా ఈ రేటు వుందా? ఏ కొటా ప్రకారం యిచ్చారు? ఈరోజు కాదు ఒకటిన్నర సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రికి దీనిని గురించి పిటిషన్ యిచ్చారు. కానీ ఏమీ చర్యలు లేవు అధ్యక్షా. దీనిపైన ముఖ్యమంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు? ఆయన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మరొక విచిత్రమైన విషయం సెర్జ్‌పూల్‌కు 50 మీటర్ల దూరంలో పంప్ హౌస్‌వుంటుంది. సెర్జ్‌పూల్‌కి రు. 2000 చొప్పున వేస్తే, పంప్ హౌస్‌కు రు. 1234 చొప్పన వేశారు. 50 మీటర్లకే ధర పెరిగింది. ఇది ఏమిటి అధ్యక్షా? ఈకాగితాలు మీరు ముఖ్యమంత్రి గారికి నేరుగా పంపండి. ఈ పేపర్స్ రైట్ ఆఫ్ యిన్ఫర్మేషన్ క్రింద రు. 7 వేలు కట్టితీసుకున్నాను. వారు దీనికి సమాధానం చెప్పాలని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌కు సంబంధించి ఈ ప్రభుత్వంలో జరిగినంత అవినీతి దాదాపు ఎక్కడా జరగడం లేదు. ప్రపంచంలోని ఏ దేశంలో కూడా జరగదు అధ్యక్షా. మన ముఖ్యమంత్రిగారు సాధారణ ంగా చైనాను ఎగ్జాంపుల్‌గా తీసుకుంటూ వుంటారు. ముఖ్యమంత్రిగారూ, 10 కిలోమీటర్లు కాలువ తవ్వకం దాటితే కేటగిరీ వన్ కాంట్రాక్టర్, 2 కిలోమీటర్లు దాటితే కేటగిరీ టు కాంట్రాక్టర్ క్రిందకు వస్తుంది

( బెల్ )

అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. నాకు అర్థం అయిపోయింది. కేటగిరీ టు లోకాంపిటీషన్ ఎక్కువ వుంటే 30 నుండి 35 శాతం లెస్, కేటగిరీ వన్‌లో 35 శాతం ఎక్సెస్, వేల కో ట్ల రూపాయలు యిక్క యిన్‌వాల్వ్ అయినప్పుడు , అది ఏ ప్రభుత్వం అయినా సరే, ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం అయితే , అవినీతిని అడ్డుకునే ప్రభుత్వం అయితే కేటగిరీ వన్ నుండి కేటగిరీ టు కి మార్చాలి గాని , అలా కాకుండా ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కి సంబంధించి కేటగిరీ టు నుండి కేటగిరీ వన్ కు మార్చారు. దాదాపు రు. 2067 కోట్లు కాంట్రాక్టర్లకు కట్టబెట్టారు. అందులో మీ పర్సెంటేజ్ ఎంత అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మరొక విషయం అధ్యక్షా, పులివెందుల కోసం ప్రత్యేకమైన జీవోలు తెస్తున్నారు. అక్కడ రు. 6 కోట్లు లేక రు. 7 కోట్ల ఖర్చుతో మొత్తం రిజర్వాయర్స్ కడుతున్నారు. అక్కడ కాంపిటీషన్ వుండదు. అక్కడ మైక్రో యిరిగేషన్ అట. దానికి రు.220 కోట్లు అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ఒకె అనుకుంటే ప్రతి యింటికి రు. 10 లక్షలు యివ్వమనండి, వారు ఎలా అయినా బ్రతకనీ అక్క డ ఎంత అవినీతి జరిగింది అని ముఖ్యమంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. పోతిరెడ్డిపాడు గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. మీరు బందరు విషయంలో చాలా చక్కటి నిర్ణయం తీసుకున్నారు. ప్రజల ఒత్తిడికి తలవొగ్గారు. కానీ పోతిరెడ్డిపాడు గురించి కూడా మీరు ఆలోచించాలి. జిల్లాలకు జిల్లాలకు మధ్య, ప్రాంతాలకు ప్రాంతాలకు మధ్య చిచ్చుపెట్టకండి. నేను పోతిరెడ్డిపాడుకు గాని, కడప జిల్లాకు గాని వ్యతిరేకం కాదు. నేను పులివెందులకు కూడా వ్యతిరేకం కాదు. కానీ

రేపు ఈ ప్రాజెక్టు గతి ఏమిటి? కృష్ణా డెల్టా గతి ఏమిటి? నాగార్జునసాగర్ పరీవాహక ప్రాంతం గతి ఏమిటి? కల్వకుర్తి గతి ఏమిటి? హెచ్‌యల్‌బిన ఏమవుతుంది? మీరు స్పష్టమైన జలవిధానం ప్రకటించలేకపోయారు. వేల కోట్ల రూపాయల ఖర్చుతో జలయజ్ఞం చేపడుతున్న మీరు స్పష్టమైన జలవిధానం ప్రకటించలేకపోయారు. బాబ్లీకి సంబంధించి అది కూడా తెలుగుదేశం తప్పిదం అనే కాడికి వచ్చారు ముఖ్యమంత్రి. ఆ ప్రాజెక్ట్ మొదలయింది మీ పీరియడ్‌లోనేనయ్యా. రెండేళ్ల క్రిందటేనయ్యా. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే ప్రారంభం అయింది. 2005 మే నెల 11 వ తారీకు నాడు దేవేందర్ గౌడ్ గారు, మిగిలిన శాసనసభ్యులు అక్కడికి వెళ్లి చూస్తే అప్పుడు పనులు మొదలుకాలేదు. ఫౌండేషన్ లెవెల్‌లో వుంటే, ఆ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది . మరలా చూద్దామని పోయినాము. అక్కడి రైతులు, పోలీసులు మమ్ములను అడ్డుకున్నారు. ఆ ముఖ్యమంత్రికి అంత పట్టుదల వుంటే ఈ ముఖ్యమంత్రి రెండేళ్లు ఫిడేలు వాయించుకుంటూ ఎక్కడ పడుకున్నారో తెలియదు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను ఈ ముఖ్యమంత్రిని. మరొక 15 రోజులు పోతే వారు షట్టర్స్ కూడా పెడతారు. బాబ్లీ విషయం అతిచిత్రంగా వుంది. మన శిఖంలో, మన బ్యాక్ వాటర్స్‌లో ఈ రోజు వారు చెరువు కట్టారు. చెరువులో చెరువు కడుతున్నారు. వారి నీరు అయిపోతే, వారు గేట్స్ తెరుస్తే యస్ఆర్‌యస్‌పి నీరు అక్కడికి పోతుంది. 27 టియంసి మాత్రమే అని ముఖ్యమంత్రిగారు చెబుతారు. కానీ వారు 65 టియంసి నీటిని వాడుకుంటారు. అటువంటివి యింకా 11 ప్రాజెక్టులు వారు కడుతున్నారు. కేంద్రంలోను, మహరాష్ట్రలోను, మన రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది. మన మంత్రి అక్కడికి పోదామని ఉత్తరం వ్రాస్తే , యిక్కడికి వస్తే అరేంజ్ చేస్తామంటే ఆయన ఎక్కడికి పోవాలి? ప్రధానమంత్రి దగ్గరకు పోయినప్పుడు ఎందుకు మన ముఖ్యమంత్రి తన నిరసనను తెలియజేయలేదు? ఇది ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం .

( తెలుగుదేశం పార్టీసభ్యుల నుండి హర్షధ్వానాలు )

వీరికి ఆత్మగౌరవం లేదు. వీరు మొత్తం అమ్ముడుపోయారు. ఈరోజు ముఖ్యమంత్రితో సవినయంగా మనవిచేస్తున్నాను. సిడబ్ల్యుసి వారు పోయారని అంటున్నారు. ఎవరిని పంపించారు? ఏ దేవుడి కాళ్లు పట్టుకుని అయినా ఆ ప్రాజెక్టు ఆపండని సవినయంగా మనవిచేస్తున్నాను. మొత్తం ఆరు తెలంగాణా జిల్లాల రైతుల జీవన్మరణ సమస్య యిది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు భేషజానికి పోకుండా పని చేయాలని కోరుతున్నాను. అందువల్ల ఆయనకు అగౌరవం ఏమీ రాదు. మా నాయకుడు అక్కడి రైతులను చైతన్యవంతం చేయడానికి పోతే , మరొక నేత మేము అకడ రాజకీయం చేస్తున్నామంటాడు. కేంద్రంలో మంత్రిగా వున్న వ్యక్తి బాబ్లీని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. వారికి నల్గొండలోఫ్లోరోసిస్ సమస్య ఈనాడు కనబడుతోంది. ఈ నాయకుడికి ఉపనాయకుడు కేంద్రంలో వున్నాడు. ఆరోజు రూరల్ డెవలప్‌మెంట్‌కు, మంచినీటి శాఖకు మంత్రిగా వున్నారు. వారు ఒక్క రూపాయి ఆనాడు యివ్వలేదు. వీరు ప్రజల దగ్గరకు వెళ్లి రాజకీయాలు చేస్తారు. తెలంగాణా అంశం ఈనాడు వారు తమ యిష్టం వచ్చినట్లు వాడుకోవడానికి, వీరు తెలంగాణాకు చేసింది ఏమీలేదు. కేవలం తెలంగాణాను అడ్డుపెట్టుకొని వారు అధికారాన్ని అనుభవించారు.
ఉ.10.30

మేము ఒర్లుతున్నామంటున్నారు. ఆనాడు వీళ్లు మేము వాచ్‌డాగ్‌లం అని, ఊర కుక్కలని అన్నారు. ఈ రోజు మేము వాచ్ డాగ్స్ అన్నారు. ఈ రోజు బాబ్లీని అడ్డు పెట్టుకుని, ఎస్ఆర్‌ఎస్‌పిని రక్షించమని కోరుతున్నాను.

ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఏది చెబితే అది వేదం అనిపిస్తోంది వీళ్లకి. ఆనాడు దేవెగౌడ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు ఆయన రాష్ట్రంలో కడుతున్న ప్రాజెక్టు అల్మట్టి. అది అనుమతితో కడుతున్నది. అయితే ఆనాడు 524 మీటర్ల ఎత్తు కట్టాలని నిర్ణయం చేస్తే, ప్రధానమంత్రిని కూడా లెక్క చేయకుండా ఐదుగురు ముఖ్యమంత్రులతో కమిటీని వేయించి, దానిని సుప్రీం కోర్టు సహకారంతో 519 మీటర్లకి తగ్గించిన ఘనత మా తెలుగుదేశం పార్టీది, నాయకుడిది కాదా? 100 టిఎంసిల నీటిని అక్కడ ఆపకుండా చేసిన ఘనత మాది కాదా? విషయం తెలుసుకుని మాట్లాడండి.

ఇరిగేషనులో ముఖ్యమంత్రి గారికి ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తగా సెక్రటరీలను వేశారు. ఏం చెబుతున్నారంటే, రేపు మళ్లీ సీజనులో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వరు. సెక్రటరీలను మార్చి, ఈ రాష్ట్రంలో 5 ఏళ్లలో చేయలేకపోయాం కాబట్టి, మళ్లీ ఓట్లు వేయండి, మిగిలింది ఏమైనా ఉంటే దోచుకుంటామని. ఎక్స్‌టెన్షన్ ఇవ్వమని ప్రజల వద్దకు పోతారు. ప్రజలేం అమాయకులు కారు. ప్రజలు ఆలోచిస్తున్నారు. లోకల్‌బాడీస్ ఎలక్షన్సులో మొన్న రిజల్ట్స్ చూశారు కదా.

అధ్యక్షా, ఎందుకు గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పలేకపోతున్నానంటే, రైతుల విషయం చెబుతాను. ఈ ప్రాజెక్టులు రైతుల కోసం అన్నారు. ఈ ప్రాజెక్టులు వచ్చేలా లేవు.

( బెల్)

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారే ఒక ప్రైవేటు సంస్థతో మొత్తం సర్వే చేయించారు. 75 శాతం వారికి వ్యతిరేకత వచ్చిందా లేదా అనేది ముఖ్యమంత్రి గారినే చెప్పమని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయాయి. అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. ప్రత్తి, పసుపు, చెరుకు, మిర్చి పంటల పరిస్థితి చూస్తే, రఘువీరారెడ్డి గారు చెప్పేశారు, పసుపుకి ధర ఇవ్వలేమని. ఇదేనా ప్రభుత్వం చేసేది? రూ.500 కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ చేయించి, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఎలక్షన్ మానిఫెస్టోలో చెప్పేరా లేదా? సమాధానం చెప్పమనండి.

అధ్యక్షా, చెరుకు రైతులకు ధర లేక చెరుకు కాలబెట్టుకుంటున్నారు. పంటలు కోస్తే, కూలి కూడా రావడం లేదని చెబుతున్నారు. అంత దయనీయమైన పరిస్థితి చెరుకు రైతులు అనుభవిస్తున్నారు. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు.

అధ్యక్షా, కరువు వచ్చింది. పంటలు ఎండిపోయాయి. తర్వాత వరదలు వచ్చి పంటలు నష్టపోయారు. ముఖ్యమంత్రి గారు ఇంతవరకూ కాంపెన్సేషన్ రైతులకు ఇవ్వలేదు. మళ్లీ వర్షాలు పడి, మళ్లీ పంటలు ఎండిపోయాక ఇస్తారా? ఎంత సమర్థవంతమైన ప్రభుత్వం? మీరు రెవ్యూ చేసుకోరా? ఈ రాష్ట్రంలో రైతులు ఆందోళన పడుతూ వుంటే, చేలు ఎండిపోయే పరిస్థితి ఉంటే, దిక్కు తోచక మళ్లీ వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేకపోతే, ఇంతవరకూ నష్టపరిహారం ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే, ఇంతకన్న చేతకాని ప్రభుత్వం ఇంకొకటి ఉందా అని మనవి చేస్తున్నాను.

జయతీ ఘోష్ కమిషన్, రామచంద్రారెడ్డి కమిషన్, స్వామినాథన్ కమిషన్ ఆన్ అగ్రికల్చర్, కేంద్ర ప్రభుత్వం నియమించిన 'మేనేజ్' సంస్థ రిపోర్టులున్నాయి. ముఖ్యమంత్రి గారు ఒక గంట సమయం ఇవ్వండి.

అధికారుల మీటింగు పెట్టి, రిపోర్టు లన్నీ ఎట్లా అమలు చేస్తారు, రైతులకు ఏ విధంగా మేలు చేస్తారు అనేది ఆలోచించమని ముఖ్యమంత్రి గారిని సవినయంగా కోరుతున్నాను.

చేనేత కార్మికుల వెతలు చూశారు. ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దానికి కారణాలు అన్వేషించడం లేదు. అందుకని ముందు దానికి కారణాలు అన్వేషించాలి. వాటిని అన్వేషించకుండా కేవలం నిద్రపోతున్నారు. ముల్లు కర్ర పెట్టి రైతులు అదిలించినట్లు అదిలిస్తే కాని కదలలేని పరిస్థితిలో ఉంది ఈ ప్రభుత్వ పరిస్థితి. రైతులను అన్యాయం చేయవద్దు. రైతలకు గిట్టుబాటు ధర లేదు.

దేశంలోనే ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. రైతులకు గిట్టుబాటు ధర రాదు. కన్స్యూమర్‌కి ఆ బెనిఫిట్ రాదు. మధ్య దళారులకు లాభం వస్తుంది. అంటే ఈ ప్రభుత్వం దళారుల పక్షాన నిలిచింది కాబట్టి, రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రైతులను జైళ్లలో పెడుతున్నారు. సరసాదేవి కోట్ల రూపాయలు తీసుకువెడితే ఏమీ అనరు. వారి వెనక ఉన్న వారిని అరెస్టు చేయరు. రైతులు పంట కోసం అప్పు తీసుకుంటే, కొల్లాపూరు, కొత్తకోట వంటి చోట్ల రైతులను జైళ్లలో పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిది. వారికి సరసమైన ధర ఇప్పించాలని కోరుతున్నాను.

ఛైర్మన్ : జనార్ధన రెడ్డి గారూ ముగించండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, సంక్షేమం గురించి నేను చెప్పాలి. ప్రభుత్వానికేమైనా పట్టిందా ఇది? నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. మీరు అప్పుడపుడు కలలు కంటూ ఉంటారు. మీ అబ్బాయి కూడా చెప్పాడు, మా నాన్నకి తెల్లవారుఝామున వచ్చిన కలల్ని అమలు చేస్తాడని. అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను, మీ వాళ్ల కోసం ఈస్ట్‌మన్ కలర్‌లో కలలు కన్నా, పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల కోసం కనీసం బ్లాక్ అండ్ వైట్ లో నైనా కలలు కనండి సార్.

ఛైర్మన్ : మనందరం బీదల కోసం పాట్లు పడుతున్నాం. ఇంకా సమస్యలు తీరలేదు. ఇకముందు కూడా కావు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మనందరం చేద్దాం. ముఖ్యమంత్రి గారు వాళ్ల కోసం బ్లాక్ అండ్ వైట్ కలలు కూడా కనడం లేదు. అదే నా బాధ. హాస్టల్సులో విద్యార్థులు చనిపోతున్నారు. ఎక్కడైనా గతంలో వుందా? మీరు 25 శాతం పెంచామంటున్నారు. బయట ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ధరలు 100 శాతం పెరిగితే మీరు 25 శాతం మెస్ ఛార్జీలు పెంచితే ఎక్కడ సరిపోతుంది? బిసిల స్కాలర్‌షిప్పులు మీరు చూశారు. వాళ్లు పరీక్ష ఫీజు కట్టుకోడానికి, రక్తం అమ్ముకుని చదువుకుంటున్నారు. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు. బిసిల పట్ల వివక్ష చూపుతోంది. వాళ్లు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయవచ్చు. ఎన్‌టి రామారావు వెంట పరుగెత్తిన వాళ్లు వారు. ఆ నెపం మీద బిసి లకు అన్యాయం చేసే అధికారం వాళ్లకు లేదు.

ఉ.10.40

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

సర్, చేతివృత్తుల వారి పని అయిపోయింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారు తెగ అడ్వర్‌టైజ్ చేసుకున్నారు.

( తిరిగి అంతరాయం )

కుబుసం సినిమాలో కాంగ్రెస్ పార్టీ వారు పాట పెట్టుకున్నారు. మగ్గం విరిగిపాయె, నడుము విరిగిపాయె, కమ్మరి వారు, కుమ్మరి వారు ఎక్కడకు పాయె అని ఒక పాట పెట్టుకున్నారు. మరి ఆ కమ్మరి, కుమ్మరి, చేనేత, గీత కార్మికుల సంగతి కాస్త చూడమని ముఖ్యమంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. మొత్తం ఈ రాష్ట్రంలో 93 కులాల వారు వెనుకబడి వున్నారని మా లీడర్ చెబుతున్నారు. వారి సంగతి చూడమని నేను కోరుతున్నాను. అట్లాగే గొర్రెల పెంపకం దారులు. వారి గురించి ఒక సంవత్సరం కంటె ముందు నేను ముఖ్యమంత్రి గారితో మాట్లాడాను. విపరీతంగా వర్షాలు పడి ఒక గుంపులో 100 గొర్రెలు వుంటే, అందులో 50 చనిపోయాయి. ముఖ్యమంత్రి గారేమో 3 చనిపోయాయని అంటున్నారు. ఆయనకు ఎవరిస్తున్నారో ఆ సమాచారం మనకు తెలియదు. సరసాదేవి గారికైతే ముఖ్యమంత్రి గారి పేషీ నుంచి చిటికెన వేలి మీద పనులు అయిపోతాయి. మరి వారికి గొర్రెలు, కుమ్మరులు, కమ్మరులు కనిపించరు కదా.

ఇక నిత్యావసర వస్తువుల ధరలను చూసినట్లయితే, ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే, పెట్రోలు ధరలు పెరగవు, డీజిల్ ధరలు పెరగవు, గ్యాస్ ధరలు పెరగవు, రు.100 సబ్సిడీ ఇస్తామని అన్నారు. పెట్రోలు, గ్యాస్, డీజిల్ మీద సెస్సు క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది ? ఎక్కడకు పోతోంది అదంతా ? కనీసం సెస్ అయినా తగ్గించండి. కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురండి. మీరు ధరలను కంట్రోల్ చేయలేనపుడు కనీసం ఆ సెస్ అయినా తగ్గించమని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు ఎన్ని ఇళ్లయినా కట్టుకోమని చెబుతున్నారు. సరే, ఇళ్లు కట్టుకుందామని అక్కడకు వెళితే, ఆ వెళ్లిన వారికి ఇసుక ధర ఎట్లా వుంది, స్టీల్ ధర ఎట్లా వుంది, సిమెంట్ ధర ఎట్లా వుంది ? మనం కొత్తగా ఫ్యాక్టరీని కట్టుకుంటే దానికి ఇప్పటి నుంచే ప్లానా ? వారు కొత్తగా ఫ్యాక్టరీలు కట్టుకుంటే, దానికి ధరలు నియంత్రించరా ? ఎట్లా సార్ ఇది ? ఇసుక, స్టీలు, సిమెంట్ రేట్లు పెరిగాయి. కనీసం రు.50,000 అయినా లేకపోతే ఎట్లా కట్టుకుంటారు సర్ ? ముఖ్యమంత్రి గారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఒక ఇంటికి వెళ్లి పది మంది కూర్చుని ఫోటోలు తీసుకుని, మీ కార్యకర్తలు పది మందికీ దోచి పెట్టకండి. ఊరికే చెక్కులు తీసేసుకుని డబ్బులు దోచుకోకుండా కార్యక్రమాలు చేయమని కోరుతున్నాను.

శాసన సభలో మీ కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్నపుడు మీ శాసన సభ్యులు అడిగితే నేను చిత్తూరు డిడిఆర్‌సి చైర్మన్‌గా వున్నపుడు, రు.2 కోట్ల మేరకు అవినీతి జరిగితే నేను దానిని బయట పెట్టాను. మీకు ఆ దమ్ముందా అని అడుగుతున్నాను. ఇందిరమ్మ కార్యక్రమంలో జరుగుతున్న అవినీతి మీద ఒక కమిటీని వేసేందుకు మీకు దమ్ముందా అని అడుగుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

నేను ఒకటే మనవి చేస్తున్నాను. గవర్నరు గారిచేత అర్ధ సత్యాలు, అసత్యాలూ మాట్లాడించారు. నేను ఏమైనా అసత్యం మాట్లాడానా చెప్పండి సర్.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు భూమి కనిపిస్తే, ఎక్కడైనా ఖాళీ జాగా కనిపిస్తే, ఈ భూమి మనదిరా అంటున్నారు. మరుసటి రోజు ఉదయాన్నే కబ్జా చేస్తున్నారు. గతంలో ఒక నానుడి వుంది. దున్నేవాడిదే భూమి అనే ఒక నానుడి వుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, తన్నేవాడిదే భూమి అంటున్నారు. ఒక పత్రిక మీద ముఖ్యమంత్రి గారికి కోపం వచ్చింది. ఈ రాష్ట్రంలో ఎక్కడా లేనట్లుగా ఒక ఫిలిమ్ సిటీని పెట్టారు. అందులో అసైన్డ్ భూమి వుందని వారు చెప్పారు. వెంటనే యాక్ట్‌కు అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చారు. తీసుకొచ్చిన తరువాత ఎవరు చెప్పారో ఏమో కాని ఇడుపులపాయలో మొత్తం భూమి అసైన్డ్ భూమని చెప్పారు. భూమిని ఎక్కడ దాచుకోగలం ? అటువంటి వారికి వాలంటరీ డిస్‌క్లోజర్ చట్టం తీసుకొచ్చారు. ఇడుపుల పాయలో ఏమైందో కలెక్టర్ గారు మాట్లాడరు. ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడరు, రెవిన్యూ మినిస్టరు గారు మాట్లాడరు. కొండూరు భూముల గురించి మాట్లాడరు.

కాంగ్రెస్ వారికి అసైన్డ్ భూమి కాని, అటవీ భూమి కాని, స్వాతంత్ర్య సమర యోధులకు ఇచ్చిన భూమి కాని, కాందిశీకుల భూమి కాని, కడకు స్మశాన భూమి కాని, కాదేదీ అనర్హం కబ్జాకు అంటారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులకు చెందిన భూములను కొల్లగొడుతున్నారు. హైదరాబాదు, రంగారెడ్డి, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడప, విజయవాడ మొదలైన పట్టణాలలో ముఖ్యమంత్రి గారి బంధువులు భూములను ఆక్రమిస్తున్నారు. దెందులూరుకు ముఖ్యమంత్రి గారి బంధువులు వెళితే, అక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డు విషయంలో ఏమైంది ? వీరి భూములను కాపాడుకోవడానికి అష్టవంకరలూ తిప్పారు. అదే విధంగా, ఎ.పి.ఐ.ఐ.సి. వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

పుప్పాలగూడాలో కాందిశీకుల భూములను రోశయ్య గారు ఏదో విధంగా అన్యాక్రాంతం చేసేసారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

చైర్మన్ : జనార్ధన రెడ్డి గారూ నేను చెప్పేది మీరు వినండి. స్పీకర్ మాట్లాడేటపుడు వినాలి.

( తిరిగి అంతరాయం )

ఆగండి, ఇదేమి పద్ధతి ? మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. ముందు మీరు కూర్చోండి. మీరు మరీ పరుష పదజాలం వాడినపుడు కోపం రాకూడదంటే ఎట్లా ?

డా. నాగం జనార్ధన రెడ్డి : సర్, వారు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారు.

చైర్మన్ : మీరు పేరు పెట్టి అంటూ, గుమ్మడికాయ దొంగలు అంటే ఎట్లా ? దేవత కాళ్లు పట్టుకుంటారో, దెయ్యం కాళ్లు పట్టుకుంటారో అంటే, సి.ఎం. పోయి కాళ్లు పట్టుకోవాలా ? మాట్లాడేటపుడు మనం కొంచం ఆలోచించాలి. ప్రతిపక్షం కాబట్టి కొంచం లిబరల్‌గా వుండాలని వుంటున్నాము కాని, మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

డా. నాగం జనార్ధన రెడ్డి : గురుకుల ట్రస్ట్ భూముల విషయంలో ముఖ్యమంత్రి గారి సోదరుడు ఆ భూమిని ఆక్రమించుకున్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఉ.10.50

ఆ గురుకుల ట్రస్టు ఎందుకు వచ్చిందంటే, పేద ప్రజలకు విద్య చెప్పడానికి అని తెలియజేస్తున్నాను. ఆ భూములను ఆక్రమించుకొంటే, ముఖ్యమంత్రి గారు ఎందుకు మాట్లాడడం లేదని అడుగుతున్నాను.

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారికి సంబంధించిన వారు ఇవి చేస్తున్నారు. చీఫ్ విప్‌గా ఉన్నాయన కబ్జా చేసినప్పుడు......ఆఖరుకి కాంగ్రెస్ వారి కబ్జాలకు భయపడి భూములు కోల్పోయిన వారు అసెంబ్లీ ముందుకు వచ్చి చెట్టెక్కే పరిస్థితి ఈ రాష్ట్రంలోఉందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ఇదే సభలో ముఖ్యమంత్రి గార్కి సంబంధించిన 3090 ఎకరాల భూముల వివరాల లిస్ట్‌ని మీకు ఇచ్చాము. దానిపైన ఇంతవరకు వారి స్పందనలేదు.

(అంతరాయం)

ఛైర్మన్ :- ఎమిటండి ఇది. మీరు బడ్జెటుపై మాట్లాడినప్పుడు, గవర్నర్‌కి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడినప్పుడు ఇదే రిపిటీషన్, రిపిటీషన్ ఏమిటండి ఇది.

(అంతరాయం )

డా.నాగం జనార్ధనరెడ్డి :- నాదర్‌గుల్ భూముల విషయానికి వస్తే, ఇవి జాగీరు భూములు. 1959లో ఈ జాగీరును రాజా శివరాజ్ బహదూర్ గారు ప్రభుత్వ పరం చేసి, దాదాపు రూ.30,35 లక్షలు తీసుకొన్నారు. ఈ శివరాజ్ బహద్దూర్ గార్కి పిల్లలు, వారసులు లేరు. కానీ, ఈ రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తరువాత, ఈ శివరాజ్ బహద్దూర్‌కి వారసులు పుట్టుకు వచ్చారు. వారసులు పట్టుకొొచ్చి ఆ భూమి అన్యాక్రాంతమైపోయింది. ఎవరికంటే, ముఖ్యమంత్రి గారు లా చేస్తే , ఆర్డర్ వేసే అడ్వైజర్‌గారి అనుంగు మిత్రుడు సూర్యప్రకాశరావు గారు......

(అంతరాయం)

ఛైర్మన్:- జనార్ధనరెడ్డి గారు, నేను మిమ్మల్ని మాట్లాడడానికి అలౌ చేయడం లేదు. సి.పి.ఎమ్. సభ్యులు మాట్లాడండి.

(అంతరాయం)

ఇది శాసనసభ. దయచేసి కూర్చోండి. నోముల నర్శింహయ్యగారు మీరు మాట్లాడండి.

శ్రీనోముల నర్శింహయ్య :- సభ ఆర్డర్‌లో లేదు. నన్ను ఎట్లా మాట్లాడమంటారు.

(అంతరాయం)

ఛైర్మన్ :- మాట్లాడితే మాట్లాడండి, లేకపోతే లేదు. వారికి టైమ్ అయిపోయింది. దయచేసి కూర్చోండి.

( కాంగ్రేస్ పార్టీ సభ్యులు ఎన్.దివాకరరావు నుండి అంతరాయం)

ఛైర్మన్ :- దివాకరరావు గారు కూర్చోండి. జనార్ధనరెడ్డి గారు ఇంతకు ముందుకూడా చెప్పాను. ఎవరైనా మాట్లాడితే పాజిటీవ్‌గా మాట్లాడండి. అవతల వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదు. జనార్ధనరెడ్డిగారు మీకు ఇచ్చిన సమయం అయిపొంది. ఇంకా రెండు నిమిషాల్లో ముగిస్తానంటే ఏమి పద్ధతి.

(అంతరాయం)

ఏమి పద్ధతి. హౌజ్ నడిచే పద్ధతి ఇదేనా

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- నేను ఉ.10.05ని.లకు ప్రారంభించాను. నాకు స్పీకర్‌గారు పర్మిషన్ ఇచ్చారు. నాకు కొంచెం సమయం ఇవ్వాలి. ఈ భూముల విషయంలో....

ఛైర్మన్ :- ఏమి భూములయ్యా. అందరి భూములు బాగానే ఉన్నాయి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- కొండూరు భూములను సరెండర్ చేశామని అన్నారు. ఇప్పటికి కూడా ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ఈ విధంగా ప్రభుత్వం చేస్తే మొత్తం బద్‌నామ్ అయిపోతామని మీరే కదా మొన్న చెప్పారు. మళ్లా మీరు మమ్మల్ని మాట్లాడనివ్వకపోతే ఎట్లా. మీరు బయటోమాట అంటున్నారు. మేము లోపల అనకూడదా.

ఛైర్మన్ :- నేను చెప్పేది వినండి. నేను చెప్పిన దాంట్లో మీరు చంకలు గుద్దుకోవాల్సినంత ఏమీ లేదు. అలిగేషన్స్ ఉన్నాయి. వాటిని డిస్‌పెల్ చేయమన్నాను. మీ మాదిరిగా, ముఖ్యమంత్రి గారి బంధువులు, ముఖ్యమంత్రి గారు తిన్నారని నేను అన్నానా నేను. నేను ముఖ్యమంత్రి గార్ని రెక్వెస్ట్ చేశాను, ఇటువంటి వాటిని మనం రానీయవద్దు, జాగ్రత్తగా ఉండాలి అని చెప్పాను. దానికి నెగెటీవ్‌గా తీసుకొని నీవు చెపితే ఎట్లా.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, కొండూరు భూములు నిజంగా సరెండర్ చేస్తే చేయమనండి. లేకపోతే ఉంచుకొంటానంటే ఉంచుకోమనండి. వ్యవసాయయోగ్యంగా చేసుకోమనండి. చట్టాలను ఎదుర్కోమనండి. దానికి మేము చెప్పేది ఏమీ లేదు. ఎస్.ఇ.జడ్.లు వచ్చాయి. ఇవి Self Exploited Zones గా మారాయి. రైతులకు భూములను మిగల్చకుండా ఈ రాష్ట్రం మొత్తం ఎస్.ఇ.జడ్‌లకు, ఐ.టి. పరిశ్రమలకు కేటాయిస్తున్నారు. క్యాష్ అండ్ క్యారీ అంటున్నారు. దానికి 7 ఎకరాల భూమి ఇస్తారు. 'ఇష్టా' అంట, ఇష్టా. మసేజ్ అండ్ బ్యూటీ పార్లర్‌లకు15 ఎకరాలు మసాజ్ కోసం 15 ఎకరాలా. ఒక్కో ఎకరం రూ.30 కోట్లు చొప్పున రూ.450 కోట్లు అవుతుంది. ఎట్లా సార్ ఇది.

ఛైర్మన్ :- ముగించండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- భూములను రక్షించాలి. లోకల్ బాడీస్ విషయానికి వస్తాను. స్కూల్ బిల్డింగ్స్ కట్టుకోడానికి ఒక కమిటి వేసింది. లోకల్ బాడీస్‌లో ఎన్నికైన సర్పంచులను కాదని చెప్పి జి.ఓ. 315ని, 19ని తీసుకు వచ్చారు. ఆఖరుకి బెనిఫిషరీలు ఇళ్ల సెలక్షన్ కావాలన్నా, ఈ కమిటి సభ్యుల వద్దకువెళ్లి చేతులు తడపాల్సిన పని వస్తోంది. ఈ జీ.ఓ.లు చాలా ఘోరంగా ఉన్నాయి. వెంటనే ఈ జి.ఓ.లను విత్‌డ్రా చేయాలని కోరుతున్నాను. మొన్ననే మంత్రి గార్ని, ముఖ్యమంత్రిగార్ని కూడా కోరాము. ఈ ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయవద్దని కోరుతున్నాను.

ఛైర్మన్ :- నోముల నర్శింయ్యగారు మీరు మాట్లడండి.

(అంతరాయం )

శ్రీ నోముల నర్శింహయ్య :- నేను మాట్లాడడానికి రెడీగా ఉన్నాను. సభను ఆర్డర్‌లో పెట్టండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- స్పీకర్ గారు ఇచ్చిన సమాయాన్ని మాకు ఇవ్వాలి.

(అంతరాయం)

నేను ఉదయం 10.05 గం.లకు ప్రారంభించాను. మధ్యలో సభ్యులు అడ్డు పడుతూ అంతరాయం కలిగించారు.

ఉ. 11.00

శ్రీ నోముల నర్సింహయ్య: తమరికి అన్నీ తెలుసు, నన్ను ఏమి చెయ్యమంటారు?

ఛైర్మన్: తెలుసు కాబట్టే మొదలే చెప్పాను. చాలించమని చెప్పాను. మీరు మొదలుపెట్టండి. లేకపోతే నెక్ట్స వారికి అవకాశం ఇస్తాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: (హరిశ్చంద్రాపురం ) పది నిమిషాలు ఇవ్వండి.

ఛైర్మన్: 5 నిమిషాలే. ప్రొవోక్ చెయ్యకుండా మాట్లాడండి. స్పీకర్ సీటుకు గౌరవం ఇవ్వడం నేర్చుకోండి. ఇంకేమి నేరుస్తారు?

డా.ఎన్. జనార్థన్ రెడ్డి: ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణం యువకులు. ఆయన రెండున్నర లక్షల మంది యువకులకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. ఈరోజు యాభై వేల ఉద్యోగాల ఖాళీలు ఏర్పడ్డాయి. వాటిని కూడా భర్తీ చెయ్యడం లేదు. ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వడం లేదు. 5 లక్షల నుండి 10 లక్షల పనులను ఇచ్చారు. ఎవరికి ఇచ్చారో తెలియదు. పేద వాడికి ఒక ఉద్యోగం ఒకటివ్వాలి. మనవారికైతే 5 లక్షలు, 10 లక్షల పనులు ఇచ్చి రాష్ట్రాన్ని పూర్తిగా దోపిడీచేస్తున్నారు. దానినుండి మీరైనా కాపాడండి. పొలిటికల్ రిహాబిలిటేషన్ కోసం వారికి ఉద్యోగాలు ఇవ్వలేకపోతున్నాము కదా అని అందరినీ ఎం.ఎల్.సిలుగా, సర్పంచిలుగా చేయలేకపోయారు కాబట్టి ఈ పనులను చేసుకోనివ్వాలని వ్యవహరించారు. ఏ.పి.పి.ఎస్.సి విషయానికి వస్తే

ఎగ్జామినేషన్స్ సరిగ్గా కండక్ట్ చెయ్యడం లేదు. ఒక డి.ఎస్.సి కూడా సరిగ్గా కండక్ట్ చెయ్యలేకపోయారు. కడప డి.ఎస్.సిలో అవినీతికి ఇంతవరకూ ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. పత్రికలు రాస్తున్నాయి, ప్రతిపక్షం మొత్తుకుంటుంది. నష్టపోయిన అభ్యర్థులు కన్నీళ్ల పాలవుతుంటే వీరి కళ్లలో ఆనందభాష్పాలు వస్తున్నాయి. దీనిని ఒకసారి ఆలోచించాలి. ఐ.ఐ.టిని మెదక్‌లో ఏర్పాటు చెయ్యమని ఎవరు కోరారు? మెదక్‌లో ఉన్న ప్రాధాన్యత ఏమిటి? బాసరలో లేని ప్రాధాన్యత ఏమిటి? ఎందుకు జిల్లాల మధ్యచిచ్చు పెడుతున్నారు? ఇట్లా చేస్తున్నారు కాబట్టి గవర్నర్ గారు ప్రవేశపెట్టిన తీర్మానం పై ధన్యవాదాలు చెప్పాలా? రాష్ట్రం మొత్తం అల్లకల్లోలం అవుతుంది. దీనిని మరొకసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్దమనస్సుతో ఆలోచించి బాసరలో ఐ.ఐ.టిని ఏర్పాటు చెయ్యాలని కోరుకుంటున్నాను.

వైద్యం విషయానికొస్తే ప్రస్తుతం వైద్యశాఖ మంత్రి గారు సభలో లేరు. అదే విధంగా హాస్పటల్స్‌లో డాక్టర్స్, నర్సులు లేరు. రాష్ట్రం నుండి ఎప్పుడో పోయిన పోలియో కేసులు మరలా వచ్చాయి. చికున్ గున్యా కూడా మళ్లీ వచ్చింది. అదే పోతుందని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. పేదవాడికి కాళ్లు, చేతులు పోతున్నాయి. ఆఖరికి మన అసెంబ్లీలో ఒక శాసనసభ్యునికి ఒక సహాయకుడిని తోలారు. చికున్ గున్యా రావడం వల్ల ఆ శాసనసభ్యునికి అంకె వెయ్యడానికి కూడా రావడం లేదని వేరే వారిని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో పరిస్థితి ఇట్లా ఉంది. రాబిస్ వ్యాక్సిన్ వంటివి లేవు. మెడికల్ ఎడ్యుకేషన్‌లో మొత్తం సీట్స్ పోయే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రంలో మెడికల్ ఎడ్యుకేషన్‌ని కాపాడాలి. నర్సింగ్‌ను గాలికి వదిలేస్తున్నారు. ఇష్టం వచ్చినట్లుగా పర్మిషన్స్ ఇచ్చుకుంటూ పోయారు. ఎక్కడా టీచింగ్ స్టాఫ్ లేరు. అక్బర్ గారు కూడా మొన్న చెప్పారు. ఎక్కడా టీచింగ్ స్టాఫ్ లేకుండా పుట్టగొడుగుల లాగ నర్సింగ్ స్కూల్స్, కాలేజీలు పుట్టుకొస్తున్నాయి.

ఇండస్ట్రీస్ విషయానికి వస్తే, వోక్స్ వేగన్ తరువాత ఇండస్ట్రియలిస్ట్స్ ఇక్కడకు రావడానికి భయపడుతున్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని చూసి బయట వారు ఒక్కరు కూడా రావడం లేదు. ఆర్.టి.సి విషయానికొస్తే ఎన్నికల ముందు మీరు ఏమి చెప్పారో ఆలోచించండి. మేము ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆర్.టి.సి కార్మికులు. ఈరోజు వారి నెత్తిన శఠగోపం పెట్టారు. డిపోలు మూసివేశారు. ఈరోజు ప్రభుత్వం దానికి సమాధానం చెప్పుకుంటుంది. వాటిని ఎందుకు మూసివెయ్యవలసి వచ్చింది. ఆరోజు ఏమి చెప్పారో, ఈరోజు ఏమి చేశారో ఒకసారి ఆలోచించండి. ఏ.పి. హౌసింగ్ బోర్డును మూసివేస్తున్నారు. DIL అనే ఒక సంస్థను ఏర్పాటు చేసి ప్రైవేట్, పబ్లిక్ పార్టిసిపేషన్‌లో హౌసింగ్ బోర్డు భూములన్నీ వారికి ఇస్తారా అండీ? ఇది ఒక రకమైన రియల్ ఎస్టేట్ కరిక్యులమ్. ఎన్ని వేల కోట్లరూపాయల చేతులు మారుతాయో ఒకసారి ఆలోచించాలి. ప్రైవేట్ పబ్లిక్ పార్టిసిపేషన్‌లో హౌసింగ్ బోర్డును ఉంచుతున్నారా తీసి వేస్తున్నారా? దాని పరిస్థితి ఏమి అవుతుందో తెలియజెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారి పైన ఉన్నది.

అలాగే ఎలక్ట్రిసిటీ విషయం గురించి రెండు మాటలు చెప్పాలి. నిన్న బొమ్మరాజుపేట మండలానికి వెళ్లాను. అక్కడ రైతుల చేలన్నీ ఎండిపోయాయి. రైతులు గగ్గోలు పెడుతున్నారు. అక్కడ ఏడు గంటల కరెంటు కాదు కదా నాలుగు గంటలు, మూడు గంటలు, రెండు గంటలు కూడా ఇవ్వడం లేదు. కరెంట్ ఇవ్వని పరిస్థితి ఉంది. అక్కడికి బుడగ జంగాల వాళ్లు కొంతమంది వచ్చి మమ్మల్ని కలిసారు. వారు ఏమి చెప్పారంటే, తాము ఏదో భిక్షాటన చేసుకొని నాలుగు రూపాయలు సంపాదించుకొని వస్తే, ఒక బల్బు ఉన్న వారందరికీ కరెంట్ ఉచితమని అనుకుంటే ఈ ప్రభుత్వం వారిపై 2600/-. 3000/- పెనాల్టీ రూపంలో వేశారని చెప్పారు.

ఛైర్మన్: తొందరగా కంక్లూడ్ చెయ్యండి.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: కంక్లూడ్ చేస్తాను. ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎట్లా ఉందంటే, కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు, మంత్రి పదవుల కోసమని ఏడు గంటలు కాదు మూడు గంటల కరెంట్ ఇచ్చినా సరిపోతుందని అంటున్నారు. వింటర్‌లో పవర్‌కట్ ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఉందా? పసివారి పాపం తగులుతుంది. చదువుకోలేక వారు ఏడుస్తున్నారు. రైతులంతా తమ కర్మ ఇట్లా ఉందనుకొని కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొంతమంది కరెంట్ తీగలు పట్టుకొని చస్తున్నారు. ఈ పరిస్థితిని చూడమని చెబుతున్నాను. మా మంత్రి గారు మరలా రెండు గంటల కోత ఉంటుందని చెబుతున్నారు. రోడ్ల విషయానికొస్తే, ఎవరైనా కనేందుకు హాస్పిటల్‌కి వెళ్లడానికి, బస్సు గాని జీపు గాని వెళ్లే పరిస్థితి లేదు. రోడ్లన్నీ గతుకుల మయం అయ్యాయి. బస్సుల్లో, జీపుల్లో కాన్పు అయ్యే పరిస్థితి ఉంది.

లా అండ్ ఆర్డర్ విషయానికొస్తే, మాఫియా గ్రూప్స్ పెరిగిపోతున్నాయి. యాంటి సోషల్ ఎలిమెంట్స్‌కు స్వేచ్ఛ వచ్చింది. గౌరు వెంకటరెడ్డి కేసు విషయంలో జి.ఒ ఎట్లా వచ్చింది. సుప్రీంకోర్టు ఏ విధంగా మొట్టికాయలు వేసిందో తమకు తెలుసు. కొంతమందికి జైల్స్ స్టార్‌హోటల్స్ లాగ మారిపోతున్నాయి. ఈరోజు జైల్స్ నుండి ల్యాండ్స్ డీల్ చేస్తున్నారు. స్త్రీలను, పసిపిల్లలను లైంగిక వాంఛలు తీర్చమని, వారిని మర్డర్ చేసే పరిస్థితి ఉందంటే మనం ఎక్కడికి పోతున్నామో ఆలోచించాలి. సెకెనుకు ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నో హత్యలు, దోపిడీలు, మానభంగాలు, దొంగతనాలు జరుగుతున్నాయి. బందికూట్స్ మాదిరిగా చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఒక మంత్రి గారు తన అల్లుడు వైజాగ్‌లో పట్టుబడితే దానికి కూడా చంద్రబాబు నాయుడు గారు కారణమని అంటున్నారు.

ఛైర్మన్: చాలు, నర్సింహయ్య గారు! మీరు మాట్లాడండి.

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి: రెండు నిమిషాలలో కంక్లూడ్ చేస్తాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: 11.15 వరకూ మాట్లాడే అవకాశం ఇవ్వండి. కంక్లూడ్ చేస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను మాట్లాడడానికి రెడీగా ఉన్నాను. Disturbance ఉంటే నేను మాట్లాడలేను.

ఛైర్మన్: 5 నిమిషాలలో ముగించకపోతే మైక్ కట్ చేస్తాను.
ఉ.11.10

అధ్యక్షా, ఈ ప్రభుత్వంలో పత్రికా స్వేచ్ఛ మీద దాడి జరుగుతోంది. జీవో 838 ఇష్యూ చేశారు. దాని మీద ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టి కూడా పెట్టలేదని ఈ సభను తప్పుదోవ పట్టించే పరిస్థితి కూడా కనిపిస్తోంది. జీవో ఐదు లాంటి ఉత్తుత్తి జీవోలు ఇస్తున్నారు. జీవోలు ఎందుకు ఇస్తున్నారో ఎందుకు రద్దు చేస్తున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. అదేవిధంగా హోం గార్డ్స్ పరిస్థితి టోటల్‌గా అడ్డా మీది కూలీల బ్రతుకు అయిపోయింది. వాళ్లకు రోజుకు వంద రూపాయలిస్తున్నారు. రోజూ పని చేసే రోజు కూలికి

ఇచ్చే విధంగా వాళ్ల పరిస్థితి వుంది. ఇక పోలీసు కాన్‌స్టేబుల్స్ తమ బత్తాల కోసం ముఖ్యమంత్రి గారికి సన్మానం చేసే పరిస్థితికి వచ్చారు. అదేవిధంగా వేమన యూనివర్సిటీలో అపాయింట్‌మెంట్స్ కోసం వారికి అనుకూలమైన వారిని నియమించటం కోసం నిబంధనలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ రోజు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషనరేట్‌లో కాని ఏ సీ బీ లో కాని ముఖ్యమంత్రి గారి కనుసన్నల్లో జరుగుతున్నాయి కాబట్టి అవినీతిని నిరోధించే కార్యక్రమాలే లేవు. ఇక ఈ మంత్రి వర్గం గురించి ఈ రోజే పేపర్లలో చూశాము. సార్, ఒక సర్వే చేయించారట. ముఖ్యమంత్రి గారు ఇండియా టుడే నిర్వహించిన మొట్టమొదట నిర్వహించిన సర్వేలో రెండవ స్థానంలో వున్నారు. కాని ఇప్పుడు పదవ స్థానానికి పడిపోయినట్లున్నారు. ఇండియా టుడేలో మంత్రి వర్యులు ఎంతో మంది అవినీతికి పాల్పడుతున్నారని కూడా చెప్పారు. మంత్రి వర్గం అవినీతిని తొలగించాలి కాని అవినీతికి పాల్పడితే ఎట్లా సార్?

చైర్మన్ః ఓపికకు కూడా హద్దు వుంటుంది. దేనికైనా ఒక మర్యాద, పద్ధతి వుంటుందండీ.... కేటాయించిన టైం కంటే ఎక్కువ సేపు మాట్లాడుతూనే వుంటారా? ఇవ్వాళ హౌస్ యొక్క బిజినెస్ కంప్లీట్ కావాలా వద్దా? త్వరగా కంక్లూడ్ చేయండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మూడు నిమిషాల్లో కంక్లూడ్ చేస్తాను సార్ ...... ఈ ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామన్నారు. కాని ఇవ్వాళ ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే. మహిళలైతే ఆందోళన చెందుతున్నారు. ఇవ్వాళ ఎవరి పుణ్యమో కాని ...... గవర్నర్ గారి ప్రసంగానికి నేను ఎందుకు ధన్యవాదాలు తెలుపలేకపోతు న్నానో ఒకసారి మనవిచేస్తున్నాను. కుంభకోణాల మీద కుంభకోణాలు..... సరసా దేవి లాంటి వారు ఈ రాష్ట్రంలో పరిపాలన సాగించే పరిస్థితి వచ్చింది. సార్, భూ ఆక్రమణలు, భూకబ్జాలు ..... దానికి ప్రభుత్వం మద్దతు తెలుపుతున్నది. దానికి నిరసనగా, భూ కేటాయింపుల్లో అవినీతి వున్నది. దానికి నిరసనగా, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వానికి నిరసనగా, ఈ ముఖ్యమంత్రి వెళ్లిపోతున్నందుకు నిరసనగా, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు రానందుకు, పెరిగిన రైతుల ఆత్మహత్యలకు, చేనేత కార్మికుల ఆకలిచావులకు, ఆత్మహత్యలకు నిరసనగా, సంక్షేమాన్ని సంక్షోభంగా చేసినందుకు నిరసనగా, ఆర్టీసీ డిపోలను మూసివేసినందుకు నిరసనగా, ఓబీసి రిజర్వేషన్లు అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసనగా, మీ అవినీతికి భయపడి ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రానందుకు నిరసనగా, అదేవిధంగా.......

చైర్మన్ః అన్నీ కలిపి చెప్పి సింగల్ నిరసన తెలుపవచ్చు కదా?

డా. ఎన్. జనార్ధన రెడి అదేవిధంగా ఎలక్ట్రిసిటీ సరిగా ఇవ్వలేక పంటలు ఎండిపోయి పసిపిల్లలు ఏడ్చినందుకు నిరసనగా, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించినందుకు నిరసనగా, భూ ఆక్రమణ జీవోలు ఇస్యూ చేసినందుకు నిరసనగా, కాంగ్రెస్‌కార్యకర్తలకు జేబులు నింపే జీవోలు ఇస్యూ చేసినందుకు నిరసనగా, బాసరలో ఐఐటి పెట్టనందుకు నిరసనగా, బాబ్లీ ఆపనందుకు నిరసనగా.....

(ప్యానల్ స్పీకర్ శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

చైర్మన్ః జనార్ధన్ రెడ్డి గారూ, you can't read a list like this. మీరు కూడా అర్థం చేసుకోవాలి. దయచేసి మీరు పూర్తి చేయండి.

డా.నాగం జనార్ధన రెడ్డిః కంక్లూడ్ చేయనివ్వండి సార్..... హాస్పిటల్స్ అన్నీ అనారోగ్యానికి గురి అయినందుకు నిరసనగా నేను ఒకటే అడుగుతున్నాను. ఇవ్వాళ ఈ ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. ఇంతకుముందు పురుషోత్తమరెడ్డి గారు ఆ చైర్‌లో కూర్చున్నారు సార్ ..... ఒకవైపు ఆయన, జనార్ధన రెడ్డి గారు ఏమన్నారు సార్ ...... మా మాటలు మీకు వినపడకపోయె. కనీసం వాళ్ల మాటలైనా వినండి సార్ ...... మీ ఇంకొక ఎంఎల్ఏ గార్లైన మాగంటి బాబు గారు ఏం చెప్పారు? పది పర్సెంట్ తీసుకుంటున్నారు మా ఎంఎల్ఏలు అని అన్నారు....(మైకు కట్ అయింది)

చైర్మన్ః జనార్ధన రెడ్డి గారూ , you spoke beyond the time allocated to you. That is not good. You have been given sufficient time. That is enough. Please sit down. పద్మారావు గారూ మీరు మాట్లాడండి........

శ్రీ టి.పద్మారావ్ ః అధ్యక్షా, నల్గొండ జిల్లా ఫ్లోరోసిస్ సమస్యను ముఖ్యమంత్రి గారు సరిగా అర్థం చేసుకోలేదని ఇందాక సభలో వారు చేసిన బహిరంగ ప్రకటనను బట్టి తెలుస్తున్నది .........

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

చైర్మన్ః మీరు దయచేసి కూర్చోండి ...... వేరే మెంబర్‌కు అవకాశమిచ్చినప్పుడు మీరు ఈ విధంగా ఇంటర్వీన్ కావటం కరెక్ట్ కాదు. దయచేసి కూర్చోండి. This is very unfair. You can't stall. You can't stand like this.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు తమ సభ్యుడు డా.ఎన్.జనార్ధన రెడ్డి గారికి మైకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు.)

చైర్మన్ః ప్రతిరోజూ ఈ విధంగా చేయటం సబబా? దిసీజ్‌నాట్‌కరెక్ట్....... ఆల్‌మోస్ట్ వన్ అవర్ టెన్ మినిట్స్ టైం ఇచ్చాము. దిసీజ్ నాట్ కరెక్ట్....... దయచేసి మీరు వెళ్లి కూర్చోండి...... పద్మారావు గారూ, మీరు మాట్లాడండి.......

శ్రీ టి.పద్మారావ్ ః (సికిందరాబాదు) గొంతు మాక్కూడా వుందండీ...... అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు నల్గొండ ఫ్లోరోసిస్ సమస్యకు సంబంధించి కేవలం గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించడం ద్వారా ఆ సమస్య పరిష్కారమౌతుందనడం సరికాదు.

ఉ..11.20

(టిడిపి సభ్యులు పోడియం వద్ద నుండి తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు. )

చైర్మన్ః స్పీకరుగారు 30 నిమిషాలు కేటాయించారు. వారు ఒక గంటా పది నిమిషాలు మాట్లాడారు. ఇంటరప్షన్స్‌తో ఒక గంటా ఇరవై నిమిషాలు మాట్లాడారు. మిగతా సభ్యులందరికీ అవకాశం కల్పించాలి. ఆ బాధ్యత మీపై ఉంది. Please don't behave like this.

శ్రీ టి .పద్మారావుః అధ్యక్షా .........

(టిడిపి సభ్యులు మరల పోడియం వద్దకు వచ్చి డా.ఎన్. జనార్ధన్ రెడ్డిగారికి రెండు నిమిషాలు మాట్లాడడానికి అనుమతించి మైకు ఇవ్వాలని అంతరాయం కలిగించసాగారు.)

ఛైర్మన్: నేను జనార్ధన్‌రెడ్డిగారితో మాట్లాడుతాను మీరు వెళ్లి సీట్లలో కూర్చోండి. I can only advise you. I will permit you.

(టిడిపి సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో అత్యున్నతమైన పేషీ ముఖ్యమంత్రిగారి పేషీ. ఇది అందరికీ ఆదర్శంగా ఉండాలి. ఈ రోజు పేపర్‌లో ఏమి చూస్తున్నాము. కాంగ్రెసు ఎమ్‌పి గారు ఏమి వ్రాశారో చూడండి. సూరీడు స్థాయి ఏమిటి? సైన్స్ మాస పత్రిక పేరుతో రు.5 కోట్లు స్వాహా అవినీతి డిస్కవరీ ..........

(అంతరాయం)

ఛైర్మన్: మీరు పేపర్ చదువుతానంటే మైకు ఇవ్వను.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: పేపర్‌లో వ్రాశారని చెబుతున్నాను. నేను దాని జోలికి పోవడం లేదు. క్లియర్‌గా సి.ఎమ్. పేషీ అండతో ఈ అవినీతి బాగోతం జరుగుతుంది. సిఎమ్ పేషీ ఆదర్శంగా ఉండవలసింది పోయి అవినీతితో ఒక సామాన్య మహిళ ఈ రాష్ట్రంలో ఇంత అవినీతి చేసిందంటే ముఖ్యమంత్రిగారు ఎందుకు మాట్లాడడం లేదు? ముఖ్యమంత్రిగారు దీనికి వివరణ ఇవ్వవలసిన బాధ్యత ఉందా, లేదా? ఈ అవినీతి ఆరోపణలు వచ్చిన ఆయనకు బాధ్యత లేదా? ఈ సభ ముగిసే లోపల ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. రోజుకు ఒక కుంభకోణమా? ముఖ్యమంత్రిగారి పేషీ పూర్తిగా అవినీతిమయం అయితే ఎలా?

శ్రీ టి. పద్మారావు: అధ్యక్షా , నల్గొండ ఫ్లోరైడ్ సమస్యను ముఖ్యమంత్రిగారు సరిగా అర్థం చేసుకోలేదని ఇంతకుముందు సిఎమ్‌గారు చేసిన ప్రకటనను బట్టి తెలుస్తుంది. కేవలం గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందనేది కరెక్ట్ కాదు. ఫ్లోరోసిస్ వ్యాధి పది శాతం త్రాగునీటి ద్వారా వస్తే, 90 శాతం తినేతిండి ద్వారా వస్తున్నది. వాగులు, కుంటలు, చెరువుల నీళ్లలో కూడా ఫ్లోరైడ్ ఉన్నది. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికై 200 టిఎమ్‌సిల కృష్ణా నీటిని నల్గొండ సాగుకై కేటాయించాల్సిన అవసరం ఉన్నది. దేశానికి స్వాతంత్రం రాకముందు నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఉందని ప్రపంచానికి తెలిసింది. గత యాభై సంవత్సరాలలో ఎన్నో ప్రాజెక్టు నిర్మించారు. అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాల భూమికి సాగునీటి వసతి కల్పించే ప్రయత్నాలు చేశారు, ఇప్పుడు చేస్తున్నారు. ఫ్లోరైడ్ పీడిత , కరువు పీడిత ప్రాంతమైన నల్గొండ జిల్లాకు అదనంగా 200 టిఎమ్‌సిల నీటిని కృష్ణా నది నుండి కేటాయించాలి. వృధాగా సముద్రంలోకి వెయ్యి టిఎమ్‌సిల నీరు ప్రతి యేటా కలుస్తున్నదని మొన్న సంక్రాంతి రోజు మంత్రి పొన్నాల లక్ష్మయ్య జూబ్లీ హాల్‌లో అన్నారు. అదే నిజమైతే ఆ వృధా నీటిలో నుండి 200 టిఎమ్‌సిల నీటిని కేటాయిస్తే వచ్చే నష్టమేమిటి? కృష్ణా బేసిన్‌లో లేని పోతిరెడ్డిపాడుకు 120 టిఎమ్‌సిల నీరు ఇస్తున్నప్పుడు కృష్ణా బేసిన్‌లో వున్న తెలంగాణాకు నీళ్లిస్తే వచ్చే ఇబ్బంది ఏమిటి? తెలంగాణా యెడ వివక్ష కొన సాగింపే నల్గొండకు నీళ్లివ్వకపోవడం అని తెలుస్తుంది. గవర్నర్ ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేదనేది గవ

ర్నర్ ప్రసంగం నిరూపిస్తున్నది. బూటకపు వాగ్దానాలకు, అబద్దాల ప్రచారానికి అంకితమైన ఈ ప్రభుత్వం చివ రికి రాష్ట్ర గవర్నర్‌తో కూడా అబద్దాలు చెప్పించే స్థాయికి దిగజారింది.

శాసనమండలి గురించి చెబుతూ మేధావులు, రాజనీతిజ్ఞులకు ఒక పాత్రను కల్పించడానికి వేదిక అని గవర్నర్ ప్రసంగంలో చెప్పిన ప్రభుత్వం ఎందరు మేథావులను గవర్నర్‌గారిచే సభకు నామినేట్ చేయించిందో చెప్పాలి. మొన్న నామినేట్ చేసిన ఆ 12 మంది నామినేటెడ్ సభ్యులు ఏ ఏ రంగాల్లో నిష్ణాతులో ప్రావీణ్యులో చెప్తే మేము వారి దగ్గరికి వెళ్లి వారి నుండి విజ్ఞానాన్ని ఆర్జిస్తాము. భూ కబ్జాకోరులు, పోలీసు కేసుల్లో ఉన్న వారిని కూడా గవర్నర్‌చే నామినేట్ చేయించినట్లు పత్రికలలో వచ్చింది, మాకు కూడా కొంత తెలిసింది. ఇక ఇతర అంశాలలోకి వెళ్తే రైతులు పెట్టిన పెట్టుబడులకు సహేతుకమైన రాబడులు పొందేందుకోసం ప్రభుత్వం కట్టుబడి వుందని మరో అబద్దాన్ని గవర్నర్‌తో చెప్పించారు.

నిన్ననే మెదక్ జిల్లాలో విఠల్ రెడ్డి అనే చెరుకురైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో పత్తి , వరి పండించే రైతులు వేలాదిగా తెలంగాణాలో ఆత్మహత్యలు చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు చెరుకు రైతుల వంతు వచ్చింది . కేవలం ప్రభుత్వ అసమర్థత వల్ల చెరుకు రైతుల సమస్యలకు కారణం . చక్కెర కర్మా గారాలను ప్రయివేటు పరంచేసి, ఆ కంపెనీల ప్రయోజనాల కోసం చెరుకు రైతులను బలిపెడుతున్నది ఈ ప్రభుత్వం . పండించిన చెరుకును కంపెనీలు కొనకపోతే పొలాల్లోనే తగులపెడుతున్న దీనస్థితి రైతులది. కని పెంచిన బిడ్డలను తమ చేతులతోనే గొంతు నులిమి చంపుకున్న తీరుగా ఈ పరిస్థితి ఉంది. చెరకు రైతుల సమస్యల్ని వెంటనె పరిష్కరించకపోతే రాబోయే రెండు మూడు నెలల్లో తెలంగాణాలో వందలాది రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉన్నది. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుంది.

జలయజ్ఞం గురించి గవర్నర్ ప్రసంగంలో చెప్పినవి చాలా వరకు అబద్దాలని చెప్పక తప్పదు. బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయల కేటాయింపులతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం ఆచరణలో రైతులకు సాగునీరు అందించడంలో విఫలమవుతున్నదని ఈ మూడేళ్ల అనుభవం నిరూపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించిన సాగునీటి ప్రాజెక్టులు మూడేళ్లయినా పూర్తి కాలేదు. రైతుల పొలాల్లోకి నీరు పారలేదు నత్తనడక పనులు చూస్తే ఎప్పటికీ నీరొస్తుందో తెలియదు. నీరు – మీరు పేరుతో ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం, జలయజ్ఞం పేరుతో నేటి రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం రెండూ కూడా తెలంగా ణాను ఎడారిగా మార్చే జల విధానాలను అనుసరిస్తు న్నది. నల్గొండ, ఖమ్మం, కృష్ణా డెల్టా ప్రాంతాలను ఎడారిగా మార్చడానికే పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు సుమారు 250 టిఎమ్‌సిల నీటి మళ్లింపు . తెలంగాణాలో లక్షలాది ఎకరాలకు అదనంగా సాగునీరిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆచరణలో ప్రస్తుతం సాగునీరందే ప్రాంతాలను బీళ్లుగా మార్చడానికి కుట్ర చేస్తున్నది.

ఉ. 11.30

జలయజ్ఞంలో తెలంగాణను సమిధను చేసి రాయలసీమకు కృష్ణానదిని మళ్లించే కుట్ర జరుగుతున్నది. కృష్ణా, గోదావరి నదీజలాల్లో తెలంగాణా వాట ఎంతో చెప్పడం లేదు ఈ ప్రభుత్వం. నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మిస్తామని చెప్పడం - ఎలాంటి డ్యాంలు, ఆనకట్టలు నిర్మించకుండానే కాల్వలు త్రవ్వడం ప్రజలను మభ్య పెట్టడానికి కాదా?

తెలంగాణా ప్రాజెక్టుల పై ఈ ప్రభుత్వానికి నిజంగా ప్రేమ ఉంటే నికర జలాల్లోంచి కేటాయింపులు ప్రకటించాలి. సాగునీటి రంగంలో తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలను బయటపెడతామనే భయంతోనే బడ్జెట్ సెషన్‌లో నీటిపారుదల పద్దుపై చర్చను రాకుండా చేయగలిగిందీ ప్రభుత్వం. గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి గారు వందలాది మైళ్ల పాదయాత్ర సందర్భంగా కార్చిన మొసలి కన్నీళ్లను చూసి, తెలంగాణ నినాదాన్ని చూసి ప్రజలు అధికారం కట్టబెట్టారు. అయిదేళ్ల పాలనలో మూడేళ్లు గడిచినా ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. మరో రెండేళ్లలో ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయనే నమ్మకం కూడా ప్రజలకు లేదు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని గవర్నర్ గారిచే మరో అబద్ధం చెప్పించారు. సిరిసిల్లలో ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల్లో 130 మంది కుటుంబాలకు నేటికీ నష్టపరిహారం చెల్లించనేలేదు. 610 జి.ఒను అమలు చెయ్యడంలో ఈ ప్రభుత్వం 100 శాతం విఫలమైయ్యింది. నల్గొండలో పంట పండించే తిండి గింజలలో తొంభై శాతం ఫ్లోరైడ్ ఉంది. కాబట్టి నల్గొండ జిల్లాకు రెండు వందల టి.ఎం.సిల కృష్ణా నీటిని కేటాయించాలని కోరుతూ గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించినందుకు నరసన తెలుపుతూ కూర్చుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించి ఇది రెండవసారి మాట్లాడడం. తమరు కూడా థరోగా చదివి ఉంటారు. ఒక్క మొదటి పేజీలో మాత్రం మార్పు వచ్చింది. మిగిలిన పేజీలన్నీ యథాతథంగా ఉన్నాయి. మక్కీ టు మక్కీ ఉంది. సరే, ఇది మనకు సాంప్రదాయం. ఇప్పుడు ఇంకొక సభ ఏర్పడింది. అది పెద్దల సభ. మొన్న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ఈ ప్రభుత్వానికి, ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలా, శాసనసభను విశ్వాసంలోకి తీసుకోవాలా, ప్రజా సమస్యలను చర్చించడానికి మన ఆలోచనలను ఇటు మరలించాలా, మన అధికారులు చెప్పింది వినొద్దు అని అనుకుంటే ఖచ్చితంగా ఈ ఉపన్యాసంలో మార్పు ఉండేది. దురదృష్టం ఏమిటంటే, ప్రజలను చూసే పరిస్థితి లేదు. గవర్నర్ గారి రెండవసారి ప్రసంగానికి 17 సవరణలు ఇచ్చాము. వారు మరచిపోయారు, అధికారులు మరచిపోయారు. 17 సవరణలిచ్చి ప్రజాసమస్యలను గుర్తించడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్ప చెప్పాము. గతంలో కూడా సవరణలు ఇచ్చాము. మళ్లీ ఇచ్చాము. అయినాసరే, ఈ ప్రభుత్వం ఏ రకంగా కూడా వినడానికి సిద్ధంగా కనపడడం లేదు. ప్రధానమైన సమస్య ఏమిటంటే, గవర్నర్ గారి ప్రసంగం అనేది ఈ ప్రభుత్వ తీరుతెన్నులు, జరిగిన పాలన, జరగబోయే పాలనకు సంబంధించిన దిక్సూచి. ఈ దిక్సూచిలో సూచిలేదు. సూచిలేకుండా ఇంత పెద్దగా చేసామంటే ఇంతకంటే దయనీయ పరిస్థితి లేదు. మా దగ్గర ఎప్పుడూ అంటుంటారు. ఆ ఇంటి ముందుకి వెళ్లి చూస్తే ఆ ఇల్లు తీరునిబట్టి, ఇంట్లో ఉన్న వారు ఎంత సభ్యత గలవారు, ఎంత విజ్ఞత గలవారు అనేది తెలుస్తుందట. గవర్నగారి చేతి చదివించిన ఈ ప్రసంగాన్ని చూస్తే, ఈ ప్రభుత్వానికున్న తీరుతె న్నులు, ప్రజల మీద విజ్ఞత, ప్రజలకు సంబంధించి ఆలోచించే విధానం అర్థం అవుతుంది. మూడు సంవత్సరాల క్రింద ఇక్కడ మాట్లాడినప్పుడు ఏమేమి వాగ్ధానాలు చేశారు? ఎన్నికల ముందు ఏమి వాగ్ధానాలు చేశారు, ఎన్ని నెరవేర్చారు, ఎన్ని నెరవేర్చలేకపోయారు, వీటికి కారణాలు ఏమిటని అన్వేషించుకోడానికి వారికి సమయం దొరకలేదు. అందువల్ల అన్ని వర్గాల ప్రజలలో ఆందోళన వచ్చింది. ఆఖరికి డబ్బు దాచుకోవడానికి కూడా ఆందోళన పడుతున్నారు. బస్తాలకు బస్తాలు ఎక్కడ దాచుకోవాలో తెలియక వారు ఆందోళన పడుతున్నారు. ఇన్ని రకాల ఆందోళనలకు, అశాంతికి, ప్రాంతాల మధ్య ప్రాంతాలకు చిచ్చు రేపడానికి కారణం ఎందుకు అవుతున్నారో ఈ ప్రభుత్వం ఆలోచించుకునే దశలో లేదు. ఎదో వీళ్లు వచ్చిన తరువాత ఓట్లు వేయగానే మొత్తం సంచులు మూటకట్టుకొని ఇక్కడ విడిచారని నేను అనడం లేదు. ఇది బాగా ఎస్టాబ్లిష్ అయిన యంత్రాంగం. ఆ యంత్రాంగం మీద మీ పాలన వచ్చింది. మీ పాలన ఎట్లా ఉందో

ఒకసారి చూడండి. ఇంతకు ముందు మా మిత్రులు అవినీతికి సంబంధించి బాగా చెప్పారు. ప్రాజెక్టుల విషయంలో చెప్పారు. డిపెప్‌కు సంబంధించి కూడా చెప్పారు. సర్వ శిక్ష అభియాన్ సార్ అది. ఎక్కడ శిక్ష , ఏమి సర్వం, ఏమి శిక్ష, ఏమి అభియాన్ సార్? ఎందుకోసమిది అనేది తెలియడం లేదు. ఎంత కిరాతకం అంటే, సరస్వతి డబ్బు సార్ అది. సరస్వతి డబ్బులో కూడా దుర్మార్గమేనా? ఎటు వైపు చూసినా ఈ రకమైన ఆందోళన కనబడుతుంది. ఈ ప్రభుత్వం ఆలోచనా రాహిత్యంగా ఉంది. ఏందిరా కాక అంటే, ఎప్పటి ఆటే ఆడుతున్నామనట్లు ఉంది. ప్రధాన ప్రతిపక్షం ఏదైనా పోస్ చేస్తే, మీరు చెయ్యలేదా అని అంటున్నారు. అది ఏమైనా సమాధానం అవుతుందా? మా రాఘవులు గారు ప్రాజెక్టుల గురించి మాట్లాడినప్పుడు దీంట్లో చాలా అవినీతి ఉందని అన్నారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయల అవినీతి ఉందని అంటే, సర్కారు ఉలిక్కి పడింది. సి.పి.ఐ (యం) పార్టీకి పెద్ద నోటీసు ఇచ్చారు. నోటీసు ఇవ్వడానికి వీలు లేదు. ఇప్పటి దాకా ఎన్ని వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి? మీ పాలనలో మీరు ఉన్నారు.

ఒకవైపు నుండి ఎస్.ఇ.జెడ్లు అంటున్నారు. అక్కడ భూముల ధరలు పెరిగాయి. మరొక వైపు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, అమ్మేసుకొని కోట్లాది రూపాయలు గడిస్తుంటే ఈ ప్రభుత్వానికి ఆలోచన రావడం లేదు. అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. చిన్న సమస్యను పరిష్కారం చేసుకోలేనటువంటి దీనావస్తలో ఉన్నాము. నిన్న ఉపాధ్యాయులకి సంబంధించి స్పాట్ వాల్యుయేషన్‌ను బహిష్కరించారు. ఇది గొప్పతనమా? ప్రభుత్వ చేతకాని తనం కాదా! పరిష్కారం చెయ్యడానికి అన్ని రాజకీయ పక్షాలకు సంబంధించిన మేధావుల సలహా తీసుకోలేకపోయారా! ఎందుకని ఈ రకమైన పరిస్థితి దాపురిస్తుందో చూడమని చెబుతున్నాము. అఖిలపక్షం అంటే పడనే పడదు. అక్కడికి వెళ్తే అఖిల పక్షానికి ఏదో రిఫ్రెష్‌మెంట్స్ పెట్టి నాలుగు మాటలు చెబుతున్నారు. వాళ్లకున్న అభిప్రాయాలు చెప్పించుకొని, వీళ్ల అభిప్రాయాలు చెప్పి, న్యాయం జరిగే విధంగా చెయ్యడానికి సిద్ధపడనటివంటి పరిస్థితి ఉంది. గ్రామసేవకులు యాభై వేల మంది ఉన్నారు. మా ధర్మాన ప్రసాదరావు గారు ఇవ్వస్తారండి అని అంటున్నారు. ఎవరండీ వినేది? అధికారంలోకి రాకముందు ఏమి మాట్లాడారో ఒకసారి రికార్డ్ తీసి చూడండి. వీళ్లు ఒకొక్క బూత్‌లో పడరాని పాట్లు పడ్డారు. ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చి, ఓడ దాటిన దాక ఓడ మల్లయ్య అని, ఓడ దాటిన తరువాత బోడి మల్లయ్య అన్నట్లు చేస్తున్నారు. గ్రామసేవకులకు సంబంధించిన పనితీరు ఏ రకంగా ఉందో ఒకసారి ఆలోచించండి. వారు ఆందోళన చేస్తున్నారు కరెక్టే. విరమింపచెయ్యడానికి ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదా అని అడుగుతున్నాను. డి.ఎ విషయంలో పెంచడానికి వీలుందని ఇంతకు ముందు మాట్లాడితే, ముఖ్యమంత్రి గారు మీరు అవకాశం తీసుకొని మాట్లాడండి, వాయిదా తీర్మానంతో అల్లరి ఎందుకని అన్నారు.

ఉ.11-40

వారు ఏమి మాట్లాడతారో మేమైతే వినడానికి సిద్ధంగా ఉండే ఆలోచన చేస్తున్నాం. కోటి, కోటిన్నర రూపాయలు ఖర్చు మించదు. ఇప్పుడు కోట్ల రూపాయాల అవినీతి జరుగుతున్నది. మీరు తినే సమయంలో రాలిన మెతుకులలాంటిదే మీరు గ్రామసేవకులకు ఇచ్చేది. గ్రామ సేవకులకు అంత చిన్న మొత్తం ఇవ్వడానికి కూడా మీకు చేతులు రాని దుస్థితి ఉంది. దానికోసం ఊరు ఊరునా ఆందోళన జరుగుతున్నది. మీరు చెప్పేది ఎలా ఉందంటే ఈ ప్రభుత్వం కొరివితో తల గోక్కుంటున్నట్లుగా ఉంది. గ్రామాల్లో గ్రామసేవకులు ఆందోళన చేస్తున్నారు. ఇటువంటి దుస్థితిలో ప్రభుత్వం ఉన్నది. ఇదేనా మీ చిత్తశుద్ధి? గ్రామసేవకులుగా సేవలందిస్తున్నవారిలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీలకు చెందినవారే తొంభై శాతం ఉన్నారు. మా పార్టీ సభ్యులు రాజయ్య గారు కూడా చెబుతున్నారు. మీరు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారు. మేం కోరినచో

ఆ కీర్తి మాకు వస్తుందని మీరు అనుకుంటున్నారా? ఆ కీర్తి, అధికారం మాకు వద్దు. మీరు అధికారంలోకి వచ్చి అపఖ్యాతి పాలై, అవినీతిలో కూరుకపోయి మొత్తం మీద అడ్రస్ లేకుండా పోతున్నారని చెబుతున్నాను. మీరు ఆలోచించి తగిన విధంగా చేయడంకోసం చెబుతున్నాం తప్ప మరొక ఆలోచన కాదు.

ఇక ప్రాజెక్టులకు సంబంధించిన విషయానికి వస్తే ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రజలతో పంచాయితీ జరుగుతుంది. ప్రాజెక్టుల విషయంలో ఏ ప్రాజెక్టును చూసినా సరే అదే పరిస్థితి. పోలవరం ప్రాజెక్టు విషయంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన తరువాత ప్రాజెక్టు నిర్మాణం ఆగింది. ఆల్మట్టి విషయంలో అప్పటి కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు, ఇప్పటి హైదరాబాదు బ్రదర్స్‌లో పెద్దన్న అయిన శ్రీ పి.జనార్ధనరెడ్డిగారు వెంటపడి చూశారు. ఇప్పుడు మాత్రం దానిని చూసుకుంటూ ఉంటామని చెబుతున్నారు. ఆ విషయం మీకు కూడా బాగా తెలుసు. వాటర్ స్ప్రెడ్ ఏరియాకు సంబంధించి జలగం వెంగళరావుగారు అధికారంలో ఉన్నప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వానికి మనం డబ్బు కట్టాం కావున ఆ భూమి మనదే అవుతుంది. మహారాష్ట్రలో ఆ భూమి ఉంటే మనది కాకుండా పోతుందా? ఆంధ్రప్రదేశ్‌లోనే కొనుక్కొంటే మన భూమి అవుతుందా? పెద్ద మనుషుల ఆస్తులు ఎక్కడెక్కడో ఉన్నాయి. వాటిని మనవారు క్లెయిం చేయడంలేదా? మనం కొన్న భూమిలో సగభాగానికి వచ్చి మన భూమిలో ప్రాజెక్టు కడుతుంటే, యాభై కిలోమీటర్లు చొచ్చుకొచ్చి చెరువులోనే చెరువు కడుతుంటే మనం సుప్రీంకోర్టులో ఈ అంశాన్ని లేవనెత్తడానికి మన రాష్ట్రం తరపున వాదిస్తున్న న్యాయవాదులు టైం తీసుకున్నారని తెలుస్తుంది. ఇది గొప్పతనమా? మనమే వెళ్లి చెప్పాల్సింది పోయి ఈ పరిస్థితి చెప్పి వెంటపడవలసింది పోయి, ఇటువంటి పరిస్థితి దాపురించిందంటే ఎంత సమర్థతతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందో తెలుస్తుంది. కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వమే ఉంది, ఆ ప్రభుత్వానికి మా సీపీయం పార్టీ సపోర్టుతో ప్రభుత్వం మనగలుగుతోంది. దానిని నేను కాదనడంలేదు. మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉంది. మన రాష్ట్రంనుంచి ముప్పై మంది ఎంపీలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఈ మూడు చోట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి నాటకాలు ఆడుతుంటే ఆంధ్ర ప్రజలకు సంబంధించిన హక్కులు నాశనమవుతుంటే మనం చూస్తూ ఉండాలా? కేంద్ర జల సంఘం వారు ప్రాజెక్టు సందర్శనకు వెళ్తే ఎవరూ అడ్డుకోరు. పొన్నాల లక్ష్మయ్యగారు వెళ్లి చూస్తామంటే మహారాష్ట్ర ప్రభుత్వం కంటికి ఆనలేదు. వారిని ప్రాజెక్టుకు రావద్దని తుపాకులు ఎక్కుపెడుతున్నారు. ఇది ఏమి పద్ధతి? ఇదేనా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి మీకు ఉన్న కమిట్‌మెంట్? అందుకనే ఈ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ లేదని అంటున్నాను. ఈ ప్రభుత్వం ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవడంలేదు.

ఇక సమస్యల విషయానికి వస్తే నల్గొండ జిల్లాకు సంబంధించి ఫ్లోరిన్ సమస్య. మా జిల్లా మంత్రి శ్రీ జానారెడ్డిగారికి ఈ విషయం బాగా తెలుసు. ముఖ్యమంత్రిగారికి నల్గొండ జిల్లాలోని ఫ్లోరిన్ సమస్య వారి పార్టీ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాళ్లూ, చేతులు లేనివారికి వారి దగ్గరకు తీసుకొచ్చినప్పుడు మాత్రమే తెలిసిందట. ఈ విధంగా ముఖ్యమంత్రిగారు చెప్పడం భావ్యంకాదు. గ్రుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించగూడదు. కోమటిరెడ్డి వెంకట రెడ్డి రాజకీయాల్లో పుట్టకముందే భారత రాష్ట్రపతి దగ్గరకు కాళ్లూ, చేతులు వంకర్లు పోయి ముప్పై సంవత్సరాలకే ముసలివారైపోయిన వారిని తీసుకెళ్లి మా పార్టీ చూపించింది. గవర్నర్ గారి ఇంటి ముందు నెలరోజులు చూపించాం . మొత్తం ప్రపంచానికి, సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఘనత మాది. ఫ్లోరిన్‌కు సంబంధించి నల్గొండ జిల్లాలో ఎక్కువగా ఉందని చెప్పింది. ఈ విషయాన్ని పాలకులు ఖచ్చితంగా ఆదుకొని తగిన న్యాయం చేయాలి, లేనిచో ఇంతకంటె దుర్మార్గంలేదని, డెరక్షన్ ఇప్పించిన ఘనత నల్గొండ జిల్లా సీపీయం పార్టీ విభాగానికి ఉంది. కానీ ఈ విషయం ముఖ్యమంత్రిగారి నోటీసులో లేదు. కోమటిరెడ్డి

వెంకటరెడ్డి చెప్పిన విషయం మాత్రం వారికి జ్ఞాపకం ఉందన్నారు. ఈ విషయం అత్యంత బాధాకరం. ఎప్పుడు కూడా చరిత్రను వక్రీకరించవద్దు. ఫ్లోరిన్ సమస్యకు సంబంధించి ఈ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉంది, చేస్తున్నారు. ఆ విషయాన్ని మేం కాదనడంలేదు. నాగం జనార్ధనరెడ్డిగారు మూడు కోట్ల రూపాయలు కేటాయిస్తే మీరు పద్నాలుగు కోట్ల రూపాయలు ఇచ్చారు, నేను ఆ విషయాన్ని కాదనడంలేదు. ఇప్పుడు గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ డి.శ్రీనివాస్ సభలో లేరు. 600 గ్రామాలకు ఇస్తామన్నారు. కానీ ఆ విషయాన్ని ఇప్పటికైనా సమీక్షించుకోవాలన్న ఆలోచన ఉందా? ఎల్ అండ్ టీకి కాంట్రాక్టు ఇచ్చారు. వారు సబ్ కాంట్రాక్టు ఇచ్చినంపదున వారు అందినకాడికి తింటున్నారు. ఆ విషయంలో ఒక్కసారైనా రివ్యూ చేశారా? ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా? కనీసం ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను సమావేశానికి పిలిచి ఈ పనులు ఎందుకు జరగడంలేదని అధికాకలతనల అడుగుతున్నారా? ప్రభుత్వ ధనం దుర్వినియోగమవుతుంది. ద్రవ్య వినియోగ బిల్లుపై శాసనసభలో చర్చించలేదు. ఇంతకంటె నిస్సహాయత, సిగ్గుచేటు ఏముంది? గవర్నర్‌గారి రెండు ప్రసంగాలకు సంబంధించి ఎన్ని మాటలు చెప్పినా నల్గొండ జిల్లాకు సంబంధించిన ఫ్లోరిన్ సంబంధించి ఈ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడంలేదు. చాలామంది తెరాస సభ్యులు చెప్పినట్లు కమ్యూనిస్టుల త్యాగఫలితమే నాగార్జున సాగర్ ప్రాజెక్టు వచ్చిందని సగర్వంగా చెప్పగలను. నాలుగువేల మందిని బలిదానం ఇచ్చి, బాంచన్ దొరా, నీ కాల్మొక్కుతా అనే బతుకులు మార్చింది, తెలంగాణా జిల్లాల్లో కనీసం ప్రశ్నించే శక్తి తెచ్చింది, పది లక్షల ఎకరాల భూమి పంచింది కమ్యూనిస్టులే. కమ్యూనిస్టులే ప్రజలకు ప్రశ్నించే శక్తి తెచ్చారు, ప్రజలకోసం పనిచేస్తున్నారు. ఆ తరుణంలో టీఆర్ఎస్ మాట్లాడినా, ఎవరు మాట్లాడినా మేం ఏమీ అనం . అంశాలవారీగా ఖచ్చితంగా ఎవరు పోరాడుతున్నా, గతం నుంచి మేం కూడా ఇటువంటి అంశాలమీద పోరాడుతున్నవారం కనుక ఖచ్చితంగా కలసి పనిచేస్తాం . ప్రజా సమస్యను ప్రక్కన పెట్టే పనిలేదు. ఇటువంటివి రాజకీయాలతో ముడిపెట్టేవి కాదు.

దళితులు, గిరిజనుల సమస్యను ప్రస్తావిస్తుంటే సంబంధిత మంత్రి శ్రీ రెడ్యానాయక్‌గారు సభలో లేరు. దళితులకు సంబంధించి పెద్దఎత్తున మూవ్‌మెంట్ జరిగిన తరువాత మీరు ప్రజాపథం చేయబోతున్నారు. దళితులకు సంబంధించి మీరేమి చేస్తారో గవర్నర్ ప్రసంగంలో కనిపిస్తే మీకేమైనా అరిష్టమా? వారి గురించి మాట్లాడితే ప్రభుత్వానికి అరిష్టమా? గిరిజనుల షెడ్యూలు ఏరియాల గురించి 1980లో అన్ని రాష్ట్రాలు షెడ్యూలు గ్రామాలు కావాలని కేంద్ర ప్రభుత్వానికి పంపాయి. అన్ని రాష్ట్రాలవారు పంపారు కానీ మన రాష్ట్రం నుంచి మాత్రం కేంద్రానికి పోలేదు. ప్రభుత్వ ఛీఫ్ విప్ శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ఆలోచించాలి. ప్రభుత్వం ఎందుకు పంపలేదు. అలా పంపినచో గిరిజనుల హక్కుల కొద్దోగొప్పో రక్షించబడుతాయి. అలా గుర్తించినచో 1/70 చట్టం అమలవుతుందని, పెద్దలకు అన్యాయం జరుగుతుందని ఆపుతుంటే ఇంతకంటె గిరిజనుల ఎడల పాపిష్టి చర్యలు ఇంకేమి ఉన్నాయి. గిరిజనులు వారి పిల్లలను పోషించలేక అమ్ముకుంటున్నారు. వారికోసం మీరు తీసుకొంటున్న చర్యలు ఇవేనా? ఈ అంశం గవర్నర్‌గారి ప్రసంగంలో లేకపోవడం అత్యంత బాధాకరం. ఈ ప్రభుత్వానికి ఏమాత్రం తప్పుచేసిన వారిలో చేసిన తప్పును సరిదిద్దుకొనేవాడు గొప్పవాడు.

కాగ్ ఒక మాట చెప్పింది. ఐఏఎస్, ఐపిఎస్‌లు ఏమి చేస్తున్నారు. సరసాదేవి డైరీ విప్పితే బాధపడుతుందట. మా ప్రాంతంలో ఎప్పుడూ ఒక విషయం చెబుతుంటారు. ఒక ఊరిలో ఇద్దరు వేశ్యలు తగాదాపడి ఊరిలోని పెద్ద మనుషుల పేర్లు చెప్పారట. సరసాదేవి కథ ఆ రకంగా ఉంది. ఐఏఎస్, ఐపిఎస్‌లకు కనీసం ప్రజల ఎడల స్ఫూర్తి ఉందా? కాగ్ 2006వ సంవత్సరం నివేదికలో ఏమన్నారంటే "The matter was referred to the Government in March, 2006, reply had not been received. దేనికి

సంబంధించి అంటే ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్, పొల్యూషన్, మంచినీటికి సంబంధించిన అంశం . అధికారులు సంవత్సరాల తరబడి ఏమి చేస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సెలక్ట్ కాగానే ఈ దేశాన్ని దోచుకొని తినమని చెప్పినట్లా? సర్కారులోకి వచ్చిన 5 సంవత్సరాలలో నీవెంత తింటున్నావు, నేనెంత తినాలనే పంచాయితీనా? మా దగ్గర ఎప్పుడూ అంటుంటారు. దూడ మారున అంటే చివర గట్టున మేస్తాదిరా, తల్లి చేలో మేస్తుంటే, దూడ ఇంకా నడిచేలోకి వెళ్లి మేస్తుందని చెబుతారు. అందుకని 5 సంవత్సరాలకు ఒకసారి గెలిచి వీరు కొట్టుక తింటున్నారూ, రిటైరయ్యే వరకు అధికారులు తినే కార్యక్రమం. వారు, వీరు ప్రజలను ఎటువైపు తీసుకెళుతున్నారు. ప్రజలను అసలు విశ్వాసంలోకి తీసుకుంటున్నారా, లేదా? కాగ్ అక్షింతలు వేసినా, పత్రికల్లో వచ్చినా, మేధావులు చెప్పినా ఆలోచించి అన్ని రాజకీయ పక్షాల వారిని పిలిచి వారు చెప్పిన విషయాలను ఆలోచించడానికి మీకు శక్తి లేదా?

ఉ.11.50

అందుకోసమని ఇది అత్యంత బాధ్యతారాహిత్యం. ఈ బాధ్యతారాహిత్యానికి మరొకరు కారణం ఎలా అవుతారు? ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రి మండలి కారణం. ఇది కూడా చెప్పితే ఆ ప్రభుత్వానికి ఎక్కదే ఎక్కదు సార్. వీరికి కొద్దిగా పెంచడానికి డబ్బులు లేవంటా! ఇది మాత్రం ఎంత పెంచినా ఏమి కాదంట . ఇది అత్యంత బాధాకరం కాదా సార్?

ఛైర్మన్ : నర్సింహయ్యగారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ కన్‌క్లూడ్ చేస్తాను. నేను ఎందుకు చెపుతున్నాను అంటే, ఎటువంటి చర్చ జరగకుండానే అప్రొప్రియేషన్ బిల్లు ఉత్తగానే పోయింది కదా ! గవర్నర్‌గారి అడ్రస్ మీదైనా రెండు సార్లు మాట్లాడుతున్నాం. కాని అప్రొప్రియేషన్ బిల్లు ఉత్తగానే పోయే కదా ! అందుకోసమని దయచేసి కొద్దిగా సమయం ఇవ్వండి.

CHAIRMAN: Please conclude.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇప్పుడు 12 అవుతున్నది. ఇంకా మూడు, నాలుగు గంటలు కూర్చొందాము. ఏమవుతుంది?

ఛైర్మన్ : గౌ.సభ్యులందరూ కోఆపరేట్ చేస్తే ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. That is how we should run the House. That is all I can reflect the feelings of the members. What the members feel is that everybody should be given opportunity.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, highly educated ల్లో మీరొకరు. మీరు ఛైర్‌లో ఉన్నప్పుడు ఈ రకమైన అంశాలు, ప్రజలకు మేలు జరిగే అంశాలు చర్చించబడుతున్నప్పుడు మీకు కూడా క్రెడిబిలిటీ వస్తుంది. మీ రాజకీయ ఎదుగుదలకు చాలా ఉపయోగపడుతుంది అది.

ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వ చర్యల వల్ల సమస్యలు సృష్టించబడుతున్నాయి. ఎందుకని? మీరు ఒక వర్గాన్ని దూరం చేసి, ఇంకొక వర్గానికి అనుకూలంగా ఉండే విధంగా మీ చర్యలు ఉంటున్నాయి. ఒక

ప్రాంతానికి ఇబ్బంది పెట్టి, ఇంకొక ప్రాంతానికి ఏదో మేలు చేస్తున్నట్లుగా మీ చర్యలు ఉంటున్నాయి. ఇది ఎందుకు? మీరు పోతిరెడ్డిపాడు గురించి ఇప్పటి దాకా ఉరకలు పెడితిరి, నా సొరంగం గురించి మరిస్తిరి. కుడి,ఎడమ కాల్వలు ఒక్కసారే మొదలయ్యే. ఇదేమన్నట్లు? మేమైనా రెండవ రకం పౌరులమా? నల్గొండ జిల్లా అన్ని రకాలుగా అల్లాడిపోవలసిందేనే? పోతిరెడ్డిపాడు మీద ఉన్న శ్రద్ధ దీని మీద ఉండాలి కదా ! అది లేకపోతే ఎవరు బాధ్యులు? ముఖ్యమంత్రి తప్ప, బయట ఉన్న ఎవరో బాధ్యులవుతారా? ఈ అంశాల్ని ఆలోచించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నది. ఇప్పుడు ఒక్కటే సార్ మేము అనేది. ప్రభుత్వ పాలనకు సంబంధించినంతవరకు ఐఐటికు సంబంధించి వద్దన్నరా సార్? మెదక్ వాళ్లు ఏమైనా ఇమ్మన్నారా సార్? మనం రెండుసార్లు శాసనసభలో తీర్మానం చేసిన తర్వాత, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన మనమందరం ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తర్వాత, దానికి వ్యతిరేకంగా ఎట్లా నిర్ణయం తీసుకుంటున్నారు? దానికి ఒక నిపుణుల కమిటీ ఎందుకు వేయాలి? దాని గురించి ఎందుకు మాట్లాడాలి? మీకు ఆ రకమైన డైరక్షన్స్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చి ఉండి ఉంటే, అప్పుడే కమిటీ వేసి మాట్లాడి ఉండొచ్చు కదా ! మీ యొక్క అనాలోచితమైన చర్యల వల్ల, మీ యొక్క ఆవేశపూరితమైన చర్యల వల్ల ఈ రకమైన ప్రాంతీయ విభేదాలు వస్తున్నాయి. జిల్లా జిల్లాకు మధ్య నీటి విషయంలో గాని, అభివృద్ధి విషయంలో గాని అనేకరకమైన సమస్యలు వస్తున్నా, వాటి గురించి ఆలోచించకోలేకపోతున్నారంటే, మిమ్మల్ని పైన ఉన్నవాడు కూడా రక్షించలేడు. అంతవరకు ఖాయం.

ఇంకొకటి సార్, కోనేరు రంగారావు కమిటీ. పాపం ఆయన ఈ సభలో ఎక్కువ సేపు కూర్చొవడానికి ఇష్టపడటం లేదు. ఆయనకు ఈ సభ మీద విశ్వాసం కూడా లేదు. ఎందుకంటే, 60 లక్షల ఎకరాలు, ఇతరత్రా ప్రభుత్వ భూములు అన్ని రకాలుగా అన్యాక్రాంతం అయ్యాయి, వాటిని వెలుగులోకి తీసుకుని రావాలని వారి నేతృత్వంలో కమిటీ వేస్తే, వారు అన్ని విషయాలు వ్రాశారు. ఆ రిపోర్టును బయట పెట్టమంటే, మా ధర్మాన ప్రసాదరావు నీ దగ్గర ఉంది కదా కాపీ అంటాడు. కాని నా దగ్గర కాపీ ఉంది, సర్కారు లేదే ! నా దగ్గర సర్కారు ఉంటే, నేను ఆ పని చేస్తాను. నా దగ్గర వట్టి కాపే ఉంది. అందుకని ఆ కాపీ ఇక్కడ పెట్టండి. దానికి సంబంధించిన సిఫార్సులేమిటి, ప్రభుత్వం ఏ మేరకు అంగీకరిస్తుంది చెప్పండి. మీరు భూ యజ్ఞం అంటున్నారు. భూ యజ్ఞం అంటే ఆ భూమిని బయటకు తీసిన తర్వాత, భూ యజ్ఞం అంటుంటే, భూమిని చూసి భయపడిపోతుంటే, ఇక ఏ భూయజ్ఞం చేస్తారు? భూకమిటీని చూసి భయపడిపోయి, రిపోర్టు బయటపెట్టలేని నిస్సహాయులుగా ఉండి భూయజ్ఞం చేస్తారా? మా ఇంటిపేరు కస్తూరి వారు, మా ఇల్లు చూస్తే గబ్బిలాల వాసన అన్నట్లు భూములు చూస్తే పారిపోతున్నారు, భూ కమిటీలు చూస్తే పారిపోతున్నది ప్రభుత్వం. అందుకోసమని అది కూడా అత్యంత బాధాకరంగా ఉందని చెప్పకతప్పదు.

సార్, ఇంకొక అంశం ఏమిటంటే, ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన ఒప్పందాలు. మాట్లాడితే, వాళ్లు తేలేదా అంటున్నారు. మీ కేరళ తేలేదా, మీ బెంగాల్ తేలేదా, పోయిన ఆయన తేలేదా అంటున్నారు. పోయిన ఆయన తెచ్చిండు, ఇక్కడకు వచ్చిండు. మరి మీరు? కేరళ తెచ్చినా, బెంగాల్ తెచ్చినా, శాసనసభలో చర్చిస్తున్నారు. మీరు ఇటు వైపు ఉన్నప్పుడు అన్నారు కదా ఖచ్చితంగా చర్చించాలి, ప్రజల్ని విశ్వాసంలోకి తీసుకోవాలి, శాసనసభలో మాట్లాడాలి అని. ప్రజల మీద భారాలు వేస్తలేరు, మానవ ముఖంతో సంస్కరణలు అమలు చేస్తున్నారు. అది మానవ ముఖమా, లేకపోతే రాక్షస ముఖమా శాసనసభలో పెడితేనే కదా సార్ అర్థమయ్యేది. నేను అందుకే అంటున్నాను, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మూడవ విడత అప్పు కోసం మీరు పోయారు. ఆల్‌రెడీ కొంత తీసుకున్నారు. దానికి సంబంధించిన వివరాలు బయటపెట్టమని అంటున్నాం. అది

పెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదు. ఒకటే సార్, జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి అది సోషల్ ఆడిట్ వారు చెప్పిందే. కాదు అని చెప్పమనండి అదే పద్ధతిలో స్వతంత్రంగా అంచనా వేసి, మన సంస్కరణలతో లాభం ఏమి వచ్చిందో, నష్టం ఏమి వచ్చిందో చెప్పమంది ప్రపంచ బ్యాంకే. అది అవునా కాదా చెప్పమనండి. Fiscal Responsibility , Budget management కు సంబంధించి పూర్తి అంశాలను వారు చెప్పిన పద్ధతుల్లో మా రోశయ్యగారు చెప్పడం లేదు కాని, పూర్తిగా వారి కనుసన్నల్లో నడుస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ద్రవ్యానికి సంబంధించిన వినియోగం, ద్రవ్య లోటు తగ్గింపు ఇవన్నీ ఎక్కడ నుండో రాలేదు. మా రోశయ్యగారు డబ్బు ఖర్చు పెట్టరు. కాని నిధులు మాత్రం మిగిలాయని చెపుతాడు. ఇది అన్యాయం సార్. ఇది ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన ఒప్పందం. ఈ రోజు అన్ని రకాలుగా ......

చైర్మన్ : ఎస్.....నర్సింహయ్యగారూ ప్లీజ్ కన్‌క్లూడ్ .........

శ్రీ నోముల నర్సింహయ్య : అందుకని ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎటూ చూసినా ఆందోళనకరమైన పరిస్థితి ఉంది. సార్, దేవాలయాల భూములు. ప్రపంచ బ్యాంక్ ఒప్పందాలకు సంబంధించి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి ఉంటే, అనేక రకాలుగా వారు ప్రతిపక్షంలో పోరాటం చేసి ఉండి ఉంటే, ఆ పోరాటం మీద విశ్వాసం ఉండి ఉంటే, ఈ రోజు పాపం మా రాజశేఖర్‌రెడ్డిగారు పునరంకితమై మళ్లీ గాంధీభవన్ నుండి ఇక్కడ వరకు నడుస్తున్నారని తెలిసింది, మీరు ఒకవేళ ఆ కమిట్‌మెంట్‌తోనే ఉంటే, ప్రపంచ బ్యాంక్ conditionalities బయట పెట్టండి. సభ ముందు పెట్టి చర్చించండి. ప్రజలకు అవసరమైన విధంగా వాడుకోండి. అది చేయాలంటే చేత కాదు. కుర్చీ మారింది, మాట మారింది. వారు కూడా అనేవారు సార్, ప్రపంచ బ్యాంక్ జీతగాడు , చంద్రబాబునాయుడు మోసం చేస్తున్నాడు, మోసగాడు అని. మరి ఇప్పుడు ? ఇప్పుడు మా వాళ్లు చెపుతున్నారు -- మారిన జీతగాడు, మరింత మోసగాడు అని. ఇప్పుడు ఇదేంటి? ఎట్లా అవుతుంది? మనం ఎటు వైపు పోతున్నాం? ప్రపంచ బ్యాంక్ అప్పుల్ని బయట పెట్టండి. మేము ఈ పనులు చేస్తున్నాం, మా కమిట్‌మెంట్ ఇది అని చెప్పండి. అది చెప్పడానికే సిద్ధపడకుండా ప్రపంచ బ్యాంక్ అప్పు విషయంలో దాచిపెట్టడం అత్యంత బాధాకరమైన విషయం. ఏదేమైనా సరే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో విజ్ఞతతో ఆలోచించాలి సార్. Voted budget, Unvoted Budget కలిపి 84 వేల కోట్ల రూ.లు సార్. ఎక్కడకి పోతున్నది ఇది? ఎవరు తింటున్నారు, ఎంతవరకు ఉపయోగపడుతున్నది, ఏ మేరకు ఉపయోగం అవుతున్నది? కనీసం అన్ని రాజకీయ వర్గాలకు సంబంధించి మేధావుల్ని, రాజకీయ పార్టీల్ని , వివిధ స్థాయిల్లో, జిల్లా స్థాయిల్లో, మండల స్థాయిల్లో వాళ్లకు సంబంధించి అడుగుతున్నారా? ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులకు పోతే, మంత్రులకు కూడా పనులు కావడం లేదు సార్. ఎమ్.ఆర్.ఓ. ఆఫీసుకు పోతే, వీడు నీ కాలంలో వచ్చిండా, నా కాలంలో వచ్చిండా, నువ్వు అప్పుడు అంత తిన్నావు, ఇప్పుడు ఇంత తిన్నావు, తినరా అంటున్నారు. గ్రామ పంచాయితీ నుండి సెక్రటేరియట్ వరకు కుప్పలు తెప్పలుగా అవినీతి పుంఖానుపుంఖాలుగా ఉంటే, ఎక్కడ సార్ వీళ్లు? పొద్దున లేస్తే, దాని గురించి మాట్లాడకుండా వదిలేసినారు. సి.ఎం. పేషీలో అవినీతి జరిగిందంటే, అది అధికారులకు సంబంధించో, మరొకరికి సంబంధించో చూసుకోవలసిన బాధ్యత ఉంది కదా సార్? పత్రికల్లో వచ్చినంత మాత్రాన అది తప్పు కాదంటారా? పోనీ పత్రికలు అంటే, ముఖ్యమంత్రే అన్నారు కొన్ని పత్రికలు అని. కొన్ని కాదు, ఆఖరకు వార్తా పత్రికనే పెద్ద హెడ్డింగ్ పెట్టి వ్రాసింది. దానైనా విశ్వాసంలోకి తీసుకోవాలి కదా, మేము చెప్పితే, ప్రతిపక్షంలో ఉండి చెపుతున్నామని చెప్పి అనుకున్నప్పుడు. అది కూడా చెప్పలేని పరిస్థితి ఉంది.

చైర్మన్ : ఎస్.......ప్లీజ్ కన్‌క్లూడ్ .......

శ్రీ నోముల నర్సింహయ్య : ఎటు వైపు నుండి ఆలోచించినా, గవర్నర్‌గారి ప్రసంగానికి సంబంధించి చేతి వృత్తులు సార్. చేతి వృత్తులకు సంబంధించి అన్ని రకాలుగా నాశనమయింది సార్. నేను అందుకే ఈ సవరణలు ఇచ్చాను. ప్రభుత్వం వాటిని ఆమోదిస్తుందా? గీత కార్మికులకు సంబంధించి ఇంతకు ముందు సంవత్సరానికి ఒకసారి పాలసీ ఉండేది. మా పెద్దలు మంత్రివర్యులందరూ ఆలోచించుకుని ఒకసారి మీకు అనుభవం ఉంటే గీత కార్మికులు, చేతి వృత్తుల వారి విషయాలు మీకు పట్టి ఉండి ఉంటే, ప్రతి సంవత్సరం వారికి ఒక పాలసీ విడుదల అయ్యేది. మీరు వచ్చిన దగ్గర నుండి పాలసీ లేనే లేదు సార్.

మ . 12 00

మనచేతి మాతర వైకుంఠ జాతర అని ఇక్కడ లేకుండా చేశారు . అక్కడ గీత కార్మికులకు ఉండనిచ్చే పరిస్థితి లేదు . గొర్రెల పెంపకందార్లకు బీమా పెట్టారు . ఏజెన్సీ ఏది ? వారికి వెటర్నరీలో అన్నీ ఖాళీలే . ఎవరూ చేసే పరిస్థితి లేదు . ఎవరో ఒకరికి హ్యాండోవర్ చేసి ఎంఆర్‌వోకా లేక ఎండివోకా చేయాలి అంటే చేసే పరిస్థితి లేదు . ప్రభుత్వానికి సీరియెస్‌నెస్ ఉందా ? చూడండి ఎంత మంది మంత్రులు ఉన్నారు ? మంత్రులు అసలు వింటున్నారా ? శాసనసభలో గొడవ చేసేది ఎందుకండీ ? శాసనసభలో మాట్లాడండి అంటే ఎవరి శ్రద్ధ ఉంది సార్ ? నేను అనేది ఏమిటంటే క్వశ్చనవర్‌గానీ, జీరో అవర్‌గానీ, శాసనసభ వ్యవహారాలు గానీ శాసనసభ బిజినెస్ గానీ మంత్రులకు కమిట్‌మెంట్ ఉండాలి . అపోజిషన్‌కు కమిట్‌మెంట్ ఉండాలి . అందరికీ కమిట్‌మెంట్ ఉండాలి . వారికి మాత్రం కమిట్‌మెంట్ అవసరం లేదు . ఇతరులకు మాత్రం ఉండాలి . మీ చర్యలు ఏమవుతున్నాయి . అక్కడ లేకపోవడం చాలా బాధాకరం . ఇక వడ్డెరల కులానికి సంబంధించి ...........

ఛైర్మన్ : ఒక్క నిముం నర్సింహయ్యగారూ, మినిస్టరుగారు మాట్లాడుతారు .

శ్రీ డి . ప్రసాద రావు : గౌరవసభ్యులు నర్సింహయ్యగారు మంత్రులు లేరనే మాట చెప్పారు . నేడు శాసనసభ, మండలి రెండు సభలు జరుగుతున్నాయి . ఇక్కడనుండి చాలామంది మంత్రులు శాసనమండలికి వెళ్లారు . మంత్రులు లేరనే విషయం కరక్టు కాదు . తరువాత విషయాలు చెప్పండి . తప్పకుండా జవాబు చెబుతాము .

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, నాకు ధర్మాన ప్రసాద రావుగారంటే గౌరవం ఎక్కువ ఉంది . అక్కడ వాయిదా పడింది . మంత్రివర్యులు అక్కడ లేరు . ఇక్కడ వున్నవారు కాన్‌సన్‌ట్రేట్ చేసి వినలేదని నా బాధ . నేను 17 సవరణలు ఇచ్చాను . దానికి సంబంధించి చేతివృత్తులవారు, దళితులు, అణగారిన అన్నివర్గాల వారు ఉన్నారు . సవరణలు చేసుకుంటే ప్రతిపక్షం వారి అభిప్రాయాలను గౌరవించిన వారు అవుతారనే ఆలోచన ఉంది . ఇప్పుడు ఉన్న పరిస్థితులలో జయతి ఘోష్ కమీషన్, 66 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం . రామచెన్నారెడ్డిగారి కమీషన్ ఎక్కడకు పంపామో తెలియదు . పిఎ చౌదరిగారి కమీషన్ రిపోర్టు కూడా పక్కకు పెట్టారు . మీరు వేసిన జయతి ఘోష్ కమీషన్ రిపోర్టు అమలుచేయలేని నిస్సహాయత, దుస్థితి ఎందుకు వచ్చింది ? 610 జివో ఎవరు చేయాలి ? ఇప్పుడే చేస్తున్నాము అంటారు మా మంత్రి శ్రీనివాస్‌గారు . వారిని వేశారు . శాసనసభ కమిటి ఉంది . అధికారులు ఎవరు చేసేది వారు చేస్తున్నారు . ఇది అన్యాయం . ఒక వైపు నుండి చూస్తే అనేక రకాల ఆందోళనలు, ఆక్రందనలు ఉన్న పరిస్థితి ఉంది . ఒకవైపు భూములు పంచుతామని

చెప్పారు . 60 లక్షల ఎకరాలు ఒక కోటి మంది వ్యవసాయ కార్మికులు, సగం మంది భూమిలేని వారికి భూమి వస్తుంది . ప్రభుత్వానికి భూ యజ్ఞంపైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా , దానిపైన కూడా ఒక సవరణ ఇచ్చాము . హ్యాండ్‌లూం వీవర్స్‌కు సంబంధించి అత్యంత బాధలలో ఉన్నారు . వారి గురించి పట్టించుకోవడంలేదు . ఆత్మహత్యలు తగ్గుతున్నాయని మొన్న ప్రసంగంలో రు . 50 కోట్లు ఇచ్చారట . రు .50 కోట్లతో మొత్తం వెళ్లపోయిందట . ఎట్లా వున్నారు మీ పరిస్థితి అంటే నేత కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది . మీరు మొన్న కరీంనగర్‌కు వెళ్లి 100 మందికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పి ఇవ్వలేదు . ఎట్లా ఉంది పరిస్థితి అంటే విత్తనపు వడ్లు తింటున్నారు . దాపకం బట్టలు కడుతున్నారు . విత్తనం వడ్లు తినడం అంటే ఏమిటి సార్, కరువు వచ్చి దిక్కులేక విత్తనం వడ్లు తింటారు . దాపకం బట్టులు అంటే పేదవాళ్లు 1, 2 దాచుకునే బట్టలు కట్టుకుంటున్నారు . ఈ పరిస్థితి పేదవారి, చేతివృత్తుల, వ్యవసాయ కార్మికులకు ఉంది . ఈ రోజు మంత్రిగారు మేమేదో చేస్తామని చెప్పి ఎసైన్‌మెంట్ భూములు, మంత్రిగారు ఫ్లోర్‌లీడర్స్‌నందరిని పిలిచి మరి ఈస్ట్‌మన్ కలలు అని అంత పెద్దమాట వాడలేను గానీ పవర్ పాయింట్ మీద చూపించారు . పవర్‌పాయింట్ మీ చూపించే కమిట్‌మెంట్ ఎందుకండీ ? అన్ని రాజకీయపార్టీలను పిలిచి మాట్లాడండి . సబ్ కమిటీ పెట్టి ఫ్లోర్‌లీడర్స్‌ను పిలిపించండి . మీకున్న అభిప్రాయాలు చెప్పి పని అయేవిధంగా చూడండి . పని కాగితాల వరకే పరిమితం అవుతుంది, కార్యరూపంలో శూన్యం అవుతుంది . దీనిపై మీకు బాధ్యత లేదా ? ఎంతకాలం ఉంటుంది . రేషన్‌కార్డు, దీనిమీద కూడా ఒక సవరణ ఇచ్చాను . రఘువీరా రెడ్డిగారు లేరు . ఆయన నాలుకకు మందు పెడితే కొండ నాలిక వూడిపోయినంత పనిచేశారు సార్ . ఉన్నకార్డులు పెరిగింది, అన్నపూర్ణ కార్డులు తగ్గిపోయినాయి . ఇది బాధాకరం కాదా ? ఇవి కూడా డబుల్ తీసుకున్నామని చెప్పారు . అన్ని రాజకీయపార్టీలను పిలవమని చెప్పాము సార్ అది కూడా అర్థంకాని పరిస్థితి ఉంది . అంగన్‌వాడి వర్కర్స్‌కు సంబంధించి గుర్రాలతో తొక్కించారు మీకు మాట్లాడే నైతికహక్కు లేదని అన్నారు . వారితో గాడిదచాకిరి చేయిస్తున్నారు . మీకు మాట్లడే నైతికహక్కు ఎక్కడ వుంది . అంగన్‌వాడి వర్కర్లకు కనీసవేతనం ఇచ్చే ఆలోచన మీకు ఉందా ? వాళ్లకు ఇంతకుముందు 3 గంటలు పెట్టారు . ఇప్పుడు ఒంటిగంటకు పోయే వారిని మూడున్నర గంటలవరకు చేయిస్తున్నారు . పెంచినదానికి జీతం ఇవ్వాల్సిన అవసరం ఉంది . ఆ రకంగా చేయడంలో ఇబ్బంది ఉందా ? సరే మా సోదరులకు నేను మాట్లాడుతుంటే ఆందోళనగా ఉంది . అంతకుముందు ఇటువైపు ఉన్నపుడు బల్లలు చరిచేవారు ఆ వైపోగానే మాట మారింది . ఇక్కడ కూర్చునే వారు అక్కడకు పోయారు కాబట్టి అంతో ఇంతో మీరు మేసుకుంటూ బాధపడుతున్నారు . మేసినవారు ఎండిపోయి బాధపడుతున్నారు . లేనివాడు లేక బాధపడుతున్నాడు . అది ఆలోచించాలి తప్ప ఆందోళన పడాలనే ఆలోచన లేనే లేదు . మీరు ఏదన్నా చేయండి . వాస్తవిక విషయాలలో మేము ఖచ్చితంగా సహకరిస్తాము . రాజకీయాలతో ఆలోచించము . న్యాయం ఉంటే న్యాయం ఉందని చెబుతాము, కాబట్టి ఈ సవరణలన్నీ ఆలోచించండి . ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే మీరు అనుకున ఇందిరమ్మ రాజ్యం, ఇంటింట సౌభాగ్యం ఉండాలంటే ఖచ్చితంగా మీ కమిట్‌మెంట్ పెరగాలి . మీ అధకార యంత్రాగంలో అవినీతి పోవాలి . రాజకీయంగా ఉన్న అవినీతి తుడిచిపెట్టుకుని పోవాలి . అప్పుడమాత్రమే చేస్తాము తప్ప కోట్లకు కోట్లుపోతుంటే దానిని గురించి పట్టించుకోకుండా మేము నీతివంతమైన పాలన, పారదర్శక చేస్తావంటే ఎట్లా అవుతుంది ? ఉన్న వాస్తవిక పరిస్థితులతో మీ పాలన ఉండాలి . ఆ విధంగా గవర్నరుగారి ప్రసంగం ఉండాల్సి ఉంది . ఏదన్నా ఒక అంశం చెబితే వినడానికి సిద్ధంగా లేని పరిస్థితి ఉంది . ఏది వింటే ఏమవుతుందో అనే పరిస్థితి ఉంది. కాగ్ గురించి

పట్టించుకోరు, మేధావులు చెప్పింది పట్టించుకోరు . గ్రామసేవకులు వారు బోడిగుండు కొట్టించుకున్నారు, ధర్మాన ప్రసాద రావుగారికి తమరిద్వారా కోరుతున్నాను వారు అన్ని రకాలుగా ఆందోళన పడుతున్నారు . మన అసెంబ్లీ ముందు ఇప్పుడు అడుక్కు తింటున్నారు . ఇది మీకు గొప్పతనం అవుతుందా ? మరొకసారి చెబుతున్నాము, మీకు అయితే రు . 1 కోటి లేకపోతే రు . 1 .5 కోట్లకు మించదని పెద్దలు చెబుతున్నారు . ఏదన్నా చేసి వారికి డిఎ పెంచి మరొక రెండుమూడు కోరికలు ఉన్నాయి వాటిని ఆమోదించి వారితో ఆందోళన డ్రాప్ చేయించండి . కోనేరు రంగారావుగారి కమిటీ వివరాలను బయటపెట్టండి . ప్రపంచబ్యాంకు సంబంధించి మూడవ విడత అన్ని అంశాలను బయటపెడితే మీరు ఎట్టి పరిస్థితులలోను తొందరపడి మేము ఇటు పోతున్నామనే ఆలోచనకు వచ్చి ఇవన్నీ దాచిపెట్టుకోకండి . ఈ విషయాలన్నీ చూడాల్సిన అవసరం ఉంది . ఇవ్వీన పెట్టలేకపోవడం వలననే 17 సవరణలు తమ ముందు ప్రతిపాదించి ఉన్నాయి. ఆ సవరణలను ప్రభుత్వం ఆమోదిస్తే నేను నూరు శాతం అందరికంటే ముందు సిపిఎం పార్టీగా ధన్యవాదాలు తెలియజస్తాను . ఆ సవరణలు అంగీకరించకపోతే తమకు ధన్యవాదాలు చెప్పడానికి నిస్సహాయుడినని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను .

## ప్రకటన

CHAIRMAN: I have an announcement to make.

I am to announce to the House that a Cricket Match between Honurable Members XI and Cine Artists XI will be held at 5.00 p.m. on 10.4.2007 at Lal Bahadur Stadium. All the Hon'ble Members are requested to please participate in the Cricket Match.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)

శ్రీ చాడ వెంకటరెడ్డి : (ఇందుర్తి) అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశం మీద రెండవసారి మొన్న మనం బడ్జెట్ సమావేశాలు ముగించుకుని , ఒక అనివార్యమైన పరిస్థితులలో ఎగువసభ 22 సంవత్సరాల తరువాత శాసనమండలి ఏర్పడింది కాబట్టి ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేకమైన శాసనసభ సమావేశాలను ఏర్పాటుచేసుకున్నాము . దీనికి సంబంధించి ఈ గవర్నరుగారి ప్రసంగంలో పెద్దగా చెప్పుకునే అంశాలు లేనప్పటికీ పాతవాటినే ఇందులో కొన్నింటిని మార్పులుచేసి కొత్తదనాన్ని చొప్పించే ప్రయత్నం చేసినట్లు కనపడుతుంది . అయితే ప్రసంగ అంశాలలో కొన్ని మార్పులు చేసినట్లుగా నేను భావిస్తున్నాను . అయితే ఈ బడ్జెట్ ముగింపు తరువాత మళ్లీ ఈ గవర్నరుగారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మాట్లాడుతున్నాను . ప్రభుత్వ విధివిధానాలకు సంబంధించి ఈ గవర్నరు ప్రసంగం అద్దం పడుతుంది . ఇందులో 1, 2 ప్రధాన అంశాలను నేను నొక్కి వక్కాణించాలని అభిప్రాయపడుతున్నాను . అయితే సభా సమయానికి సంబంధించి కూడా మనం అనేక సందర్భాలలో ఆవేదన వ్యక్తంచేశాము . బడ్జెట్ సందర్భంగా 1, 2 డిమాండ్స్ కూడా పూర్తి చేసుకోలేకపోయాము . అప్రాప్రియేషన్ బిల్‌పైన కూడా చర్చించలేకపోయాము . అల్లరి మధ్యనే ఆమోదించుకున్న పరిస్థితి చెప్పనక్కరలేదు . గవర్నరు ప్రసంగంలో చాలా చక్కగా

2005, ఎఫ్ఆర్‌బిఎం చట్టం క్రింద 2009, మార్చి, 31 వరకు తగ్గిస్తామని చాలా గట్టిగా చెప్పారు . దీనికి సంబంధించి కొన్ని విషయాలు నేను ప్రభుత్వదృష్టికి తేవాలని అనుకుంటున్నాను .
మ.12.10

సమస్య ఏమంటే, నిధులు ఖర్చు పెట్టకపోతే తప్పనిసరి లోటు ఉండదనేది నేను చెప్పదలచుకున్నాను. నా దృష్టికి వచ్చింది ఈ రోజు కూడా మండల పరిషత్తులకు మూడు సంవత్సరాల నుండి నాలుగు విడతలు జనరల్ ఫండ్ విడుదల చేయలేదు. దీని వల్ల ఖజానాకు ఎంత మిగులుతుందనేది అర్థం చేసుకోవాలి. అత్యంత ప్రతిష్టాకరంగా ఈ ప్రభుత్వం చేపట్టిన 2004 ప్రజా పథం సందర్భంగా మొదట ఖర్చు పెట్టిన డబ్బులు దాదాపు రు.30 కోట్లు ఇప్పటికి రాష్ట్రంలో పని చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదు. అనేక సందర్భాలలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. విడుదల చేస్తామని చెప్పారు. అటువంటి పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వనందువల్ల పెండింగ్‌లో పెట్టినందువల్ల ఈ నిధులు ఆదా చేసినందువల్ల లోటు చూపించడం లేదని ఈ రకంగా ఎన్నెన్నో ఉదాహరణలకు ఆస్కారం ఉందని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తప్పకుండా దీని మీద స్పందించవలసిన ఆవశ్యకత ఉందని చెప్పదలచుకున్నాను.

ప్రధానంగా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దీని ప్రియారిటీస్‌కి సంబంధించి తప్పనిసరి దృష్టికి తెస్తున్నాను. ఈ ఆరేడు రోజులుగా, ఈ మధ్య రాష్ట్రంలో పెద్ద చర్చనీయాంశం ప్రధానంగా ఒక రకంగా ముఖ్యమంత్రి పేషీని, ప్రభుత్వాన్ని తప్పు పడుతున్న ఒక సమస్య, డిపెప్, అపెప్. సర్వశిక్షాఅభియాన్‌కి సంబంధించి ప్రైవేట్ ఖాతా ఎందుకు తెరిచారు. రు.7.50 కోట్లు, రు.10 కోట్లు రు.40 కోట్లు అంతకన్నా ఎక్కువ ఇటువంటి అనేక చర్చలు సాగుతున్నాయి. సరసాదేవి కడప నుండి ఎలా వచ్చింది, ఏ సంవత్సరం వచ్చింది, ఏ విధంగా ఆమె ఎంటర్ అయింది, ఏ విధమైన పద్ధతిలో ఆమెకు డిపెప్‌లో సంబంధాలు ఏర్పడ్డాయి. కాంటాక్ట్ ఏ పద్ధతిలో కొనసాగింది. ఏ పద్ధతిలో ఆమె పరిచయాలు ఏర్పాటు చేసుకున్నది. సుబ్రహ్మణ్యం, అకౌంట్స్ ఆఫీసర్ పాత్ర ఏమిటి? ఎంత మందికి ప్రమేయం ఉందనేది తెలియచేయవలసిన అవసరం ఉంది. సిపిఐ పార్టీ తరపున దీనిని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాము. ఈ అంశంలో అవినీతికి సంబంధించి అనేక ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని అంశాలమీద ఎంక్వయిరీ వేసి విచారణ చేసి చట్టం చేస్తూ ఉంటే, ఇంకా అవినీతి పెరిగిపోతున్న పరిస్థితి కనబడుతోంది. దీనికి అంతం లేకుండా పోతోంది. నిత్యం జీవితంలో ఒక భాగం అయిపోతున్న పరిస్థితికి కళ్లెం వేయడానికి అనువైన పద్ధతిలో ఈ ప్రభుత్వం వ్యవహరించవలసిన భాధ్యత ఉందని ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాము. దీనికి డైరీలు ఉన్నాయనీ, చిట్టాలు ఉన్నాయనీ, సి.డిలు ఉన్నాయనీ అంటున్నారు. వీటన్నింటినీ వెలుగులోకి తీసుకురావలసిన అవసరం ఉంది. సిబిఐతో విచారణ జరిపించడానికి అవుతుందా, లేదా ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని సిపిఐ పార్టీ తరపున అభిప్రాయపడుతున్నాము.

తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని మరొక విషయం కోరుతున్నాము. నిన్నటి నుండి రాష్ట్రంలో ఒక రకమైన వాతావరణం చోటు చేసుకున్నది. స్పాట్ వాల్యూయేషన్‌కి సంబంధించి గందరగోళం చోటుచేసుకున్నది. మొత్తం ఉపాధ్యాయవర్గాలంతా సమ్మె చేస్తున్న పరిస్థితి ఉంది. అరెస్ట్ అవుతున్న పరిస్థితి ఉంది. వారి సమస్యను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. వైఫల్యం అవుతోంది. ఉమ్మడి సర్వీస్ నిబంధనలకు సంబంధించి సుప్రీం కోర్ట్ తీర్పు, హైకోర్ట్ తీర్పు ఎందుకు తప్పు పట్టాయి. రాష్ట్రపతి

దగ్గర ఎందుకు ఆమోదం పొందలేకపోయారు. అనేక అంశాలు దీనికి సంబంధించినవి ఉన్నాయి. ప్రభుత్వానికి పద్ధతి లేదాఅని తమద్వారా అడుగుతున్నాను. ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత , డిఎస్‌సి సెలక్షన్ అయిన తరువాత కూడా పత్రికలలో రిజల్ట్ ప్రకటించి కూడా, ఇప్పటివరకూ ఒక్క ఉపాధ్యాయ నియామకం కాలేదంటే, ప్రభుత్వ వైఖరి ఏమిటి? 23,000 ఉద్యోగాలు ఖాళీ ఉంటే లోటు తప్పనిసరి లేదని చెప్పవచ్చు. ఖర్చు అవ్వడం లేదు. లోటు ఆటోమ్యాటిక్‌గా ఉండడానికి వీలులేదని స్పష్టంగా కనబడుతోంది. ఈ స్పాట్ వాల్యూయేషన్‌కి సంబంధించి బహిష్కరిస్తున్న తీరుతెన్నుల మీద కనీసం ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి సమస్య పరిష్కారం చేసే ప్రయత్నం చేయకుండా, ఏ విధంగా అయినా కూడా, మేము స్పాట్ వాల్యూయేషన్‌ని కొనసాగిస్తాము, రిటైర్డ్ టీచర్స్‌తో చేస్తామని పంతాలు, పట్టింపులకు పోవడం ఎంతవరకూ, న్యాయం, సమంజసం? ఇది మంచిదాఅని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. స్పాట్ వాల్యూయేషన్‌ని ఉపాధ్యాయులందరూ ఆపాలంటే, వారందరిని అరెస్ట్ చేస్తున్న పరిస్థితి కొనసాగుతోంది. ఇది ఎలాంటి ప్రజాస్వామ్యమని అడుగుతున్నాను. వారు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఎటువంటి ఆందోళన చేసారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. మనం అధికారంలో ఉంటే ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉంటే ఒక విధంగా ఉండడం న్యాయం కాదు. ఈ సమస్యను పరిష్కరిస్తే మంచిదని కోరుతున్నాను.

ఈ ఫ్లోరైడ్ కంటెంట్‌కి సంబంధించి ఈ రోజు ముఖ్యమంత్రిగారు కలుగచేసుకొని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 690 గ్రామాలలో నల్గొండ జిల్లాలో రు.276 కోట్లతో స్కీమ్స్ వివిధ పద్ధతుల్లో చేపట్టామనీ, దాదాపు 52 గ్రామాలలోతప్ప అన్ని గ్రామాలకు చేస్తున్నామన్నారు. ఈ బాధితులైన వికలాంగులకు సంబంధించి సమస్య పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతున్నారు. అనేక పద్ధతుల్లో చెప్పడం జరిగింది. 197.5 టియంసి., దాదాపు 200 టియంసి., మేము అందిస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నెదర్‌ల్యాండ్ స్కీమ్స్ చేపట్టామని అన్నారు. ఎవరు చేపట్టినారనేదానికన్నా, ఈ సమస్య ఉందని గ్రహించాలి. ఈ మధ్య మా నల్గొండ పార్లమెంట్ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు, మా శాసనసభ్యులు పల్లా రవీందర్‌కుమార్ కలిసి ఈ కొడగండ్ల, నవర్లపల్లి స్కీమ్స్‌కి అదనంగా రు.10.5 కోట్లు అవసరమని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. డబ్బులు విడుదల చేయనందువల్ల స్కీమ్స్ ఆగిపోతున్నాయి. ఈ ఫ్లోరైడ్ సమస్య బాధితులు నిరాశకు గురవుతున్నారని చాలా స్పష్టంగా వివరించి చెప్పడం జరిగింది. ఈ కొడగండ్ల నుండి హైదరాబాద్‌కి 8 మోటార్స్ నడిపించడంవల్ల నల్గొండ జిల్లాకి నీటి సరఫరా అంతరాయం కలుగుతుందనీ, దీనికి సంబంధించి వెంటనే హైదరాబాద్‌కి నీరు ఇవ్వవలసిన పరిస్థితి గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. నల్గొండ జిల్లాకి అంతరాయం జరగని పరిస్థితిలో పరిశీలిస్తే మంచిది. దీనిని అమలుపరచడానికి ప్రభుత్వ చిత్తశుద్ధిని మేము శంకించడం లేదుకానీ, ఏజెన్సీవారిని ఫిక్సప్ చేసి సరిగ్గా పని చేయించి, సత్వరంగా పూర్తి చేసే ప్రయత్నంలో మరింత కఠినంగా వ్యవహరించింది. టైమ్‌బాండ్ ప్రోగ్రామ్ పూర్తి చేయడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రైతు సంక్షేమ ప్రభుత్వమని చెబుతున్నాము. ఆ రైతులకు సంబంధించి కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తున్నా కాదనడం లేదు. ఉన్నది ఉన్నట్లు చెప్పి లేనిది లేదని చెప్పడం న్యాయం కాదు. ఈ రోజు జయతీ ఘోష్ కమీషన్, జస్టిస్ రామచంద్రన్ కమీషన్‌కి సంబంధించి కూడా కొన్ని చర్యలు తీసుకున్నా రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదు. ఎవరిని తప్పు పట్టాలన్నా చర్చనీయాంశ పరిస్థితి ఉంది. గత ప్రభుత్వం వ్యవసాయానికి, ప్రాజెక్టులకి ప్రాధాన్యం ఇవ్వలేదని చెప్పుకుని, వ్యవసాయానికి ప్రాముఖ్యత ఇచ్చినప్పటికీ ఇంకా రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆగడం లేదనేది కొంత పర్యా చేయవలసిన అవసరం ఉంది. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకోవడానికి నైతిక హక్కు ఉండదు. అనేక విషయాలకు సంబంధించి చర్చించాలి.

రుణాలు రు.17,000 కోట్లు ఇవ్వడానికి ప్రామిస్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం, ఈ రాష్ట్రంలో కనీసం రు.45,000 కోట్లు కావాలి. ఈ రోజు అవసరాలు తీర్చే పరిస్థితిలో లేము. పావలా వడ్డీ ఇచ్చే పరిస్థితిలో లేము. రైతులు అప్పులలో నిండుగా కూరుకుపోయారు. వారి పిల్లలు అనారోగ్యపాలయితే, ఆసుపత్రి ఖర్చు తడిసిమోపెడయి భరించలేక, అప్పులు చెల్లించలేక మానసికంగానూ వైఫల్యానికి లోనవుతున్నారు. అందువల్ల దీనికి సంబంధించి, ఈ వ్యవసాయానికి సంబంధించి సీరియస్‌గా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.
మ. 12.20

ఈ ప్రభుత్వం 7,500 మంది ఎటిఓలను హైయ్యర్ క్వాలిఫైడ్ వారిని తీసి వేసిన పరిస్థితి ఈ రోజు ఉంది. వారిని తిరిగి తీసుకుంటే బాగుంటుంది. ఇవ్వాళ 50 వేల మంది ఆదర్శ రైతులను అపాయింట్ చేస్తున్నామని అన్నారు. అది ఏ విధంగా ఉంటుంది? రాజకీయ నీలనీడలా ఉంటుందా ? లేదా అచ్చంగా వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా, సహకరించే ధోరణి ఉంటుందా? లేక సహాయ కారిగా ఉండే పరిస్థితి ఉంటుందా? అన్న విషయాలను చర్చనీయాంశంగా ఉందని తెలియజేస్తున్నాను.

అలాగే, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన హార్టీకల్చర్, తుంపర సేద్యం, బిందు సేద్యం, వాటికి ఇచ్చే సబ్సిడీల గురించి మనం కొంత సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు జలయజ్ఞం పేరుతో బ్రహ్మాండంగా ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని చెప్పారు. 50 శాతం భూమికి కూడా నీరందించే పరిస్థితిలో ఈ రోజు మనం ఉన్నాము. తమకు గల భూమిలో మెట్ట వ్యవసాయం పై ఆధారపడుతున్న రైతులు దాదాపు 50 శాతం మంది ఉన్నారు. ఈ నాడు గవర్నరు గారి ప్రసంగంలో మెట్ట వ్యవసాయానికి సంబంధించి కావలసిన ప్రోత్సాహం గురించి ఎక్కడా పొందుపరచ లేదు ఆ విషయాన్ని గురించి తప్పనిసరిగా సీరియస్‌గా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. దానిపై ప్రభుత్వానికి చిన్న చూపు ఉండవలసిన అవసరం లేదని, ఉండకూడదని, అలా ఉండటం న్యాయం కాదని చెప్పి తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

అలాగే, జల యజ్ఞాన్ని గురించి కొన్ని విషయాలు ప్రత్యేకంగా చెప్పాలి. గతంలో అనేక సందర్భాలలో నేను ఈ విషయం చెప్పాను. ప్రియారటీ బేసిస్‌లో కార్యక్రమాలు చేయాలని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అన్ని ప్రాజెక్టులనూ ఒకేసారి కడతామని ముందుకు వచ్చారు. అందులో వారికి అనేక అనుభవాలు ఎదురవుతున్నాయి. అనేక సమస్యలు వస్తున్నాయి. భూ సేకరణ మొదలుకొని ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతాలోపాల నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నారు. సిబ్బంది కొరతకు సంబంధించి ఇబ్బందులు వస్తున్నాయి. ఈ విధంగా అనేక సమస్యలు ఉన్నాయు మేము వాటిని అర్థం చేసుకుంటాం. అయితే, ఇప్పుడున్నటువంటి సమస్యల పరిష్కారాన్ని గురించి ఆలోచించాలి. జల యజ్ఞానికి సంబంధించి జలం లేని పరిస్థితి ఈ రోజు ఉంది. గత సెషన్‌లో కూడా మేము అడిగాము. జల విధానం లేదు. ఏ ప్రాజెక్టులకు ఎక్కడ, ఎన్ని నీళ్లు ఉన్నాయో, పరిస్థితి ఏమిటో, ఎన్ని టిఎమ్‌సిల నీటి గురించి , దాని విధి విధానం కావాలి. వెనుకబడిన ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి కొరకు , తర్వాత నీటి ప్రాజెక్టుల గురించి, సాగు నీటి గురించి ప్రజలకు మంచి నీరు అందించే దానికి సంబంధించిన విధి విధానం కావాలి.

అలాగే మేము అనేక విషయాలు చెప్పడం జరిగింది. ఎస్ఆర్ఎస్పి పరీవాహక ప్రాంతాలలో ఈ రోజు బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం సాగుతోంది. మనం సభలో ఈ విషయంలో పెద్దలు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మరి ఈ రోజు 11 ప్రాజెక్టులు అక్కడ గోదావరి నదిపై నిర్మిస్తున్నారు. పై దానివల్ల మన పరిస్థితి అగమ్యగోచరమైన పరిస్థితి ఉంది. ఒక విధంగా ఎస్ఆర్ఎస్పి ఎడారిగా మారే పరిస్థితి వచ్చింది. అసలు ఆ ప్రాజెక్టు ఈ బాబ్లీ ప్రాజెక్టు మూలంగా పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం ప్రాంతాలలో నీరు లేక అక్కడ పారకం పూర్తిగా గందరగోళంగా మారుతోంది. ఇప్పుడు శ్రీరాంసాగర్ వరద కాల్వ నిర్మాణం చేస్తున్నారు. దానిని గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ ప్రాంతం ప్రజల గుండె చప్పుళ్లలో, వారి హృదయాలలో ఉన్న గుండె చప్పుడు నాకు వినపడుతున్నాయని వారు అన్నారు. ఈ రోజు ఈ వరద కాల్వ కడుతున్నారు. బాబ్లీ ప్రాజెక్టు కట్టకుండా ఆపడంలో ప్రభుత్వం తప్పును నేను ఎత్తి చూపడం లేదు. నేను చెప్పేదేమంటే మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్టును కట్టనని ముందు ఒప్పుకున్నాక కూడా , మాట తప్పడం, అలాగే అన్ని పార్టీల వారూ ఈ విషయమై ప్రధాన మంత్రిని కలవడం జరిగింది. మొన్న ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రిని కలవడం జరిగింది. అయినప్పటికీ ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆపకపోవడం దురదృష్టకరం . ఈ విషయంలో సుప్రీం కోర్టులో కేసులు ఉన్నాయి. ఇవన్నీ జరుగుతున్నప్పటికీ ఈ విషయంలో తీవ్రమైన ఆందోళన ఉంది. జిల్లా పరిషత్తులో జనరల్ బాడీ జరుగుతూ ఉంటే అక్కడ తీవ్రమైన అసంతృప్తిని, ఆవేదనను సభ్యులు వ్యక్తం చేశారు. అందరు సభ్యులూ కూడా ఈ వి షయమై ఆలోచన చేయాలి.

ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి కూడా సర్వే జరుగుతున్నది. ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెటులో దీని గురించి కేటాయింపు లేకపోయినా తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టి ప్రాజెక్టు నిర్మాణం చేపడ్తామని అన్నారు. ఎప్పుడు చేపడతారు? 12 లక్షల మంది ఆయకట్టు భూమి అక్కడ ఉందంటున్నారు. దానిపై ఒక స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం వారు చేయాలని తమ ద్వారా నేను అడుగుతున్నాను. అలాగే, ఈ రోజు జల యజ్ఞానికి సంబంధించిన 2006-07 సంవత్సరాలలో దీనికి రూ. 10 వేల కోట్లు పెట్టారు. కానీ అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ఎక్కువ పెట్టారా, తక్కువ పెట్టారా అన్నది తెలియపరచాలని కోరుతున్నాను. ప్రధానంగా గత ప్రభుత్వానికి లేని కాన్సెప్ట్ , ఈ ప్రభుత్వానికి ఉన్న కాన్సెప్ట్ భూ యజ్ఞం . భూమికి సంబంధించి అసలు దున్నే వాడిదే ఇభూమి అనే నినాదాలు మొట్టమొదట 1946 వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ వారు నినదించారు. దానితో మొత్తం ఒక 10 లక్షల ఎకరాల భూమి తెలంగాణాలో పంపిణీ చేయబడింది. ఈ రోజు కూడా భూ ఉద్యమాలు ఉవ్వెత్తున సాగుతున్నాయి. దానిని గురించి నేను చెప్పేదొకటే, కోనేరు రంగారావు సీనియర్ మంత్రి గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశారు. బాగానే ఉంది. సిపిఎం, సిపిఐ పార్టీలు, వామ పక్ష పార్టీలన్నీ ముఖ్యమంత్రి గారితో సమావేశమై సుదీర్ఘమైన చర్చ జరిపాము. దాదాపు 4 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశారు. అది సరిపోదని చెప్పి చెప్పదలచుకున్నాను.

ఈ రోజు భూమికి సంబంధించి చూసినట్లైతే, ప్రభుత్వ భూములు , అటవీ బంజరు భూములు, దేవాదాయ భూములు, లంక భూములు అలాగే మిగులు భూములు ఉన్నాయి. అన్నింటి కంటే నేను నొక్కి చెప్ప దలచుకున్నదతి ముఖ్యమంత్రి గారు ఎలవ్ చేస్తే మంచిది. భూ సంస్కరణల చట్టాన్ని 1973 లో ఇదే శాసన సభలో తీసుకు రావడం జరిగింది. ఆ చట్టం వచ్చి ఈ రోజుకు 34 సంవత్సరాలు గడచిపోయింది. ఈ రోజుకు కూడా చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని నేను చెబుతున్నాను. దాని అవశేషాలు

మాత్రమే ఇక్కడ మిగిలి ఉన్నాయి. చట్టం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసినట్లున్నది. అలా నిలచి పోయింది. జల్లెడకు రంధ్రాలు ఎలా ఉంటాయో, అలా ఈ చట్టానికి అన్ని రంధ్రాలు ఉండటంతో చట్టం నీరు కారిపోయే పరిస్థితి ఉంది. దానికి సంబంధించి హైకోర్టులో కేసులు వేయడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం, దేశానికి అత్యంత ఉన్నతమైన అటువంటి న్యాయ స్థానం సుప్రీం కోర్టు. ఈ విషయంలో 1982లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. అది తెల్లకాగితంపై రాసుకున్నదిలా మిగిలి పోయింది. గత ప్రభుత్వం చట్టాలు తీసుకు రాలేదు. ఈ ప్రభుత్వం అయినా చట్టాన్ని తీసుకు వస్తుందా? ' కోనేరు రంగా రావు కమిటీ ' సిఫారసులను అమలు చేస్తుమని చెబుతున్న ప్రభుత్వం భూ యజ్ఞం అని పేర్కొన్న ప్రభుత్వం భూయజ్ఞం పై మాకు చిత్త శుద్ధి వుందని చెబుతున్న ప్రభుత్వం యొక్క వైఖరిని గురించి నేను ఒకటే వారిని అడుగుతున్నాను. ఈ రోజు ఈ భూముల విషయంలో కోర్టులో 2,990 కేసులు పెండింగులో ఉన్నాయి. ఎల్ఆర్‌టి కేసులు 652, ఎల్ఆర్ఇ కేసులు 475, హైకోర్టు కేసులు 851, సుప్రీం కోర్టు కేసులు 317 ఉన్నాయి.

ఛైర్మన్ : వెంకట రెడ్డి గారూ త్వరగా ముగించండి.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, సభలో మా పార్టీ వాయిస్ కూడా ఇవ్వాలి కదా? టైం వృధా అయితే తప్పు లేదు. మేం మాట్లాడటం మీకు ఏ విధంగానూ సభా సమయాన్ని వృధా చేయడం లేదు. అందువల్ల పెండింగులో ఉన్న ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలలో మేము ప్రభుత్వానికి సజెషన్సు ఇస్తున్నాము. మా వాయిస్ చెబుతున్నాము. ప్రజల సమస్యలు చెబుతున్నాము. దానిని వినే ఓపిక ప్రభుత్వానికి , మీకు లేకపోతే మేము సభలో ఉండటం వృధా ప్రయాసే తప్ప ఇంకేమీ లేదు అధ్యక్షా. మేము ప్రజల కొరకు, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులం . అందువల్ల ఈ భూ సంస్కరణల చట్టాన్ని పటిష్ఠ వంతంగా అమలు పరచడానికి 1982 లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన దాని గురించి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? ఈ గవర్నరు గారి ప్రసంగం సందర్భంగా ముఖ్యమంత్రి గారిని నేను అడుగుతున్నాను. అలాగే 1977 లో ఎసైన్డ్ ల్యాండ్స్ చట్టం వచ్చింది. ఈ చట్టానికి సంబంధించి 25 లక్షల 23 వేల 622 మందికి , 46 లక్షల 66 వేల 352 ఎకరాలు లా భోక్తలు పంపిణీ చేశారు. ఇందులో అన్యాక్రాంతం అయిన భూమి ఎంత? లాభోక్తలు ఎవరు అన్నది భూములు అన్యాక్రాంతం చేసుకున్న కేసులు ఎన్ని? వాటి ఫలితాలేమిటి? ఆ వివరాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మ.12.30

అసలు ప్రభుత్వ భూములు ఎన్ని అన్యాక్రాంతమయ్యాయి? ఆ విషయం తెలియజెయ్యాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు తనకున్న భూములను స్వాధీనం చేశారు. చాలామందిని స్వాధీనం చేయమన్నారు? దానికి మూడు నెలల గడువు విధించారు. భూముల స్వాధీనం వేగవంతంగా జరుగుతున్నదా? మే నెలతో స్వాధీనం గడువు ఆఖరవుతుంది. ఈ విషయంలో రెవిన్యూ శాఖ చేస్తున్న ప్రయత్నాలేమిటి? అలాగే అడవి బంజర్లకు సంబంధించి, వన్ ఆఫ్ సెవెంటీ గిరిజన చట్టానికి సంబంధించి తీసుకున్న చర్యల పరిస్థితి ఏమిటి? భూ యజ్ఞానికి సంబంధించిన పరిస్థితి ఏమిటి? ఈ అంశాలపైన ప్రభుత్వ వైఖరి ఏమిటి? ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్దీకరణ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? అందులో ల్యాండ్ గ్రాబర్స్ కూడా చాలామంది పుట్టుకొచ్చారు. మరి వారి పరిస్థితి ఏమిటి? వారికి కూడా రెగ్యులరైజ్ చేస్తారా? అలా చేయడానికి వీల్లేదని మేం చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాము. అట్లాగే ఈ రోజున ఎస్ఇజడ్‌లకు సంబంధించి మా పార్టీ చాలా స్పష్టమైన వైఖరితో వుంది. కేంద్రంలోని యు.పి.ఎ.కు మద్దతు

ఇస్తున్న మా పార్టీ ఎస్ఇజడ్‌ల కోసం వ్యవసాయ భూములను లాక్కోవడం చాలా అన్యాయంగా వుంటుందని, వారు నిరాధారులవుతారని చెప్పడం జరిగింది. వేలాది ఎకరాలను ఎస్ఇజడ్‌లకు కట్టపెట్టడం ద్వారా నయా జమీందారీ వ్యవస్థకు రూపుదిద్దడానికి ప్రయత్నం చేసేటట్లుగా వుంటుందని చెప్పాము. దాని గురించి ఆలోచించాలి. ఇక ఐటి, సాఫ్ట్‌వేర్, బయో టెక్నాలజీ రంగానికి సంబంధించి పరిశ్రమలు బాగా వస్తున్నాయని గవర్నర్ గారి ప్రసంగంలో పేర్కొన్నారు. దానిపై మాకు అభ్యంతరం లేదు. వ్యతిరేకతా లేదు. బాగా వస్తున్నాయి కాబట్టి పెద్దల ఆస్తులు మరింతగా పెరుగుతున్నాయి. పేదలు మరింతగా దిగజారుతున్నారు. వారి బ్రతుకులు బజారుపాలవుతున్నాయి. ఉపాధి అవకాశాలు బాగా కల్పిస్తున్నామంటున్నారు సంతోషమే. ఏ తరహా అవకాశాలు అందించనున్నారు? సామాన్యుల శ్రమ శక్తికి వెల ఏ రూపంలో కట్టబోతున్నారు? వారి బ్రతుకులు ఎలా బాగుచేస్తారు? అసలు మానవ అభివృద్ధిని ఎలా పరిగణనలోకి తీసుకుంటారు? కాన్సెప్ట్ స్కూళ్లకు సంబంధించి 300 స్కూళ్లను ప్రైవేట్ భాగస్వామ్యంతో పబ్లిక్‌స్కూళ్లను తెరవాలన్న కాంక్ష వుందని చెప్పారు. అసలు ఈ కాన్సెప్టే తప్పు అని అభిప్రాయపడుతున్నాను. ఇప్పటికే ఇంటర్మీడియట్ వరకు విద్య ప్రైవేట్ పరమైంది. ప్రైవేట్ యాజమాన్యంలో విద్య ఎలా వుందో మనకు తెలుస్తునే వున్నది. మాస్ కాపీయింగ్ ద్వారా వాళ్లు ఫలితాలు సాధించే ప్రయత్నాలు చేస్తూ ఎన్నో కేసుల్లో ఇరుక్కుంటున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. అందువల్ల విద్యాప్రమాణాలు పడిపోయే పరిస్థితులు దాపురించాయి. పైగా కార్పోరేట్ విద్య పేదప్రజలకు అందించే పరిస్థితి లేదు. కాబట్టి దానికి సంబంధించి ప్రభుత్వ పరంగా విద్య నందించే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాలి. ఇవ్వాళ వైద్యానికి సంబంధించి సీరియస్‌గా చెక్ చేయాల్సిన అవసరమున్నది. అక్కడ అవినీతిమయమైన పరిస్థితి వుంది. దాని వల్ల పేదప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మొన్న గాంధీ ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ ఎం ఆర్ ఐ యంత్రం చెడిపోయి మూడు నాలుగు నెలలైనా రిపేర్ చేయించలేని పరిస్థితి వుంది. అట్లాగే స్కానింగ్ యంత్రం లేదు. రాష్ట్ర రాజధాని నగరంలోని నడిబొడ్డులో వున్న ప్రధానమైన ఆసుపత్రిలోనే ఇలాంటి పరిస్థితి వుంటే ఇతర జిల్లాలలోని ఆసుపత్రుల పరిస్థితి సులభంగా ఊహించుకోవచ్చు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. అది మంచిదే. దానిని ఇంకా విస్తరించడానికి ప్రయత్నం చేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

ఇక నిత్యావసరవస్తువుల ధరలు అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ఇదే శాసనసభలో నేను మొన్న డిసెంబర్ మాసంలో మాట్లాడడం జరిగింది. అక్రమ నిల్వలున్నాయని వాటిని వెలికి తీయాలని నేను చెబితే పౌరసరఫరాల శాఖ మంత్రి గారు స్పందించకపోయినా ముఖ్యమంత్రి గారు సీరియస్‌గా తీసుకొని స్వయంగా విజిలెన్స్ వారిని పురమాయిస్తే వారు దాడులు చేసి దాదాపు రు. 70 కోట్ల నిల్వలు వెలికితీయడం జరిగింది. ఇవ్వాళ కూడా ఇంకా అంతకంటే ఎక్కువ నిల్వలు వుంటాయి. వాటిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అలాగే పేదవారికి చౌకధరల దుకాణాలలో గతంలో వున్న తెల్ల కార్డులు పింక్ కార్డులుగా మారిపోయాయి. మేం ఆల్ పార్టీ మీటింగ్‌లో కూడా చెప్పాము. ఐరిస్ కెమెరాల ద్వారా రు. 500 నుంచి రెండు వేల వరకు లంచాలిచ్చి చాలామంది అనర్హులు తెల్లకార్డులు తీసుకున్నారని, అందులో చాలా గందరగోళం జరిగిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన వారందరికీ తెల్ల కార్డులివ్వాలని చెప్పాము. పెరుగుతున్న అధికరలను అరికట్టడానికి ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకోవాలి. శాంతిభద్రతలకు సంబంధించి ఈ రోజు నక్సలైట్ల సమస్యను సామాజిక సమస్యగా భావిస్తామని ప్రభుత్వం మొదట చెప్పింది. ఈ రోజున ఎదురుదాడులు లేవని సంతృప్తి చెందుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఎక్కడ పేదరికం, దరిద్రం, ఆకలిమంటలు వుంటాయో అక్కడ విప్లవం వస్తుంది. దరిద్రం, ఆకలిమంటల నుంచి వచ్చే విప్లవాన్ని ఎవరూ ఆపలేరు.

అందువల్ల నక్సలైట్ల సమస్యను శాంతిభద్రతల సమస్యగా కాక సామాజిక, ఆర్థిక సమస్యగా భావించి దానిని అరికట్టడానికి కావలసిన సీరియస్‌నెస్‌ను ప్రభుత్వం చూపాల్సిన అవసరమున్నదని నేను పదేపదేనొక్కి చెబుతున్నాను. అలాగే మేము పదే పదే చెబుతున్నాము. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించిన కాన్సెప్ట్‌ను మేం వ్యతిరేకించడం లేదు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకం క్రింద వృద్ధుల, వితంతువుల, వికలాంగుల పెన్షన్స్ విషయంలో మేం కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వాటి గురించి ఆలోచించాలి. అలాగే ఇళ్ల నిర్మాణానికి సంబంధించి యూనిట్‌కాస్ట్‌ను పెంచే ఆలోచన చేయకపోతే ఇళ్ల నిర్మాణం జరిగే పరిస్థితి లేదు. ఇవ్వాళ 20, 25 శాతం కూడా పూర్తికాకపోవడానికి కారణం యూనిట్‌కాస్ట్ తక్కువగా వుండడం మరియు నిర్మాణ ధరలు పెరగడమే. గతంలో లబ్ధిదారులు ఇళ్లు కావాలని మన చుట్టూ తిరిగేవారు. ఇప్పుడు మీకు ఇళ్లు ఇస్తాము, కట్టుకోండి అని వారి చుట్టూ తిరిగినా లబ్ధిదారులు ముందుకురాకపోవడానికి కారణం ఇవ్వాళ సిమెంట్, ఇసుక, స్టీల్ లాంటి ధరలు విపరీతంగా పెరిగిపోవడం మరియు నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరగడమే. అందువల్ల ఈనాడున్న పరిస్థితుల్లో పేదవాడు, లేనివాడు, ఆకలిలో వున్న వాడి పరిస్థితి చాలా దారుణంగా వుంది. కాబట్టి దానికి సంబంధించి ఆలోచన చేయాలి. అదేవిధంగా ఆర్టీసీ క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఈసభలో చెప్పాము. అలాగే పరిపాలనా సౌలభ్యం పేరుతో ఆర్టీసీ డిపోల మూసివేయడం చాలా దారుణమైన విషయం. అలా మూసివేయడం వల్ల అక్కడి ప్రజలలో ముడిపడివున్న సెంటిమెంట్ గురించి కూడా ఆలోచించాలి. మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాల చెల్లింపు గురించి వారు ఛలో అసెంబ్లీ పేరుతో నిర్వహించిన ధర్నాకు ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు. మునిసిపల్ ఉద్యోగులు ప్రతి నెలా జీతాలు తీసుకునే పరిస్థితి వుండగా కార్మికులకు మాత్రం గతం ఆరు నెలలుగా జీతాలు అందని పరిస్థితి వుంది. ఈ విషయాల గురించి ధర్నా సందర్భంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. ప్రతి నెలా మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు చెల్లించిన తరువాతనే మిగతా సిబ్బందికి జీతాలు చెల్లించాలని మేము పదే పదే కోరుతున్నాము. ఇక ముఖ్యమంత్రి గారు పరిపాలనా యంత్రాంగంపై మరింతగా పట్టు సాధించడానికి ప్రయత్నించాలి. ఈ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో వున్న బ్యూరాక్రాట్ల ఆలోచనా విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలి. ఎన్ని మంచి పనులు చేయడానికి ప్రయత్నించినా వాటిని అమలు చేయవలసిన పరిపాలనా యంత్రాంగంలో కూడా చిత్తశుద్ధి లేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం పొంచివున్న తరుణాన్నిగుర్తించాలని సి.పి.ఐ. పార్టీ తరపున తెలియజేస్తూ ఇలాంటి వాటిని సీరియస్‌గా తీసుకొని చేయాలని ఆకాంక్షిస్తూ గవర్నర్‌గారి ప్రసంంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వం వారు మేము లేవనెత్తిన అంశాలకు సంబంధించి సరియైనా క్లారిఫికేషన్స్ ఇవ్వాలని కోరుతూ గవర్నర్ గారి ప్రసంగాన్ని మా పార్టీ తరపున బలపరుస్తూ మా సహాయ సహకారాలు వుంటాయని తెలియజేస్తూ నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.40

SRI AKBARUDDIN OWAISI : [Chandrayangutta] Hon'ble Panel Speaker Sir,

Sir, the Hon'ble Governor had addressed the Joint Session of both the Houses of State Legislature and this was the second address by the Governor within a span of less than two months in the same year. And it has been necessitated by the revival of the State Legislative Council. As the Hon'ble Governor pointed out in his address, justifying the revival of the Legislative Council, there is no doubt that the founding fathers of the Indian Constitution made a provision for a bicameral legislature in the States too, on the lines of the Indian Parliament, which consists of the House of the People (Lok Sabha) and the House of the Elders (Rajya Sabha).

Needless to say, the second Chamber is the necessity as it plays an important role in legislative matters. The existence of the Council tends to act as an institutional check on possible enactment of laws in haste. The second Chamber gives the Elders a forum where subjects of public interest can be objectively examined. As the Governor pointed out, the Legislative Council, which had been in existence from 1958, was abolished in 1985 for obvious political reasons.

The Hon'ble Governor was cautious not to name any part but everyone knows that the then Telugu Desam Party Government under the stewardship of party founder N.T. Rama Rao, had abolished the Council since it continued to be dominated by the Congress despite the TDP enjoying absolute majority in the Assembly. Without going into details, I can point out that our Party – Majlis-e- Ittehadul Muslimeen had opposed the resolution moved in the Assembly at that time seeking the abolition of the Council.

Sir, when the earlier Congress Government headed by Dr. Marri Channa Reddy brought in a Resolution in this House in 1990 urging the Central Government to enact a legislation for reviving the Council, our party had supported the above move. Again, when the present Congress Government brought in a similar Resolution in the Assembly in 2004, our party again supported the move for the revival of the Council.

It is unfortunate that the Leader of Opposition and Telugu Desam President, Sri N. Chandrababu Naidu has gone on record stating that his party would again abolish the Legislative Council if it comes to power in the next Assembly elections. The general elections are still years away but his statement shows that the TDP has been against constitutional institutions like the Council and constitutional functionaries like the Governor of a state. I do not want to say anything more on this issue but leave it to the wisdom of the Leader of the Opposition to reconsider his sweeping assertion to abolish the Council if he comes to power.

This is the second address by the Governor this year but what is a matter of concern to us is the fact that for the second consecutive year, the Appropriation Bills were passed in this august House without discussion. I do not want to indulge in any blame game but both the ruling party and the opposition parties are responsible for this sorry situation. It is high time that all political parties which are represented in this august House should introspect and seriously ponder over the failure of the Assembly to transact the agenda listed out for the budget session spanning for 30 days of sittings. Frequent disruptions, leading to adjournments almost every day, took their toll. The Assembly passed 34 budgetary demands without any discussion.

The Hon'ble Governor has presented a very rosy picture of the state of the state finances. He stated that one of the major achievements of this Government during the last three years has been its tremendous success in scaling down the mounting revenue deficits so much so that A.P. would be among very few states in the country that have taken concrete steps to bring down the revenue deficit to zero by March 31, 2009.

I don't know what would be the actual revenue deficit in the financial year that just ended on March 31, 2007 because the Government has come up with demands for supplementary grants amounting to as much as Rs.4,666.31 crore. I would like to know from the Hon'ble Chief Minister from where the state Government is getting the resources for financing this huge supplementary expenditure for the year that just ended.

There is only a modest increase in the revenues of the State, including share of Central taxes, State tax revenues such as commercial taxes, motor vehicle taxes, state excise, stamps and registration fees, non-tax revenues, etc. But there is a sharp decline

in grants-in-aid and loans from the Central Government and in the total receipts as per the revised estimates compared tot he budget estimates for 2006-07.

Now that the State Government has come up with supplementary estimates of Rs.4,666.31 crore, including charged expenditure, over and above the budgeted expenditure of Rs.63,527.74 crore, this means that the total expenditure in the 2006-07 financial year would be Rs.68,194.05 crore, while the total receipts are estimated at only Rs.61,583.77 crore.

I would like to know what would be actual revenue deficit and the fiscal deficit for the financial year that just ended after taking into consideration the supplementary estimates of expenditure. If the overall expenditure has risen by Rs.4,666.31 crore without a corresponding increase in the revenues, it is obvious that it would have a serious impact on the budget estimates for 2007-08, too, given the total budget size. I wonder how the state would be able to achieve zero revenue deficit by the end of 2008-09 financial year?

Sir, the Hon'ble Governor has referred to the ambitious Jala Yagnam Programme taken up by this Government. Our party fully supports Jala Yagnam aimed at creating an additional ayacut of 69 lakh acres and stabilizing an ayacut of 2 lakh acres through expeditious completion of 52 major and medium irrigation projects at a massive outlay of Rs.75,000 crore. A few projects have been completed recently and a few more are nearing completion but many other projects are getting bogged down due to several bottlenecks.

I understand that the Government has estimated that about six lakh acres of land, mainly farm land, will be required for Jalayagnam. Out of this, requisition has been placed for about four lakh acres but actually, only 2.5 lakh acres has been acquired so far.

Another issue is the resettlement and rehabilitation of the persons displayed due to land acquisition for the irrigation projects. I am told that about 700 villages would be either partially or fully submerged, displacing about 3.5 lakh families or 17.5 lakh persons in the process. Since several big projects are lift irrigation projects, they need power in huge quantities for lifting the water. Land acquisition and resettlement and rehabilitation issues and the need for creation of hydel generation capacity should be tackled urgently or else Jalayagnam programme runs the risk of being derailed.

The Hon'ble Governor has also talked about a major programme for revival and restoration of all water bodies. A massive programme of desilting of 11,000 minor irrigation tanks in 13 districts at a capital cost of Rs.600 would be completed before the onset of monsoon. The Union Finance Minister, Mr.P. Chidambaram also announced that the World Bank would conclude an agreement with A.P. for extending assistance of 140 million dollars for revival and restoration of 3,000 water bodies with a command area of 250,000 hectares.

I understand that the Third Andhra Pradesh Economic Reform Loan/Credit was approved by the World Bank on January 11, 2007 for total loan assistance of 225 million dollars. This assistance would help the State Government in increasing the levels of spending in primary education, health and welfare sectors.

Sir, the World Bank claims that this loan assistance would also provide incentive to the State Government to pursue the reform programme in a focussed manner in view of fiscal structuring. At least, 60 percent of the proceeds of this loan would be used for swapping high cost debt. In fact, APERL-III is the third loan/credit under Andhra Pradesh Economic Reform Loan Programme being executed with World Bank assistance.

The first loan/credit under this programme, APERL-I was signed on March 15, 2002 for an amount of 250 million dollars. The second loan/credit, APERL-II was signed on February 13, 2004 for an amount of 220 million dollars. Both these loans/credits were utilized during the previous Telugu Desam Party regime.

The third tranche is the first such assistance sanctioned during the present Congress regime. I would like the Hon'ble Chief Finance Minister to spell out the conditionalities agreed to by the State Government for contracting this loan from the World Bank. I may recall that while in the opposition, the Congress had strongly criticized the then TDP Government in general and the then Chief Minister Chandrababu Naidu for succumbing to World Bank conditionalities and pursuing anti people policies on this account. The Chief Minister should clear our doubts that the Congress is also succumbing to conditionalities of the World Bank.

There are reports that the World Bank has refused to clear the AP Urban Reforms and Municipal Services Project, which envisages the loan assistance of 233 million dollars, unless the State Government gives in to the conditionalities stipulated to avail the assistance. Apart from the repeal of the Urban Land Ceilings Act, the World Bank is reportedly insisting on privatization of the drinking water supply network in the urban areas.
మ.12.50.

Sir, privatization of water supply networks like Hyderabad Metro Water Supply and Sewerages Board etc., is likely to push up water tariff rates in urban areas, including twin cities. This anti people measure is unacceptable to us. I would like the Hon'ble Chief Minister to give assurance in this regard by stating that urban water supply network would not be privatized. Already, the water tariff is quite high and many lower middle class families cannot afford these water rates and any further increase in water tariffs will naturally lead to agitation by political parties like ours.

As far as the Hyderabad City is concened, the present requirement of water is 370 MGD, against which the present supply is only 260 MGD. There are nearly hundred areas in Old City of Hyderabad and hundred and twenty areas in Secunderabad, totalling to 220 localities are still unserved. The Hon'ble Chief Minister while replying to the Motion of Thanks to Governor's Address should announce that the Third Phase of Krishna Water Supply will not be withdrawn because the Government is telling that they would tap Godavari Waters. But I would like to bring to the kind notice of Government that after the creation of Greater Hyderabad, which our party opposed and I do not want to go into the details because the matter is sub judice, the total requirement of water for Hyderabad City would be more than 500 MGD. Even if water under Krishna Water Phase, I, II and III and Himayat Sagar, Osman Sagar, Manjeera and Singur were brought to Hyderabad City the total water would be only 460 MGD. I would like to make it clear that even after bringing Godavari Waters, the third phase of Krishna Water is a must and necessary for Hyderabad. And it is the right of Hyderabad City and it is the right of Telangana Region and water under Krishna Water Phase III should be brought to twin cities.

Regarding the Welfare of Minorities, I had discussed this issue at length during the earlier discussion on Motion of Thanks to Governor's Address, the General Discussion on the Budget and debate on the Demands for Grants

relating to Minorities and other Weaker Sections of Society. I would not like to repeat what I have mentioned and I would like to say only on the issues that are left out.

The report of Prime Minister's High Level Committee on social, economic and educational status of Muslim Community of India, better known as Justice Rajendra Sachar Committee provides most exhaustive and comprehensive profile about the social, economic and educational backwardness of Muslims almost six decades after Indian independence. There is no point in attributing blame to successive Governments or parties for this sad state of affairs over the decades at the Centre and in the states. We believe that Sachar Committee findings are an eye opener for the entire nation and the Governments at the Centre and in the States and afford them an opportunity to take positive affirmative action to ameliorate the condition of this second largest community in India, in general and Andhra Pradesh in particular in the near future.

The Sachar Committee has made a series of far-reaching recommendations with regard to general policy initiatives and approaches as well as specific policy initiatives to tackle the myriad problems faced by the Muslim Community at the Central and State levels. The mapping of minorities has been undertaken in the districts, cities and towns, where the population is more than fifty thousand and a substantial number of minority population, has been identified. I would like the Hon'ble Chief Minister to spell out the minority dominated districts, cities and towns in the state, as per this geographical mapping.

As per the geographical mapping, there is also an urgent need for stepping up the lending for Muslim Community by the banks. An important finding of the Sachar Committee is that the access to Muslims for bank credit including the priority sector advances is very low and inadequate. The average size of credit for Muslims is also very meagre and low in public sector and private sector banks. On the advice of Banking Division of Union Finance Ministry, the Reserve Bank of India has issued instructions to all the scheduled commercial banks to ensure that the Minorities receive equitable share of credit.

The lead banks have been asked to keep this in view while preparing district credit plans. In this regard, we seek the Hon'ble Chief Minister's personal intervention to use your good offices to prevail upon the banks to step up lending substantially for the Muslims. The State Government should keep this in view in formulating the state credit plan and district credit plans for the ensuing financial year 2007-08. The priority sector advances amount to Rs.40000 crores per annum in the state and we request that 15 percent of such advances, amounting to Rs.5000 crores should be earmarked for the minorities, mainly Muslims.

I may recall that the state credit plan for 2006-07 envisaged priority sector advances of Rs.37000 crores, out of which only Rs.103 crores was earmarked for the minorities, including Rs.66 crores from the banking sector and Rs.29 crores through margin money from A.P. State Minorities Finance Corporation. So as against the earmarked target of 15%, the state credit plan earmarked and released only 0.17%, leaving a gap of 14.83%. This is totally unacceptable to us and the State Government must prevail upon the banks to step up the lending for

the minorities substantially so as to meet the directions issued by the Reserve Bank of India.

Sir, I understand that the Working Group on 'Empowerment of Minorities' submitted its report to the Planning Commission of India in October, 2006. The Union Ministry of Minority Affairs has submitted its Annual Plan 2007-08 and Eleventh Five Year Plan (2007-12) proposals to the Planning Commission. The Working Group, I believe, has recommended an allocation of Rs.17,000 crore for minorities welfare during the Eleventh Plan period (2007-2012) at the Central level.

Similarly, while finalizing XI Plan outlay for the State covering the financial years from 2007-08 to 2011-2012, the state government should earmark a substantial outlay for Minorities Welfare in keeping with the proportions of Minorities to the total population of the state. I would like the Hon'ble Chief Minister to spell out the total size of XI Plan contemplated for the state and the broad allocations for the various sectors.

Earlier, I have referred to the Prime Minister's new Fifteen Point Programme for the Welfare of Minorities that was announced in June, 2006. Unlike the previous Fifteen Point Programmes unveiled in 1983 and 1985 respectively, the recast programme focuses action sharply on issues intimately linked with the social, educational and economic uplift of minorities and provides for earmarking of outlays in certain schemes so that the progress can be monitored.

The overall allocations in the Union Budget for 2007-08 for the nine schemes - Integrated Child Development Services, Sarva Shiksha Abhiyan, Kasturba Gandhi Balika Vidyalaya, Swaranjayanti Gram Swarozgar Yojana, Swarn Jayanti Shahari Rozgar Yojana, Sampurna Grameen Rozgar Yojana, Indira Awas Yojana, Jawaharlal Nehru National Urban Renewal Mission and upgradation of industrial training institutes included in the New Fifteen Point Programme for the Welfare of Minorities is Rs.23627 crores and out of this outlay, 15% of the allocation amounting to Rs.3544 crores is being earmarked for minorities welfare. In this connection, the Minister for Minorities Welfare needs to ask the Finance Minister to release such amounts in the Minorities dominated districts, towns villages and also in cities.

I would request the Minister for Minorities Welfare to please make note of this important issue, which I am going to raise right now. The Central Government has given clear instructions on Fifteen Point Programme. According to these instructions, the state budget has allocated funds in I.C.D.S. services. The total outlay provided by the Finance Department is Rs.323.42 crores, 15% of that would be Rs.48.51 crores. The state plan outlay for S.S.A., is Rs.815 crores, 15% amounts to Rs.112.25 crores and state plan outlay for Kasturba Gandhi Balika Vidyalaya is Rs.30.62 crores, 15% of it comes to Rs.4.59 crores. The state plan outlay for Swaranjayanti Gram Swarozgar Yojana is Rs.32.86 crores and 15% of it comes to Rs.4.93 crores and the outlay for Swarn Jayanti Shahari Rozgar Yojana is Rs.15.37 crores and 15% comes to Rs.2.30 crores, the state plan outlay for Sampurna Grameen Rozgar Yojana is Rs.85.35 crores, 15% of it comes to Rs.12.80 crores, the state plan outlay for Indira Awas Yojana is Rs.93.25 crores, 15% of it comes to Rs.14.06 crores, the outlay for J.N.N.U.R. is

Rs.800 crores, 15% of it comes to Rs.120 crores and the state plan outlay for I.T.I. Upgradation is Rs.613 crores, 15% of it comes to Rs.0.92 crores. The total outlay for all these nine schemes that are covered under Prime Minister's Fifteen Point Programme comes to Rs.1911.75 crores and 15% share comes to Rs.286.76 crores. The Minister for Minorities Welfare needs to ask the Finance Department to release 15% share and the same should be spent in the minorities dominated districts, towns, villages and cities.

I would like to recall the Hon'ble Chief Minister that he had assured to convene a high-level meeting with officials to consider measures for the implementation of the Sachar Committee recommendations and the Prime Minister's New Fifteen Point Programme for Welfare of Minorities. I request that this meeting should be convened at the earliest. I would also request the Chief Minister to have a review meeting with the members of the Legislature Committee on Minorities Welfare to discuss the follow-up action on Sachar Committee findings and the Prime Minister's Fifteen Point Programme for minorities in the state. Our party has been repeatedly demanding and requesting for convening a meeting with the officials of Revenue Department and the Minister for Revenue for transfer of Wakf lands, which were taken over by APIIC and allotted to some multi national companies. I request the Hon'ble Chief Minister to immediately arrange to convene the meeting and transfer these lands in the name of Wakf Board and if there are any constructions that have come up viz., in the lands allocated to I.S.B., and Micro Soft etc., the rent agreements should be made with the Wakf Board so that the money could be utilized for the welfare of minorities.

Sir, there is no Special Officer for the Wakf Board. I have been requesting the Government for appointment of Special Officer for Wakf Board because so many irregular and illegal activities are going on. In addition to separate Commissionerates, at present there are welfare corporations viz., B.C. Corporation, S.C. Corporation and S.T. Corporation. In such circumstances, why not Minorities Welfare Department have exclusive Commissionerate to lookafter the welfare of minorities? I would also like to request the Government to set up the same at the earliest.

I would also request the Hon'ble Chief Minister to ensure that adequate allocations are provided for expeditious implementation of Rs.2,024.65 crores special package for Old City of Hyderabad. Sir, what happened to Metro Train to Hyderabad City? What happened to B.R.T.S., which is supposed to start its work in March? The roads of Hyderabad City became conjested and there is lot of traffic jams and it needs to be taken care of. I hope that the Government would find solution and tackle the traffic problem.

Regarding the law and order situation in the state, my party had earlier demanded that naxalite problem should be addressed as socio-economic problem. It was a very good move by the Government to invite the naxalite leaders and having talks with them across the table.

ہماری پارٹی کی جانب سے میں حکومت سے مطالبہ کرتا ہوں کہ نکسلائیٹ سے دوبارہ بات چیت کا آغاز کریں۔ نہ صرف بات کا آغاز کریں بلکہ جو انکاؤنٹر ہو رہے ہیں اُس کو روکا جائے۔ لاء اینڈ آرڈر کے تعلق سے اس اسمبلی سیشن میں' میں Cases of Kidnapping کے علاوہ دیگر کئی جرائم میں اضافہ ہونے کے اعداد و شمار پیش کیا تھا۔

if you have to see the total increase of crime rate, the crime rate has increased to 13% from 2005-2007. The main reason for steep increase of crime rate is lack of adequate staff to tackle this problem.

پولیس میں تقررات نہیں ہورہے ہیں۔ آخر میں'میں حکومت کو یاد دلانا چاہتا ہوں کہ تلگودیشم کے زمانے میں عظیم اور عزیر کا انکاؤنٹر کردیا گیا تھا اُس پر انکوائری کمیشن قائم کیا گیا تھا اِس کی رپورٹ کیا ہوئی معلوم نہیں۔ تلگودیشم کے زمانے میں شہر حیدرآباد سے 40 لڑکوں کو گجرات کی پولیس لے گئی تھی۔ یہ لڑکے وہاں کی جیلوں میں بند ہیں۔ تقریباً 6 سال سے وہ جیلوں میں بند ہیں۔ مولانا نصیر الدین بھی گجرات کی جیل میں بند ہیں۔ گجرات کا ایک اے۔سی۔پی۔ نریندر امین نے ڈی۔جی۔ پی۔ آفس کے سامنے مجاہد سلیم کو گولی مار کر شہید کردیا تھا۔ اُس کو شہر حیدرآباد میں لاکر اُس کے خلاف کیوں قانونی کاروائی نہیں کی جارہی ہے۔ مولانا نصیر الدین صاحب سخت علیل ہیں وہ بہت ہی پریشان حال ہیں۔ ان لوگوں کو گجرات سے لانے کیلئے حکومت کیا اقدامات کررہی ہے۔ ایک معصوم لڑکے کو جو سوماجی گوڑہ میں رہتا ہے اُس کو آئی۔ایس۔آئی۔ کے نام پر گرفتار کرلیا گیا ہے' حقیقت کیا ہے معلوم نہیں ہوئی۔ مولانا نصیر الدین اور جو نوجوان لڑکے گجرات کی جیلوں میں بند ہیں اُن لوگوں کی رہائی کے لئے حکومت کی جانب سے اقدامات کئے جائیں۔ سروا سکشھا ابھیان کے تعلق سے ہماری پارٹی صبح میں تحریک التواء دی تھی اِس پر بھی کچھ بولنا چاہتا ہوں۔

CHAIRMAN: I think that everybody has been expressing the same opinion and we will wait for the Hon'ble Chief Minister's reply.

SRI AKBARUDDIN OWAISI: I would say one sentence and then conclude my speech. I would not like to go into the details of SSA scam. I know that the Hon'ble Chief Minister would give his reply but at the same time I would like to remind this House that there was one more scholarships scam, which took place during Telugudesam Party's regime. When the Hon'ble Chief Minister rises to give reply on Sarva Shiksha Abhiyan, let the Chief Minister also give reply on scholarships scam because four years have passed and that scam also amounted to Rs.41 crores. I would like the Chief Minister to give reply on both the issues viz., Sarva Shiksha Abhiyan and also on Scholarships Scam.

Finally, I thank you very much for giving me this opportunity.

మ.1.00

శ్రీ జి. కిషన్‌రెడ్డి: (హిమాయత్‌నగర్) అధ్యక్షా, ఏప్రిల్ 3వ తేదీన ఉభయసభలనుద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సంవత్సరం ఫిబ్రవరి 12వ తేదీన మన శాసనసభనుద్దేశించి గవర్నర్ గారు ప్రసంగం చేశారు. తిరిగి ఏప్రిల్ 3వ తేదీన అంటే దాదాపు 49 రోజుల తరువాత మరలా గవర్నర్‌గారు ప్రసంగం చేశారు. ఈ 49 రోజుల్లో వచ్చిన మార్పేమీ లేదు. అయినా కొన్ని ముఖ్యమైన విషయాలను గురించి మరలా మాట్లాడతానని చెప్పి గవర్నర్‌గారు మాట్లాడారు. వారు అంతకుముందు 39 పేజీలు చేసిన ప్రసంగం మొన్న 22 పేజీలకు తగ్గింది . అంటే పుస్తకాల్లో పేజీల సంఖ్య తగ్గింది. ఈప్రభుత్వం యొక్కప్రతిష్ట ఈ 49 రోజుల్లో ఏ రకంగా తగ్గిందో పుస్తకంలో తగ్గిన పేజీల సంఖ్యే నిదర్శనమని చాలా స్పష్టంగా తెలుస్తోంది. కాబట్టి మీ ప్రభుత్వం యొక్క యిమేజ్ తగ్గుతున్నదనే విషయాన్ని మీరు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా గత గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడుతున్న సందర్భంగా ఒక విషయం చెప్పాను. అప్పుడు ఉత్తరాఖండ్‌లో ఎన్నికలు జరిగిన సందర్భంగా నేను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తూ యిక్కడ వున్న నా తోటి శాసనసభ్యులందరితో ఆయొక్క శుభ సంతోష విషయాన్ని నేను పంచుకున్న విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను.

మ . 1 .10

మొన్న 5వ తేదీ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ ఓడిపోయింది . బిజెపి గెలిచిన సందర్భంగా మీ ప్రతిష్ట ఏ విధంగా పడిపోతుందని చెప్పడానికి ఉదాహరణ ఈ రోజు కూడా బిజెపి ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా తోటి శాసనసభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను . ఈ గవర్నరు ప్రసంగం చూస్తే 2009 ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు, ప్రసంగం పూర్తిగా ఎన్నికల కరపత్రంగా అనిపిస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . గవర్నరు ప్రసంగం ఒక చిరిగిన చొక్కాకు రంగు రంగుల మెరుపులతో కూడిన చెమ్కీ అద్దినట్లు ఉంది తప్ప ఇందులో ఏ రకంగా మీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి విషయాలు ఈ ప్రసంగంలో లేవనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . మూడు సంవత్సరాల కాంగ్రెస్‌పాలనలో వైఫల్యాలు, అవినీతి, అక్రమాలుగానీ పెరిగిపోతున్న ప్రజల సమస్యలు గానీ కొట్టవచ్చినట్లు కనిపిస్తుంటే ఏ పత్రిక తిరగేసినా, ఏ ఛానెల్ పెట్టినా , ఏ సభలో చూచినా, ఏ బస్‌స్టాండ్‌లో చర్చించినా లేక ముగ్గురు ఒక ఇంట్లో కూర్చుని ఈ రాష్ట్రంలో ఏ గ్రామ రచ్చబండ దగ్గర చూచినా, స్థానిక సభలు, సమావేశాలలో చూచినా ఈ ప్రభుత్వ వైఫల్యం కొట్టవచ్చినట్లు ప్రజలందరూ చర్చించుకుంటుంటే గవర్నరుగారి ప్రసంగపాఠం ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా , ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా , మీ వైఫల్యాలను చూపుతూ, ఉందనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . ఈ పవిత్రమైన శాసనసభలో కొత్తగా 22 సంవత్సరాల తరువాత శాసనమండలి, శాసనసభల ఉభయసభలలో గవర్నరుగారి నోటితో అబద్ధాలు చెప్పించడం, ఈ ప్రభుత్వానికి బాకా వూదుకునేవిధంగా , వున్న పరిస్థితి విరుద్ధంగా అప్రతిష్ట కలిగించేవిధంగా గవర్నరుగారితో మాట్లాడించడం ఎంతవరకు సమంజసం అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . గవర్నరుగారు ఉభయసభలను ఉద్దేశించి

ప్రసంగించారు . దురదృష్టం ఏమిటంటే, 12 మంది శాసనమండలి సభ్యులు గవర్నరుగారి ద్వారా నామినేట్ చేయాలి . వివిధరరగాలలో బాగా కృషిచేసిన ప్రముఖులను నామినేట్ చేస్తే శాసనమండలి నిండుతనంగా, హుందాగా వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహించినట్లు ఉండేది . ఈ రోజు సినిమారంగం, సాహిత్యం, క్రీడలకు, కళకు, సాంఘిక సేవారంగాలకు సంబంధించి ఏ ఒక్కరినీ కూడా గవర్నరుద్వారా రాష్ట్రప్రభుత్వం నామినేట్ చేయించకపోవడం చాలా అన్యాయం . వివిధ రంగాలను ప్రభుత్వం ఏ రకంగా ప్రోత్సహిస్తుందో, విధాన పరిషత్ మౌలిక లక్ష్యాలు, ఎన్నికలద్వారా ఈ రంగాలకు ప్రాతినిధ్యం రాదు . వారు ఎన్నికలలో పోటీపడి గెలవలేరు . ఈ రంగాలలోని మేధావి వర్గాలను గవర్నరుద్వారా నామినేట్ చేయించాలనే లక్ష్యంతో రాజ్యాంగంలో పొందుపంచిన అంశాలను తుంగలో తొక్కి ఆ వర్గాలను నామినేట్ చేయించుకోలేక పోయారని ఈ గవర్నరుగారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను .

CHAIRMAN: Kishan Reddy garu, let me advise. Please confine your speech to the subject only. I am just reminding you.

శ్రీ జి . కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను బిఏసి మీటింగ్‌లో మాట్లాడాను . ఈ ప్రభుత్వం పూర్తిగా జీరో జీరో గవర్నమెంట్‌గా మారింది . సిఎం ఒక్కరే హీరో . ఆయన ఒక్కరే హీరోగా వెలిగిపోతుంటే మిగిలిన క్యాబినెట్ మినిస్టర్లు ఒకరిద్దరు తప్ప అందరూ జీరోలుగా ఉన్నారు . తన మంత్రిత్వ శాఖలో ఏ విధంగా జరుగుతుందో తెలుసుకోవడం మౌలికమైన ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధంచి, పరిపాలనకు సంబంధించిన ప్రాథమిక విషయం . వివిధ మంత్రులు తమ శాఖలలో ఏమి జరుగుతుందో పత్రికలలో చూసుకోవలసిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడింది . మంత్రులకు తెలియకుండా తమ శాఖలకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాలు మరుసటిరోజు పేపర్లో మాత్రమే చూసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది . వివిధ మంత్రిత్వశాఖలకు సంబంధించిన విధాన నిర్ణయాలను ముఖ్యమంత్రిగారి ఆఫీసు, సిఎంకు సంబంధించిన అనుకూలమైన కోటరీ ఈ రోజు విడుదల చేస్తుంది . నిర్ణయం తీసుకుంటుంది . ఇది పరిపాలనకు సంబంధించి చాలామంచి సంప్రదాయం కాదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . రాష్ట్రంలో క్యాబినెట్ పాలన లేదు . ప్రభుత్వానికి సంబంధించి క్యాబినెట్ పాలన, మంత్రులకు సంబంధించిన సమిష్టి నిర్ణయాలు రాష్ట్రంలో జరగడంలేదు . ముఖ్యమంత్రి, వారి కోటరీ నిర్ణయాలు మాత్రమే రాష్ట్రంలో అమలుజరుగుతున్నాయి . ఒక్కొక్క మంత్రికి రెండుమూడు నాలుగు శాఖలు ఉండడం వలన వారి దగ్గర ఏ శాఖ ఉందో తెలియని అయోమయం ఉంది. పిరిపాలన పూర్తిగా గందరగోళం అయింది . గవర్నరుగారి ప్రసంగంలో ఉత్తమపాలన అనేపదరానికి అర్థం లేకుండా పోయిందనే విషయం మీద్వారా తెలియజేస్తున్నాను . హైదరాబాద్‌లో, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిస్తున్నాయి . ఇంతకుముందే చెప్పినట్లు దారిదోపిడీలు, కిడ్నాప్‌లు, పోలీసు కంట్రోల్‌రూం ముందే కారు ఆపి చేతిలోని సెల్‌ఫోన్ లాక్కుని వెళుతుంటే దిక్కులేని పరిస్థితి హైదరాబాద్‌లో ఉంది . ఐఎస్ ఐ తీవ్రవాదం రోజు రోజుకు విస్తరిస్తుంది . ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్‌ను హత్యచేస్తే జీవితఖైదుపడిన ముజీబ్ అనే వ్యక్తిని ఈ ప్రభుత్వం నిస్సిగ్గుగా జైలునుండి విడుదల చేసింది . ఇంకా ఎవరికి రక్షణ ? ఐ ఎ ఎస్ ఆఫీసర్‌ను ఎకె 47 తో చంపిన జెకెఎల్ఎఫ్ తీవ్రవాదిని జైలునుండి జీవితఖైదు పడిన తరువాత 15 ఆగష్టున విడుదల చేసిందంటే ఎంత బాధపడాలి, ఎంత సిగ్గుపడాలి, రక్షణ వ్యవస్థ ఈ రకంగా ఉంది, శాంతిభద్రతలు ఈ రకంగా ఉన్నాయి, ప్రభుత్వం పనితీరు కు ఇది

అర్థం పడుతుంది . ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారు . కాంగ్రెస్‌పార్టీ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నది . హైదరాబాద్ నగరంలో రెడ్ ఎలర్ట్ ఉంది . పాకిస్థాన్ నుండి వచ్చిన నలుగురు తీవ్రవాదులు హైదరాబాద్ నగరంలో తిరుగుతున్నారనీ, వారిలో మానవబాంబు ఉందనీ, ఆర్‌డిఎక్స్, అత్యాధునిక ఆయుధాలతో ఉన్నారనే పూర్తి సమాచారంతో హైదరాబాద్‌లో పోలీసులు వారికోసం వేట చేస్తున్నారు . ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ఉంటే ప్రభుత్వం శాంతిభద్రతలు బాగున్నాయి . చాలా మంచిగా ఉంది, ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అని గవర్నరుగారు ప్రసంగపాఠంలో ఏ రకంగా చెబుతున్నారనే మాటను మీద్వారా ప్రభుత్వాని ప్రశ్నిస్తున్నాను . సాగునీటి ప్రాజెక్టులు అన్నారు . జలయజ్ఞం అన్నారు . జలయజ్ఞం పడకవేసింది . భూ యజ్ఞం పడగ విప్పింది , రెండు యజ్ఞాలు లేకుండా ధనయజ్ఞం స్పీడ్‌గా సజావుగా సాగుతున్నది . జలయజ్ఞంలో ధనయజ్ఞం ఉంది, భూ యజ్ఞంలో ధనయజ్ఞం ఉంది . ఈ రెండు యజ్ఞాలు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్లు , వ్యాపారస్థులు పంటపండింది . ఈ రెండు యజ్ఞాలు కాంగ్రెస్‌పార్టీకి అనుకూల యజ్ఞంగా మారింది . సాగునీటి ప్రాజెక్టులు మూడడుగులు ముందుకు వేస్తే ఏడడుగులు వెనక్కు వేస్తున్నాయి . అనేక ప్రాజెక్టులు పోలవరం, పులిచింతల వంటి అనేక ప్రాజెక్టులు మూడడుగులు ముందుకు ఏడడుగులు వెనక్కుగా ఈ ప్రభుత్వం పరిపాలన చేస్తుంది . మూడు సంవత్సరాలయింది . మిగిలిన రెండు సంవత్సరాలలో పూర్తిచేస్తామన్న ప్రాజెక్టులు ఎక్కడకు పోయాయో తెలియదు . 5 సంవత్సరాలలో పూర్తిచేసుకునే ప్రాజెక్టులకు అతిగతి లేదు . ఆ ప్రాజెక్టులకు ఇంతవరకు ఎక్కడా ఒక్క ఎకరం కూడా ఎక్వయిర్ చేసిన పరిస్థితి లేదు . చేసిన ప్రాంతాలకు కాలువలు కడుతున్న ప్రాంతాలలో భూమిని కోల్పోయి నిరాశ్రయులైనవారికి శాశ్వత పునరావాసం కల్పించిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎక్కడ ఉందో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అదేవిధంగా ప్రాజెక్టుల నిర్మాణం కొండకు వెంట్రుక వేసి లాగినట్లుగా ఈ ప్రభుత్వం చేస్తున్నది . ప్రచారార్భాటంగా మీరు నిర్ణయం తీసుకోలేకపోయారు . మీరు నిర్ణయం తీసుకోలేకపోయారు . మేము ధైర్యంగా నిర్ణయం తీసుకున్నాము అంటున్నారు . ఏ ప్రాజెక్టులు పూర్తవుతాయి ? ఎప్పుడు పూర్తవుతాయనేది ఎవరికీ తెలియని గందరగోళ పరిస్థితి ఉంది . నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . ఈ ప్రాజెక్టులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారు ? ఎన్ని పూర్తిచేస్తారు ఎంత ఖర్చుచేశారు ? ఇంకా ఎంత డబ్బు ఉన్నది ? కాంట్రాక్టర్ల దగ్గర ఎంత ఉంది ? ఏ రకంగా నిధులు రాబట్టబోతున్నారు ? ఎన్ని వేల ఎకరాలు సాగు అవుతాయి ? ఏ జిల్లాకు ఎంత సాగవుతుంది ? మీరు వైట్ పేపర్ పబ్లిష్ చేయవలసిందిగా నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

మ. 1.20

మన ప్రాజెక్ట్ ఈ రకంగా ఉంది. కడుపులో మట్టికొట్టే విధంగా, తెలంగాణా ప్రజల జీవన్మరణ సమస్య బాబ్లీ ప్రాజెక్ట్ ఉంటే, ఈ ప్రభుత్వం చాలా నిశ్చింతంగా ఉంది మమ్ములను ప్రధానమంత్రి వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ చాలా అవమానం జరిగింది. ప్రధానమంత్రి ఏ రకమయిన హామీ ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ వారు ఆ డెలిగేషన్‌లో 13 మంది ఉన్నారు. మా పార్టీ నుండి ఇద్దరము వెళ్లాము. అన్ని పార్టీల నుండి వచ్చారు. ప్రధానమంత్రి ఏ రకమైన హామీ ఇవ్వలేదు. అన్ని పార్టీలు ఇక్కడ తీర్మానం చేసి ప్రధాన మంత్రిని అడగడానికి వెళ్లాము. మన హక్కు అడిగాము. న్యాయం, ధర్మం అడిగాము. బాబ్లీ ప్రాజెక్ట్ వెనకబడిన తెలంగాణా జిల్లాకు సంబంధించింది, ఆలోచన చేయండని అడిగాము. అప్పుడు వారు ' మై .....

میں دیکھونگا ' میں دیکھونگا' میں بات کرونگا بابلی پر تو کام چل رہا ہے۔

బాబ్లీ నిర్మాణం చేపడుతున్నారు. ఈ రోజు బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో ముఖ్యమంత్రి బాధ్యత ఉంది. కాంగ్రెస్ పార్టీ బాధ్యత ఉంది. ఈ డెలిగేషన్‌తో లాభం లేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగారు వారికి అన్యాయం జరిగితే ఢిల్లీకి వెళ్లి హంగర్ స్ట్రైక్ చేశారు. ఈ రాష్ట్ర ప్రాజెక్టులను కాపాడే బాధ్యత వారికి ఉంటే కాపాడాలని అనుకుంటే, ఈ రోజు ముఖ్యమంత్రిగారికి కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసం ఉంటే, కాపాడమనండి, లేకపోతే, మాతోపాటు కలిసి రమ్మనమనండి, ఢిల్లీలో కలిసి ధర్నా చేద్దాము. మన రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని ఆపుదాము. ముఖ్యమంత్రిగారు ఈ విషయం మీద ఆలోచన చేయాలి. ఆంధ్రప్రదేశ్ హక్కులు కాపాడవలసిన ప్రథమ పౌరుడుగా వారికి బాధ్యత ఉంది. ఈ ప్రజలు వారికి ఓట్లు వేసి గెలిపించారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం మహారాష్ట్ర, ఢిల్లీలో పరిపాలిస్తోంది కాబట్టి వారి బాధ్యతగా ఈ బాబ్లీ ప్రాజెక్ట్ ఆపనట్లయితే, ఈ ఆంధ్రప్రదేశ్‌లో చాలా తీవ్రమైన పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొనవలసి వస్తుందని నేను హెచ్చరిస్తున్నాను. ఈ రోజు తీవ్రమయిన విషయం, ఈ రెవెన్యూ సిస్టమ్. తప్పుగా మారింది కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల పాలిట కామధేనువుగా మారింది. క్రింది స్థాయిలోకాంగ్రెస్ నాయకులు, ఈ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో, వారి ఇష్టానుసారంగా పని చేయించుకుంటున్నారు. పైరవీ రాజ్యం, అవినీతి ఈరోజు రెవెన్యూ సిస్టంలో చెలాయిస్తున్నది. పూర్తిగా భ్రష్టు పట్టింది. ఈ రోజు ఆ డిపార్ట్‌మెంట్ నిర్వీర్యమయిన పరిస్థితి ఏర్పడింది. అనేక గ్రామాలలో రికార్డులన్నీ తారుమారు అవుతున్నాయి. ఈ రోజు, రేపూ, ఉండే రికార్డులు ఎల్లుండి ఉండవు. గ్రామ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ రెండూ పూర్తిగా అల్లకల్లోలమయ్యే పరిస్థితి ఉంది. నిన్ననో, మొన్ననో ఒక రిజిస్ట్రార్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను, చార్మినార్, గోల్కొండ, అసెంబ్లీ, సెక్రటేరియట్‌లను రిజిస్ట్రేషన్ చేస్తానని అన్నారు. మమ్ములను ఆపే అధికారం చట్టంలో లేదని వారన్నారు. మనం అసెంబ్లీలో అనేక విషయాలు మాట్లడుకున్నాము. భూములు ఉన్న వారి గురించి మాట్లాడుతున్నాము. ఆక్రమించుకొన్నవారి గురించి, భూముల కుంభకోణాల గురించి మాట్లాడుకున్నాము. కానీ, పేద ప్రజల ఆకలి మంటల గురించి అసెంబ్లీలో మాట్లాడలేదు. అసెంబ్లీ ఉన్నప్పుడు, సజావుగా నడచినప్పుడు, ఈ రకంగా సమస్య వచ్చినప్పుడు కొద్దోగొప్పో భూ ఆక్రమణ గురించి మాట్లాడాముతప్ప పైవాటి గురించి మాట్లాడలేదు. ఎస్.ఇ.జడ్ గురించి మాట్లాడాము. అసెంబ్లీ లేనప్పుడు తెలుగుదేశం పార్టీ వారు ముఖ్యమంత్రిగారి ఊరికి వెళ్లి గొలుసులు పట్టుకొని వారి భూములను కొలిచారు. కాంగ్రెస్ పార్టీలోని వారు కుప్పం వెళ్లి చంద్రబాబునాయుడుగారి భూములను గొలుసులు పట్టుకొని వారూ కొలిచారు. ముఖ్యమంత్రిగారి భూములు కొలుస్తారా? వారికన్నా మాకూ చాలా అనుభవం ఉంది, మేము తక్కువ తిన్నామాఅని చిత్తూరు జిల్లా వెళ్లి చంద్రబాబునాయుడిగారి భూములను కొలిచారు. రైతుల ఆత్మహత్యల గురించి మరచిపోయాము. కార్మికుల ఆకలి గురించి మరిచాము. దున్నేవాడిదే భూమి అనే నినాదం పోయింది. ఉన్నవాడిదే భూమి, దోచే వాడిదే భూమి, డబ్బు ఉన్న వాడిదే భూమి అయింది. పేద వారికి భూమి పోయి పెద్దవారికి భూమిగా మారింది. నినాదాలు మారాయి. కాంగ్రెస్ పార్టీ నినాదం మారింది, అర్థం మారింది. ఈ రోజు పరిస్థితి అది. దిక్కులేని వారికి భూమి పోయి, గద్దలకు, బకాసురులకు ఈ కాంగ్రెస్ పార్టీ రాజ్యంలో గత మూడు సంవత్సరాలుగా రౌడీలకు, గుండాలకు, దాదాలకు ఈ భూములు దక్కుతున్నాయి. అనేక సంవత్సరాలుగా పేదల వద్ద ఉన్న భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని వారి స్వాధీనంలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు అది బయట పెట్టి స్వచ్ఛంధంగా నా భూములు స్వాధీనం చేస్తానన్నారు. అసెంబ్లీలో ప్రకటించారు. కొంత మంది శాసనసభ్యులు వారిని అపర వినోభా భావేగా ప్రకటించారు. ముఖ్యమంత్రిగారిని పొగిడారు. ఎక్కడ వెళ్లినా భూముల ఆక్రమణల కథలు వస్తున్నాయి. ఏ పేపర్ చూసినా, పేదల భూములు, బడుగు వర్గాల భూములు, దళితుల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వస్తున్నాయి. ఎస్.ఇ.జడ్., పరిశ్రమల పేరు చెబితే ప్రజలు నిద్ర పోయే

పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది ఈ రోజు ముఖ్యమంత్రి గారి భూముల పరిస్థితి ఏ రకంగా ఉందంటే, ప్రజలు ఇదిగో పులి అంటే, అదిగో అన్నట్లు ఆ రకంగా ఆలోచిస్తున్న పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారి కుమారుడి పేరు మీద భూమి అలాట్‌మెంట్ చేయడం న్యాయమా? కనీసం, ఏ మాత్రమూ ఆలోచన ఉన్నా, ఆ రకమైన నిర్ణయం మంత్రివర్గంలో ఎవరూ తీసుకోరు. ముఖ్యమంత్రిగారు ఆ రోజు భూమి అలాట్‌మెంట్ చేశారని పత్రికలో రాగానే, తప్పకుండా సమస్య అవుతుందని అనుకున్నాము. ఆ మాత్రము ముఖ్యమంత్రికి తెలియదా? వారి కుమారుడి పేరు మీద భూమిని అలాట్ చేసుకొని, పిల్లి కళ్లుమూసుకొని పాలు త్రాగినట్లుగా, ఈ పరిపాలన జరుగుతోంది. ప్రజలు చూడరు అనుకొంటే అది పొరపాటు. ముఖ్యమంత్రిగారి కుమారుడికి అర్హత ఉండవచ్చు. భూముల అలాట్‌మెంట్ చేయడం, మెజారిటి శాసనసభ్యులు, మెజారిటి మంత్రులు అంగీకరించవచ్చు. తమ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చేదేమంటే, ఇది అవినీతి కాకపోవచ్చు, పొరపాటు కాకపోవచ్చు. వందలాది ఎకరాలు ముఖ్యమంత్రిగారి కుమారుడి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం మంచిది కాదు. ఈనాడు అన్నీ వివాదాలే. బాసరలో ఐఐటి., వివాదం. విశ్వవిద్యాలయాల వివాదం. ఈ ప్రభుత్వం చివరకు, ఉగాది పండుగ కూడా వివాదం చేసింది. మంత్రి రోశయ్యగారు మాట్లాడుతూ, ఈ రోజు జరుపుకోండి, రేపూ జరుపుకోండి, కావాలంటే వారం రోజులూ జరుపుకోండి, కావాలంటే సంవత్సరం అంతా జరుపుకోండిఅని అన్నారు. వారి ప్రభుత్వ పాలనలో అధిక ధరల మధ్యన ఒక్క రోజు పండుగ జరుపుకోవాలంటేనే ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో ఈ రోజు రోశయ్యగారు చెప్పినట్లుగా, వారం రోజులు, సంవత్సరం, రెండు సంవత్సరాలు, పండుగలు జరుపుకునే పరిస్థితి లేదు. ఆర్థిక మంత్రిగా ఉన్న రోశయ్యగారిని, ముఖ్యమంత్రిగారిని అధిక ధరలు తగ్గించాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంవత్సరం అంతా పండుగ జరుపుకుంటారు. ఈ రకంగా వారంతా అన్ని రకాలుగా పుష్టి సంపాదించారు. పేదలు, సామాన్య ప్రజలు సంవత్సరం అంతా ఉగాది పండుగ జరుపుకునే పరిస్థితిలో లేరు. కిరాణా సరుకులు కొనే పరిస్థితి లేదు. వంట నూనే, కూరగాయలు, చింతపండు, పప్పులు కొనే పరిస్థితిలో వారు లేరు. ఈ ప్రభుత్వ పాలనలో పైరవి చేసుకునే కాం గ్రెస్ కార్యకర్తలకు సంవత్సరం పొడుగూ పండగే. పేద ప్రజలకు కాదు. అనేక విషయాలలో ప్రభుత్వం చేసేది ఒకటి, చెప్పేది ఒకటి. చివరకు విధాన పరిషత్తు ఎన్నికలు కూడా సక్రమంగా జరిపించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే, ఏ విధంగా ఉందో ఆలోచించాలి. విధాన పరిషత్తు ఎన్నికలలో 23 మంది ఎన్నిక కాకముందే, ఛైర్మన్ ఎన్నిక అయింది. ఆ 23 ఎం.ఎల్.సీలలో ఎవరయినా ఛైర్మన్‌గా పోటీ చేయడానికి హక్కు లేదా? అలా చేయకుండానే ఛైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ విధంగా జరిగింది.

మ.1.30

ఈ రోజు మతపరమైన విషయం. మత మార్పిడి చాలా ఆందోళన కలిగించే విషయం. తీవ్ర స్థాయిలో ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయి. మతమార్పిడులను ప్రభుత్వం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు అర్థం అవుతోంది. యూనివర్సిటీలలో విద్యార్థుల నుంచి గిరిజన తండాలు, లంబాడీలు, ఏజెన్సీ ఏరియాల వరకూ సామూహిక మత మార్పిడులు జరుగుతున్నాయి. హిందూదేవాలయాలలో అన్యమత ప్రచారం జరుగుతోంది. ఈ సాంఘిక దురాచారాన్ని పేదరికంతోను, నిరక్షరాస్యతతోను మగ్గుతున్న అమాయక ప్రజలను ఆసరాగా తీసుకుని విదేశాల నుంచి వస్తున్న మిషనరీలు వందల వేల కోట్ల రూపాయలను, డాలర్లను వెచ్చించి మత మార్పిడులు చేస్తూ వుంటే మనం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వుంటున్నాము. గిరిజన ప్రాంతాల్లో నేడు మనుష్యుల పేర్లు మారుతున్నాయి. కట్టుబొట్టు మారుతున్నాయి. జీవన విధానం మారుతోంది. అసెంబ్లీలో మన 1/70 యాక్టు కు అర్థం లేకుండా పోతోంది. గిరిజన సంస్కృతి మన దేశంలో దెబ్బ తింటోంది. మన

సంస్కృతిపై విదేశీయులు అనేక రకాలుగా దాడి చేసి విధ్వంసానికి పాల్పడుతూ వుంటే మన చట్టాలు గాని, ప్రభుత్వం గాని ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నాయి. మత మార్పిడి వల్ల గిరిజన తెగల మధ్య వైరాలు వస్తున్నాయి. మనస్పర్థలు తలెత్తుతున్నాయి. ఘర్షణలు వస్తున్నాయి. తీవ్ర ఉద్రిక్తతలు గిరిజన ప్రాంతాలలో ఈ మత మార్పిడుల వల్ల ఏర్పడి, వాటి మధ్య వారు జీవనం సాగిస్తున్నారు. మత మార్పిడుల వల్ల గిరిజన కుటుంబాలలో చిచ్చులు రగిలి, ఆ కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి.

CHAIRMAN : Kishan Reddy garu, please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి : విదేశీయులు మెస్మరిజం, హిప్నాటిజం, మత్తుమందులు పెట్టి, అమాయకులను ట్రాన్స్‌లోకి పంపి, మత మార్పిడులు చేస్తూ వుంటే, అన్యమతాల వారి సెంటిమెంట్సును హర్టు చేస్తూ వుంటే మనం చూస్తూ వూరుకుంటున్నాము. భారతదేశంలో పుణ్యక్షేత్రమైన భద్రాచలం దేవాలయంలో చర్చి నిర్మిస్తే, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మత మార్పిడిని ప్రోత్సహిస్తూ వుంటే వీటి గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

CHAIRMAN : Yes Kishan Reddy Garu, please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సమగ్రమైన న్యాయ విచారణ చేయాలని కోరుతున్నాను. పద్మావతీ విశ్వవిద్యాలయంలో కూడా విద్యార్థులను బలవంతంగా మత మార్పిడి చేస్తూ వుంటే అక్కడ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం గుర్తు చేస్తున్నాను.

మొన్న ముఖ్యమంత్రి గారు ఒక సభలో చెప్పారు. ఈ రోజు మద్యపానానికి సంబంధించి కొత్తగా బార్లు ఏవీ తెరవలేదని. చాలా సంతోషం. మరి ఏ రకంగా టర్నోవరు పెరిగింది? ప్రభుత్వమే అక్రమ దుకాణాలను, బెల్టు షాపులను ప్రోత్సహిస్తోందా? ప్రోత్సహించకపోతే, షాపు్లు తగ్గినట్లయితే బార్లు తగ్గితే టర్నోవరు ఏ విధంగా పెరిగిందో చెప్పాలి. ఎన్ని వేల బెల్టు షాపు్లు పెరిగాయి? మద్యపానం కారణంగా ఎన్ని కుటుంబాలు అన్యాయానికి గురి అవుతున్నాయో చెప్పాలని కోరుతున్నాను.

CHAIRMAN : Please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ రోజు ఒక గంట క్రితం ఎంతో ప్రతిష్ఠాత్మకమైన కోఠి మహిళా కళాశాలలో ఒక పిచ్చి కుక్క కాలేజీ లోపలకు వచ్చి, పరీక్షలు రాస్తున్న అమ్మాయిలపై పడి, 9 మంది విద్యార్థినులను గాయపరచింది. వాళ్లు పరీక్ష రాస్తున్నారు. సరిగ్గా 15 రోజుల క్రితం కలుషితమైన నీటిని తాగి 100 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై, హాస్పిటల్ పాలైతే, మేము, విద్యాశాఖ మంత్రి గారు కూడా అక్కడకు వెళ్లాం. మరి ఆ కళాశాలలో రక్షణ ఎక్కడుంది? అక్కడ విద్యార్థులకు కనీస వసతులు లేవు. భయానక పరిస్థితులలో హాస్టల్సు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. అయినా పరిస్థితులు మారలేదు. పరీక్షలను వాయిదా వేశారు. ఈ రోజు వారు హాస్పిటల్‌లో ఉన్నారు. అక్కడ పని చేసే ఆయా ను కూడా కుక్క కరించింది. దీనిని బట్టి మన విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందో అర్థం అవుతోంది.

ఈ పరిస్థితి ఇలా వుంటే, అభివృద్ధి కోసం కేటాయించిన 'డిపెప్ ' ఫండ్సు దుర్వినియోగం అయ్యాయి. ఇది చాలా విచారకరం. ఒక పక్క కాలేజీలలో కుక్కలు దాడి చేస్తున్నాయి. మంచినీరు ఇవ్వలేని పరిస్థితిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కోఠి మహిళా కళాశాల ఉంటే, అక్కడ వంద మంది కలుషితమైన నీటిని తాగి హాస్పిటల్లో పడితే, మరొక పక్క డిపెప్ నిధులుదుర్వినియోగం అవుతున్నాయి. ముఖ్యమంత్రి గారి ఆఫీసుకు సంబంధించి అనధికారికంగా దొంగ చెక్కులు ఇష్యూ అవుతున్నాయి. డమ్మీ ఖాతాలు తెరుస్తున్నారు. ఇది చాలా విచారకరం. విద్యాశాఖలో ఉండాల్సిన చెక్కు బుక్కులు ప్రైవేటు వ్యక్తుల వద్దకు ఎలా వెళ్లాయి? పోలీసులు వారి నుంచి చెక్కుబుక్కులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరు సంతకాలు పెడుతున్నారు? వీటి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. సరసాదేవి అనే ఆమె వద్ద ప్రభుత్వానికి సంబంధించిన, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు ఇవ్వవలసిన చెక్కుబుక్కులు ఆమె ఇంట్లో ఉన్నాయి. మరి అధికారులు అక్కడ ఉంటారా? ఎవరుంటారు? ఏ రకంగా చెక్‌బుక్కు అక్కడున్నాయి? ఇది చాలా విచారకరం.

CHAIRMAN : Yes, Kishan Reddy Garu, please conclude. That is not good. Let us not go into that again. I have given you more than the prescribed time. రిప్లయి అయినాక మాట్లాడుదురు గాని.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అవినీతిని అరికట్టాల్సినది ప్రభుత్వం అని చెబుతారు. ముఖ్యమంత్రి ఆఫీసు నుంచి కొంతమంది ద్వారా పొరబాట్లు జరిగేయని పత్రికలలో రాయడం, వార్తలు రావడం, దాని మీద దర్యాప్తు జరపడం – వీటి వల్ల ప్రజలలో విశ్వాసం కలుగుతుందా? రాజకీయ వ్యవస్థ పైన విశ్వాసం కలుగుతుందా? పరిపాలన వ్యవస్థ పట్ల, మనం పని చేసే తీరు పైన నమ్మకం కలుగుతుందా? ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇది చాలా అన్యాయం, అక్రమం. ఇంతకంటే హీనమైన సంఘటన ఎక్కడా ఉండదు. ఒక మహిళ ఇన్‌వాల్వు అయిన సంఘటన, అందులోనూ ప్రభుత్వానికి చెందిన చెక్కులు ఒక ప్రైవేటు వ్యక్తి ఇంట్లో విడుదల అయ్యే పరిస్థితి.

CHAIRMAN : Is that your conclusion?

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, అసెంబ్లీ లాబీలో ఈ మధ్య జ్యోతిషం పుస్తకాలు సభ్యులందరికీ పంచారు. అసెంబ్లీ లాబీలో ఎందుకు జ్యోతిషం పుస్తకాలు పంచుతున్నారో నాకు అర్థం కాలేదు. మాకెందుకిస్తున్నారని అడిగితే, వారన్నారు, కాంగ్రెసు ఎమ్మెల్యేల కోసం గానీ, మీ కోసం కాదు, కాంగ్రెసు ఎమ్మెల్యేలు అడిగేరు, అందుకని ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. మంత్రులు, కాంగ్రెసు ఎమ్మెల్యేలు వాటిని పట్టుకు తిరుగుతున్నారు. ఎందుకంటే, మేము ఉంటామా, ఊడతామా? మాకు వస్తుందా రాదా అని.

ఛైర్మన్ : అందరికీ కాపీ అందిందని అంటున్నారు కదా. Now, you have to conclude. Otherwise, I will have to withdraw the mike. Yes, Kishan Reddy Garu, please conclude.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఎక్కడ చూసినా రూలింగ్ పార్టీకి చెందిన వారే పుస్తకాలు పట్టుకుని. మేము ఉంటామా ఊడతామా అని.

(INTERRUPTIONS)

CHAIRMAN : I have to withdraw the mike. Will you please listen to me, Kishan Reddy Garu? At this rate, I have to withdraw the mike. You have to sit down now.

(INTERRUPTIONS CONTINUED)

## కమిటీ రిపోర్టు సమర్పణ

### ప్రభుత్వ హామీల సమితి యొక్క 4వ రిపోర్టు సమర్పణ

CHAIRMAN : (Report of the) Fourth Report of the Committee on Government Assurances is deemed to have been presented to this House.

SRI E. PRATHAP REDDY, (CHAIRMAN, COMMITTEE ON GOVERNMENT ASSURANCES) : Sir, I beg to present :

"The Fourth Report of the Committee on Government Assurances (2004-2007)."

CHAIRMAN : Report Presented.

(INTERRUPTIONS FROM SRI G. KISHAN REDDY)

This would be your last point.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. గత మీటింగులో కూడా నేను చెప్పాను. ఆంధ్రప్రదేశ్ పుస్తకంలో రాజశేఖరరెడ్డి గారికి ప్రతిపక్షం కితాబని రాశారు. చాలా సంతోషపడ్డాను. వాస్తవాన్ని వాస్తవంగా చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఎప్పుడు అడిగినా అపాయింటుమెంటు ఇస్తారు. కాని మంత్రులు ఎందుకు ఇవ్వరు? వారు ఎక్కడకు పోతారు? అనేకమంది మంత్రులు డ్యూటీలు వదిలేసి, క్లబ్బుల చుట్టూ తిరుగుతున్నారు. నేను పేర్లు చెప్పమంటే చెబుతాను. ఏ మినిస్టరు ఏ టైములో ఏ క్లబ్బులో తిరుగుతారో సమయంతో సహా చెబుతాను. మినిస్టర్లు పేకాటకు పోతున్నారు.

CHAIRMAN : I will withdraw the mike.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాము.

CHAIRMAN : This is the last point you are making.

శ్రీ జి. కిషన్ రెడ్డి : పేర్లు చెప్పమంటే చెబుతాను.

CHAIRMAN : Please sit down, Kishan Reddy Garu.

మ.1.40

అధ్యక్షా, ఈ రోజు మంత్రులు రెండు డిపార్టుమెంట్ల నుండి కారు బిల్లులు, టెలిఫోన్ బిల్లులు క్లెయిం చేస్తున్నారు. ఈ విధంగా వాళ్లు వివిధ డిపార్ట్‌మెంట్ల నుంచి క్లెయిం చేయడం ఎంతవరకు న్యాయం? జిఎడి నుంచి వాళ్లకు జీతాలొస్తాయి. ఈ విధంగా మంత్రులు పొరపాటు చేస్తుంటే శాసన సభలో కాకుండా బయట ఎట్లా మాట్లాడతాం సార్? మంత్రులకు జిఎడి నుంచి జీతాలు, టిఎ,డిఎ మరియు ఇతర అలవెన్సులు ఇస్తారు. అయితే కొంత మంది మంత్రులు తమ ఆధీనంలోని అకాడమీల నుండి, యూనివర్సిటీల నుండి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ల నుండి కారు బిల్లులు, టెలిఫోన్‌బిల్లులకు సంబంధించిన ఛార్జీలను వసూలు చేయటం ఎంతవరకు సమంజసం. ఇది చిన్న విషయమే కావచ్చు. కాని మౌలికమైన అంశం. ఇది మన ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నది. రెండు శాఖల నుండి మంత్రులు ఏ రకంగా ఏళ్ల తరబడిగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారో చెప్పాల్సిన అవసరమున్నది. (మైకు కట్ అయింది)

శ్రీ కె.రోశయ్యః కిషన్‌డ్డి గారూ ఒక నిమిషం విశ్రాంతి తీసుకోండి..... ఒకాయన పేకాడుతున్నారు. ఆయనకు ఆరు నెలలకు కళ్లు పోయాయట. పైనుంచి ఇది చూస్తున్న ఒక ఆయనకు మూడు నెలలకే కళ్లు పోయాయట. అలాగే మంత్రులకు పంచాంగాలు పట్టుకొని నాకు పదవి వుంటుందా, లేదా అని, అలాగే శాసన సభ్యులకు మంత్రి పదవి వస్తుందా రాదా అని ఎవరి ఆదుర్దా వారికి వుంటుంది. నీకెందుకు బీపీ కిషన్‌రెడ్డీ? నీవు పై నుంచి అందరూ కలిపి పడుతున్న ఆవేదన ఒక్కడివే పడుతున్నావు? నీకెందుకు ఇది? నీవు హాయిగా వుండు. నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో. ఈ జ్యోతిష్యం ఇవన్నీ కూడా కిషన్ రెడ్డి గారికి తెలియనివి కావు. ఎవరి నమ్మకాలు వారివి. కొందరు జ్యోతిష్కుల దగ్గరకు వెళుతుంటారు. కొందరి హస్తవాసి మీద కొందరు నమ్మకంతో వుంటారు. లేకపోతే కొందరికి పాత గ్రంథాలు చూసుకునే అలవాటు వుంటుంది. ఎవరి ఆచారాలు వారికి వుంటాయి. కనుక కిషన్‌రెడ్డి గారికిదయచేసి నా మనవి ఏమిటంటే మంత్రులు ఆవేదన పడుతున్నారు, శాసన సభ్యులకు మంత్రి పదవి వస్తుందా లేదా ఇవన్నీ ఎందుకు? నీకు ఎటు తిరిగి రాదు. ఇప్పుడు కాదు కదా ఇంకొక 50 ఏళ్లలో కూడా నీకు ఆ ఇబ్బంది వచ్చే ప్రశ్నే లేదు. మరి నీకెందుకు ఆదుర్దా? హాయిగా వుండు.

ఛైర్మన్ః కిషన్‌రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి. ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తారు .....

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, నేను ముందే చెప్పాను. వ్యక్తిగతంగా నేను మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రి గారు అందుబాటులో వుంటారు కాని మంత్రులు అందుబాటులో వుండడం లేదు. ఫోన్ చేసినా మీటింగ్‌లో వున్నారంటున్నారు. ఆఫీసులో వుండడం లేదు. వాళ్లు జీతాలు తీసుకుంటూ పని సరిగా చేయడం లేదు. టెన్షన్స్‌లోవున్నారు అని చెప్పి నా ఆందోళన తప్ప వారిపదవి వుంటే ఏమిటి, వూడితే ఏమిటి? నాకేమీ సంబంధం లేదు. నాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వారు అందుబాటులో వుండడం లేదు. మీరు ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణం చేసిన విధంగా వారికి సేవ చేయడం లేదనేదే నా బాధ తప్ప మీరు వుంటే ఏమిటి పోతే ఏమిటి? ఎట్లాగైనా రెండు సంవత్సరాల తరువాత మిమ్మల్ని ఊడగొడతారు. అందులో మాకు ఏమీ డౌట్ లేదు. అందుకే నేను చెబుతున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి గారి ఫోటో గతంలో పేపర్లో వచ్చింది(అంటూ పేపర్లో వచ్చిన ఫోటోను సభకు చూపించారు)

CHAIRMAN : It is unnecessary deviation.

శ్రీ జి.కిషన్ రెడ్డిః  వారు ప్రతిపక్షనాయకుడుగా  వున్నప్పుడు  బోధన్‌కు వెళ్లి నిజాం షుగర్ ఫ్యాక్టరీని మేం అధికారంలోకి వస్తే ప్రైవేటైజ్ చేయమని చెప్పారు. దానికి సంబంధించి ఒక హౌస్ కమిటీని వేశారు.  ఆ కార్మికులకు సంబంధించిన ఒక విషయం నేను అడిగి ముగిస్తాను.  As per the House Committee recommendations, Chapter-7 (a), Page 1142, 1-4 be implemented immediately by providing employment. As per the House Committee recommendations, Sl.No.23 and Page No.224 shall be implemented by refunding money collected as advance as against the quarter amount from the employees who have gone on VRS.

CHAIRMAN : Kishan Reddy Garu, you can send those papers.

శ్రీ జి.కిషన్ రెడ్డిః నేను ముఖ్యమంత్రి గారిని కోరేది ఒకటే.   అనేకమైన విషయాలు మాట్లాడాల్సి వున్నా సమయం లేక మాట్లాడడం లేదు.   ఆ నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి  కార్మికులకు క్వార్టర్లను ఇవ్వవలసిందిగా, వారి నుంచి వసూలు చేసిన వి ఆర్ ఎస్ డబ్బు వారికి తిరిగి ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.   ఈ  ప్రభుత్వం యొక్క గవర్నర్ గారి ప్రసంగ పాఠానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీరు ఎందుకు చేస్తున్నారు?  మీరు చేస్తున్న పనులకు, ఆ ప్రసంగపాఠానికి చాలా విరుద్ధంగా వుంది కాబట్టి ముఖ్యమంత్రి గారు ఆ విషయాలు ఆలోచించినట్లయితే నేను  దీనిని ఆమోదిస్తాను. లేకపోతే   ఈ తీర్మానాన్ని మా పార్టీ తరపున నేను వ్యతిరేకిస్తూ  ఇవ్వాళ  ధన్యవాదాలు తెలియజేయకుండానే ముగిస్తున్నాను.

## ప్రభుత్వ బిల్లు

## 2007, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు (2007/ఎల్.ఎ.బిల్లు నెం.7)(సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేయబడింది)

MINISTER FOR PANCHAYAT RAJ (SRI J.C.DIVAKAR REDDY) : Speaker Sir, I request

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 (L.A.Bill No.7 of 2007) be referred to the Select Committee."

CHAIRMAN : Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2007 (L.A.Bill No.7 of 2007) be referred to the Select Committee."

(PAUSE)

The motion was carried and the Bill was referred to the Select Committee.

(అంతరాయం )

చైర్మన్ః   మంత్రి గారు చెప్పేది దయచేసి ఒక్క నిమిషం వినండి......

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః నర్సింహయ్య గారూ, నరేంద్ర కుమార్ గారూ, ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపిస్తున్నాము కాబట్టి ఇక్కడ డిస్కషన్‌కు తీసుకురావటం లేదు. ఆ కమిటీలో అన్ని ప్రతిపక్షాల వారూ మెంబర్స్‌గా వుంటారు కాబట్టి అప్పుడు డీటెయిల్డ్‌గా డిస్కస్ చేయవచ్చు. You will get opportunity.

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, మేము కూడా రికార్డులలోకి వెళ్లాలి కదా? మాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి.

డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డిః నర్సింహయ్య గారూ, ఒక్క నిమిషం వుండండి సార్. Members need not get agitated about this at all. సెలెక్ట్ కమిటీలో ఆల్ పార్టీ సభ్యులు మెంబర్స్‌గా వుంటారు..... సో, దీనికి సంబంధించి అక్కడ డీటెయిల్డ్‌గా, కూలంకషంగా చర్చించవచ్చు. What is wrong in it ? సమస్య లేని చోట సమస్య వుందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. Many of the Opposition leaders wanted this Bill to be referred to the Select Committee. దీనిని సెలెక్ట్‌కమిటీకి పంపాలని ప్రపోజ్ చేశారు కాబట్టి అక్కడ కూలంకషంగా చర్చించిన తరువాత మళ్లీ తీసుకుందాము.

అధ్యక్షా, ఈ శాసనసభలో ఐదవసారి...... ఈ మూడు సంవత్సరాల కాలంలో ఐదవ సారి గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చకు జవాబు చెప్పే అవకాశం నాకు లభించింది. గవర్నర్ గారి ప్రసంగం గురించి మీకు తెలుసు. ఫిబ్రవరి మాసంలో ఒకసారి వచ్చింది. మళ్లీ మొన్న అంటే ఈ మాసం మూడవ తారీఖున గవర్నర్‌గారి ప్రసంగం కొన్ని పరిస్థితుల వల్ల రెండవ సారి కూడా ఈ సమావేశాల సందర్భంగా గవర్నర్‌గారు ప్రసంగం చేయవలసివచ్చింది. దానికి కారణం ఈ రాష్ట్రం లో కొత్తగా శాసన మండలి ఏర్పాటు కావడమే. 22 సంవత్సరాల తరువాత మళ్లీ ఈ రాష్ట్రంలో శాసన మండలి ఏర్పాటు కావడం జరిగింది.

మ.1.50

చట్ట సభలలో మరింత చర్చ జరగడానికి, ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి మంచి అవకాశం కలిగింది. కొన్ని చట్టాల్లో కొన్ని చోట్ల ఫైనాన్షియల్ బిల్స్, డిమాండ్స్ అండ్ ఇండివిడ్యువల్ డిపార్ట్‌మెంట్సు కాని ఈ సభలో ఎక్కడైనా చర్చించడంలో తక్కువ జరిగితే ఆ మేరకు ఆ తప్పులను సరిదిద్దడానికి చర్చ సక్రమంగా సవ్యంగా జర గడానికి చర్చ వల్ల పది మందికి ఉపయోగపడడానికి ప్రజాస్వామ్యంలో శాసనమండలి వల్ల మంచి అవకాశం ఉంటుంది. అందువల్ల గవర్నర్‌గారు రెండు సభలను ఉద్దేశించి ప్రసంగించారు. గవర్నర్‌గారు చేసిన ప్రసంగా నికి చర్చించి ఆ చర్చ తరువాత జవాబు చెప్పే అవకాశం నాకు మరల వచ్చింది. గడచిన మూడు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఎన్నికల కంటే ముందు చేసిన ప్రతి ప్రధానమైన వాగ్దానాన్ని పూర్తి ఘనత మా ప్రభు త్వానిది. అధికార ంలోకి వచ్చిన మొదటి రోజు నుండి మేము చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొంటూ వస్తు న్నాము. అంతకుముందు పది సంవత్సరాల కాలంలో 8 సంవత్సరాలు కరువు వచ్చింది. వర్షాలు సక్రమంగా పడలేదు. రాష్ట్రం తీవ్రమైన ఇబ్బందులకు గురి అయింది. వ్యవసాయం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. రైతాంగం యొక్క పరిస్థితి చాలా దయనీయంగా, దీనంగా తయారు అయింది.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడా నెరవేర్చ లేదు. ఏ వాగ్దానం నెరవేర్చారు సార్? వివ రించమనండి.

(Interruptions)

MR. SPEAKER: Is this the way to behave? It is wrong. మీ ప్రవర్తన ఈ విధంగా ఉండడం బాగాలేదు. మీరు మాట్లాడారు. All the Floor Leaders have spoken. The Chief Minister is replying to the debate. You listen to the debate and at the end if you have any clarifications you will be given opportunity. But, this is not proper.

(Interruptions)

Will you please listen to me? Yes. Please sit down. నేను ఏమి చెప్పాను? What did I tell you? That is the problem. After reply of the Chief Minister if any clarification is needed you will be allowed.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరం

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః రైతాంగం ఆత్మహత్యలు నిత్యకృత్యాలుగా ఆ రోజు ఉన్నాయి. రైతుల ఆత్మ హత్యలు చేసుకుంటుంటే ఆరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆత్మహత్యలు జరగడంలేదని చెప్పడానికి ప్రయత్నం చేసింది. వారి కళ్ల ముందు జరిగిన ఆత్మహత్యలను ఆత్మహత్యలు కావని చెప్పింది. నిజాన్ని నిజంగా గుర్తించడానికి వెనుకాడింది. అటువంటి తీవ్రమైన పరిస్థితులలో సరిగా 2003వ సంవత్సరం ఇదే రోజు ఏప్రిల్ 9వ తేదిన తీవ్రమైన కరువు వుంటే ఆ కరువులో ప్రభుత్వం ఏ కొంచెం ప్రజల ఇబ్బందులను పట్టించుకొనలే దని వారి బాగోగుల గురించి ఆలోచన చేయలేదు. ఈ రాష్ట్రానికి అన్నపూర్ణ అని పేరు ఉంది. దానికి కారణం ఇరిగేషన్ ప్రాజెక్ట్సు. వాటి నిర్మాణం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉననప్పుడు పూర్తిగా నిర్లక్ష్యం కాబడ్డాయి. ఏ మాత్రం పురోగతి లేదు. ఎక్కడ చూసినా పునాది రాళ్లు వేశారు కాని అవి సమాధి రాళ్లు మిగిలాయి. రాష్ట్ర ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతుంటే ఆనాడు ప్రభుత్వం కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచింది. కరెంటు ఛార్జీలు పెంచవద్దని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెసు పార్టీతో సహా కమ్యూనిస్టు పార్టీలు అందరూ కలిసి 14 రోజు నిరాహార దీక్ష చేసింది. ఆ రోజు మాకు కరెంటు ఛార్జీలు రేటు పెంచవద్దని అఖిల పక్షం కార్యక్రమంలో ముఖ్య మంత్రికి ప్రభుత్వానికి మొరపెట్టుకోవడానికి ప్రజలు ఇక్కడక(బషీర్‌బాగ్‌కు ) వస్తే ముగ్గురి ప్రాణాలను అన్యా యంగా బలిగొన్నారు. పెంచిన కరెంటు ఛార్జీలను ఒక్క పైసా కూడా తగ్గించిన పాపాన పోలేదు. 14 రోజులు ప్రతిపక్ష శాసనసభ్యులు అందరూ ఎమ్ఎల్ఏ క్వార్టర్సులో నిరాహారదీక్ష చేస్తే, ఆ దీక్షను కనీసం ఒక సానుబూతి మాట కూడా అసెంబ్లీలో మాట్లాడిన పాపాన పోలేదు ఆరోజు అధికారంలో ఉన్నవారు. అటువంటి వాటిని పట్టించుకోవలసిన అవసరంలేదని ఉన్నారు. అటువంటి పరిస్థితులను ఎండగట్టడానికి సరిగా ఇదే రోజు నాలుగు సంవత్సరాల క్రితం చేవెళ్ల నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల ఈతి బాధలను చూడడానికి మంచి అవకాశం వచ్చింది. వారి కష్టాలు కళ్లకు కట్టినట్టు కనపడ్డాయి. రంగారెడ్డి జిల్లా నుండి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, వెస్ట్ గోదావరి,ఈస్ట్ గోదావరి, విశాఖపట్టణం, విజయ నగరం, శ్రీకాకుళం వరకు నాకు ఇబ్బందిగా ఉన్నా మధ్యలో నాకు సన్‌స్ట్రోక్ వచ్చి నాలుగైదు రోజు రాజమండ్రిలో ఉండి మరల పాదయాత్ర కొనసాగించాను. ఆ పాద యాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల ఇబ్బందులను చూసి వాటిని ఎండగొట్టడం మరింత అవసరమనిపించింది. ప్రభుత్వం వీరికి ఏ కొంచెం ఇబ్బకందులు లేవని కళ్లు మూసుకొని చెబుతుంది. వ్యక్తిగతంగా ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులున్నా లెక్క చేయకుండా ప్రజల ఇబ్బందులు ఎక్కువ

అయ్యాయనే బాధతో పాదయాత్ర చేసి ప్రజలలో మంచి ఆలోచనను రేకెత్తించడం జరిగింది. గ్రామాలలో ఆర్థిక స్థితిగతులు సరిగా లేవు. గ్రామాలలో వ్యవసాయంతోపాటు యానిమల్ హజ్‌బెండరీ, షీప్ బ్రీడింగ్ , హార్టీ కల్చర్ మొదలైన వాటిని పునరుజ్జీవింప చేయాలని చూశాము. అధికారంలో ఉన్నప్పుడు దేనిని పట్టించుకో లేదు. కాంగ్రెసు పార్టీ, కమ్యూనిస్టు, టిఆర్ఎస్‌లతో కలిసి ఒక మంచి కలయికగా ఏర్పాటైన ఈ రాష్ట్రంలో ఒక మంచి పరి పాలన ఇస్తామని ప్రజలలోకి వెళితే 2004 ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి అధికారం ఇవ్వడం జరి గింది. మేము అధికారంలోకి రావడానికి కారణమైన ఏ ఒక్క ప్రధానమైన విషయాన్ని కూడా మేము మరచిపో లేదు. మమ్ములను అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజల యొక్క విశ్వాసాన్ని చూరగొన్నాము. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాము. అంతకుముందు 2004 సంవత్సరం కంటే ముందు అధికారంలోకి వచ్చిన పరిస్థితులలో అంతకంటే పది సంవత్సరాల క్రితం 1994వ సంవత్సరంలో రామారావుగారు కూడా అధికా రంలోకి వచ్చారు.

మ.2.00

1994వ సంవత్సరానికి ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 1994వ సంవత్సరంలో ఎన్టీరామారావుగారు అధికారంలోకి రావడానికి అత్యంత ప్రధానమైన మూడు అంశాలు ఉన్నాయి. అవేమంటే రైతాంగానికి హార్స్ పవర్‌కు యాభై రూపాయలకు విద్యుత్, రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం పూర్తిగా అమలు చేస్తామని వారు చెప్పారు. ఈ మూడు ప్రధానమైన అంశాలతో రామారావుగారు అధికారంలోకి వస్తే, సంవత్సరం కూడా తిరగకుండానే రామారావుగారిని ఏవిధంగా తీసివేశారనే విషయం జోలికి నేను పోదలచుకోలేదు. రామరావుగారిని పదవి నుంచి దించిన తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు రామారావు గారు చేసిన మూడు ప్రధానమైన వాగ్దానాలను ఏ మేరకు, ఎంత కాలం నిలుపుకున్నారని ఒక్క క్షణం ఆలోచించాలని వారిని కోరుతున్నాను. రైతులకు యాబై రూపాయలకు హార్స్ పవర్ విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రధానమైన వాగ్దానాన్ని మరిచి హార్స్‌పవర్‌కు 150 రూపాయాలు, 250 రూపాయాలు, 350 రూపాయలు చేసిన విషయాన్ని మరచిపోగలమా?

(తెలుగుదేశం సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

(కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ ఎన్.దివాకరరావునుంచి అంతరాయం)

MR. SPEAKER: Yes. Please sit down. Diwakar Rao and Narendra Kumar please sit down.

(Interruptions)

Narendra Kumar and Diwakar Rao, please stop it. I am requesting the Hon'ble Members once again. Now, the Hon'ble Chief Minister is replying to the debate. After the Chief Minister's reply if there is any clarification you will be allowed. But, it is not a good practice to keep interrupting a person when he is speaking. Now, Janardhan Reddy garu, if you have anything to say ...

(Interruptions)

Will you listen to me or not? ఇప్పుడు నేను చెప్పేది వింటారా, వినరా? Any objections if you have you please make a note and you will be given an opportunity to seek clarification. But, if there is any further interruption like this - I am sorry - it will be viewed very seriously. I am telling you. వారు మాట్లాడిన తరువాత మీకు క్లారిఫికేషన్ కావాలంటే నేను మీకు అవకాశం ఇస్తాను. You please make a note of it. But, this is not good.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి రాకముందు ప్రజలకు ఎటువంటి వాగ్ధానాలు చేశామో, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ వాగ్ధానాలను నిలబెట్టుకోగలుగుతామా, లేదా అనేది తప్పనిసరిగా గమనించవలసిన అవసరముంది. 2004వ సంవత్సరం కంటె ముందు మేం ఈ రాష్ట్రంలో రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇస్తామని మాట చెబితే మా పార్టీ అధ్యక్షురాలు మాతో ఏమన్నారంటే మాట ఇచ్చిన తరువాత తప్పడానికి వీలు లేదు కావున మరొకసారి ఆలోచించమని చెప్పారు. ఆర్థిక స్థితిగతులను ఒకటికి నాలుగుసార్లు కూలంకషంగా పరిశీలనచేసి చెప్పండి కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ఈ కార్యక్రమాన్ని చేస్తామని వాగ్ధానం చేసి, ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకోలేకపోతే విశ్వాస ఘాతుకం అవుతుంది కావున మీరు ఆలోచించి చెప్పమని మా నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీగారు చెప్పారు. వారు అలా చెప్పిన తరువాత మేం మరలా ఒకసారి కూలంకషంగా పరిశీలనచేసి వాగ్ధానం ఇచ్చాం. చేసిన వాగ్ధానం నిలబెట్టుకున్న ప్రభుత్వం మాది. కానీ ఇక్కడ గమనించాల్సింది ఎన్టీ రామారావుగారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఉండి 1994వ సంవత్సరంలో అధికారంలోకి రావడానికి మూడు ప్రధానమైన వాగ్ధానాలు చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, వ్యవసాయదారులకు హార్స్‌పవర్‌కు యాభై రూపాయలకు విద్యుత్, సంపూర్ణ మద్యపాన నిషేధం. రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరం రోజులు తిరగకుండానే వారిని పదవీచ్యుతులను చేసి చంద్రబాబు నాయుడుగారు వారి స్థానంలో నాయకుడైనారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

ఏవిధంగా జరిగిందనే విషయం జోలికి నేను వెళ్లడంలేదు. కానీ నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఒకసారి తెలుగుదేశం పార్టీ తరపున ప్రజలలోకి వెళ్లి ఈ మూడు ప్రధానమైన అంశాలపట్ల ప్రజల విశ్వాసాన్ని చూరగొని, అధికారంలోకి వచ్చిన తరువాత రామారావుగారు పదవీచ్యుతులైన తరువాత ఆ వాగ్ధానాలన్నీ ఏమైపోయాయని అని అడుగుతున్నాను. రామారావుగారు పదవీచ్యుతులైనంత మాత్రాన తెలుగుదేశం పార్టీ వాగ్ధానాలు ఏమైనాయి? తెలుగుదేశం పార్టీ తరపున చంద్రబాబు నాయుడుగారు రామారావుగారి స్థానంలో పార్టీ శాసనసభా పక్ష నాయకుడుగా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులైన తరువాత ఈ వాగ్ధానాలను నిలబెట్టుకోవలసిన అవసరం, బాధ్యత తనకు ఉందా? లేదా అని అడుగుతున్నాను. కానీ ముఖ్యమైన వాగ్ధానాలలో మూడింటికి మూడు ప్రధాన వాగ్ధానాలకు తను అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలైనా నిలబెట్టుకున్నారా అని అడుగుతున్నాను. రామారావుగారిని పార్టీ పదవి నుంచి దించి చంద్రబాబు నాయుడు అధ్యక్షులైన తరువాత, ముఖ్యమంత్రి అయినప్పుడు, మామగారి వాగ్ధానమైన సంపూర్ణ మద్యపాన నిషేధం కాదు, నేను పరిపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామన్నారు. హెల్త్ పర్మిట్లను కూడా రద్దుచేశారు. కానీ ఆరు మాసాలు తిరిగే సరికి సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేయడం చాలా కష్టంగా ఉందని మద్యపాన నిషేధం తీసివేస్తే వీరికి మద్ధతిచ్చే ఒక పత్రిక సరైన సమయంలో సరైన నిర్ణయమని శ్లాఘించే కార్యక్రమం కూడా చేసింది.

(కాంగ్రెస్ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పత్రిక అంతకు ముందు మద్యపాన నిషేధంకోసం ఒక పూర్తి పేజీ కేటాయించి ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పట్ల పూర్తిగా వ్యతిరేక భావం రావడానికి కారణమైన ఆ పత్రిక చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరు మాసాలు కూడా తిరగకుండానే సంపూర్ణ

మద్యపాన నిషేధానికి గండికొడితే సరైన సమయంలో సరైన నిర్ణయమని శ్లాఘించిన పత్రిక ఆ పత్రిక. యాభై రూపాయలకే హార్స్‌పవర్ విద్యుత్ గాలిలో కలిసిపోయింది.

( అంతరాయం)

అధికారంలోకి రావడానికి అత్యంత ప్రధానమైన రెండు రూపాయాలకు కిలో బియ్యం కార్యక్రమాన్ని 1982వ సంవత్సరంలోరామారావుగారు తెలుగుదేశం పార్టీ స్థాపించి, 1983లో ఎన్నికలకు ముందు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తానని చెప్పి, వారు అధికారంలో ఉన్న కాలంలో ఇచ్చారు. అదే విధంగా ఇచ్చిన వాగ్దానాల్ని నిలబెట్టుకుంటారనే ఆలోచనతో, విశ్వాసంతో, ఆశతో 1994వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల సమయంలో రామారావుగారి మాట నమ్మి, వారు చెప్పిన మాట నిలబెట్టుకుంటారనే ఆశతో, నమ్మకంతో, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తారనే విశ్వాసంతో వారికి ఓట్లు వేసి గెలిపించడం జరిగింది. సంవత్సరం కూడా తిరగకుండానే రామారావుగారు పదవినుంచి దిగిపోయారు. దానితోబాటు రెండు రూపాయలకు కిలో బియ్యం కూడా పోతే ప్రజలలో విశ్వసనీయత నిలబెట్టుకొనే కార్యక్రమం అవునా, కాదా ఆలోచించుకోవాలని, ఆలోచించుకోమని కోరుతున్నాను.

మ. 2.10

మేము ఎన్నికల ద్వారా అధికారానికి రావడానికి అత్యంత ప్రధానమైన మూడు అంశాలు ఒకటి - మేము అధికారంలోకి వస్తే రైతాంగానికి పూర్తిగా ఉచితంగా కరెంట్ యిస్తామన్నాము. రెండు - రైతాంగానికి సంబంధించిన కరెంట్ బకాయిలు రద్దు చేస్తామన్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మూడు - ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పెండింగ్ యిరిగేషన్ ప్రాజెక్ట్ చేపడతాము, కాలపరిమితి విధించి పూర్తి చేస్తాము అన్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మరొక ప్రధానమైన వాగ్దానం అర్హులైన ప్రతి ఒక్కరికి రు. 50, రు. 75 కాదు, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు రు. 200 పెన్షన్ యిస్తామని చెప్పి, మాట నిలబెట్టుకొని పెన్షన్స్ యిస్తున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

గడచిన మూడు సంవత్సరాలుగా ప్రజలకు యిచ్చిన ప్రతి వాగ్దానం ప్రభుత్వం నిలబెట్టుకుంటున్నది. ఎన్ని రకాల యిబ్బందులు వచ్చినా మడమ వెనక్కు తిప్పకుండా ముందుకు పోయిన ప్రభుత్వం మాది అని తెలియజేస్తున్నాను.

( ఆర్‌టిసి డిపోల విషయం ఏమిటి అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్ )

మరొక ప్రధాన వాగ్దానం కూడా వుంది అధ్యక్షా. ఎన్నికలకు ముందు వాగ్దానం చేశాము. వచ్చే ఐదు సంవత్సరాల్లో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించే ఏర్పాటు చేస్తామన్నామం, ఆ మాట నిలబెట్టుకుంటున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మేము అధికారానికి వచ్చే ముందు లెక్క వేస్తే దాదాపు 40 లక్షల కుటుంబాలకు ఇళ్లు లేనట్లుగా తేలింది. కానీ మేము అధికారానికి వచ్చిన మొదటి రెండు సంవత్సరాల్లో 12 లక్షల ఇళ్లు కట్టి వెనుకకు తిరిగి చూస్తే ఇంకా ఇళ్లు లేని వారు మరొక 50 లక్షలమంది వున్నారని తెలిసి, ఈరకంగా కాదని యింత శాచురేషన్ కాన్సెప్ట్ వుండాలని పెట్టుకొని మూడవ వంతు గ్రామాలలో సంవత్సరానికి మూడవ వంతు వార్డులలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి , ఇల్లిల్లు తిరిగి ప్రతి తలుపు తట్టి ' మీకు ఇల్లు వుందా లేదా? మీరు వుండేది స్వంత ఇల్లు అవునా, కాదా' అనేది చూసి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించే కార్యక్రమం చేస్తున్నాము. ఇటువంటి కార్యక్రమాలను గురించి వారు కలలో కూడా ఊహించి వుండరు. మీరు పొరబాటుగా కలలోకూడా ఆలోచన చేసి వుండరు.

( ' ఆర్‌టిసి డిపోల మూసివేత, ఎసయిన్డ్ భూముల ఆక్రమణ గురించి కూడా చెప్పండి' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

ఈనాడు 17 లక్షలు, 18 లక్షల ఇళ్లు కడుతున్నాము. ఇన్ని ఇళ్లు కట్టగలుగుతామని మీరు ఎప్పుడైనా కలగన్నారా అని అడుగుతున్నాను . మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నారే? రేషన్ కార్డులు అయినా అర్హులైన ప్రతి ఒక్కరికి యిప్పించగలిగారా?

( ' షేమ్, షేమ్' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కేకలు )

అధ్యక్షా, జనార్దనరెడ్డికి ప్రత్యేకంగా మనవి చేయాలి. 9 సంవత్సరాలు అధికారంలో వున్న చంద్రబాబునాయుడు గారు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్నానని అన్నారు. పాలమూరు జిల్లాకు సంబంధించిన అన్ని యిరిగేషన్ ప్రాజెక్టులను కట్టిస్తానని ఆయన అన్నారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండగా ఒక్క యిరిగేషన్ ప్రాజెక్టు పైన ఒక్క ఎర్రని ఏగాని అయినా ఖర్చుపెట్టారా అని అడుగుతున్నాను. మేము గర్వంగా చెప్పగలుగుతున్నాము. పాలమూరు జిల్లాలో నెట్టెంపాడు కానివ్వండి, కోయిల్‌సాగర్ కానియ్యండి, భీమా కానీయండి, కల్వకుర్తి కానీయండి, ఈ నాలుగు మేజర్ ప్రాజెక్టులను మొదలుపెట్టాము. కాలపరిమితి విధించాము. ఫలానా సమయం లోపల ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిగా జరగాలని అంటున్నాము. పనులు జరుగుతున్నాయి.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, రు. 6000 కోట్లతో ఒక్క పాలమూరు జిల్లాలోనే ప్రాజెక్టులు నిర్మిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిది. ఎక్కడ ఏమి తప్పు చేశామో చెప్పండి అధ్యక్షా.

(' ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవినీతిని గురించి చెప్పమనండి' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

తెలుగుదేశం పార్టీ హయాంలో యిరిగేషన్, సంక్షేమం, గృహనిర్మాణం, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి మొదలైన రంగాల్లో వారు అధికారంలో వున్న 9 సంవత్సరాల్లో బడ్జెట్‌లో ఎంతెంత ఖర్చు చేశారో చూడండి. ఆఖరి మూడు సంవత్సరాల్లో వారెంత ఖర్చు చేశారో, మేము అధికారంలోకి వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాల్లో ఎంత

ఖర్చు చేశామో రాబోయే సంవత్సరంలో ఎంత బడ్జెట్ కేటాయించామో నాలుగు అంశాలుగా చెబుతాను. సంక్షేమ పెన్షన్స్‌కు సంబంధించి వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు తెలుగుదేశం హయాంలో 9 సంవత్సరాల్లో ఖర్చు చేసింది రు. 698 కోట్లు. తెలుగుదేశం పాలనలో మొత్తం తొమ్మిది సంవత్సరాల్లో రు. 698 కోట్లు ఖర్చు చేస్తే , వారు చివరి మూడు సంవత్సరాల్లో, ఎన్నికల సంవత్సరం కూడా కలుపుకొని ఖర్చు చేసింది రు. 385 కోట్లు. కాంగ్రెస్ పాలనలో గడచిన మూడు సంవత్సరాల్లో మేము చేసిన ఖర్చు రు. 1145 కోట్లు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మేము గడిచిన మూడు సంవత్సరాల్లో రు. 1145 కోట్లు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 810 కోట్లు ఖర్చుపెట్టబోతున్నాము. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి వారు చివరి మూడు సంవత్సరాల్లో రు. 712 కోట్లు ఖర్చు చేయగా, మేము గడచిన మూడు సంవత్సరాల్లో రు. 926 కోట్లు ఖర్చు చేశాము. రానున్న ఒక్క సంవత్సరంలో రు. 913 కోట్లు ఖర్చుచేయబోతున్నాము అధ్యక్షా. స్కాలర్‌షిప్స్ విషయంలో వారు ఎప్పుడైనా కలగన్నారా?

వారు మైనారిటీలను గురించి , బిసిలను గురించి మాట్లాడుతూ వుంటారు. వారు బిసిలకు ఏమి చేశారని అడుగుతున్నాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారికి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతులకు , వారిలో అర్హత వున్న ప్రతిఒక్కరికి స్కాలర్‌షిప్స్ యివ్వాలని, బిసిలకు , మైనారిటీలకు పూర్తి స్థాయిలో అర్హత వున్న ప్రతి ఒక్కరికి స్కాలర్‌షిప్స్ యివ్వాలనే ఆలోచన ఎప్పుడైనా, పొరబాటునైనా వచ్చిందా అని అడుగుతున్నాను. మేము ఆ ఆలోచన చేశాము కాబట్టే ఈ సంవత్సరం బడ్జెట్‌లో బిసిలకు, మైనారిటీలకు, అర్హత వున్న ప్రతి ఒక్కరికి స్కాలర్‌షిప్స్ యివ్వాలనే ఆలోచన చేశాము కాబట్టే బిసి స్కాలర్‌షిప్స్‌కు రు. 300 కోట్ల పైన యిస్తున్నాము. మైనారిటీ స్కాలర్‌షిప్స్‌కు దాదాపు రు. 70 కోట్లు యిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ముష్టి మూడు కోట్ల రూపాయలు యిచ్చేది మైనారిటీ స్కాలర్‌షిప్స్‌కు. మేము ఈనాడు రు.70 కోట్లు యిస్తున్నాము. మాకున్న కమిట్‌మెంట్ గురించి మీరు మాట్లాడడం ఏమిటి? సంక్షేమ రంగానికి వారు అధికారంలో వున్న చివరి మూడు సంవత్సరాల్లో రు. 4964 కోట్లు ఖర్చు చేశారు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాల్లో రు. 6980 కోట్లు ఖర్చు చేశాము అధ్యక్షా. ఈ సంవత్సరం బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి రు. 4057 కోట్లు కేటాయించాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

గృహ నిర్మాణం అధ్యక్షా. వారు అధికారంలో వున్న చివరి మూడు సంవత్సరాల్లో వారు ఖర్చు చేసింది రు. 717 కోట్లు కాగా గృహనిర్మాణానికి మేము అధికారంలో వున్న మూడు సంవత్సరాల్లో మేము ఖర్చు చేసింది రు. 2174 కోట్లు.

మ.2.20

ఇక ఈ సంవత్సరం గృహ నిర్మాణానికి బడ్జెట్ కేటాయింపులు రూ. 4794 కోట్లు అని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌లో వారు అధికారంలో ఉన్న చివరి మూడు సంవత్సరాల్లో వారు ఖర్చు పెట్టింది రూ. 4702 కోట్లు అయితే, మేము అధికారంలో ఉన్న గడిచిన మూడు సంవత్సరాల్లో మేము ఖర్చు పెట్టింది రూ. 20,202 కోట్లు. గడిచిన మూడు సంవత్సరాల్లో రూ. 20,202 కోట్లు ఖర్చు పెడితే, ఇక ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో రూ. 13,014 కోట్లు ఖర్చు పెట్టడానికి బడ్జెట్ ప్రతిపాదించాము.

వ్యవసాయ రంగానికి వారు అధికారంలో ఉన్న చివరి మూడు సంవత్సరాల్లో రూ. 2944 కోట్లు ఖర్చు పెడతే, వ్యవసాయమే దండుగ అని వారు అన్నారు .........

శ్రీ డి.నరేంద్ర కుమార్ : మీ హయాంలో వ్యవసాయమే వెనక్కి పోయింది.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : వారు అధికారంలో ఉన్న చివరి మూడు సంవత్సరాల్లో రూ. 2944 కోట్లు ఖర్చు పెడితే, మేము అధికారంలో ఉన్న గడిచిన మూడు సంవత్సరాల్లో రూ. 4879 కోట్లు ఖర్చు పెట్టాము. ఇక ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 2142 కోట్లు ప్రతిపాదించాము. అట్లాగే గ్రామీణాభివృద్ధికి రూ. 3847 కోట్లను వారు అధికారంలో ఉన్న చివరి మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టారు. మేము గడిచిన మూడు సంవత్సరాల్లో రూ. 5951 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 2516 కోట్లు పెట్టాము...

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఇప్పుడు ఇది బడ్జెట్ మీద రిప్లయా?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అభివృద్ధి రంగంలో వారు అధికారంలో ఉన్న చివరి మూడు సంవత్సరాల్లో రూ. 57,880 ఖర్చు పెట్టింది కోట్లు అయితే, మేము అధికారంలో ఉన్న గడిచిన మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టింది రూ. 90,234 కోట్లు, ఇక ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులు రూ. 48,657 కోట్లు.

అధ్యక్షా, ఎన్నో రకాలుగా మేము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉంటే, మరీ ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ప్రతి విషయం రాజకీయం చేయడం తప్ప మరొక్క ఆలోచనే లేదు. నేను అడుగుతున్నాను అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి అయిదు సంవత్సరాల్లో నేను అక్కడ ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు, చంద్రబాబునాయుడుగారు ఇక్కడ ఉండేవారు. ఆయన అనేవాడు--ఎన్నికల సమయంలో తప్ప, మిగతా సమయాల్లో నేను రాజకీయాల గురించి మాట్లాడను అన్నారు. మిగిలిన సమయం అంతా కేవలం అభివృద్ధి గురించే మాట్లాడుతాను అన్నారు. అభివృద్ధి తప్ప మరొక్క ఆలోచనే లేదు అని , నా జపం అభివృద్ధి జపం అన్నాడు. ......

డా.ఎన్. జనార్ధన రెడ్డి : కాదా?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఎవరో సామెత చెప్పినట్లుగా, నీతులు మరొకరికి చెప్పడానికే ఉంటాయని, ఆ జపం ఎటువంటి జపమో, నిజమైన జపమో, ఏ జపమో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, నిజంగానే మేము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూస్తూనే వాళ్ల కళ్లు తిరిగే పరిస్థితి వస్తోంది. పాపం, వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సరాల్లో కూడా ఇరిగేషన్ పైన planned expenditure రూ. 15,050 కోట్లు అయితే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ. 3300 కోట్లు ఖర్చు పెట్టాము. రెండవ సంవత్సరంలో రూ. 6600 కోట్లు, మూడవ సంవత్సరంలో రూ. పది వేల కోట్లు ఖర్చు పెట్టాము. నాల్గవ సంవత్సరంలో బడ్జెట్‌లో రూ. 13 వేల కోట్లు ప్రతిపాదించాము....

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అవన్నీ ఎక్కడికి పోయాయి?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, అసలు ఈ రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున సొమ్ములు ఖర్చు పెట్టగలిగే పరిస్థితి వస్తుందా అని అంటేనే వారికి ఆశ్చర్యం వేస్తోంది.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సరసాదేవి అకౌంట్ తీయండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మేము ఇరిగేషన్ ప్రాజక్టులు మొదలుపెడుతున్నాం అంటే ముందు డబ్బులు ఎక్కడ ఉన్నాయి అన్నారు, తర్వాత నీళ్లు ఎక్కడ ఉన్నాయి అన్నారు. డబ్బులు చూపించే కార్యక్రమం చూపిస్తే, నీళ్లు చూపించే కార్యక్రమం చూపిస్తే, అవినీతి అంటూ కోర్టుకు పోయారు. గల్లీ కోర్టు నుండి ఢిల్లీ కోర్టు దాకా వెళ్లారు. పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ మీద సుప్రీంకోర్టుకు వెళ్లితే, అక్కడ సుప్రీంకోర్టు ఛీ కొడితే, అయినా కూడా వదల్లేదు. కంట్రాక్టర్ల కోసం పనులు చేస్తున్నామని.......

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తీవ్ర అంతరాయం కల్గించసాగారు)

నేను అడుగుతున్నాను, భారతదేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వం అయినా 42 ఇరిగేషన్ ప్రాజక్టులు ఒకేసారి చేపట్టిన చరిత్ర ఉందా అని. ప్రధాన ప్రతిపక్షం అవినీతి, అవకతవకలు జరిగాయని చెప్పి అంటున్నారే, ఏ ఒక్క అవినీతి అయినా ఋజువు చేయండని పత్రికల వారి ముందు, టి.వి. కెమోరాల ముందు ఓపెన్ డిస్కషన్ పెట్టిన చరిత్ర భారతదేశంలో ఎప్పుడైనా ఉందా అని అడుగుతున్నాను. 42 ఆదివారాలు 42 ప్రాజక్టుల దగ్గరకు వెళ్లి, ప్రతి ప్రాజక్టులో ఎక్కడయినా అవినీతి ఉంటే చెప్పండి, ఉంటే ఋజువు చేయండి, అవినీతి ఏ లెవల్‌లో జరిగినా కూడా పూర్తి స్థాయిలో మేము చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం, ఏ ఒక్క చోట అయినా అవినీతి ఉంటే ఋజువు చేయండని 42 చోట్ల చర్చ పెడితే, జనార్ధన రెడి --నువ్వు గాని, నీ పార్టీ గాని ఒక్క చోట అయినా ఋజువు చేయగల్గిందా అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

ఈరోజు మహరాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజక్టును కడుతోంది. దాన్ని ఆపించలేకపోయామని చెప్పి, మేము అసమర్థులమని అంటున్నారు. బాబ్లీ ప్రాజక్టు విషయంలో అధ్యక్షా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ప్రభుత్వం ఏ విధమైన కార్యక్రమాలు చేయాలో అటువంటి ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో చేస్తూనే ఉన్నాము, కొనసాగిస్తూనే ఉన్నామని మనవి చేస్తున్నాను. ఇంతకంటే ఏమి చేయగల్గుతాము? ప్రధానమంత్రిగారి దగ్గరకు వెళ్లాము. ప్రధానమంత్రిగారితో, దీనికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేయించే కార్యక్రమం చేశాము. అదే విధంగా Water Resources Minister దగ్గరకు మహరాష్ట్ర ముఖ్యమంత్రిని పిలిపించాము. ముగ్గురం కలిసి మాట్లాడుకున్నాము. మన రాష్ట్రానికి సంబంధించి అభ్యంతరాలు పూర్తి స్థాయిలో నివృత్తి అయ్యేంతవరకు ప్రాజక్టును ఆపు చేయండని నిర్ద్వంద్వంగా కేంద్ర ప్రభుత్వంతో చెప్పించాము. సి.డబ్ల్యూ.సి. వారితో చెప్పించాము. అయితే వారు మెలిక వేస్తున్నారు. దొంగగా కట్టే కార్యక్రమాలు చేస్తున్నారు.
మ . 2 . 30

ఎన్నిక కాబడ్డ ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం చేయవలసిన పని ఏ మాత్రం కాదని మనవిచేస్తున్నాను . ఇటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడ్డ ఒక రాష్ట్రప్రభుత్వం , కేంద్రప్రభుత్వానికి ఇచ్చిన మాట తప్పడం కంటే సిగ్గుమాలిన విషయం మరొకటి లేదు . మహారాష్ట్రప్రభుత్వం పూర్తిగా నీతిబాహ్యమైన కార్యక్రమం చేస్తుంది . ఏ విధంగా కూడా కేంద్రప్రభుత్వం

మాట కూడా వినకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లాము . సుప్రీంకోర్టు ద్వారా విషయాన్ని గట్టిగా ఆంక్షలతో వారికి చెప్పించే ప్రయత్నం చేశాము . సుప్రీంకోర్టుకు వెళితే ప్రతిపక్షం ఏమంటుంది ? సుప్రీంకోర్టులో మేము మంచి లాయరును పెట్టలేదట . సుప్రీంకోర్టులో పరాశరంగారి కంటే మంచి లాయరు ఎవరన్నా ఉంటే చెప్పండి వాళ్లను కూడా పెడదాము . మొట్టమొదటనుండి పరాశరంగారు ఉన్నారు . సోనియాగాంధీగారు ఎందుకు స్పందించరు అంటున్నారు . నేను మనవిచేస్తున్నా . సోనియాగాంధీగారు ఇటువంటి విషయాలలో స్పందించడానికి అవకాశం లేదు . ఏ ఒక్క రాష్ట్రానికి సంబంధించిన ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూలలో మరీ ముఖ్యంగా రాష్ట్రానికి సంబంధించిన సాగునీటి సమస్యలాంటి విషయాలలో, ఆ రాష్ట్రానికి సంబంధించిన అన్నిపార్టీలు ఒకేతాటిపైన నిలబడతాయి . ఇటువంటి పరిస్థితిలో అక్కడ కాంగ్రెస్, ఎన్‌సిపి కలిసిన మిశ్రమ ప్రభుత్వం ఉన్నపుడు సోనియాగాంధీగారు చెప్పడానికి వీలులేదు . మనం చరిత్ర చూశాము . ఎక్కడయినా ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి వాటర్ డిస్‌ప్యూట్స్ ఉన్నచోట, నీటికి సంబంధించిన తగువు ఉన్నచోట ఏ ఒక్కసారైనా ఆ రాష్ట్రాలు పరస్పరం చర్చించుకునో , ఆ రాష్ట్రానికి చెందిన పార్టీ పెద్దద్వారానో, 60 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో పరిష్కరించబడిందా ? అటువంటి సమస్యలు వచ్చినపుడు కోర్టులు పరిష్కరించాలి, ట్రిబ్యునల్స్ పరిష్కరించాలి . కోర్టులు పరిష్కరించే కార్యక్రమం చేస్తారు . సోనియాగాంధీగారు ఎందుకు ? సోనియాగాంధీగారు దీనిని గురించి మాట్లాడడం లేదు, పరిష్కరించడం లేదు అని అనడం ఏ మాత్రం న్యాయం కాదు .

ఆల్‌మట్టి కట్టేప్పుడు దాని ఎత్తు పెంచే కార్యక్రమాన్ని చేసి 60 టిఎంసి కెపాసిటి ని 130 టిఎంసిలుగా చేసుకుంటే, ఆ రోజు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్నారు . చంద్రబాబు నాయుడుగారి మద్దతుతో బలంతో కేంద్రంలో ప్రధానమంత్రిగా దేవెగౌడగారు ఉన్నారు . దేవెగౌడగారి పార్టీ కర్ణాటకలో ప్రభుత్వంలో ఉంది . మరి దేవెగౌడగారితో చెప్పి ఆల్‌మట్టి ఎత్తు 511 మీటర్లుగా ఎందుకు తగ్గించలేకపోయారు అని అడుగుతున్నాను . అక్కడ 60 టిఎంసి కెపాసిటీ మీ కండ్లముందు 130 టిఎంసి కెపాసిటికి పెరిగినా ఏ కొంచెం కూడా దానిగురించి చేయలేదు . ప్రాజెక్టు కడుతున్న విషయమే వారికి తెలియదు . కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడు పి . జనార్ధన రెడ్డిగారు ఆల్‌మట్టి ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి , అక్కడ ఎత్తుపెంచి ప్రాజెక్టు కడుతున్నారు అని శాసనసభలో చెప్పేవరకు మీరు కుంభకర్ణుడి నిద్రపోయారు . నిద్రలో కుంభకర్ణుడు గొప్పో మీరు గొప్పో మీరే తేల్చుకోవాలి .

( తెలుగుదేశం పార్టీ నుండి అభ్యంతరం )

మిస్టర్ స్పీకర్ : మీకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఉంటుంది . You can raise these things while giving clarifications. ఎవరైనా మాట్లాడేప్పుడు .. You should not disturb continously. విధంగా కంటిన్యూగా డిస్టర్బ్ చేస్తే .. how can you expect me to run the House. మీకు ఏమి చెప్పాను . ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత... you will be given ample opportunity to seek clarifications. నేను మిమ్ములను ఎడ్వయిజ్ చేస్తున్నాను. గౌరవసభ్యులు మాట్లాడేప్పుడు అనేక అంశాలపై ఈ సభలో ఇష్యూలు లేవనెత్తబడినాయి . The Chief Minister is answering the issues raised in this House. ఎవరూ మాట్లాడవద్దా ? నేను మీకు ఏమి చెబుతున్నా? నేను

మొదటి నుండి చెబుతూనే వస్తున్నాను . You please allow him to complete his speech, then you will be given ample opportunity to seek clarifications.
మ . 2 . 40

డా . ఎన్ జనార్ధన రెడ్డి ః ముఖ్యమంత్రిగారు ఇప్పుడు మాట్లాడుతూ, చాలా కౌంటర్ ఎలిగేషన్స్ చేస్తున్నారు . దానికి నేను ఒక్కటే అడుగుతున్నాను . మాకు సఫిషియంట్ టైం ఇవ్వండి . దానికి అన్నింటికీ మేము జవాబు చెబుతాము . నోట్ చేసుకున్నాను . సరైన సమాధానం ఇస్తాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, 2 .7 టిఎంసి కి బాబ్లీ ప్రాజెక్టును మహారాష్ట్ర నిర్మాణం చేస్తుంటే, ధానిని ఆపలేకపోయింది అసమర్థ ప్రభుతవం అంటున్నారు . మేము చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా చేయాల్సిని ప్రయత్నం చేస్తున్నాము . మొన్న కూడా మళ్లీ ప్రధానముత్రిగారిని కలిసి, అంతకుముందు వారం అఖిలపక్షం ఇచ్చిన రిప్రజెంటేషన్ గురించి మళ్లీ చెప్పాను . సోమవారం కంటే ముందే రిపోర్టు వస్తుంది రాజశేఖర రెడ్డీ, వచ్చిన తరువాత కేంద్రప్రభుత్వం నుండి ఏ మేరకు చర్య తీసుకోవాలో తప్పకుండా తీసుకుంటాము అన్నారు . అంతటితో ఫూరుకోకుండా సుప్రీంకోర్టులో ఈ కేసు తప్పకుండా త్వరగా వచ్చేట్లు చూడాలని సీనియర్ ఎడ్వకేటు పరాశరం గారిని రెక్వెస్ట్‌చేసి, జడ్జిగారిని కూడా ఈ కేసు త్వరగా హియరింగ్‌కు తేవాలని రిక్వేస్ట్ చేస్తే కోర్టు కనికరించి ఏప్రిల్ నెల 25 వ తేదీకి వాయిదా పిలవడం జరిగింది . ఈ విధంగా గానీ , ఆ విధంగా గానీ కేంద్రప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి కేంద్రప్రభుత్వం ద్వారాగానీ కోర్టు దావరాగాని సమస్య తీర్చగలము అనే నమ్మకం, విశ్వాసం నాకు ఉన్నాయి . ప్రజాస్వామ్య బద్ధంగా చేయగలుగుతాము గానీ డ్రామా ఆడినట్లు కొంతమంది నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులను, అంతకుముందు రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉండగా, ఆ రోజు కర్ణాటక బార్డరులో కోలారు ప్రాంతంలో చిన్న ప్రాజెక్టు కడుతుంటే టిడిపి కి చెందిన అనంతపూర్ శాసనసభ్యులు అక్కడకు వెళ్లి అరెస్టయి డ్రామా ఏర్పాటుచేసి, ఏదో పనిచేశామని అన్నారు . దురదృష్టం మాకు డ్రామాలు చేయడం రాదు .

( అంతరాయం )

నేను ఏదన్నా కార్యక్రమం చేస్తే ప్రజాస్వామ్యబద్ధంగా చేయాలి తప్ప రాష్ట్రంలో ఉన్న లక్షమంది పోలీసులను ఒకచోటికి తెచ్చి ఆర్మీగా తయారుచేసుకుని మహారాష్ట్ర ప్రభుత్వంపైకి యుద్ధానికి వెళ్లాలా ? ప్రజాస్వామ్యంలో చేయాల్సింది అది కాదు . మహారాష్ట్రప్రభుతం తప్పుడు పనిచేస్తుంది . వాళ్లు చేస్తున్న తప్పుడు పనిని మనం ఎడ్మిట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చేస్తున్నాము . దురదృష్ట వశాత్తు మేము డ్రామా ఎక్స్‌పర్ట్‌లం కాదు . పోతలిరెడ్డిపాడు గురించి మాట్లాడారు . పోతిరెడ్డిపాడు కాలువ వెడల్పుచేసే కార్యక్రమాన్ని టిడిపి ఒప్పుకోవడంలేదా ? మీ వెనుక ఉన్న కేశవ్‌ను అడగండి . ఆరోజు అఖిలపక్షంలో కేశవ్ ఉన్నాడు, జనార్ధన రెడ్డీ నువ్వు వచ్చావో లేదో గుర్తు లేదు . దేవేందర్ గౌడ్ వచ్చారు . నువు సన్నగా ఉంటావు కాబట్టే మర్చిపోయాను . అయామ్ సారీ Janardhana Reddy, I should not have used those words.

డా . ఎన్ . జనార్ధన రెడ్డి ః పోతిరెడ్డి పాడు దగ్గరకు అఖిలపక్షాన్ని తీసుకుని వెళతారా ? ముఖ్యమంత్రిగారు ఒకసారి మమ్ములను తీసుకుని వెళ్లండని చెబుతున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : లక్ష్మయ్యగారు ఇంకొక పాయింట్ చెబుతున్నారు . ఆల్ మట్టిపైన ఇర్రెగ్యులర్‌గా కడుతున్నా సుప్రీంకోర్టులో రెవ్యూ పిటీషన్ వేశారా అన్నారు . వేయలేదు . సుప్రీంకోర్టులో న్యాయపరమైన పోరాటం చేయాలనే ఆలోచన రాలేదు . తగ్గించలేదు . 511 మీటర్స్ కెపాసిటి ఉండాల్సిన దానిని 519 మీటర్లుగా నిర్ణయించబడింది . మీరు ఏమీ చేయలేకపోయారు . 60 టిఎంసి ఉండాల్సిన ఆల్‌మట్టి 130 టిఎంసి అయింది . మీరు ఏమీ చేయలేకపోయారు . మీరు కేంద్రప్రభుత్వాన్ని ఎందుకు వాడుకున్నారో నాకు తెలుసు . కోడెల శివప్రసాద రావుపైన సిబి ఐ కేసు పడకుండా ఉండడానికి వాడుకున్నారు . ఎందుకు వాడుకున్నారో నాకు తెలియదా ? రాష్ట్ర ప్రయోజనాల కొరకు ఎప్పుడూ వాడుకోలేదు .

శ్రీ డి . నరేంద్రకుమార్(పొన్నూరు): సార్ సభలో లేనివ్యక్తుల గురించి మాట్లాడవచ్చా ? ముఖ్యమంత్రిగారు ఆ విధంగా కామెంట్ చేయవచ్చా ?

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : పోతిరెడ్డి పాడు వెడల్పుచేసే విషయంలో అఖిలపక్షాన్ని పిలిస్తే అన్నిపార్టీలు ఒప్పుకున్నాయి . ఒక్క టిఆర్ఎస్ కొన్ని రిజర్వేషన్స్ పెట్టింది . మిగిలిన అన్ని రాజకీయపార్టీలు పోతిరెడ్డిపాడు వెడల్పుచేసే కార్యాక్రమం ఒప్పుకున్నాయి . కేశవ్‌తో చెప్పిస్తాను . కేశవ్, పోతిరెడ్డిపాడు వెడల్పు చేసే కార్యక్రమం ఒప్పుకోలేదా ? మీ స్థానానికి వెళ్లి చెప్పు .

శ్రీ పి . కేశవ్(ఉరవకొండ) : సార్, చాలా ఉదారంగా ముఖ్యమంత్రిగారు పోతిరెడ్డిపాడు మీద మాత్రమే మాట్లాడమని అన్నారు . చాలా సంతోషం . మా అనంతపూర్ జిల్లాకు 10 టిఎంసి ఇవ్వడం కోసం పోతిరెడ్డిపాడు కాలువ వెడల్పు చేస్తామని అని పక్షాలను ఒప్పించుకున్నారు . టిడిపి చాలా స్పష్టంగా అనంతపూర్ జిల్లాకు నీళ్లు ఇవ్వడానికి మాత్రమే సమర్థిస్తున్నాము అంటే , ఇప్పుడు పోతిరెడ్డిపాడు కాలువలు రాత్రి పగలు చూడకుండా పనిచేస్తుంటే, అనంతపూర్ కాలువలు పేపర్ మీద కూడా కనిపించడంలేదు . కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకోలేదని అంటున్నారు . పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడుతూ అనంతపూర్ జిల్లా మీద కపటప్రేమ చూపించారు . టిడిపి ఆరోజు, ఈరోజు కూడా చాలా స్పష్టంగా చెబుతున్నది . అనంతపూర్ జిల్లాకు నీళ్లు ఇవ్వడానికి చాలా స్పష్టంగా టిడిపి ఒప్పుకుంది . ఇప్పుడు మూడవ సంవత్సరం వచ్చింది . మా ముఖ్యమంత్రిగారు మొదటి సంవత్సరం అన్నారు . మండలవారీగా, ప్రాంతా వారీగా, జిల్లాల వారీగా నీళ్లు ఎంత కేటాయిస్తాము అనేది ప్రకటిస్తామని అన్నారు . ఇప్పుడు జిల్లాల మధ్య, ప్రాంతాల మధ్య అదేనీటి కోసం కొట్టుకుంటున్నాము . ప్రభుత్వం జల విధానం చాలా స్పష్టంగా ప్రకటించాలని కోరుతున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, I am glad that Sri Keshav had accepted the point. పోతిరెడ్డిపాడు వెడల్పు చేసే విషయంలో టిడిపి ఒప్పుకున్నామని చెప్పారు . ఒప్పుకోలేదా చెప్పండి .

( అంతరాయం )

నీకు పూర్తిగా తెలియదు కూర్చో నాగం .

శ్రీ పి లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కేశవ్‌గారు మాట్లాడారు . ఆ రోజు అఖిలపక్షం సమావేశానికి ఎజెండా ప్రభుత్వం తరపున, పోతిరెడ్డి పాడు ద్వారా వరదజలాలను తీసుకుని పోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఇంతకుముందున్న ప్రభుత్వంకాలంలో పునాదిరాళ్లు వేయబడి, పనులు చేయకుండా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టుల పరిధి కార్యక్రమాలు చేసే కార్యక్రమంలో అఖిలపక్షాన్ని పిలిచాము . అందులో 102 టిఎంసికి, మీరు తప్పు అన్నా, అబద్ధం అన్నా ప్రజలు బాగా చూస్తున్నారు . రికార్డులు వున్నాయి .

మ.2.50

గతంలో రూపకల్పన చేసి పెండింగ్‌లో వున్న ప్రాజక్టులకు అవసరమైన 102 టిఎంసిల నీటిని గురించి చర్చిద్దామని ప్రభుత్వం పిలిస్తే, ఆ అజెండాలో వున్న అంశానికి అనుబంధంగా అనంతపురం జిల్లాకు మరొక 10 టిఎంసిల నీరు కావాలని కోరిన విషయాన్ని దృష్టిలో వుంచుకుని, మొత్తం 120 టిఎంసిల నీటిని తీసుకువెళ్లే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే, ఆ రోజు అదనంగా 10 టిఎంసిల నీరు కావాలని కోరిన తెలుగుదేశం ప్రభుత్వం వేరే కారణాలను చూపి వాకౌట్ చేసి ఈ రోజు పోతిరెడ్డిపాడు ప్రాజక్ట్ మీద జరిగే మీటింగ్‌లో స్పష్టమైన విధానాన్ని చెప్పకుండా తత్సారం చేస్తున్నది. ఆ రోజు ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఆ రోజు అదనంగా కావాలని వారు కోరిన మీదట దానిని కూడా ఇన్‌క్లూడ్ చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఇంతకు ముందు డిబేట్లలో, ఇంతకు ముందు ప్రైవేటు ఛానెల్స్ దగ్గర, ఇంతకు ముందు అఖిల పక్షంలో, ఇంతకు ముందు అనేక పర్యాయాలు ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ తెలుగుదేశం పార్టీ స్పష్టీకరించలేదు, ఒప్పుకోవడం లేదని చెప్పదలచుకున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Let us not open up a new debate. జనార్ధన రెడ్డి గారూ, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తానని చెప్పాను కదా.

(తిరిగి అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దురదృష్టవశాత్తు తెలుగుదేశం పార్టీ గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజక్ట్ మీద కంపార్టమెంటలైజ్డ్ ఆలోచన చేస్తోంది. గాలేరు నగరి సుజల స్రవంతికి పునాది రాయి వేసింది ఎవరు ? తెలుగుగంగకు పునాది రాయి వేసింది ఎవరు ? గాలేరు నగరి సుజల స్రవంతికి, తెలుగు గంగకు, అప్పుడు పునాది రాళ్లు వేస్తే, తెలుగు గంగకు సంబంధించి కొన్ని పనులు జరిగాయి. గాలేరు నగరి సుజల స్రవంతికి 1, 2 సార్లు పునాది రాళ్లు వేయడం జరిగింది. దానికి సంబంధించిన నీరు కూడా దానితోబాటే వున్నాయా ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

కూర్చోవయ్యా, నీకు పూర్తిగా విషయమూ తెలియదు, మన్నూ తెలియదు. మీరు వెళ్లి చంద్రబాబు నాయుడు గారిని అడిగి తెలుసుకోండి. గాలేరు నగరి సుజల స్రవంతికి పునాది రాయి వేసింది చంద్రబాబు నాయుడు అవునా కాదా ? మరి దానికి సంబంధించిన నీరు పోతిరెడ్డిపాడు నుంచి కాకుండా ఏట్లోంచి వస్తాయా ? పోతిరెడ్డిపాడు వెడల్పు చేస్తేనే వస్తాయి. తెలుగు గంగకు కూడా ఏట్లోంచి నీరు రాదు. అది కూడా పోతిరెడ్డిపాడు వెడల్పు చేస్తేనే వస్తాయి. పోతిరెడ్డిపాడు వెడల్పు చేయకపోతే నీళ్లు రావు నాయనా. మీకు

విషయాలు తెలియక ఎక్కడెక్కడికో వెళ్లి మాట్లాడుతున్నారు. ఈ కంపార్ట్‌మెంటలైజ్డ్ థింకింగ్ టి.ఆర్.ఎస్ పార్టీ చేస్తే అర్థముంది. ఎందుకంటే, అది ఒక రీజినల్, సబ్ రీజినల్ పార్టీ కాబట్టి.

కాని మీది ఒక ప్రొవిన్షియల్ పార్టీ, your party is functioning in the whole state of Andhra Pradesh. అందువల్ల మీరు ఆ విధంగా మాట్లాడకూడదు. టి.ఆర్.ఎస్. మాట్లాడితే అర్థముంటుంది. 25 సంవత్సరాల చరిత్ర వున్న తరువాత కూడా ఇంత కంపార్ట్‌మెంటల్‌గా మాట్లాడితే ఎట్లా ? చాలా తప్పు. కాబట్టి ఇంత పెద్దఎత్తున ఇరిగేషన్ ప్రాజక్టుల నిర్మాణం జరుగుతూ వుంటే, ఇంత పెద్దఎత్తున బడ్జెట్ కేటాయింపులు వచ్చి, పనులు జరుగుతూ వుంటే, మీరు హర్షించాలి. మేము అధికారంలోకి వచ్చాక, గడచిన 3 సంవత్సరాలలో మేము 12 లక్షల ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చే కార్యక్రమం చేసామని సగర్వంగా చెప్పుకుంటున్నాము. మీరు అధికారంలో వున్న 9 సంవత్సరాల కాలంలో ఎన్ని ఎకరాలకు నీరు ఇచ్చారో తెలుసా? 10,59,971 ఎకరాలకు నీరు మీ 9 సంవత్సరాల కాలంలో ఇస్తే, మేము అధికారంలోకి వచ్చాక, గడచిన 3 సంవత్సరాలలో మేము 12 లక్షల ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చాము. ఇక ఇప్పటి నుంచి, ప్రతి సంవత్సరమూ 12 లక్షల ఎకరాలకు నీరు ఇస్తాము, ఒక కాల పరిమితి విధించి.

ప్రాజక్టులు కట్టడమే ముఖ్యం కాదు, కట్టిన ప్రాజక్టుల ద్వారా రైతుల పొలాలకు నీరు అందించే ప్రధానమైన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆ బాధ్యతను గుర్తెరిగాము కాబట్టే ఎక్కడో కాల్వలు త్రవ్వుతున్నాము, ఎక్కడో ప్రాజక్టులు కడుతున్నామని కాదు, రైతుకు అల్టిమేట్‌గా బెనిఫిట్ రావాలి. అది ఏ విధంగా చేయగలుగుతాము ? గడచిన 3 సంవత్సరాలలో వర్షాలు బాగానే పడ్డాయి. పోయిన సంవత్సరం రాయలసీమ ప్రాంతంలో కొంత కరువు వచ్చినా, సదర్న్ తెలంగాణా జిల్లాలలో కొంత కరువు వచ్చినా, లేక ప్రకాశం జిల్లాలో కొంత కరువు వచ్చినా, లేక కృష్ణా గోదావరి జిల్లాలలో, ఖమ్మం జిల్లాలో అక్కడక్కడ వరదలు వచ్చినా, మొత్తం మీద గత 3 సంవత్సరాలలో వర్షాలు బాగా పడ్డాయి, రైతులు బాగున్నారు, రేట్లు బాగున్నాయి, రాష్ట్రానికి సంబంధించిన రాబడులు పెరిగాయి. ఒక్క చోట కూడా ఎక్కడైనా ఎర్రని ఏగాణి కొత్త పన్ను వేసామా ? అయినా రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతోంది. మా రోశయ్య గారు కష్టపడుతున్నారు. ఎక్కడెక్కడైతే లూప్‌హోల్స్ వున్నాయో, వాటిని ప్లగపుట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించి, ఒక్క రోజు కూడా ఓవర్‌డ్రాఫ్ట్‌కు పోకుండా రెవిన్యూ డెఫిసిట్స్‌ను నియంత్రించ గలుగుతున్నాము కాబట్టే, తీసుకొచ్చిన అప్పులన్నీ కూడా అభివృద్ధి కార్యక్రమాలలో పెట్టుబడులు పెడుతున్నాము కాబట్టే మాకు కేంద్రం నుంచి అదనంగా సహాయం వస్తోంది.

కేంద్రం నుంచి అదనంగా రు.1078 కోట్ల ఇంటరెస్ట్ సబ్సిడీ వచ్చింది. రు.1183 కోట్ల రుణాన్ని కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసింది. ఇవన్నీ జరుగుతున్నాయి. మేము చక్కగా, మర్యాదగా, ఒక పద్ధతిగా సంసారపక్షంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితిని నిర్వహిస్తున్నాము కాబట్టే ఇన్ని ప్రాజక్టులను నిర్మించగలుగుతున్నాము, ఇన్ని ఇళ్లు నిర్మించగలుగుతున్నాము. మొన్నటికి మొన్న ఇదే గవర్నర్స్ అడ్రస్ మీద ఫిబ్రవరిలో డిస్కస్ చేసాము. అప్పుడు జరిగిన చర్చలో చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, సంవత్సరానికి 20 లక్షల ఇళ్లు మీరు కడతామని అంటున్నారు, 20 లక్షల ఇళ్లు కట్టడానికి రు.5000 కోట్లు బడ్జెట్ కేటాయింపులు కావాలి, మీరు చేయగలుగుతారా అన్నారు.

ఆయన ఆ విధంగా అన్న 3వ రోజునే అనుకుంటా, రోశయ్య గారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినపుడు రు.5000 కోట్లు బలహీన వర్గాల గృహ నిర్మాణానికి ఏర్పాటు చేస్తే, ఆయన గారు తలకాయ, ముఖం ఎక్కడ పెట్టుకున్నారో తెలియదు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కూడా అప్రీషియేట్ చేసారు. కారణం స్థూల జాతీయ ఉత్పత్తులు పెరుగుతున్నాయి, ఆదాయం పెరుగుతోంది, పెర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరుగుతోంది. ఒక వైపు సంక్షేమానికి ఖర్చు పెడుతున్నాము, అభివృద్ధి కార్యక్రమాలకు బాగా ఖర్చు పెడుతున్నాము. ఇరిగేషన్ ప్రాజక్టులకు ఖర్చు పెడుతున్నాము. ఇళ్లను నిర్మించే కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నాము. ఇంత చేస్తూనే ఎప్పుడైనా, ఎక్కడైనా చెప్పిన మాట ఏ ఒక్క చోటైనా పొరపాటున సక్రమంగా అమలు కాకపోతే, లెక్కపెట్టకుండా మళ్లీ అదనంగా అప్పు తీసుకొచ్చయినా ఖర్చు పెడుతున్నాము.

ఉదాహరణకు, మొన్న డిసెంబరు నెలలో రైతాంగానికి సంబంధించి కరెంటు ఇచ్చే కార్యక్రమంలో కొంత ఇబ్బంది వస్తే, పోయిన సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి కాబట్టి, రైతులు చాలా ఎక్కువగా పంపు సెట్లను, మోటార్లను బిగించుకుని కరెంటు వాడుకునే కార్యక్రమం మొదలు పెడితే, వున్నట్లుండి కరెంటు వినియోగం పెరిగిపోయి తీవ్రమైన ఇబ్బందులకు గురయితే, మేము లెక్క చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌కి మామూలుగా ఇచ్చిన రు.1350 కోట్ల సబ్సిడీ కాకుండా అదనంగా ఈ 4 నెలలకు ఎంత ఎక్కువగా మీకు డబ్బు కావాలో అంతా ఏర్పాటు చేస్తాము, మీకు ఎంత కావాలో అడగండి, రైతులకు ఇవ్వవలసిన 7 గంటల నిరంతర విద్యుత్ సరఫరాలో ఒక్క నిమిషం కూడా తగ్గడానికి వీలు లేదని అంటే, వారు రు.1280 కోట్ల అదనపు సబ్సిడీ కావాలంటే, అంతకు ముందు ఇచ్చిన రు.1350 కోట్ల సబ్సిడీయే కాకుండా మళ్లీ రు.1280 కోట్ల సబ్సిడీ కావాలంటే అది బడ్జెట్‌లో లేకపోతే ట్రాన్స్‌కోను బ్యాంకుల నుంచి ప్రైవేటు రుణం తీసుకోమని చెప్పాము. వారు అప్పటికప్పుడు ప్రైవేటు రుణం తీసుకున్నారు, దానిని తీర్చే కార్యక్రమాన్ని చేస్తున్నాము.

మ.3.00

ఏ మాత్రమూ రైతులకు సంబంధించి ఇబ్బందులు ఉన్నా, ఏ విధంగా అయినా తేవాలి. బెగ్ ఆర్ బారో. తప్పకుండా ఏ ఒక్క కార్యక్రమమయినా చేసి బ్యాంకుల దగ్గర చట్టప్రకారంగా, ప్రభుత్వం బారో చేయడానికి వీలు లేకుండా ఉంటే, ట్రాన్స్‌కోని నేరుగా బారో చేయమని మేము అథారిటీ ఇచ్చి ఏదో విధంగా రైతులకు సంబంధించి ఇబ్బందిని బయటపెట్టడానికి చేశాము. ఈ రోజు ప్రధాన ప్రతిపక్షం రైతాంగానికి సంబంధించి 7గంటల కరెంటు సక్రమంగా మేము ఇవ్వడం లేదని అంటున్నారు. లేకపోతే, గృహ అవసరాలకు కోత విధిస్తున్నారు. పరిశ్రమలకు కోత విధిస్తున్నారని అంటున్నారు. దీనికి కారణం ఎవరని అడుగుతున్నాను? నూటికి 150 పాళ్లూ, నూటికి 200 పాళ్లూ ఆ నాడు అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశం ప్రభుత్వంతప్ప మరొకరు కాదని మనవిచేస్తున్నాను. అప్పుడు నాలుగు ప్రైవేట్ పవర్ ఉత్పత్తిదారులవద్ద ఏ.పి. జన్కోని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లమంటే, ఏ మాత్రం వారికి ఇష్టం లేదు. కానీ ప్రైవేట్ పవర్ ఉత్పత్తిదారులవద్ద గ్యాస్ లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో బలవంతంగా 'గెయిల్'కి తెప్పించి లేని గ్యాస్ ఉందని చెప్పి వారితో ఒక లెటర్ ఇప్పించి అది ఇచ్చారు కాబట్టి ప్రైవేట్ పవర్ ప్రొడ్యూజర్స్ పవర్ ఉత్పత్తి సంస్థలను ఏర్పాటు చేసుకోమని చెప్పించి వారు ఉత్పత్తి చేసుకునే సంస్థలు తీరా గ్యాస్ లేకుండా ఉత్పత్తి చేయలేకపోతే రాష్ట్రానికి రావలసిన కరెంటు రాదు. కానీ వారు ఎందుకు పెట్టుకున్నారు, ఎవరయినా నవ్వుతారు. ఎందుకు? జి.ఎ.ఐ.ఎల్., ప్రైవేట్ పవర్ ప్రొడ్యూసర్స్‌గ్యాస్ ఇవ్వకున్నా, వీరు కరెంటు ఉత్పత్తి చేయకున్నా, జి.ఎ.ఐ.ఎల్.,కి నష్టం రాదు. పెనాల్టీ లేదు. బి.పి.ఎల్.కి సంబంధించి వీరు చేయవలసిన

కార్యక్రమం చేయకపోతే వారికి తప్పు లేదు కానీ, రు.1200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి భీముడు ప్రొడక్షన్ గురించి ఈ ప్రైవేట్ పవర్ ఉత్పత్తిదారులకు ఇవ్వాలని అగ్రిమెంట్ వ్రాసుకున్నారు. ఎందుకు?

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి సభ్యులు శ్రీ కె. సుబ్బారాయుడు మాట్లాడసాగారు )

ఇంతకన్నా సిగ్గుమాలిన పరిస్థితి మరొకటి ఉందా? సుబ్బారాయుడూ, ఆలోచన ఉండే చేసావా? అర్థం ఉండే చేసావా? ఎవరిని ముంచాలని చేసావు. నీకు తెలిసి జరిగిందా, లేకుంటే నీకు తెలియకుండా చంద్రబాబునాయుడుగారు చేసుకున్నారా? ఇది ఏమిటి?

( అంతరాయం )

ఉదయం నార్ల తాతారావుగారి మృత దేహాన్ని వెళ్లి చూసి వచ్చాము. ఈ రాష్ట్రానికి సంబంధించిన విద్యుత్ శాఖా నిపుణులలో వారూ ఒకరు. గొప్ప వారిలో వారూ ఒకరు. విద్యుత్ శాఖకు సంబంధించి వారికన్నా గొప్పవారు లేరు. వారు పరమపదించారు. వారు గడచిన మూడు సంవత్సరాల్లో, కనీసం మూడు సార్లయినా నా దగ్గరకు వచ్చారు. చివరగా ఈ సంవత్సరం జనవరి 1వ తేదీన వచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి వారు వచ్చారు. వారు అప్పుడు నాతో మీరు మంచి పనులు చేస్తున్నారు, చాలా మంచి పనులు చేస్తున్నారనీ, నేను ఎప్పుడూ గర్విస్తానని అన్నారు.

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

వారు చనిపోయారు. చనిపోయిన వారిని గురించి మర్యాదగా మాట్లాడడం చేతకాకపోతే ఎలా? జనవరి 1న, నాతో వారు రెండు చాలా మంచి పనులు చేస్తున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఉచిత కరెంటు ఇచ్చే కార్యక్రమం బాగా గట్టిగా కొనసాగిస్తున్నారు. మీకు అభినందనలు తెలుపుతున్నానుఅని వారు ఆనాడు అన్నారు. ఏ.పి. జెన్కోని బాగా గట్టి సంస్థగా తయారుచేస్తున్నారు. దాని ద్వారా మళ్లీ పవర్ జనరేట్ కెపాసిటి పెంచుతున్నారు. ఎప్పుడూ కూడా మన జెన్కోని మన రాష్ట్రానికి సంబంధించిన విద్యుత్ సంస్థలను మనం నమ్ముకోవలసినదేతప్ప ప్రైవేట్ రంగానికి సంబంధించిన విద్యుత్ సంస్థలను నమ్ముకుంటే, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోలేము. బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ గురించి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. లాంగ్ టెన్యూర్‌లో ఇది మంచిది. ఈ మాటలు తాతారావుగారు నా దగ్గరకు వచ్చినప్పుడు చెప్పారు.

( అంతరాయం )

నాగం జనార్ధనరెడ్డిగారు ఏమంటున్నారంటే, చనిపోయిన వారి గురించి అబద్దాలు చెబుతున్నారని అంటున్నారు. ఆయన చెప్పిన మాట అన్నాను. ఏదో రాజకీయంగా మేలు వస్తుందని జనార్ధనరెడ్డిగారు అంటున్నారు. ఇటువంటి ఆలోచనలు ఉంటాయి, తప్పు. నేను అక్కడికి వెళ్లినప్పుడు ఈ రోజు ఉదయం, వారి అల్లుడూ, కూతురు, బంధువులు ఉన్నారు. నాతోబాటు అక్కడ గల్లా అరుణగారు ఉన్నారు. ఆయన భౌతిక కాయం వద్ద వారి కూతురితో మాట్లాడాను. ఆవిడ ఆక్సెంట్‌నిబట్టి ఆవిడ చాలావరకూ ఫారెన్ కంట్రీస్‌లో ఉన్నట్లు అనిపించింది. ఆవిడతో ఈ రెండు విషయాలు చెప్పాను. ఆవిడ ప్రక్కన మరొక వ్యక్తి ఉన్నారు. అప్పుడు ఆ ప్రక్కనున్న అతను నేను కూడా తాతారావుగారితో ఆ రోజు మీ వద్దకు వచ్చానని అన్నారు.

( అంతరాయం )

చనిపయిన వారి గురించి అబద్ధాలు చెప్పేటటువంటి ఆలోచనలు వారికి ఎప్పుడైనా వస్తాయోమో కానీ అటువంటివి నాకైతే ఎప్పుడూ రాదు. కావాలంటే, కన్‌ఫర్మ్ చేసుకోమనండి. ఈనాటి ఉదయమే వారి బంధువులుఎవరో కన్‌ఫర్మ్ చేశారు. కావాలంటే కనుక్కోమనండి. ఆనాడు వారితోపాటు వచ్చినవారు ఉదయం నాతో అన్నారు. అప్పుడు వారి అమ్మాయి అక్కడే ఉంది. ఏ.పి జెన్కో 25 లక్షల మంది రైతాంగానికి కరెంటు ఇస్తున్నది. విజయవాడలో థర్మల్ ఎక్స్‌పాన్షన్ జరుగుతోంది వరంగల్ జిల్లాలో కాకతీయ కొత్త పవర్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుంది. కొత్తగూడెంలో ఎక్స్‌పాన్షన్ జరుగుతుంది. ఆర్.టి.పి.డిలో ఎక్స్‌పాన్షన్ జరుగుతోంది. కృష్ణపట్టణంలో కొత్త ప్రాజెక్ట్ రు.1600 మె.వాట్లది ఏ.పి. జెన్కో ద్వారా జరుగుతోంది. ఇది కాకుండా, 4,000 మెగావాట్లతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడే అల్ట్రా మెగా ప్రాజెక్ట్ కృష్ణపట్టణంలో రాబోతోంది. ఈ నిర్మాణాలు ఒక లెవెల్‌కి వచ్చినా మరొక రెండు సంవత్సరాలలో మేము అనుకుంటున్న మేరకు పారిశ్రామిక ప్రగతి జరగకపోతే కరెంట్ సర్‌ప్లస్ అయి అమ్ముకోవడానికి మనుషులు ఒకవేళ దొరుకుతారో లేదో, వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో అనేంత గొప్పగా ఏపి జెన్కో కార్యక్రమాలు చేస్తున్నది. సదరు అధికారులను, స్టాఫ్‌ని అడగండి. ఎంత గొప్పగా అది అభివృద్ధి పథంలోకి ముందుకు పోతోంది.

( అంతరాయం )

మేము కరెంట్ ఉచితంగా ఇస్తామో, లేదా అనేది ఎన్నికల వాగ్ధానాల మేరకు 15 యూనిట్స్‌కన్నా మించకుండా గృహ అవసరరాలకువాడే కరెంటుకు, ఎన్నికల ముందు వాగ్ధానం మేరకు రు.40 ఛార్జ్ చేస్తున్నది, రు.10 తగ్గించి అంటే రు.30 చేస్తున్నాము. వారెప్పుడయినా తగ్గించారాఅని అడుగుతున్నాను. అప్పుడు సింగిల్ బల్బ్‌కి ఎంత ఖర్చు అవుతుందో లెక్క కట్టి ఆ రు.10 తగ్గించాము.

మ. 3.10

సింగల్ బల్బు ద్వారా 15 యూనిట్స్ కంటే తక్కువ విద్యుత్ వినియోగం జరిగితే, వారికి విద్యుత్ ఛార్జీని రూ. 40 నుండి రూ.30లకు తగ్గించిన ఘనత మాదే. మేము అధికారంలోకి వచ్చిన తరువాత, ఒకవైపు రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నాం. గడచిన రెండు సంవత్సరాల్లో రెండు పర్యాయాలు, పరిశ్రమలకు ఇచ్చే కరెంటు రేటు తగ్గించాం. పేద వారికి వారు వినియోగించే యూనిట్స్‌లో రూ. 40 నుండి 30 లకు రేటు తగ్గించాం. మేము రేట్లను పెంచలేదని తెలియజేస్తున్నాను. మీ ప్రభుత్వ హయాంలో ఏమి చేశారు నాగం. మీరు అధికారంలో ఉన్న 9 సంవత్సరాల్లో 7 పర్యాయాలు విద్యుత్ రేటు పెంచారు. అయ్యా, పెంచిన విద్యుత్ ఛార్జీలను మేము కట్టలేమని వస్తే, బషీర్‌బాగ్‌లో ముగ్గుర్ని కాల్చేశారు. మీరు చేసిన ఘన కీర్తుల గురించి ఎన్నిసార్లు చెప్పమంటారు. రైతాంగానికి ఉచిత కరెంటు ఇవ్వడమన్నది, జనరల్‌గా క్రిసిల్, వరల్డ్ బ్యాంకు లాంటి సంస్థలకు ఇష్టం ఉండదు. వారికి ఇష్టం ఉన్నా, లేకపోయినా, మేము ఉచిత కరెంటు ఇచ్చాము. మేము ఉచితంగా కరెంటు ఇచ్చాం, కాబట్టే, మాకు ఇవ్వాల్సిన గ్రేడింగ్‌లో నాలుగు మార్కులో ఏదో తగ్గించారు. తగ్గించినా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన విద్యుత్ సంస్థలు భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉన్నాయి. ఇది మా గొప్పతనం కాకపోతే మీదా అని అడుగుతున్నాను.

'ఇందిరమ్మ పథకం' లాంటి ఆలోచన మీకు ఎప్పుడైనా వచ్చిందా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేద వాడికి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నది మా సంకల్పం. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎమ్.ఎల్.ఏ. కోటా క్రింద 500 ఇళ్లో ఎన్నో ఇస్తే, వీరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారా, వీరు తెలుగుదేశానికి ఓటు వేశారా, వీరు బి.జె.పి. కి ఓటు వేశారా అని పరిశీలించి మీరు ఇళ్లను ఇచ్చిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలన్న సంకల్పంతో మేము ఇళ్లను నిర్మించే కార్యక్రమం చేస్తున్నాం. దీంట్లో కుల, మతాల తేడాలు లేవు. పార్టీల సమస్యే లేదు. పచ్చచొక్కాల వారికి కూడా ఇళ్లు ఇచ్చే కార్యక్రమం మేము చేస్తున్నాము. ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామంటే, ఇళ్లకు డబ్బు చాలడం లేదని వీరు అంటారు. ఇంటికి రూ. 20వేలు మీరు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు 20వేలు ఇస్తే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత, 25 వేల రూపాయలు ఇస్తున్నాము. లెట్రిన్స్ కట్టుకోడానికి రూ. 3200లు ఇస్తున్నాం. NRIEP ద్వారా మరో వెయ్యి రూపాయలు ఇస్తున్నాం. ఇదీకాక డ్వాక్రా ఋణాల ద్వారా, ఐ.కె.పి. ఋణాల ద్వారా, మరో పదివేల రూపాయలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. ఇవన్నీ చేస్తున్నాం. సిమెంటు ధరలుపెరిగితే, సిమెంట్ కంపెనీల వారిని నయానో భయానో ఒప్పించి రూ.135 నుండి 140 లకు సిమెంట్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఇటువంటి ఆలోచన మీకు వచ్చిందా అని అడుగుతున్నాను. పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన మీరు ఎప్పుడైనా చేశారా? ఇన్ని లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే చాలా చోట్ల స్థలాలు కూడా అవసరం. ఈ ఒక్క సంవత్సరమే, దాదాపు 5 లక్షల మందికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేశాము. 18 లక్షల మందికి ఇళ్లు కడుతున్నామంటే అందులో 5లక్షల మందికి ఇళ్ల స్థలాలు కూడా లేవు. వారికి ఇళ్ల స్థలాలు కూడా ఇప్పించే ఏర్పాటు చేశాము. ఇళ్ల స్థలాల నిమిత్తం పోయిన సంవత్సరం బడ్జెటులో కేటాయించిన సొమ్ము రూ. 500 కోట్లు. బలహీన వర్గాల గృహ నిర్మాణంలో, ఇళ్ల స్థలాలు సేకరణ కోసం ఏ ఒక్క సంవత్సరమైన రూ.20 కోట్ల కంటే ఎక్కువగా కేటాయించిన పాపాన మీరు పోయారా, చెప్పు నాగం.

డా.నాగం జనార్ధనరెడ్డి :- ముఖ్యమంత్రి గారు నన్ను చెప్పమంటున్నారు. మీరు నాకు అవకాశం ఇవ్వాలి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మేము మంచి కార్యక్రమాలు చేస్తున్నాం. మేము చేసే మంచి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం బాగా మద్దతు ఇస్తోంది. Jawaharlal Nehru National Urban Renewable mission లో కానీ ఇతర కార్యక్రమాల్లో కానీ, ఆంధ్ర ప్రదేశ్ బాగా ఎక్కువగా నిధులు రాబట్టుకొనే కార్యక్రమాలు చేస్తోంది. జెఎన్ఎన్‌యు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాగా ఎక్కువగా సొమ్ముని రాబట్టుకొంది. ప్రతి మునిసిపాలిటీలో మంచినీటి సమస్యను తీర్చడానికి కానీయండి డ్రెయినేజీలకు కానీయండి, రోడ్లకు కానీయండి, ఒక్కో మునిసిపాలిటీకి రూ.20 కోటు, 30కోట్లు, 40 కోట్లు, నిన్నకాక మొన్న రూ. 1310 కోట్లు వచ్చాయి. వరంగల్ లో డ్రింకింగ్ వాటర్ సమస్య తీర్చడానికి రూ. 170 కోట్లు వచ్చాయి. మీ హయాంలో ఎప్పుడైనా అటువంటి కార్యక్రమాలు జరిగాయా అని అడుగుతున్నాను. మంచి పనులను మేము చేస్తున్నాం. కాబట్టే, కేంద్ర ప్రభుత్వం బాగా సపోర్టు చేస్తోందని తెలియజేస్తున్నాను. రైతులు ఆత్మహత్యలు చేసుకొంటుంటే, మేము ప్రతిపక్షంలో ఉండి, ఆనాటి ప్రభుత్వాన్ని ఎండిగట్టడానికి ప్రయత్నం చేశాం. అనంతపురంలో మా పార్టీ శాసనసభ్యులు, జిల్లా నాయకులు కలిసి, జోలె పట్టి జిల్లాలో రూ.30 లక్షలు సేకరించి, ఒక్కక్క రైతు కుటుంబానికి 22 వేల రూపాయల చొప్పున ఇప్పించే కార్యక్రమాన్ని చేశాము. ఈ కార్యక్రమానికి సోనియా గాంధీ గార్ని పిలిపించి చేశాం. సోనియా గాంధీ గారిని తీసుకురావడం వల్ల, అనంతపూర్ పరిస్థితి మరియు రాష్ట్ర పరిస్థితి దేశం యావత్తూకి తెలియజేశాము. మేము అధికారంలోని వచ్చిన వెంటనే ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు ప్రత్యేకమైన మేలు చేయాలనే అలోచనతో అనేక కార్యక్రమాలు చేశాము. ఆంధ్ర ప్రదేశ్‌లో16 జిల్లాలకు సంబంధించిన రైతాంగానికి ప్రధానిచే ప్రత్యేకమైన ప్యాకేజీని ఇప్పించాము. గత మూడు సంవత్సరాలుగా, ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే ఈ ప్యాకేజీ ద్వారా రూ.9650కోట్లు వచ్చే కార్యక్రమం చేశాం. ఇది ప్రొడక్టివిటీని పెంచుకోడానికి, విత్తన మార్పిడీ కోసమో, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి,

డ్రిప్ ఇరిగేషన్‌కి చాలా విధాలుగా మేలు చేకూరడానికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇదే కాక ఇంట్రస్ట్ సబ్సిడీ -- దాదాపు మూడు వేల కోట్ల రూపాయల ఇంట్రస్ట్ సబ్సిడీ, రాష్ట్ర ప్రభుత్వం సగం పెట్టుకొని, కేంద్ర ప్రభుత్వం సగం పెట్టుకొని ఇచ్చే కార్యక్రమం చేశాము. ఇది ప్రధాన మంత్రి ప్యాకేజీ వల్ల జరుగుతోంది. గడచిన మూడు సంవత్సరాలుగా రైతులు కో-ఆపరేటివ్ బ్యాంకు ద్వారా తీసుకున్న ఇంట్రస్టుని అంతా వెయివ్ చేసే కార్యక్రమాన్ని చేశాం. వ్యవసాయం ఎడల ప్రత్యేకమైన ప్రేమ, ప్రత్యేకమైన శ్రద్ధ మేము తీసుకొంటున్నాము. దాంట్లో భాగంగానే 'పొలంబళ్లు కార్యక్రమాన్ని' ఏర్పాటు చేశాం. పేద, చిన్న, సన్నకారు రైతాంగానికి సంబంధించి, వారికి తెలియని విషయాలు, తెలియని మెళకువలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాం. పురుగు మందుల యొక్క వినియోగాన్ని తగ్గించగల్గాం. ప్రొడక్టివిటీని పెంచగలిగాము.1100ల సీడ్ విలేజీలను ఏర్పాటు చేశాము. పది లక్షల టన్నుల విత్తనాన్ని రైతులు ఉత్పత్తి చేసుకొనే కార్యక్రమాన్ని చేస్తున్నాం. రైతు చైతన్యయాత్రలు, రైతు సదస్సులు ప్రతి సంవత్సరం చేస్తున్నాం. గడచిన సంవత్సరంలో రాష్ట్రంలోని రైతాంగానికి ఒక్క ఇన్స్యూరెన్స్ ద్వారానే రూ.493కోట్లు పంట నష్టం క్రింద ఇప్పించాం.
మ. 3.20

కంపెనీలకు రూ. 205 కోట్లు గవర్నమెంటు రైతుల తరఫున ప్రీమియం కట్టి రూ. 498 కోట్లు రైతులకు బీమా ద్వారా ఇప్పించడం జరిగింది. ఇది గాక మరి వరదల వల్ల గాని, కరువు వల్ల గాని రైతులకు పంట నష్టం జరిగినట్లయితే దానికి రూ. 203 కోట్ల 99 లక్షల పంట నష్టాన్ని ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అంటే, రూ. 205 కోట్లు ప్లస్ రూ. 500 కోట్లు కలిపి మొత్తం రూ. 700 కోట్లు నేరుగా ఇబ్బంది పడే రైతాంగానికి ఇప్పించిన ఘనత మాది. ఇందులో సగం కాదు, పాతిక అయినా టిడిపి వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఇప్పించారా? ఒక సారి ఆలోచన చేసుకోండి.

డా. నాగం జనార్దన రెడ్డి : నేను రాసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : రాసుకో రాసుకో. అధ్యక్షా, మూడున్నర సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రత్యేకమైన శ్రద్ధ చూసి రైతాంగానికి ఇచ్చే రుణాలు పెంచాము. అవి ఇదివరకటితో పోలిస్తే రెట్టింపు అయ్యాయి. వడ్డీ రాయితీలు ఇచ్చాము. కోపరేటివ్ రుణాలు కేవలం 5 శాతం వడ్డీ , నేషనలైజ్‌డ్ బ్యాంక్సు , కేంద్ర ప్రభుత్వం కూడా వడ్డీని ఏడున్నర శాతానికి తగ్గించింది.

ఇదిగాక కోపరేటివ్ సొసైటీలు 3 లక్షల 75 వేల మంది రైతులకు కొత్తగా రుణాలిచ్చే కార్యక్రమం ఈ ఒక్క సంవత్సరమే మేము చేశాము. అంతకు ముందు సంవత్సరంలో ఇంతకు ముందు బ్యాంకుల ముఖం కూడా చూడని కొత్త రైతులకు లక్ష మందికి రుణాలు ఇప్పించే కార్యక్రమం మేం చేశాము. కోపరేటివ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయింది. తెలుగు దేశం ప్రభుత్వంలో వారు కోపరేటివ్ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి నీరుగార్చే విధంగా కార్యక్రమం చేశారు. పెయిడ్ సెక్రటరీలకు జీతాలు కూడా ఇచ్చిన పాపాన వారు పోలేదు. అంతకు ముందు వారు డ్రా చేసిన జీతాలు దాదాపు రూ. 70 కోట్లను తిరిగి కట్టవలసిందిగా వారు అడిగారు. అన్ని రకాలుగా పెయిడ్ సెక్రటరీలను ఇబ్బంది పెట్టి కోపరేటివ్ వ్యవస్థను నీరు గార్చిన కార్యక్రమం వారు చేశారు. మేము ఆ వ్యవస్థను తిరిగి నిలబెట్టే కార్యక్రమం చేశాము. ఆ వ్యవస్థకు సంబంధించిన ఎన్నికలు నిర్వహించాము. పెయిడ్ సెక్రటరీలకు రూ. 5 వేల జీతాన్ని రూ. 7 వేలకు పెంచాము. అలాగే మొత్తం కోపరేటివ్ వ్యవస్థను రిస్ట్రక్చరింగ్ చేశాము.

కేంద్ర ప్రభుత్వం వైద్యనాథన్ కమిటీని వేస్తే దానిని ఒప్పుకున్న మొట్టమొదటి రాష్ట్రం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్. అది ఒప్పుకోవడమే కాదు దాదాపు రూ. 2 వేల కోట్లను నేరుగా కోపరేటివ్ వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అదనంగా చేసిన మేళ్ల ద్వారా ఆ వ్యవస్థ తిరిగి గట్టిగా వేళ్లూనడానికి ఈ ప్రభుత్వం ద్వారా అవకాశం లభించింది.

సంక్షేమం విషయంలో కూడా ఊహించని విధంగా ఈ సంవత్సరం సంక్షేమానికి రూ. 4 వేల 57 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇది గత సంవత్సరం కంటే 25 శాతం ఎక్కువ . ఇందులో మైనారిటీ వెల్ఫేర్‌కు 78 శాతం, విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కు పోయిన సంవత్సరం కంటే 72 శాతం ఎక్కువ, బిసి వెల్ఫేర్ కు 37 శాతం ఎక్కువ ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఎలిజిబిలిటీ ఉన్న ప్రతి బిసి, మైనారటీ విద్యార్థికీ ఉపకార వేతంనం ఇచ్చే కార్యక్రమం , మెస్ ఛార్జీలు 25 శాతం పెంచే కార్యక్రమం, ఎక్స్‌క్లూజివ్‌గా 23 గరల్స్ హాస్టల్స్ ఇచ్చే కార్యక్రమం చేశాము. అలాగే, ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ రూ. ఒక కోటి 50 లక్షలతో 120 హాస్టల్సును ఇప్పుడే మొదలు పెట్టడం జరిగింది. ఇంకా 200 హాస్టల్సును మొదలు పెట్టబోతున్నాం . వాటి నిర్మాణం చేపట్టబోతున్నాము.

పెన్షన్స్ గురించి ఇంతకు ముందు చెప్పాను. రూ. 200 చొప్పున పెన్షన్సు ఇస్తున్నాము. అది కూడా పోయిన సంవత్సరం ఇందిర క్రాంతి విధానం లో ఈ రాష్ట్రంలో 8.98 లక్షల మంది కొత్త పెన్షన్ దార్లుగా చేయడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో మొత్తం 30 లక్షల 95 వేల మంది పెన్షనర్సు ఉంటే, ఈ సంవత్సరం మరి 10 లక్షల మందికి కొత్తగా పెన్షన్సు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. వచ్చే సంవత్సరం మరో 10 లక్షల మందికి ఇందిరమ్మ పథకం ద్వారా ఈ పెన్షన్సు ఇచ్చే కార్యక్రమం చేస్తాము. భారత దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా 50 లక్షల వృద్ధ, వికలాంగుల, వితంతువులకు పెన్షన్సు ఇచ్చే కార్యక్రమం మన రాష్ట్రంలో జరుగుతున్నది. ప్రతి నెలా ఒకటో తారీఖో లేక 5 వ తేదీయో పెట్టి ప్రతి నెలా గ్రామానికి పెన్షన్సు తీసుకు వెళ్లి ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

ఇదిరా క్రాంతి పథం ద్వారా పావలా వడ్డీ కార్యక్రమాన్ని చేస్తున్నాము. 2004 సంవత్సరం వరకూ 4 లక్షల 75 వేల డ్వాక్రా గ్రూప్స్ ఉంటే 65 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ రోజు వారు ఆరున్నర లక్షల మంది అయ్యారు. కొత్తగా గ్రూప్స్ రావడం జరిగింది. అందులో 80 లక్షల మంది సభ్యులు వచ్చారు. ఈ సంవత్సరం మరో 3 లక్షల గ్రూప్పును , 35 లక్షల మంది కొత్త సభ్యులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

బ్యాంకుల రుణాలు మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం 1100 వేల గ్రూపులకు బ్యాంకుల ద్వారా రుణాలను పావలా వడ్డీకి ఇప్పించే కార్యక్రమం మేము చేశాము. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న చివరి సంవత్సరం రూ. 730 కోట్లు అయితే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ . 1100 కోట్లు అయితే, మేం ప్రవేశ పెట్టిన ఈ పావలా వడ్డీ ఎప్పుడు వర్తిస్తుంది అంటే, ఎప్పుడైతే ఈ గ్రూపుల వారు సక్రమంగా నిర్ణీత సమయంలో బ్యాంకులకు వెనుకకు చెల్లిస్తారో అప్పుడు. బ్యాంకుల వారు ఆ విషయం చెప్పారు. బ్యాంకుల వారు ఎప్పుడైతే మహిళలకు అప్పు ఇస్తారో, అప్పుడు వాళ్లు నిర్ణీత సమయంలో వెళ్లి డబ్బు కట్టాలి. ఇప్పుడు వారం రోజులకు ముందే బ్యాంకులకు వచ్చి డబ్బు

కడుతున్నారని బ్యాంకుల వారు చెప్పారు. కాబట్టి మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రూ.11 వేల కోట్ల రుణాలను మైక్రో ఫైనాన్సింగ్ ద్వారా ఇప్పిస్తే ఈ రెండు సంవత్సరాలలో రూ.2,100 కోట్లుగా అది అయ్యింది. ఈ సంవత్సరం రూ.3,500 కోట్లు అయింది. వచ్చే సంవత్సరం దాదాపు రూ.5,500 కోట్లు ఎక్కువ ఇందిరా క్రాంతి పథం ద్వారా డ్వాక్రా గ్రూపులకు పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. భారతదేశంలో ఎక్కడా కూడా ఈ విధమైన కార్యక్రమం జరగడం లేదు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు ఇక్కడకు వచ్చి, ఈ గ్రూపుల వారికి ఉన్న స్థితిగతులు చూసి, వారి యొక్క ఆర్థిక పురోగతి చూసి, ఈ విధంగా ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ లేదని అని అన్నారు. ఇక్కడికి అధికారులను పంపించి, ఆంధ్రప్రదేశ్‌ను మోడల్‌గా తీసుకోమని చెబుతున్నారు. పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉండగా 1992వ సంవత్సరంలో మొదలు పెట్టబడిక కార్యక్రమం ఇది. నెల్లూరు జిల్లాకు చెందిన రాజు అనే కలెక్టరు 1992లో ఈ మహిళా పొదుపు గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. 'పొదుపు లక్ష్మి', 'ఉదయ లక్ష్మి', ' గ్రామలక్ష్మి' అనే కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. పి.వి. నరసింహారావు గారి వద్దకు ఈ విషయాన్ని జనార్ధనరెడ్డి గారు తీసుకువెళ్లారు. కొంతకాలం మీరు పొదుపు చేసుకోండి. ఈ విధంగా పొదుపు చేస్తే, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇచ్చే కార్యక్రమానికి ఆద్యుడు ఈ దేశంలో పి.వి. నరసింహారావు గారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన కలెక్టరు రాజు. పి.వి. నరసింహారావు గారి వద్దకు తీసుకువెళ్లిన వారు జనార్ధనరెడ్డి గారు. జనార్ధన రెడ్డి అంటే మీరు కాదు, నాగం జనార్ధన రెడ్డి గారూ. నేదురుమల్లి జనార్ధన రెడ్డి గారు.

డా. నాగం జనార్ధన రెడ్డి : రోజూ కలలు వస్తున్నట్లు అంటున్నారు. కొంత సమయం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : చేనేత కార్మికులను, ఆప్కోను పూర్తిగా నిర్వీర్యం చేసింది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా. దానికి సంబంధించిన టర్నోవరు రూ.19 కోట్లకు తగ్గితే ఈ రోజు మళ్లీ మేము దానిని రూ.150 కోట్ల నుంచి టర్నోవరు రూ.200 కోట్లకు పోయేలా చేశాము. లివరీ బట్ట అన్ని డిపార్టుమెంట్సుకు సంబంధించి, అన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్సుకు సంబంధించిన శాఖలలో దీనిని కొనిపించే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తున్నది. రూ.40 కోట్లు గవర్నమెంటుకు సంబంధించిన వివిధ చేనేత సంఘాల ద్వారా కొనిపించే కార్యక్రమం మేము చేస్తున్నాము.
మ.3.30

కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే చిలపనూలుపై 9% ఎన్.డి.ఎ. ప్రభుత్వం వేసిన పన్నును తగ్గించింది. చేనేత కార్మికులకు అన్ని రకాలుగా మేలుచేసే ప్రయత్నాలు ప్రతి విషయంలోనూ వెనుకాడకుండా చేస్తున్నాము. టాడీ టాపర్స్‌కు సంబంధించి చెట్టు పన్ను ఇంతకుముందు రూ.50 నుండి రూ.150 వరకు ఉన్నచోట ఈరోజు రూ.25 నుండి రూ.15 వరకు తగ్గించిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. నాకు తెలిసి దేశంలో ఏ ఇతర రాష్ట్రంలోనూ గొర్రెల పెంపకందార్లకు ఇన్సూరెన్స్ ఉందని నాకు తెలియదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే గొర్రెలకు కూడా ఇన్సూరెన్స్ ఉన్నది. దానికి సంబంధించి మా నర్సింహయ్యగారు చాలా సంతోషపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 40% గొర్రెలు ఇన్సూరెన్స్ చేయబడ్డాయి. ఈ సంవత్సరం మొత్తం నూటికి నూరు శాతం గొర్రెలు ఇన్సూరెన్స్ చేయబడితే జబ్బువచ్చి లేక ప్రమాదవశాత్తు ఏ గొర్రె అయినా చనిపోతే వెయ్యి రూపాయలవరకు ఇన్సూరెన్స్ రూపంలో వస్తుంది. దానికి సంబంధించిన ఇన్సూరెన్స్‌ను రాష్ట్రప్రభుత్వం సగం ఉచితంగా భరాయిస్తుంది. సగం ఇన్సూరెన్స్‌ను గొర్రెల పెంపకందార్లు కట్టాలి. పదహారు రూపాయలు వారు కడితే పదహారు రూపాయలు మేము కడుతున్నాము.

గడచిన 2, 3 సంవత్సరాలుగా కేంద్రంలో యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ఏవిధంగా ఇంప్లిమెంట్ చేయటం జరుగుతుందో ప్రత్యేకంగా గమనించాలి. భూముల పంపిణీ; బడుగు, బలహీన, పేదవర్గాలకు సంబంధించిన 20 అంశాలను ప్రత్యేకంగా మానిటర్‌చేసే కార్యక్రమం కేంద్రప్రభుత్వం మొదలుపెడితే ఆ కార్యక్రమం అమలులో 2004వ సంవత్సరంలో ఈ రాష్ట్రం 12వ స్థానంలో ఉన్నది. 2006-07 సంవత్సరానికి వచ్చేసరికి వచ్చింది. భూములు పంచాము కాబట్టి, పేదవారికి ఇళ్లు కట్టాము కాబట్టి, పేదవారికి పెన్షన్లు ఇస్తున్నాము కాబట్టి, పేదవారికి రేషన్ కార్డ్లు ఇస్తున్నాము కాబట్టి, వైద్యానికి సంబంధించి అదనంగా ఖర్చుపెడుతున్నాము కాబట్టి, చాలా బాగా పనిచేస్తున్నాము కాబట్టి, ఇవన్నీ చేస్తున్నాము కాబట్టే మొదటి స్థానానికి వచ్చామని మనవిచేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఎప్పుడు మరచిపోయిన పోలియో కూడా వచ్చింది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: నీలాంటివారు ఎక్కడో బయటనుండి తెచ్చి ఉంటారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: రోశయ్య అసమర్ధతను నామీద దొబ్బితే ఎట్లా?

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి: బయటనుండి పోలియో ఉన్నవాడిని తీసుకువచ్చి ఇక్కడ పెట్టినట్లు ఉన్నాడు. I am uttering these words in a lighter way. అధ్యక్షా, యు.పి.ఎ. ప్రభుత్వం తీసుకువచ్చిన చాలా గొప్ప పథకం నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ఎస్యూరెన్స్ పథకం. గత ఏప్రిల్‌నుండి ఈ రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఈ కార్యక్రమం ఇంప్లిమెంట్ చేయటం జరుగుతోంది. 40 లక్షలమంది వేజ్ కార్డ్లు తీసుకున్నారు. సుమారు 20 లక్షలమంది దీనిని వాడుకుంటున్నారు. దీనిని వాడుకుంటున్న ప్రతిఒక్కరికి పోస్ట్ ఆఫీస్ ఎకౌంట్ లేక బ్యాంక్ ఎకౌంట్‌లో వారికి సంబంధించిన డబ్బులు జమచేయటం జరుగుతోంది. ఈ కార్యక్రమం మన రాష్ట్రంలో ఇంత చక్కగా, పారదర్శకంగా జరగటంచూసి ఇతర రాష్ట్రాలుకూడా మన నుండి నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాయంటే నిజంగా మాకు గర్వంగా ఉన్నది. ఈ రోజు ఈ రాష్ట్రంలో పనులు లేవని వలసలు వెళ్లే పరిస్థితి ఏ ఒక్కచోట లేదు.

ఈరోజు ఒక పత్రికలో ఒక శీర్షిక వస్తే ఉదయం 5 గంటలకే మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాను. ఫలానా పత్రికలో, ఫలానా గ్రామంలో వలసలు వెళ్లారని వ్రాశారు, ఆ విషయం పరిశీలించి సాయంత్రానికి రిపోర్ట్ పంపించమని చెప్పాను. ఎక్కడైనా కూడా వలసలు పోవలసిన అవసరం రాకూడదు. ఇంకా వలసలుపోవటం కొనసాగుతోందంటే అక్కడ స్థానికంగా ఉండే ఎవరో ఒక అధికారి సక్రమంగా పనిచేయటంలేదని అనుకోవాలి. మేము ఇచ్చే వంద రూపాయలు కాకుండా రెండు వందలో, మూడు వందలో వస్తాయని ఏ గ్రామంనుండైనా ఎవరైనా వలస వెళితే దానికి మేమేమి చేయలేము. కాని కనీసం ఎనభై రూపాయలో, వంద రూపాయలో కూలి వచ్చేట్లు, సంవత్సరానికి వంద రోజులు పని దొరికేట్లు కార్యక్రమం చేద్దామని అనుకుని చేస్తున్నాము. ఇంతకుముందు వారికి వస్తున్న వేజ్‌కు అదనపు వేజ్ ఇది. ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవటానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. We will definitely take care of it. భూముల పంపకం, భూయజ్ఞం విషయానికి వస్తే గడచిన మూడు సంవత్సరాలలో 4,37,000 భూములు పంచాము. ఏ ఒక్క పనిచేసినా మేము చేసే పనివలన ప్రతిఒక్కరికి మాపట్ల విశ్వసనీయత పెరగాలనే భావనతో దీనిని భూయజ్ఞం అన్నాము. మాకు ఉన్న ఇన్ఫర్మేషన్ ప్రకారం పేదవారి చేతుల్లో ఉండవలసిన ఎసైన్డ్ ల్యాండ్స్ కొన్ని లక్షల ఎకరాలు భూస్వాముల చేతుల్లోకి వెళ్లాయి. అటువంటివన్నీ వెనక్కు తీసుకోవటానికి

ప్రయత్నిస్తున్నాము. గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతి జిల్లా, మండలంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి మండలంలో అఖిలపక్షం ఏర్పాటుచేసే కార్యక్రమం చేయబోతున్నాము. అన్ని రాజకీయపార్టీలు కలసి కూర్చుని ఆ మండలంలో ఏ ఒక్క చోటైనా పొరపాట్లు జరిగి ఉంటే అవి బయటకు తీసుకువచ్చి పేదవారికి చెందవలసిన భూమిని మరల వారికే చెందేట్లుచేసే ప్రక్రియ తప్పకుండా చేస్తాము. భూమిని ఇవ్వటమే కాదు, ఇచ్చిన భూమిని ఇందిరాప్రభద్వారా అభివృద్ధి చేసుకునే కార్యక్రమం చేస్తున్నాము. ఒక ఇందిరాప్రభద్వారా రూ.206 కోట్లతో భూములు అభివృద్ధి చేసుకునే కార్యక్రమం పెట్టాము. ఎన్.ఆర్.ఇ.జి.పి.ని భూములు అభివృద్ధి చేసుకోవటానికి బాగా వాడుకోవచ్చు. ప్రైవేట్ భూములు, వారి సొంత భూములను కూడా అభివృద్ధి చేసుకోవటానికి ఈ జాతీయ ఉపాధి హామీ పథకం తోడ్పడుతుంది. దీనిద్వారా ప్రతి ఎకరా భూమిని చక్కగా పండించుకోవటానికి అవకాశం ఉన్నది.

రాజీవ్ యువశక్తిద్వారా రూ.529 కోట్ల ఋణాలు ఇప్పించాము. రాజీవ్ యువశక్తిక్రింద 74,130 యూనిట్లు క్రొత్తగా గ్రౌండ్ అయ్యాయి. ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాలు బాగా చేస్తున్నాము. ఎక్కడెక్కడైతే ఉద్యోగ అవకాశాలు రాగలుగుతాయో అక్కడ ప్రయత్నం చేస్తున్నాము.

పరిశ్రమల అభివృద్ధి విషయానికి వస్తే ఉదయం నాగం జనార్ధనరెడ్డిగారు అన్నట్లు నాకు గుర్తు, వోక్స్ వ్యాగన్ ఇక్కడనుండి తరలి పోయిన తరువాత ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా అని అడిగారు కదా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి: పరిశ్రమలు రావటానికి భయపడుతున్నాయని అన్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అలాగే, భయపడుతున్నారని చెప్పారు. నిజానికి ఏ ఒక్కరూ కూడా భయపడటంలేదు. వోక్స్ వ్యాగన్ పోవటానికి కారణం వారికి సంబంధించిన ఆలోచనా విధానం మారింది. ముందేదో నాక్ డౌన్ కండిషన్స్‌తో కార్స్ ఇక్కడ తయారుచేసుకోవాలని అనుకున్నారు. నాక్‌డౌన్ కండిషన్స్‌తో కార్స్ తయారుచేసుకుంటే ఎకనమికల్ వయబుల్ కాదని భావించి మొత్తం కార్స్ తయారుచేసే ఆలోచనను వారు చేశారు. ఆ విధంగా ఆలోచన చేసినప్పుడు ఆల్‌రెడి మాన్యుఫాక్చరింగ్ బేస్ ఉన్న రాష్ట్రంలో, ప్రాంతంలో అయితే అది వయబుల్‌గా ఉంటుందని, బేస్‌లేనిచోట్ల, విశాఖపట్నంవంటి ప్రాంతంలో ఏమాత్రం వయబుల్ కాదని, కష్టం కాబట్టి ఇటువంటి మాన్యుఫ్యాక్చరింగ్ బేస్ వయబుల్‌గా ఉన్న మహారాష్ట్రవంటి ప్రాంతంలో ఏర్పాటుచేయాలని వారు ఆలోచన చేశారు తప్ప మరొక్కటి కాదు. ఈరోజు వోక్స్ వ్యాగన్ రాకపోయినా ఎమ్.ఆర్.ఎల్. అనే స్థానికసంస్థ ముందుకు వచ్చింది. సుబ్బు అనే ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త, he is not the owner, he is a professional. చెన్నైలో హ్యుండయ్ కార్స్ కంపెనీలో మేనేజింగ్ డైరెక్టర్. ఆయన ఎమ్.ఆర్.ఎల్. అనేక కంపెనీతో కలసి మెదక్ జిల్లాలో ఒక కొత్త కార్స్ పెట్టాలనే ఆలోచనచేయటం జరిగింది. ప్రక్రియ మొదలైనది. చాలావరకు ఈ మాసంలో దీనికి సంబంధించిన ఫౌండేషన్ స్టోన్ వేసే కార్యక్రమం జరుగుతుంది. వోక్స్ వ్యాగన్ రాకపోయినా దాదాపు రూ.1,400 కోట్ల పెట్టుబడితో ఎమ్.ఆర్.ఎల్. వస్తే అక్కడే కార్లకు సంబంధించిన యాన్సిలరీ పరిశ్రమలు రావటానికి అవకాశం ఉంటుంది. ఇంతకుముందు గడచిన 9, 10 సంవత్సరాల కాలంలో, తెలుగుదేశం అధికారంలో ఉండగా భారతదేశానికి చాలా కార్స్ కంపెనీలు వచ్చాయి. కాని ఒక్కటి కూడా ఆంధ్రప్రదేశ్‌కు రాలేదు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో క్రొత్త కార్ల పరిశ్రమను ఏర్పాటుచేస్తున్నాము.

మ.3.40

ఆ విధంగా చేస్తున్న కార్యక్రమాల్ని తప్పనిసరిగా రాష్ట్రం అభినందించాలి. కొత్తగా ఎన్నెన్ని పరిశ్రమలు వస్తున్నాయి? ఒక్క అడిడాస్ అనే బూట్లు తయారు చేసే కంపెనీకి నెల్లూరు జిల్లాలో ఇప్పటికే గడచిన సంవత్సర కాలంలోనే దానికి సంబంధించిన భూమిని అలొకేట్ చేయడం, ఫ్యాక్టరీ కన్‌స్ట్రక్షన్ పూర్తి కావడం, ఉద్యోగులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇప్పటికే నాకు తెలిసి దాదాపు రెండు వేల మందికిపైగా ఎంప్లాయ్‌మెంట్ ఒక్క అడిడాస్ నెల్లూరు జిల్లాలోనే క్రియేట్ అయింది. వారంటున్నారు..... వచ్చే మూడు సంవత్సరాల్లో దాదాపు 20 వేల మందికి ఎంప్లాయ్‌మెంట్ ఆ ఒక్క పరిశ్రమలోనే ఇవ్వబోతున్నామని...... అట్లాగే బ్యాండిక్స్ అనే సంస్థ దానికి సంబంధించి స్పెషల్ ఎకనమిక్ జోన్‌గా ఒక పార్కును విశాఖలో ఏర్పాటు చేసే కార్యక్రమం జరుగుతోంది. చాలా త్వరలోనే 30 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు రావడానికి అవకాశముంటుంది. విశాఖలో హెచ్‌పిసిఎల్ రిఫైనరీ పని ఇప్పటికే మొదలైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎక్స్‌ప్యాన్షన్ మొదలైంది. స్పిన్నింగ్ మిల్లులు ఎక్కడపడితే అక్కడ ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. గుంటూరు జిల్లాలోనే ఇప్పటికే 120 స్పిన్నింగ్ మిల్లులు వస్తున్నాయి. హైదరాబాదు దగ్గర అపెరల్ పార్కులు చాలా వస్తున్నాయి. విశాఖలో ఫార్మా వస్తోంది. అన్ని రకాలుగా పారిశ్రామికరంగంలో అభివృద్ధిపథంలో బాగా పోతున్నాము. పరిశ్రమలకు సంబంధించి ఒక కొత్త ఉత్తేజం వచ్చింది. బాగా ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయి. ఈ పరిశ్రమల ద్వారా లక్షల మందికి ఉద్యోగావకాశాలు వచ్చే కార్యక్రమాలు తీసుకువచ్చాము. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ రంగంలో ఏ మాత్రం తక్కువ లేకుండా మనం అభివృద్ధిపథంలో ముందుకుపోతున్నాము. గడచిన మూడు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధికమైన వృద్ధి రేటు ఆంధ్రప్రదేశ్‌దే అన్న విషయాన్ని ఇక్కడ మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఐటి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి విద్యార్థినీ విద్యార్థులకు బాగా ఎక్కువగా ఉద్యోగావకాశాలు వచ్చేటట్లుగా మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే చర్యలు చేపట్టాము. అప్పట్లో కేవలం 11 శాతం స్ట్రైక్ రేట్ వుండేది. కాలేజీల నుంచి బయటికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఆ రోజున కేవలం 11 శాతం మాత్రమే వస్తుంటే అటువంటి పరిస్థితి నుంచి బయట పడాలని పరిశ్రమలకు మరింత నైపుణ్యం కావాలనేవిధంగా ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని జవహర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు దానిపైన ఖర్చు చేసి ఇవ్వాళ వేల కొలది విద్యార్థినీ విద్యార్థులకు ఈవెన్ గ్రామాల్లో ఎక్కడో సుదూరంగా వుంటున్న జిల్లాలైన మెదక్, కర్నూలు జిల్లాలలోని కాలేజీల విద్యార్థినీ విద్యార్థులను కూడా కేంపస్ రిక్రూట్‌మెంట్ చేసుకుంటున్నారు. అంతకుముందు ఈ రాష్ట్రంలోఎప్పుడు కూడా ఆ విధంగా జరిగిన పరిస్థితి లేదు. కొత్తగా ఐదు యూనివర్సిటీలను ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మనవి చేస్తున్నాను. అంతకుముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా అసలు యూనివర్సిటీల్లో లెక్చరర్ల, ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్ పూర్తిగా ఆగిపోయింది. ఇప్పుడు ప్రతి యూనివర్సిటీలోనూ దానికి సంబంధించిన రిక్రూట్‌మెంట్లు జరిగాయి. జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో గడచిన తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పరిపాలనలో చేయలేని ఐఐటి తీసుకొస్తే అభినందించాల్సింది పోయి ఈరోజు మేము జిల్లాకుజిల్లాకు మధ్య చిచ్చుపెడుతున్నామని మా పైన అభియోగం చేసే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఇది చాలా తప్పు. ఒక జిల్లాకు మరొక జిల్లాకు చిచ్చు పెడితే మాకేమి వస్తుంది? మాకేమైనా ప్రయోజనం వస్తుందా? ఆదిలాబాద్ జిల్లా అంటే తెలుగుదేశం వారికి ఏమైనా మాకంటే ఎక్కువ ప్రేమ వుందా? వారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పరంగా కాని ప్రైవేట్ పరంగా కాని మెడికల్ కాలేజీలు లేని జిల్లాలు నాలుగుంటే, అందులో ఆదిలాబాద్ ఒకటి అయితే, ఆ ఆదిలాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే

ఆలోచన తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పరిపాలనలో మెడికల్ అండ్‌హెల్త్ మినిస్టర్‌గా వున్న నాగం జనార్ధన రెడ్డిగారికి రాలేదు. ఆ పార్టీ నాయకుడు చంద్రబాబు గారికి రాలేదు. కాని మాకు వచ్చింది నాగం .......... మేం ఇవ్వాళ ఆదిలాబాదు జిల్లాలో మెడికల్ కాలేజీ పెడుతున్నాము. అదేవిధంగా మెడికల్ కాలేజీలు లేని ఒంగోలు, శ్రీకాకుళం జిల్లాలలో కూడా మెడికల్ కాలేజీలు పెట్టే కార్యక్రమాలు మేం చేస్తున్నాము. మరి మీరు అటువంటి ఆలోచనలు ఎందుకు చేయలేదు? ఆదిలాబాదు జిల్లా అంటే మీకు ప్రత్యేకమైన ప్రేమ లేనే లేదని మనవి చేస్తున్నాను. కాని కేవలం రాజకీయం చేయడానికి దీనిని వాడుకుంటున్నారు మీరు ...... ఐఐటి ఎక్కడ పెట్టాలనే దాని గురించి అర్జున్‌సింగ్ గారు నాకు ఉత్తరం రాసినప్పుడు ఆ ఉత్తరంలో దానికి సంబంధించి ఎలాంటి లాజిస్టిక్స్ వుండాలి, ఏర్‌పోర్టు, రైల్వే లైన్ బాగా అనుకూలంగా వుండాలనే విషయాల గురించి ఆయన ఆ ఉత్తరంలోనే రా స్తే ..... నేను దానికి సంబంధించి కొంతమంది నిపుణులతో మాట్లాడితే ...... వారన్నారూ ....... ఆదిలాబాదు జిల్లాలోని బాసరలో పెడితే అది అభివృద్ధి చెందడానికి కొన్ని దశాబ్దాలు పట్టినా కూడా అభివృద్ధి చెందడం కష్టమన్నారు. ఎందుకంటే ప్రధానంగా ఐఐటి అనేది కేవలం ఒక కాలేజి కాదు. It is not just a regular college. It is a big Research Institute. పెద్ద కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్. దానికి కొన్ని వందల కోట్ల రూపాయలు ...... అంటే వెయ్యి కోట్ల రూపాయలు పైగా ఖర్చు పెడతారు దాని నిర్మాణం కోసమై, నిర్వహణ కోసమై ...... అటువంటి ఐఐటిని అందించే కార్యక్రమం చేసినప్పుడు ఐఐటిలో పనిచేసే ఫ్యాకల్టీ చాలా ఎక్కువగా వుంటారు. ప్రతి ఎనిమిది మంది విద్యార్థులకు ఒక ఫ్యాకల్టీ మెంబర్ వుంటారు. ఈ ఫ్యాకల్టీ మెంబర్ రీసర్చ్ వర్క్ కోసం, లెక్చర్స్ కోసం విదేశాలకు పోవలసివస్తుంది. ఇతర రాష్ట్రాలకూ పోవలసివస్తుంది. అట్లాగే ఇతర దేశాల నుంచీ, ఇతర రాష్ట్రాల నుంచీ రీసర్చ్ వర్క్ కోసం, లెక్చర్స్ కోసం ఇక్కడి ఐఐటికి మళ్లీ వాళ్లు రావలసి వుంటుంది. ఇటువంటి కార్యక్రమాలు జరుగుతన్నప్పుడు ఒక ఏర్‌పోర్టు దగ్గరగా వుండాల్సిన అవసరముంటుంది. అంతే కాకుండా ఈ ఫ్యాకల్టీ మెంబర్స్‌కి సంబంధించి, వారి పిల్లలకు సంబంధించి ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ బాగా వుండాలి. ఇక్కడ చదువుకునే విద్యార్థులకు మంచి ఇండస్ట్రీస్ ఫెసిలిటీస్ వుండాలి. ఆ ఇండస్ట్రీస్‌లో వీరు మళ్లీ ట్రైనింగ్ అయ్యే కార్యక్రమాలు జరగాలి. ఇవన్నీ జరగాల్సిన అవసరముంటుంది కాబట్టి మీరు మెదక్‌లో పెట్టే కార్యక్రమాలు చేయగలిగితే బాగుంటుందని వారు అంటే, మెదక్ కలెక్టర్ స్థలం కూడా వుందని చెబితే, కేవలం మెదక్ అనే ఆలోచన చేసి ఆదిలాబాదుకు మరో కార్యక్రమాన్ని చేస్తామని అంటే అది ఏదో నేను తప్పు చేసినట్లు, ఆదిలాబాదు అంటే నాకు శత్రుత్వం వున్నట్లు, మెదక్ అంటే ఏదో ప్రత్యేకమైన ప్రేమ వున్నట్లు రకరకాలైన మాటలు మాట్లాడారు. అందుకనే దీనికి సంబంధించి కూలంకషమైన పరిశీలన చేయడానికి ముగ్గురు అత్యంత నిపుణులను, ఈ రంగంలో నిష్ణాతులైన వారిని తీసుకొచ్చి ఒక కమిటీగా ఏర్పాటు చేసి బెంగుళూరు ఐఐఎంకు సంబంధించిన ఒక డైరెక్టర్ గారిని, ఇక్కడి ట్రిపుల్ ఐటికి సంబంధించిన ఒక డైరెక్టర్ గారిని, అట్లాగే మరొక నిపుణున్ని, ఈ ముగ్గురితో ఒక కమిటీ వేసి వారిని ఆదిలాబాదు జిల్లాకు సంబంధించిన స్థలాన్ని, మెదక్ జిల్లాకు సంబంధించిన స్థలాన్ని పూర్తిగా పరిశీలన చేసి మీరు ఒక రిపోర్టు ఇవ్వమని చెబితే వారు కూలంకషంగా పరిశీలన చేసి దాదాపు 30,40 పేజీల రిపోర్టు ఇచ్చారు. ఆ 30,40 పేజీల రిపోర్టులో ఇవన్నీ బాగా డీటెయిల్డ్‌గా విశ్లేషణ చేసి అల్టిమేట్‌గా మెదక్ జిల్లాలోని కందిలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని చెప్పి వారు నిశ్చితమైన రిపోర్టు ఇస్తే ఆ రిపోర్టు అమలు చేయక మేం చేయగలిగింది ఏముందని అడుగుతున్నాను. కాని ఆదిలాబాదు జిల్లాకు సంబంధించిన ప్రజలను ఏ మాత్రం నిరుత్సాహపరచాలనే ఉద్దేశం లేదు మాకు. వారికి ఏదో ఒక కార్యక్రమం చేయాలనే ఉద్దేశం చాలా గట్టిగా వుంది. అందుకే ఒక మెడికల్ కాలేజి ఇచ్చాము. గురుకులం బాసరలో పెట్టమంటే అది చిన్నదే,ఐదు కోట్ల రూపాయలదే కాబట్టి అంతకంటే పెద్ద కార్యక్రమం కావాలని ఆ జిల్లాలోని మా శాసన సభ్యులు ఇంద్రకరణ్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, దివాకర్ రావు,

మంత్రి వినోద్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు అడిగితే వీరందరి యొక్క ఆలోచనతో బడ్జెట్‌లో కేటాయించకపోయినా ట్రిపుల్ ఐటి అనే ఒక మంచి సంస్థగా గడచిన ఆరేడు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఎదుగుతున్నటువంటి ట్రిపుల్ ఐటి ద్వారా మూడు సెంటర్స్‌ను కోస్తా ఆంధ్రలోని నూజివీడులో ఒకటి, రాయలసీమలోని కడప జిల్లాలో మరొకటి ఇంకొకటి ఆదిలాబాదు జిల్లాలోని బాసరలో ఏర్పాటు చేసి ఈ మూడు సెంటర్లకు ఒక్కొక్క దానికి రు. 30 కోట్ల డబ్బులు కూడా కేటాయించే కార్యక్రమాన్ని చేసి, అందులో రు. 10 కోట్లు ఈ సంవత్సరమే కేటాయించే కార్యక్రమాల్ని చేశాము. ఎప్పుడు ఎటువంటి సమస్య వచ్చినా ఆ సమస్యను వెంటనే ఒక మానవీయ దృక్పథంతో పరిష్కరించాలనే ఆలోచన మాకుంది. కాబట్టి ఎంత వ్యయప్రయాసలకైనా ఓర్చి ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. అధ్యక్షా, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ...... బిట్స్ అంటారు దానిని ...... ఆ బిట్స్ కేంపస్ ఇవ్వాళ హైదరాబాదు దగ్గర నిర్మించే కార్యక్రమం చేస్తున్నాం.

మ.3.50

Birla Institute of Technological Sciences (BITS) Campus ను హైదరాబాదు దగ్గర గల జవహర్‌నగర్ ప్రాంతంలో నిర్మించే కార్యక్రమం చాలా చురకుగా జరుగుతోంది. మేము చేసే మంచి పనులను మీరైతే ప్రతిపక్షంలో ఉన్నారు గనుక నేరుగా అభినందించకూడదు, మీరు చేయలేరు, కష్టం కూడా . I don't expect that also. కనీసం ఊరుకుండే కార్యక్రమం చేస్తే చాలా సంతోషం . ప్రతి దానికీ ఏదో ఒక విధంగా మమ్ములను విమర్శించాలనే విమర్శిస్తే ప్రజలు కూడా చూస్తున్నారు . ఈరోజు రాష్ట్రంలో 21st Century Gurukulas ను ఏర్పాటు చేస్తున్నాం . గ్రామాలలో వున్న విద్యార్థినీ, విద్యార్థులకు మంచి ఉద్యోగావకాశాలు రావడం లేదు, వారికి సరైన ట్రెయినింగ్ అందడం లేదనే ఉద్దేశ్యంతో, గ్రామాలలో వుండే యువతీ యువకులకు, విద్యార్థినీ విద్యార్థుల కొరకు 21వ శతాబ్దపు గురుకులాలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఒక్క హైదరాబాదు తప్ప మిగతా 22 జిల్లాలలో మొదలైంది. అలాగే యూనివర్సిటీలలో ఐదు సంవత్సరాల డిగ్రీ కోర్సు కూడా మొదలుపెట్టాం . దాని వల్ల ఇంకా ఎక్కువ ఉద్యోగ అవకాశాలు వచ్చే పరిస్థితి వుంది. కావాలనుకున్న వారికే ఈ ఐదు సంవత్సరాల డిగ్రీ ఇస్తారు. కొంతమంది ఈ ఐదు సంవత్సరాల డిగ్రీకి వ్యతిరేకంగా ఉద్యమాలు కూడా చేశారు. అయితే దాని వల్ల కలిగే ప్రయోజనాలను గమనించి, కావలసిన వారే దానికి పోవచ్చు, లేని వారు మూడు సంవత్సరాల డిగ్రీకి పోయే వెసులుబాటు వున్నందున, వాళ్లు కూడా దీనికి ఒప్పుకున్నారు. అధ్యక్షా, మాదృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో మేము ఎక్కడా వెనకాడడం లేదు. చిన్నపిల్లల గుండె ఆపరేషన్స్ చేయవలసిన అవసరమొస్తే, వెంటనే స్పందించి ఆ కార్యక్రమం చేయిస్తున్నాం, ఆ కార్యక్రమం జయప్రదంగా కొనసాగుతోంది.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ప్రభుత్వ రంగ సంస్థలను భ్రష్టు పట్టించడం జరిగింది. Call a dog mad before you kill it అన్నారు. ఒక కుక్కను చంపేముందు అది పిచ్చిదని చెప్పి ఒకడు దాని మీద ఒక రాయి వేస్తే , తర్వాత మిగతా వాళ్లందరూ కూడా రాళ్లు వేస్తారు . ఆవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆర్‌టిసి మీద రాళ్లు వేసే కార్యక్రమం చేసి, పూర్తిగా దాన్ని నిర్వీర్యం చేసి రూ. 100 కోట్ల నష్టాలల ఊబిలోకి పోయే కార్యక్రమం వారు చేస్తే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ..........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్‌టిసి కి సంవత్సరానికి రూ. 500 కోట్లు అదనంగా ఆదాయం వచ్చేలా చేశాం, రూ. 200 కోట్ల మేరకు వాళ్లు కడుతున్న పన్నులు తగ్గించాం . రూ. 300 కోట్లు వారు ఇస్తున్న రాయితీలకు ప్రతిఫలం ఇచ్చే కార్యక్రమం చేశాం , ఈ విధంగా మీరు ఎప్పుడైనా చేశారా? అని అడుగుతున్నాను. రూ.500 కోట్లు ఆర్‌టిసికి రాయితీలు ఇవ్వగలిగాం . ఆవిధంగా ఇవ్వాలనే ఆలోచన పొరపాటున మీరు కలలోనైనా చేశారా? ఈరోజు ఆర్‌టిసి లాభాల బాటలో పయనిస్తోంది. నష్టాల ఊబిలోంచి బయటపడింది. 1994-95 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతవరకూ ఆర్‌టిసి లాభాలలోనే ఉంది. మళ్లీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టే ఆర్‌టిసి లాభాలలో వుంది. ఇప్పుడు ఆర్‌టిసి పరిస్థితి ఏమిటో ఆర్‌టిసి కార్మికులనే అడగండయ్యా, చెబుతారు. మొన్న ఆర్‌టిసికి సంబంధించిన మీటింగుకు నేను వెళితే, ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీటింగా లేక ఆర్‌టిసి కి సంబంధించిన మీటింగా? అని అడిగాను. అంత ఎక్కువగా వాళ్లు నాపట్ల అభిమానం చూపించారు. ఎందుకు ఆ విధంగా చూపించారంటే మళ్లీ ఆర్‌టిసి కి పూర్వ వైభవం తీసుకొచ్చాం కాబట్టి . ఆర్‌టిసి ని మళ్లీ లాభాల బాటలో పెట్టాం కాబట్టి . మీరు అధికారంలో ఉండివుంటే ఈపాటికి రాష్ట్రంలో ఆర్‌టిసి ఉండేది కాదు. మీరు ఆర్‌టిసి ను భ్రష్టు పట్టించారు, కోఆపరేటివ్ వ్యవస్థనూ భ్రష్టు పట్టించారు. ఆర్‌టిసి మీటింగుకు రెండు రోజుల ముందు కోఆపరేటివ్ సొసైటీలకు చెందిన పెయిడ్ సెక్రటరీల మీటింగు పెట్టారు. నేను ఆ మీటింగుకు వెళ్లినపుడు, అక్కడ నేను వారిని అడిగాను, ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీటింగా లేక కోఆపరేటివ్ సొసైటీస్ పెయిడ్ సెక్రటరీల మీటింగా అని అడిగాను. మేము చేసిన మంచి కార్యక్రమాల వల్ల వాళ్లు మా పార్టీ మీద అంత అభిమానం చూపిస్తున్నారు. మాదృష్టికి ఎక్కడ ఏవిధమైన సమస్య వచ్చినా కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం . ప్రజలంతా మంచి పరిపాలన అంటున్నారు. ఒక మంచి కార్యక్రమం చేయాలంటే ఎంతెంత కష్టమో తెలియదు. ఉదాహరణకు గడచిన మూడు సంవత్సరాలలో, మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ కూడా, కేంద్రప్రభుత్వం ఒక హెల్త్ ఇన్సూరెన్స్ స్కీము ఏర్పాటు చేస్తామన్నది. రాష్ట్ర ప్రభుత్వపరంగా మేము కూడా ఒక హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమును ఏర్పాటు చేయాలని సంకల్పించాం . క్రిందకు మీదకు పడి, రకరకాలైన ఆలోచనలతో, అనేక ఇబ్బందులున్నప్పటికీ కూడా కనీసం ఈ కార్యక్రమాన్ని మూడు జిల్లాలలో మొదలు పెట్టాలని , శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ మరియు అనంతపురం జిల్లాలలో మొదలు పెడితే, ఈ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ఈ మూడు ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని రూ. 70 కోట్ల బడ్జెటు ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నాం . ఈరోజు మేము చేసిన ఈ కార్యక్రమం గురించి వీళ్లందరికీ తెలుసు . పేదవారు, సామాన్యుల కుటుంబాలలో ఎవరికైనా గుండె జబ్బు వచ్చి ఆపరేషన్ చేయవలసిన అవసరం వస్తే, లేదా కిడ్నీ మార్పిడి అవసరమైతే, లేకుంటే క్యాన్సర్ వంటి అత్యంత ప్రమాదకరమైన, బాగా డబ్బులు ఖర్చయ్యే ఐదు ప్రత్యేకమైన రోగాలను, ఈ అవయవాలకు సంబంధించిన రోగాలను ఐడెంటిఫై చేసి రూ. 1.50 లక్షల వరకు ఒక్క రూపాయి కూడా ఇన్సూరెన్స్ కట్టే పని లేకుండా ఉచితంగా వైద్యం చేయించడం జరుగుతుంది. వారికి వున్న తెల్ల రేషన్ కార్డే ఇన్సూరెన్స్ . వీళ్లు తెల్ల రేషన్ కార్డును తీసుకొస్తే నేరుగా ఆసుపత్రిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లక్షన్నర రూపాయల వరకు, అవసరమైతే మరో యాభైవేల రూపాయల వరకు కూడా, అంటే రెండు లక్షల రూపాయలఖర్చు వరకు కూడా పూర్తిగా ఉచితంగా ఇన్సూరెన్స్ చేసే కార్యక్రమం చేస్తున్నాం . మొన్న కేంద్ర మంత్రి అంబుమణి రాందాసుగారు ఇక్కడికి వచ్చినపుడు, దీని గురించి మా అధికారులతో తెలుసుకుని – కేంద్ర ప్రభుత్వంలో మేము కూడా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఈ కార్యక్రమం చేయించాలనే అనుకుంటున్నాం . కానీ చేయలేకపోతున్నాం, చేయాలంటే రకరకాల అనుమానాలు చెబుతున్నారు , ఇదేమని అడిగితే It is in pipeline అని, ప్రాసెస్ లో ఉందని అంటున్నారు. కాన్ని ఇక్కడ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఇబ్బందికరమైన పరిస్థితుల్లో కూడా ఇంత మంచి కార్యక్రమం పెద్ద ఎత్తున

చేపట్టిందన్నారు. వైట్‌కార్డ్ హోల్డర్స్ అందరికీ ఈ స్కీము వర్తిస్తుంది. రాష్ట్రంలో 100 కి 80 శాతం మందికి వైట్ రేషన్ కార్డులున్నాయి. ఈ 80 శాతం మందికి ఈ మూడు జిల్లాలలో ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింజేస్తున్నాం . నేను గౌరవసభ్యులను అడుగుతున్నాను, ముఖ్యంగా ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులను, మిగిలిన వారు పోకపోయినా ఫర్వాలేదు గానీ, ఈ ఆరోగ్య శ్రీ పథకం క్రింద కిమ్స్ హాస్పిటల్‌లో పూర్తిగా ఉచితంగా చికిత్స పొందుతున్న వారిని వెళ్లి చూడండి నాగం జనార్ధన్‌రెడ్డిగారూ. అక్కడ ఆపరేషన్లు అయిన వారున్నారు, వెయిటింగ్ చేస్తున్న వారూ వున్నారు, ఒకసారి వెళ్లి చూడండి వాళ్లెంత సంతోషంగా వున్నారో తెలుస్తుంది. మీ జిల్లాకు సంబంధించిన వారు కూడా వున్నారు జనార్ధన్‌రెడ్డిగారూ . ఎక్కడైనా తప్పులు జరుగుతుంటే చెప్పండి, ఇంకా బాగా చేయడానికి ప్రయత్నం చేస్తాం . We definitely try to do in a better way. ఇంకా బాగా చేయడానికి ప్రయత్నం చేస్తాం .

అధ్యక్షా, శాంతిభద్రతల విషయంలో – ఈ హౌస్‌లో వున్న ప్రతి సభ్యుడు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు, గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి, గడచిన మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో తీవ్రవాద సమస్య తగ్గిందా? లేదా? చెప్పమనండి. ఇదేదో మేము కొడుతున్నామనో, తిడుతున్నామనో లేక కాల్చేస్తున్నామో కాదు, ఆవిధమైన అప్రోచ్ మాకు లేదు. ఇంతకు ముందున్న ప్రభుత్వానికి అటువంటి అప్రోచ్ ఉండేది. మా అప్రోచ్ అంతా గ్రామాలలో ప్రతి పేదవానికి existing governance, existing democracy, system పై ఒక vested interest క్రియేట్ చేయాలని . ఈ సిస్టం వల్ల నేను బాగు పడుతున్నాను, ఈ డెమోక్రటిక్ సిస్టం వల్ల నా ఆర్థిక స్థితిగతులు మెరుగవుతున్నాయి, నాకు ఇళ్లు వస్తోంది, నాకు భూమి వస్తోందని, నాకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి, నేను ఏదైనా ఉపాధి చేసుకోగలుగుతున్నాను, ఈ సిస్టంలో నేను బాగు పడుతున్నాను అనే ఒక ఫీలింగ్ కల్పించాలని. వారికి ఉద్యోగావకాశాలు చూపించాం, వారికి సంబంధించి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేశాం కాబట్టే ఈరోజు రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టింది, ఈ అప్రోచ్‌ను ఇంకా కొనసాగిస్తాం .
సా.4.00

ఈ రాష్ట్రానికి సంబంధించిన వారు తీవ్రవాదం నుండి బయటపడండి. మీరనుకున్న ప్రతి కార్యక్రమం మేము చేస్తున్నాము. జన జీవన స్రవంతిలో కలవండి. ఆయుధాలు వదిలి పెడితే పూర్తిగా మీకు సహకరించ డానికి మేము సిద్ధంగా ఉన్నాము. అభివృద్ధి రంగంలో బాగా ఖర్చు పెట్టాము. కాబట్టి 9 సంవత్సరాలు తెలు గుదేశం పార్టీ అధికారంలో ఉండగా revenue deficit prior to the capital expenditure అంటే ప్రతి వంద రూపాయల అప్పులో రు.44 మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టేవారు. కనీసం తెచ్చిన అప్పు అయినా వాటికి ఖర్చు పెట్టే పరిస్థితిలో లేదు. అప్పు తెచ్చి సోకులు చేసుకోవడానికి వాడుకునేవారు. కాని కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పరిస్థితి నుండి బయట పడ్డాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా రు.47.442 వేలకోట్లు అప్పులు తెస్తే , దానిలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రు.28.878వేల కోట్లు అంటే 44 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. గడచిన మూడు సంవత్సరాలలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రెవిన్యూ డెఫిసిట్ బాగా తగ్గింది. కాబట్టి రు.24, 396 కోట్లు అప్పు తీసుకువస్తే రు.23,287 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేశాము. అంటే 95 శాతం తెచ్చిన ప్రతి వంద రూపాయలలో రు.95 ఖర్చు పెట్టాము. ఇక రానున్న సంవత్సరాల బడ్జెట్‌లో రు.8620కోట్లు అప్పు చేయబోతున్నాము. కాని అభివృద్ధి ఖర్చు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రు.12,869 కోట్లు అంటే 149 శాతం ఖర్చు చేయబోతున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఈ రాష్ట్రం దివాలా తీసింది. కాంగ్రెసు అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితి

నుండి బయట పడి అభివృద్ధి పథంలో పోతుందని కాగ్‌రిపోర్టు చెప్పింది. మేము ఇన్ని రకాల మంచి కార్యక్రమాలు చేసినా ఇంకా అక్కడక్కడ చిన్నా, పెద్దా లోపాలు ఉంటూనే ఉంటాయి. ప్రజల సమస్యలన్నీ ఎండాకాలంలో కనపడతాయి. రాష్ట్రం మొత్తం కరువు లేకపోయినా దక్షిణ తెలంగాణా, ప్రకాశం, రాయలసీమ జిల్లాలలో పోయిన సంవత్సరం కరువు వచ్చింది. మంచినీటి సమస్య కూడా రావచ్చు. షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలున్నాయా? పనికి ఆహార పథకం సక్రమంగా అమలు జరుగుతుందా, లేదా? జాతీయ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు జరుగుతుందా, లేదా? ఎక్కడైనా అసైండ్ ల్యాండ్స్ అన్యాక్రాంతం అయ్యాయా? పావలా వడ్డీకి ఋణాలు సక్రమంగా వస్తున్నాయా? రైతాంగానికి ఏడు గంటల కరెంటు వస్తుందా, లేదా? మొదలైన అన్ని విషయాలను ఏప్రిల్ 14వ తేదిన అంబేద్కర్ బర్త్‌డే మన భారతదేశానికి అత్యంత ముఖ్యమైన రోజు, రెవ్యూ చేసే కార్యక్రమం ఆరోజు నుండి మొదలు పెడుతున్నాము. మీరు కూడా పాల్గొనండి. సమస్యలుంటే తెలుసుకుందాము. భేషజాలకు పోకండి. మీకు ఒక్కొక్కరికి రు.50 లక్షలు నిధులు ఇచ్చి స్థానికంగా సమస్యలుంటే వెంటనే స్పందించి ఖర్చు పెట్టడానికి డబ్బు ఏర్పాటు చేస్తాము. అందరూ పాల్గొనాలని కోరుతున్నాను. తప్పులు జరిగితే చెప్పండి. మా ప్రభుత్వంలో డొమెస్టిక్ పవర్‌కట్సు ఉన్నాయి. మా పై వారికి కొంత ఆగ్రహం ఉంది. ఆ ఆగ్రహాన్ని చవి చూడడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మేమింత కష్ట పడుతున్నామని ప్రజలకు చెబుతాము. వంద కోట్ల రూపాయలు సబ్సిడీగా ఇచ్చాము. పోయిన సంవత్సరం ఈ రాష్ట్రంలో రు.1300కోట్లు సబ్సిడీ అయితే మరల అదనంగా రు.1200కోట్లు ఇచ్చాము. ఇంకా సబ్సిడీ ఇవ్వడానికి, కరెంటు కొనడానికి సిద్ధంగా ఉన్నాము. కాని కొనడానికి ఎక్కడా కరెంటు లేదు. దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం గ్యాస్ లేకుండా గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులలో ఇలా చేసిందని మేము చెబుతాము. అది మీరు (తెలుగుదేశం సభ్యులను ఉద్దేశించి)కూడా చెప్పండి. వాస్తవాన్ని ఒప్పుకోండి. ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళతాము. ఇటువంటి కార్యక్రమం చేయడానికి మేము ముందుంటాము.

ఎవరైనా తప్పులు చేసి ఉంటే ప్రజలకు చేయవలసిన కార్యక్రమాలు చేయకపోతే వారు మమ్మలను తప్పు పడితే స్వీకరిస్తాము. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు, ప్రభువులు. మేము చేసిన కార్యక్రమాలు సక్రమంగా ఉన్నాయా లేదా చూడడానికి ఉపయోగపడుతుంది. మాకు(అధికారపక్షానికి ) సంబంధించిన శాసనసభ్యులే కాకుండా తెలుగుదేశం శాసనసభ్యులు, మిత్ర పక్ష శాసనసభ్యులు దీనిలో పాల్గొనాలని కోరుతున్నాను. మూడు సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ అధికారం నుండి పోవడానికి కారణం తమ తప్పు లేదని చంద్రబాబుగారు అనుకుంటారు. మీరు చాలా తప్పులు చేశారు. తాము తప్పు చేయలేదని అనుకుంటారు. మీరు కావలసినన్ని తప్పులు చేశారు. తప్పులు చేశారా, లేదా అనేది చెప్పేది ప్రజలు . వారు ఒకసారి తీర్పు ఇచ్చిన తరువాత శిరసావహించడం మన బాధ్యత. మీరు ఇంతకుముందు ఆస్తులు, అప్పులు అని చెప్పారు. మీరు అప్పులు తీసుకువచ్చి స్నోలు, పౌడర్లు కొనుక్కొని వ్రాసుకోవడానికి వాడుకున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ను అభివృద్ధి చేయలేదు. అనేక రకాలుగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు. అందువల్ల మీకు అధికారం పోయింది. ఇప్పుడైనా క్రమశిక్షణ గల మంచి ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించండి. మరల ఎంత త్వరగా ఇక్కడికి వచ్చి కూర్చుందామా? అని అనుకుంటే ఎలా? రాత్రికి రాత్రి ముఖ్యమంత్రి అవ్వాలని అనుకుంటున్నారు. రామారావుగారు ఉన్న ప్పుడు రాత్రికి రాత్రి ముఖ్యమంత్రి కాగలిగారు. ఇప్పుడెలా అవుతారు? ఆ ఆలోచన చేయకండి. అసెంబ్లీలో ఏదైనా ఇష్యూస్ చర్చించే ప్రయత్నం చేశారా? ఎంతసేపూ ఏదో ఒక విధంగా మేము చేస్తున్న మంచి కార్యక్రమాలు చూసి విమర్శిస్తున్నారు. ప్రతిపక్షానికి ( తెలుగుదేశం పార్టీ కాకుండా ) చెందిన ఒక నాయకుడు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి జరగలేదని మేము అనడం లేదు, అభివృద్ధి మా పౌరహక్కు, తెలంగాణా మా జన్మహక్కు అని ఆయన అన్నా

రు.ఈ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలలో  ఎంతో చేయగలిగిమని చెప్పడానికి మేము గర్విస్తున్నాము. మా దృష్టికి వచ్చిన ప్రతి ఇబ్బంది , రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ఏ ఒక్క ఇబ్బంది కనిపించకుండా  గడచిన మూడు సంవత్సరాలుగా చేశాము.  మీరు ప్రతిచోట  ఎక్కడో ఒక చోట ఏదో ఒక విధంగా తప్పులు పట్టే కార్యక్రమం చేస్తున్నారు.   ఐఎమ్‌జి ల్యాండ్ వెయ్యి ఎకరాల భూమి హైదరాబాదులోని గచ్చిబౌలిలో హైటెక్ సిటీ దగ్గర ఎకరం రు.20వేలకు ఇస్తే అది  మీకు తప్పుగా కనపడడం లేదు.

సా. 4.10

గచ్చిబౌలి దగ్గర, హైటెక్ సిటీ దగ్గర  వెయ్యి ఎకరాల భూమిని, ఎకరం ఇరవై అయిదు వేల రూపాయలకు  ఇస్తే అది తప్పుగా కనబడలేదు.  కాని,  నా కుమారుడికి ఒక పరిశ్రమ నెలకొల్పడానికి, ఎందుకూ కొరగాని భూమిని, అదీ ఎక్కడో గ్రామాలలో ఉంది.  గ్రామాలలో  ఎక్కడో దూరంగా, మారుమూల ఉన్న భూమిని ఎకరం లక్ష రూపాయలకు ఇస్తే అది తప్పుగా కనపడింది.  ఆ భూమి కనీసం వ్యవసాయానికి కూడా యోగ్యం కాదు. దానిని పుట్టపోరంబోక్ అంటారు.  అది వారికి తప్పుగా కనపడింది. ఇదే హౌస్‌లో, నాగం గుర్తుపెట్టుకో ! ఆరేడు సంవత్సరాల క్రితం   నా కొడుకు 150 కోట్ల రూపాయలతో కర్నాటకలో ఒక పవర్ ప్రాజెక్టు కడుతున్నాడంటే, ఆ పవర్ ప్రాజెక్టుకు నేను గ్యారెంటర్‌గా సంతకం పెట్టాను. ప్రతిపక్షనాయకునిగా 150 కోట్ల రూపాయలకు,  కొడుక్కు ఒక గ్యారెంటర్‌గా  సంతకం చెయ్యడం తప్పు అని  ఒక రోజంతా  అసెంబ్లీని ఆపిన ఘనత నీది కాదా అని అడుగుతున్నాను.  నా కొడుక్కి నేను గ్యారెంటర్‌గా  సంతకం పెడితే అది తప్పా?  నా కొడుక్కి పవర్ ప్రాజెక్ట్ కోసం  నా ఇంటిని గ్యారెంటీగా పెట్టిస్తే తప్పా?  తాకట్టు పెడితే తప్పా? అదేదో తప్పు అన్నట్లు ఒక రోజంతా అసెంబ్లీని ఆపేశారే !  నేను అంతకు ముందే చెప్పాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అదేదో మహాపరాధం అయినట్లు, లక్ష రూపాయలకిచ్చిన భూమిని అప్పనంగా అప్పజెప్పేశారు. ఇటువంటిది ఏమైనా చెయ్యాలంటే, ఈ 470 ఎకరాల భూమిని ఆక్షన్  వెయ్యాలని అన్నారు  మీరు.  వారి మాట విన్న తరువాతే నా కుమారుడు ......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

అన్యాయంగా మాట్లాడకండి. అన్నారు మీరు.  ఆక్షన్ వెయ్యాలని అన్నారు కదా!

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

ఇంకేమన్నారు? ఆక్షన్ వెయ్యమని అనలేదు, మరి ఇంకేమని అన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి:  సి.యం గారు ఈల్డ్ అయినప్పుడైనా మాకు అవకాశం ఇవ్వండి సార్.

MR. SPEAKER: Confine only to that point and  then come back to the clarification.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి:  పర్టిక్యులర్ పాయింట్ అధ్యక్షా.  ఆక్షన్ వెయ్యమని వాళ్లు అడిగారు అని నేనంటే, లేదూ  మేము అడగలేదని అన్నారు.  అది అనకుండా  ఇంకేమన్నారో చెప్పమనండి.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: సార్, ఆ ఒక్క 487 ఎకరాలే కాదు. గుజరాత్ అంబుజా వాళ్ల లీజుది కూడా ఉంది. దానిపై అక్కడ కేంద్రప్రభుత్వంలో అపీల్‌లో ఉంది. వీళ్లు ఇచ్చిన జి.ఓలో స్పష్టంగా ఏమి చెప్పారు. Pending to the outcome అనుంది. ఆ రివిజన్ పిటీషన్ కేంద్రప్రభుత్వం దగ్గర ఉంది. అంత ఆత్రుత ఎందుకు ఈ ముఖ్యమంత్రి గారికి. ముఖ్యమంత్రి గారు, ఆ రోజు ఆ డెసిషన్ అప్పుడు బయట వెళ్లి కూర్చొని ఉండొచ్చు. క్యాబినెట్ మీటింగ్‌కి ఇంకెవరైనా ఛైర్ చేసి ఉండొచ్చు. అది మాకు తెలియదు. ముఖ్యమంత్రి గారి నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ మంత్రులు ఎవరైనా దానిని వ్యతిరేకిస్తారా? ఇది తప్పు అని చెప్పే ధైర్యం ఎవరికైనా ఉందా? పారదర్శకంగా ఉండాలి. అక్కడేమో పదిహేను వేల రూపాయలకే ఎకరం ఉందని అంటున్నారు. ముఖ్యమంత్రి గారి కుమారుడు ఏమో 487 ఎకరాలకు, లక్ష రూపాయల చొప్పున చెల్లిస్తున్నామని అన్నారు. సార్, ముఖ్యమంత్రి గారి దగ్గర డబ్బు బాగా ఎక్కువ ఉన్నట్లు ఉంది. లేకపోతే, ఎవరైనా 15 వేల రూపాయల విలువ చేసే పొలానికి లక్ష రూపాయలు పేమెంట్ చేస్తారా? ముఖ్యమంత్రి గారి దగ్గర ఎంత డబ్బు ఉంది? 2003 ఎకరాలకు ఎంత పే చేస్తున్నారని అడుగుతున్నాను. అంబుజా సిమెంట్స్‌కి ఇచ్చిన దానిని తీసుకున్నారు, దానికి ఏ విధమైన అగ్రిమెంట్ ఉంది. What is that MOU? ప్రభుత్వంలో పూర్తిగా కనపడుతుంది. 997ఎకరాలు ఇచ్చినట్లు చూపించారు, ఇక్కడ మూడు వేల ఎకరాలు మళ్లీ తీసుకున్నారు. ఇదా భూదానం, ఇదా భూయజ్ఞం?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒక మాట. గౌరవనీయులైన జనార్ధన రెడ్డి గార, ముఖ్యమంత్రి గారి కొడుక్కి డబ్బు ఎక్కువ ఉందా, ఆయనకి ఎక్కువ ఉందా అని ఇవన్నీ మాట్లాడారు. దానికి వారు జవాబు చెబుతారు. ముఖ్యమంత్రి గారు కొడుక్కి ఏదైనా ఇవ్వాలంటే, మంత్రులు ఎవరికైనా కాదనే ధైర్యం ఉందా అని అన్నారు. ఇది గౌరవప్రదమైన మాటేనా? వారు ఎట్లా మాట్లాడారు. వారు, ముఖ్యమంత్రి గారు చేసిన మాటను,క్యాబినెట్‌లో కూర్చొని చర్చించుకునేవారా లేక ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చిన అజెండాకు తల ఊపి బయటకి వచ్చేసారా? క్యాబినెట్‌లో చర్చకు వచ్చినప్పుడు ఎవరి అభిప్రాయాలు వాళ్లు చెప్పే స్వేచ్ఛ మాకు సంపూర్ణంగా ఉంది. రాజశేఖర రెడ్డి గారు మౌనంగా కూర్చోరు. మీ అభిప్రాయాలు చెప్పండి అని అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే, క్యాబినెట్‌లో జరిగే చర్చలు బయటకు వచ్చి చెప్పడం కాని, బయట నేను ఇలా మాట్లాడానని అనడం కాని గౌరవప్రదమైన పద్ధతి కాదు. కాబట్టి క్యాబినెట్‌లో జరిగిన చర్చను బయట మాట్లాడడం లేదు. రెండవది, 15 వేల రూపాయలది లక్ష రూపాయలు అని అంటే తప్పు అని అంటున్నారు. అది వేరే విషయం. దానికి జవాబు చెబుతారు.

గతంలో ఎల్ అండ్ టి సిమెంట్ ఫ్యాక్టరీకి, తాడిపత్రికి దగ్గంలో ఎకరానికి, గతంలో పరిపాలన చేసిన ప్రభుత్వం ఎంతకు ఇచ్చింది? ఎకరం 2300/- రూపాయలకు మాత్రమే కాదా! 2300 రూపాయలకిచ్చారు. ఎల్ అండ్ టికి ఆనాడు ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలకు ఏమిటి ఆ బాంధవ్యం? ఆ భాగస్వామ్యం ఏమిటి? ఆ బంధుత్వం ఏమిటి? తండ్రీ కొడుకా లేదంటే మామా అల్లుడా? ఏమిటి సార్ ఇది? రు. 2300/- ఎక్కడ? ఎకరం లక్ష రూపాయలు ఎక్కడ? లక్ష రూపాయలు ఇవ్వడాన్ని తప్పుపడుతున్న పెద్దమనుషులు మనం ఎంతకిచ్చామో ఒకసారి ఆలోచించారా? ఎకరం రు. 2300/- కి ఇచ్చారు, అదేమంటే, పరిశ్రమలు వర్ధిల్లాలి, పరిశ్రమలు రావాలి అందుకని మేమిచ్చామని చెప్పినటువంటి పెద్దమనుషులు. ఆరోజున మంత్రులుగా ఉన్నటువంటి వాళ్లు రు. 2300/-కు ఇస్తామని ప్రతిపాదన వస్తే క్యాబినెట్‌లో, ఎవరు ఏమి మాట్లాడారు, ఎవరు వ్యతిరేకించారు అనే విషయాలు ఇక్కడ చెప్పమని నేను అడగను కాని, వారి ఆత్మాభిమానాన్ని పరీక్ష చేసుకోమని

నేను అంటున్నాను. ఊరికే స్వీపింగ్ రిమార్క్స్ క్రింద మంత్రులు ఎవరైనా మాట్లాడగలరా, ధైర్యం ఉందా అంటే ఎట్లా? మాకు ఎంతవరకూ ధైర్యం ఉందంటే, ఉన్నటువంటి మాటను మాకు తోచిన రీతిలో చెప్పే ధైర్యం ఉంది. కాని, ముఖ్యమంత్రి గారిని పడగొట్టే ధైర్యం నాకైతే లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి : సార్, ఒక్క నిమిషం.

MR. SPEAKER: I am sorry. That is enough

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: సార్, నాకు మైక్ ఇవ్వకపోతే ఎట్లా ?

MR. SPEAKER: Please sit down. That is enough. We have to close now.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, పాపం జనార్ధన్ రెడ్డి గారు, ఐ.ఎం.జి ల్యాండ్స్ అప్పుడు ఇరవై వేల రూపాయలకు చంద్రబాబు నాయుడు గారు బిల్లీ రావు గారికి ఇచ్చినప్పుడు ఏవిధంగా మాట్లాడకుండా ఉండిపోయారో ! ఆ విధంగా మా మంత్రులు కూడా మాట్లాకుండా ఉంటున్నారని అనుకుంటున్నారు. అది కాదు నాయనా. మా మంత్రులు తప్పనిసరిగా, వారికి తోచిన మంచి మాటలు చెబుతారు.

అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, గుజరాత్ అంబుజాకి సంబంధించి, రెండు వేల ఎకరాలు లీజుకి ఇచ్చి ఉంటే, ఆ లీజును తప్పుగా నా కొడుక్కి మార్చిన పరిస్థితి ఏదో చేశారని అంటున్నారు.
సా.4-20

అంతేగాని, 470 ఎకరాలను ఎకరా లక్ష రూపాయలకు ఇచ్చింది తప్పని అంటున్నారా. జనార్ధన్ ఇప్పుడు నువ్వు అనింది అదే కదా

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిః సార్, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః ఇప్పుడు ఏమిటయ్యా? ఈ 479 ఎకరాలు ఎకరా లక్ష రూపాయలకు నా కొడుక్కి ఇచ్చిన విషయం కాదంటున్నారా, తప్పని అంటున్నారా?

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఒక్కసారి అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఆ భూములకు అప్లై చేసినవారే ఇద్దరు. ఆ రెండో వ్యక్తి కూడా వీరికి సంబంధించిన వారే. ఒకరు విత్‌డ్రా చేసుకున్నారు. అక్కడ చాలామంది పేదలున్నారు. వారిని బయటకు తరిమివేశారు. నేనొకటే అడుగుతున్నాను. ఇప్పుడు ఏమి జరుగుతున్నదంటే జగన్‌గారు కోరినట్లు, అక్కడ వేరెవరూ ఆక్షన్‌కు రానట్లు, వచ్చినా పదివేలు, పదిహేను వేలు కోట్ చేసినట్లు చేస్తారు. మరలా వారే ప్రతిపక్ష నాయకులు ఇదంతా చేశారు. వాస్తవ ధరకన్నా మేం ఎక్కువ ధరపెట్టి కొన్నామని చూపించే పరిస్థితిని ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. తరువాత మంత్రి రోశయ్యగారు మాట్లాడుతూ క్యాబినెట్‌లో గతంలో ఐఎంజీకి భూముల కేటాయించిన విషయాన్ని గురించి మాట్లాడారు. ఐఎంజీకి మేమేమైనా భూములు రియల్ ఎస్టేట్

చేసుకోవడానికి ఇచ్చామా? ఈ రాష్ట్రంలోఉన్న యువకులకు స్పోర్ట్స్, గేమ్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు ఒక యూనివర్సిటీ కోసం ఇచ్చాము. ఏ యూనివర్సిటీ కూడా సొంతంగా నడవదు. ప్రభుత్వం సపోర్టు చేస్తుంది. ఐఎంజీకి కేటాయించిన భూములను రియల్ ఎస్టేట్ చేసుకోవడంకోసం ఇవ్వలేదు, అమ్ముకోవడానికి ఇవ్వలేదు. స్పోర్ట్స్‌ను ఎంకరేజ్ చేసేందుకు, గేమ్స్‌ను ఎంకరేజ్ చేసేందుకు మొట్టమొదట ఐఎంజీని పెట్టింది . ఇవాళ మీరు ఇచ్చినవి ఒకటొకటి చూస్తే ఎందుకు ఇచ్చారో తెలుస్తుంది. హిస్టాక్‌కు ఎందుకిచ్చారు. ......

(మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER : Janardhan Reddy garu, we will leave it there.

(భాజపా సభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు లేచి నిలబడి స్పీకర్ సర్, ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి అని కోరసాగారు)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఇంతకు ఆయన చెప్పేదేమంటే పదిహేను వేల విలువగల ఎకరాకు లక్ష రూపాయలకు ఇచ్చారంటే డబ్బులు ఎక్కువై ఇచ్చారా అని ఒకసారి అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ః కిషన్‌రెడ్డిగారూ, ప్లీజ్ సిట్ డౌన్. మీరు కూర్చోండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఇంకా తక్కువకు ఇచ్చారని ఒకసారి అంటున్నారు. ఆ భూమికి సంబంధించి లీజుకోసం రెండు కంపెనీలు దరఖాస్తుచేశాయి. ఒకటి రఘురామ్ సిమెంట్ కంపెనీ, రెండవది సరస్వతి పవర్ లిమిటెడ్.

(అంతరాయం)

అవును, చెబుతున్నాను. నేను కాదనడంలేదు. అసలు ఈ రఘురాం సిమెంట్ కంపెనీ పేరు ఎక్కడి నుంచి ఎక్కడినుంచి వచ్చిందో మీకు తెలుసా? మీ పార్టీకి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు శ్రీ రామచంద్రయ్యగారి తమ్ముడు అనుకుంటాను ఈ రఘురామ్. ఈ రఘురాం సిమెంట్ కంపనీకి ముందే మూడు వందల ఎకరాలు లీజుకు ఇవ్వడం జరిగింది. దాని పక్కనే అంబుజా సిమెంట్ కంపెనీ మరికొంత లీజుకు తీసుకుంది. లీజు వేరు, గుట్ట పోరంబోకు వేరు. గుట్ట పోరంబోకు 479 ఎకరాలు మైనింగ్ ల్యాండ్ కాదు, గుట్ట పోరంబోకు మాత్రమే. దానికి దిగువ భాగాన ఉన్న వ్యవసాయ భూమి లీజు భూమి. ఈ లీజు ల్యాండ్‌కు సంబంధించి అంబుజా సిమెంట్స్‌వారు దాదాపు ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల క్రితం లీజుకు లైసెన్సు తీసుకున్నారు. దాని తరువాత పరిశ్రమ పెట్టే కార్యక్రమం చేయలేదు కావున వారి లీజు క్యాన్సిలయింది. లీజు క్యాన్సిల్ చేయడం తప్పని, అంబుజా సిమెంట్స్‌వారు ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ ట్రిబ్యునల్‌కు వెళ్లారు కానీ వారి కేసు నిలవలేదు. అటువంటి పరిస్థితులలో వారి వాదనలో బలం లేనందున రఘురాం సిమెంట్స్‌కు లీజుకు ఇవ్వడం జరిగింది. లీజు అనేది వేరే ఇస్యూ.

(అంతరాయం)

ఉండు, చెబుతాను. లీజుకు తీసుకున్నది మూడు వందల ఎకరాలు. దాని పక్కనే రెండు వేల ఎకరాల భూమి అంబుజా సిమెంట్స్‌వారు లీజుకు తీసుకున్న భూమి. ఆ భూమి అంతా వ్యవసాయ భూమి. ఇది కాకుండా ఫ్యాక్టరీ లొకేషన్‌కు టౌన్‌షిప్ లొకేషన్‌కు 479 ఎకరాలు గుట్ట పోరంబోకు తీసుకున్నారు. ఈ గుట్ట పోరంబోకు

మైనింగ్ ఏరియా కాదు. ఈ 479 ఎకరాలను ఎకరా లక్ష రూపాయలకు ప్రభుత్వం నా కుమారునికి అలాట్ చేసింది. ఇది ఒక యాస్పెక్ట్ అయితే మూడు వందల ఎకరాలు అలాగే మరో రెండు వేల ఎకరాలు లీజు వచ్చిన తరువాత మొత్తం రెండు వేల ఎకరాల పైచిలుకులో మంచి ముడి ఖనిజం ఉన్న ఏరియా పన్నెండు వందల ఎకరాలుంటే పన్నెండు వందల ఎకరాలలో ఎకరా లక్షా యాభై వేల రూపాయల చొప్పున కొనడం జరిగింది. ఆ భూమిని ఎకరం లక్షా యాభై వేల ఎకరాలకు కొన్న తరువాత 479 ఎకరాల పక్కన గుట్ట పోరంబోకు ఉంటే మరలా వ్యవసాయ భూమి మూడు వందల ఎకరాలలో ఫ్యాక్టరీ లొకేట్ చేసే కార్యక్రమం చేయకుండా గుట్ట పోరంబోకులోనే లొకేట్ చేసుకొనే కార్యక్రమం చేస్తే బాగుంటుందని పూర్తిగా వ్యవసాయానికి ఉపయోగపడని ల్యాండ్‌కొరకు తాను దరఖాస్తు చేశారు. ప్రభుత్వం భూమిని లక్ష రూపాయలకు అలాట్ చేసిన విషయంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అఫిషియల్ స్పోక్స్‌పర్సన్ ఏమన్నారంటే ఇటువంటి కార్యక్రమం ఎక్కడైనా చేయాల్సి వస్తే ప్రభుత్వం వేలం వేయాలన్నారు. కాబట్టి ఆ భూమిని వేలం వేసే కార్యక్రమం పభుత్వం చేస్తున్నది. రేపే ఆక్షన్ నోటీసు వస్తున్నది. ఆ నోటీసులో అప్‌సెట్ ప్రైస్ న్యాయంగా రిజిస్ట్రేషన్ వాల్యూ మీద పెట్టాలి. గుట్ట పోరంబోకు కాబట్టి ఎక్కడా రిజిస్ట్రేషన్ కాలేదు. ఆ నాలుగు వందల డెబ్బై తొమ్మిది ఎకారాలలో ఎక్కడా రిజిస్ట్రేషన్ జరగలేదు. పక్క గ్రామంలో ఉన్న భూములు రిజిస్టర్ అయిన భూములు. ఆ గ్రామంలో ఎకరం ధర పదమూడు వేల రూపాయల నుంచి పద్దెనిమిది వేల రూపాయల వరకు ఉంటుంది. అప్‌సెట్ ధర కూడా అదే స్థాయిలో ఉంచాలి కానీ తక్కువ ధర ఫిక్స్ చేసినట్లు ఉంటుందని, బాగుండదని యాభై వేల రూపాయల అప్‌సెట్ ధర పెట్టమని చెప్పాను. యాభై వేల రూపాయలకు మీరెవరైనా వచ్చి కోట్ చేసుకోవచ్చు. జనార్ధన్ నీవు యాభై ఒక్క వేల రూపాయలు కోట్ చేసుకో, 61 వేల రూపాయలు కోట్ చేసుకో, 71 వేల రూపాయలు కోట్ చేసుకో. లక్ష రూపాయలవరకు కోట్ చేసుకో. రఘురాం సిమెంట్స్ ముందు పోటీ పెడుతుంది కానీ లక్ష రూపాయలకు పైన ఒక్క రూపాయి కూడా ఎక్కువ కోట్ చేయదు. ఆ పైన ధరకు నీవు తీసుకో, నాకు అభ్యంతరం ఏమీ లేదు. ఇదిగాన నీవు అంటున్నట్లు అంబుజా సిమెంట్స్‌కు సంబంధించిన లీజు ఏదైతే ఉందో, ఆ లీజు ఈ రాష్ట్ర ప్రభుత్వం నా కుమారునికి సంబంధించింది కాబట్టి రేటు విషయంలో తప్పులు జరిగాయని అనుకుంటే, తప్పు జరిగిందా, లేదా అని తేల్చడానికి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమని కోరుతావా? అడుగుతావా? అడుగు, ఎంక్వయిరీ వేస్తాను.

(అధికార పక్షంనుంచి చప్పట్లు)

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు ఒకటి......

MR. SPEAKER : Janardhan Reddy garu, one suggestion. After this, I will close the issue. Drawing the children too much into the issue is not advisable. I will not allow the Chief Minister also.
Now we will leave it there.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః సర్, గతంలో యూఎల్‌సీల మీద వేసిన సిట్టింగ్ జడ్జి ఎంక్వయిరీ ఏమైందో మనకు తెలియదు. ఇవాళ సరసాదేవి ఇష్యూ కూడా ఉంది. డిపెప్‌కు సంబంధించిన దానిమీద కూడా కలిపి రెండూ వేద్దాం . దానికి కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీకి సిట్టింగ్ జడ్జిని వేయండి. సరసాదేవి విషయం కూడా తెలుసుకుందాం . డిపెప్‌లో జరిగిన అవినీతి గురించి కూడా మీరు ఒకసారి మాట్లాడారు. టీవీ9లో మీ కుమారుడు మీగురించిచ్చి న ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ చూసాను. ముళ్లబాటలో నడిచారు, మాకు పూలవాట వేశారని చాలా బ్రహ్మాండంగా ప్రకటనలిచ్చారు. మీ కుటుంబంకోసం చాలా చేశారని నేను కూడా చెబుతున్నాను. ఇప్పుడు మీరు మీ పిల్లలకోసం ఈస్ట్‌మన్ కలర్‌లో కలలు కనండి, పేదవాడి కోసం కనీసం బ్లాక్ అండ్

సైట్‌లోనైనా కలలు కనమని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ కమిటీ వేస్తామంటున్నారు, మేం అడిగిన అన్ని విషయాలపై ఎంక్వయిరీ వేయమని మీద్వారా ముఖ్యమంత్రిని కోరుతున్నాను.
సా. 4.30

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి:నాకు అర్థమైన మేరకు జ్యుడిషియల్ ఎంక్వయిరీ అంబుజా సిమెంట్స్‌కు సంబంధించిన లీజ్ నా కుమారుడికి సంబంధించిన కంపెనీకి యివ్వడం కరెక్ట్ అవునా, కాదా అనే విషయంలో వేయాలి, అంతేనా, కాదా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: వారు, మీరు యిద్దరే మాట్లాడుకుంటారా? మమ్ములను చెప్పనీయరా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: డిపెప్ విషయం ఏమిటి?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: నా కుమారుడి సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన లీజ్ విషయంలో గవర్నమెంట్ లక్ష రూపాయలకు అలాట్ చేసిన విషయంలో ఏమయినా తప్పు వుందా అనే విషయంలో కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. దానితోబాటు డిపెప్ కుంభకోణానికి సంబంధించి యన్. జనార్దనరెడ్డి అడిగిన మేరకు మరొక జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఈ రెండే కాకుండా ఈ మధ్య కాలంలో నాదర్‌గుల్ అనే చోట మా ప్రభుత్వానికి సంబంధించిన ఒక అడ్వయిజర్ రామచంద్రరావుకు సంబంధం వుందన్నట్లు కొన్ని పత్రికలు వ్రాస్తే వీరంతా తమ యిష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. నాదర్‌గుల్ భూముల విషయంలో కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి పూర్తిగా సిద్ధంగా వున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: హైకోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: సిట్టింగ్ జడ్జ్ అంటున్నారు. సిట్టింగ్ జడ్జ్‌తో వేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు కానీ ఒకే సమస్య వుంది. గడచిన రెండు సంవత్సరాలలో రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును , అసెంబ్లీలో చర్చ వస్తే , సమస్య వస్తే రెండు సార్లు అసెంబ్లీలో సిట్టింగ్ హైకోర్ట్ జడ్జ్‌తో విచారణ జరిపే విధంగా కమిట్‌మెంట్ యిచ్చి , హైకోర్టుకు వ్రాస్తే We cannot spare అని వారు చెప్పడం జరిగింది. ఏదయినా అవసరం వుంటే మాకు రెగ్యులర్ ప్రొసీజర్ వుంది, పబ్లిక్ యింటరెస్ట్ లిటిగేషన్ వుంది. ఆ విధంగా రాండి తప్ప మీకు కావలసినప్పుడల్లా సిట్టింగ్ జడ్జ్‌ని మేము స్పేర్ చేయడానికి అవకాశం లేదు. మాకు సమస్య వుంది అని హైకోర్టు ఒప్పుకోలేదు కాబట్టి సిట్టింగ్ జడ్జ్‌తో ఎంక్వయిరీ వేయలేము. గడచిన 50 సంవత్సరాల్లో ఈరాష్ట్ర చరిత్రలో ఏవిధంగా జరిగాయో అదే విధంగా జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఈ మూడు విషయాల్లో వేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఇదంతా బోగస్. సమస్యకు సమాధి కట్టే ప్రయత్నం చేస్తున్నారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: డిపెప్ విషయంలో ముఖ్యమంత్రి ఆఫీసుకు సంబంధించిన అధికారికి ఒకరికి సంబంధం వుందట. నాతో 30 సంవత్సరాలుగా వుంటున్న సూరీడుకి సంబంధం వుందట. ప్రతిరోజు పత్రికలు, ప్రతిపక్షాలు వ్రాస్తూనే వున్నాయి. మా దృష్టికి ఈ విషయం వస్తూనే, వచ్చిన వెనువెంటనే, దీనికి సంబంధించిన ప్రతి ఎంక్వయిరీని, ఏయే విధమైన ఎంక్వయిరీలు వేయగలుగుతామో అవన్నీ వేస్తున్నాము అధ్యక్షా. చంద్రమౌళి అనే అధికారి ఈ విషయం కనుక్కున్న తరువాత వెంటనే రెగ్యులర్ పోలీస్ స్టే షనులో రిపోర్టు యిచ్చారు. ఇది ఎక్కువగా వుందని తెలిసి మా మంత్రిగారు నాకు నోట్ పంపించి , సిబిసిఐడి ఎంక్వయిరీ వేస్తే బాగుంటుందని ఆమె అంటే , రెగ్యులర్ పోలీస్‌కు కాకుండా సిబిసిఐడికి యిచ్చాము. రెగ్యులర్ పోలీస్‌కు, సిబిసిఐడికి కాకుండా, మీరు అడిగినట్లు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి మేము సిద్ధం .

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి : సిట్టింగ్ హైకోర్ట్ జడ్జ్‌తో ఎంక్వయిరీ వేయండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: మళ్లా అదే మాట మాట్లాడుతున్నావు. తెలుగులో కాదా నేను యింతకు ముందు చెప్పింది? మామూలుగా ఒకసారి నీకు చెబితే అర్థం కాదా? సిట్టింగ్ జడ్జ్‌తో ఎంక్వయిరీ వేయించడానికి మాకు ఏమాత్రం అభ్యంతరం లేదయ్యా. కానీ హైకోర్టు ఒప్పుకోలేదు కాబట్టి మేము సిట్టింగ్ జడ్జ్‌తో ఎంక్వయిరీ వేయలేకుండా వున్నాము. గడచిన 50, 60 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఏయే విధమైన జ్యుడిషియల్ ఎంక్వయిరీస్ జరిగాయో, అదే విధమైన జ్యుడిషియల్ ఎంక్వయిరీస్ ఈ మూడు విషయాల్లో వేస్తాము. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. నా దృష్టికి ఎప్పుడు, ఎక్కడ, ఏ విధమైన సమస్య వచ్చినా తప్పు ఫలానా, ఫలానా వారి వల్ల జరిగిందన్నప్పుడు ఏ ఒక్కరిని ఉపేక్షించే సమస్య రాదు, రాదు, రాదు అని మనవి చేస్తున్నాను.

ఏ ఒక్కరిని షీల్డ్ చేసే అవసరం లేదు. దాచిపెట్టుకోవడానికి నా దగ్గర ఏమీ లేదు. దాచిపెట్టుకునే అవసరం అంతకంటే లేదు. డిపెప్ సమస్య This is basically failure of system. గడచిన 25 సంవత్సరాల్లో పిడి ఎకౌంట్స్ ఓపెన్ చేసే కొత్త సిస్టం జరుగుతోంది. ఏదయినా ఒక ప్రత్యేక ప్రాజెక్టుకు సంబంధించిన ఎమవుంట్ ప్రత్యేక ఎకౌంట్‌లో పెట్టి ,పిడి ఎకౌంట్‌లో పెట్టే కార్యక్రమం గత 25 సంవత్సరాలుగా జరుగుతోంది. This is not regular accounting system. ఆ ఆవిధంగా జరిగినప్పుడు ఐ థింక్ రెండు సంవత్సరాల క్రితం రోశయ్యగారి దృష్టికి ఈ విషయం వచ్చినప్పుడు , ఈవిధమైన పిడి ఎకౌంట్ పెట్టడంవల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ఎకౌంట్స్ చూసుకోవడం యిబ్బందిగా వుంటుంది కనుక యిటువంటి పిడి ఎకౌంట్‌ను పూర్తిగా తీసివేసే కార్యక్రమం చేయమని చెప్పడం జరిగింది. పిడి ఎకౌంట్స్ నేను అధికారంలోకి రాకపూర్వమే వున్నాయి, డిస్ట్రిక్ట్స్‌లో పిడి ఎకౌంట్స్ ద్వారా డబ్బు పోయింది. ఎక్కడెక్కడైతే ఎమవుంట్స్ మిగిలిపోయాయో ఆ మిగిలిపోయిన ఎమవుంట్స్ ఒక ప్రత్యేక అసిస్టెంట్ ఎకౌంట్స్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం గారి దగ్గరకు చెక్స్ రూపంగా వస్తే , ఆ చెక్స్ రూపంగా వచ్చిన ఎమవుంట్స్‌కు సంబంధించి ఆయన ప్రత్యేక ఎకౌంట్ ఓపెన్ చేసుకొని, అతను సరస , వీరు కలిసి ఈ కార్యక్రమం చేశారని విన్నాము. అతను గాని సరస గాని, వారికి మద్దతు పలికిన ఏ ఒక్కరైనా , వారెంత పెద్దవారైనా చిన్నవారైనా లెక్క చేయము. ఎవరికి ఏవిధమైన సంబంధం

ఈ శ్కామ్‌తో వున్నా , ఈ శ్కామ్‌తో సంబంధం వున్న ఏ ఒక్కరిని ఉపేక్షించే సమస్య లేదు, లేదు, లేదు అని మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, డిపెప్‌కు సంబంధించి 2003లోనే యిటువంటి సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తే కుంభకోణాలను అడ్డుకున్నందుకే ఆరోజు డిపెప్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వున్న పూనం మాలకొండయ్యను ట్రాన్స్‌ఫర్ చేసిన ఘనత వీరిది. ''కుంభకోణాలను అడ్డుకున్నందుకే ఆ బదిలీ'. 'నాశిరకం నిర్మాణాల వల్ల కూలిపోవడానికి సిద్ధంగా వున్న భవనాలు. అయినా కొండల రావుకు నెలకు రు. 50 వేలు'. ' నాగిరెడ్డి అవినీతి. అడ్రెస్ లేని రు. 4. 50 కోట్లు'. 'పూనం బదిలీ వెనుక ఉమామహేశ్వరరావు హస్తం' . ఎవరు అధ్యక్షా, ఈ ఉమామహేశ్వరరావు? ఛీఫ్ మినిస్టర్ ఆఫీస్‌లో సెక్రటరీ కాదా? ' పాఠశాల విద్యా మంత్రికి తెలియని వైనం' . అధ్యక్షా, ఒక్క పేపర్ కాదు. 'అస్మదీయులకు అందలాలు బదిలీలపై ఐఎయస్ కినుక'. 'పూనం మాలకొండయ్య బదిలీ వెనుక స్వచ్ఛంద కుట్ర . నీతికి బహుమానం బదిలీ'. ఈనాడు పత్రికలో కూడా వ్రాశారు.

( ' అప్పట్లో బాగానే హెడ్‌లైన్స్‌లో వ్రాయించుకున్నావు' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్ )

సా.4.40

మీ పత్రిక కూడా వ్రాసిందయ్యా. అధ్యక్షా, ఆ రోజే ఈ విషయాలు బయటకు వచ్చినపుడు, వీరందరూ కలిసి పూనం మాలకొండయ్యను బయటకు పంపించారు. కాని అప్పుడే ఏ విధంగా జరిగింది, ఎందుకు జరిగిందని డిటేల్డ్ ఎంక్వయిరో, కమీషన్ ఆఫ్ ఎంక్వయిరో, మరొకటో వేసి ఉంటే, ఇప్పుడు సమస్యలు వచ్చి ఉండేవి కాదు. మా ఖర్మ ఏమిటంటే, ఐఎన్‌జి సంస్థకు వేయి ఎకరాల్ని 25,50 వేల రూ.లకు అప్పన్నంగా అప్పజెప్పినా, దానికి సంబంధించి పెద్దగా పత్రికలు వ్రాయవు. లెక్కే లేకుండా జరిగిపోతుంటుంది. కాని ఇప్పుడు ఏమి జరగకపోయినా, ఏదో జరిగిపోయినట్లుగా రోజూ వ్రాసే కార్యక్రమాలు జరిగిపోతున్నాయి.......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఇదెట్లా ఉంటుందంటే, ఏదైనా ఒక మీడియాకు సంబంధించి ఒక యజమాని చట్ట విరుద్ధమైన వ్యాపారాలు చేస్తున్నట్లు ఆరోపణ వస్తే, ప్రభుత్వం ఏమి చేయాలి? ఆ మీడియా అధిపతి చట్ట విరుద్ధమైన వ్యాపారం చేసినా, ఆయన్ని ఏమైనా అంటే, మీడియాతో గొడవ పడితే, నన్ను అపఖ్యాతిపాలు చేస్తారని, వారు చేస్తున్న చట్ట విరుద్ధమైన పనుల్ని వదిలివేయాలా? మీరు చెప్పండి అధ్యక్షా. కాని ప్రతిపక్షాలు మటుకు వదిలివేయాలని ముక్త కంఠంతో అంటున్నాయి. కొన్ని పత్రికలు, కొన్ని టి.వి. ఛానళ్లు అనకపోయినా, ప్రతిపక్షాలు మటుకు అంటున్నాయి. ఈ రాష్ట్రంలో ఇంతవరకు కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి మొత్తం కుంభకోణాలు వేయి కోట్లు అయినా ఉంటాయో లేదో, లేదా రూ.600 కోట్లు ఉండవచ్చు, కాని ఇక్కడ దాదాపు రూ.2700 కోట్లు పూర్తిగా చట్ట వ్యతిరేకంగా ఈయన డిపాజిట్లు ద్వారా కలెక్టు చేసి, ఆ డబ్బుని కేవలం తన కుటుంబానికి సంబంధించిన వ్యక్తుల పేర్లతో పెట్టుకుంటే, దానికి సంబంధించి ఎంక్వయిరీ మేము వేయవలసి వస్తే, మేము ఎంక్వయిరీ వేయడం తప్పు అయిపోయిందా అధ్యక్షా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఈ రోజూ కూడా చెపుతున్నాను. ఆయన దగ్గర దాచి పెట్టడానికి ఏమి లేకుండా ఉంటే, ప్రతి రోజు నాంపల్లి కోర్టు నుండి న్యూఢిల్లీ కోర్టు వరకు తిరిగి తిరిగి తిరిగి మేము చేస్తున్న ఎంక్వయిరీకి అడ్డుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? దానికి సంబంధించిన డిపాజిట్‌దార్ల లిస్టు కూడా, గడిచిన మూడు మాసాలుగా మేము ప్రయత్నిస్తున్నా, ఆ లిస్టు కూడా మాకు ఇవ్వకుండా ప్రయత్నాలు చేసుకుంటున్నాడు కోర్టుల చుట్టూ తిరిగి. ఆయన ఆ విధంగానే ప్రయత్నం చేస్తాడూ, నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏలేరు స్కాంలో పొరపాటున ఒక ఎంక్వయిరీ వేస్తే, ఆ ఎంక్వయిరీని ఆపుకోవడానికి ఎంతెంత ప్రయత్నాలు చేశాడో ఈ రాష్ట్రానికంతటకి తెలుసు....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు షేమ్ షేమ్ అనసాగారు)

అధ్యక్షా, లిక్కర్ స్కామ్‌లో ఈ రాష్ట్రానికి సంబంధించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కనీసం రూ. 250 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డబ్బు అప్పనంగా బొక్కివేశారని రిపోర్టు ఇస్తే, దానికి సంబంధించి ఎసిబి కోర్టులో ఎసిబి జడ్జి ఎంక్వయిరీ చేస్తుంటే, దాన్ని ఆపించే ప్రయత్నం కోసం హైకోర్టు చుట్టూ, సుప్రీంకోర్టు చుట్టూ తిరిగిన ఘనత నారా చంద్రబాబునాయుడిది కాదా? ...

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అని నినాదాలిస్తుండగా, తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వంలోనే పూర్తిగా అవినీతి జరిగింది, ఇవ్వాళ ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి ఒక్కరు కూడా సత్యసంధులు అనడం లేదు. ఇంత పెద్ద సిస్టమ్‌లో ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే మా దృష్టికి వచ్చిన వెను వెంటనే ఖచ్చితమైన, చట్టపరమైన చర్య తీసుకోవడంలో ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు. మా దగ్గర దాచి పెట్టడానికి ఏమి లేదు కాబట్టే, ఇవ్వాల్టికి ఇవ్వాళే, మీరు అడిగినా, అడగకపోయినా మూడు జ్యుడీషియల్ ఎంక్వయిరీలు వేశాము. గడిచిన మూడు సంవత్సరాల్లో ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

పరిటాల రవి మర్డర్ కేసులో conspiracy తో నా కుమారుడుతోనో, జె.సి.దివాకర్‌రెడ్డితోనో సంబంధం ఉందని అంటే, అడిగిన 24 గంటల్లోనే జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసిన ఘనత మాది కాదా అని అడుగుతున్నాను. వోక్స్ వ్యాగన్ ప్రాజక్టు విషయంలో మా మంత్రి బొత్స సత్యనారాయణ ఏదో తప్పు చేశారని చెప్పి వాళ్లు అంటే, వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వేయాలంటే, వెను వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వేసిన ఘనత మాది కాదా అని అడుగుతున్నాను. ఓఆర్ఆర్ ప్రాజక్టులో తప్పులు జరిగాయంటే సిబిఐ ఎంక్వయిరీ అన్నాము, కాని కమ్యూనిస్టులు సిబిఐ కాదు జ్యుడీషియల్ ఎంక్వయిరీ అంటే, జ్యుడీషియల్ ఎంక్వయిరీ అన్నాము. ఎటువంటి ఎంక్వయిరీ కావాలంటే అటువంటి ఎంక్వయిరీ వేశాము. రైతుల ఆత్మహత్యలపై ఎంక్వయిరీ వేయాలంటే జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేశాం. అనంతపురంలో ఫ్యాక్షన్ విషయంలో ఎంక్వయిరీ వేశాము. ఎండోమెంట్స్ ల్యాండ్స్‌కు సంబంధించి జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేశాము. ఎప్పుడు ఎటువంటి ఇబ్బంది వచ్చినా, ఎటువంటి అలిగేషన్ వచ్చినా , మా దగ్గర దాచిపెట్టుకోవడానికి ఏమీ లేదు, చిత్తశుద్ధితో మేము పనిచేస్తున్నాము, ట్రాన్సపరెంట్‌గా మంచి ప్రభుత్వం ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాము. అయినా కూడా మీడియా ద్వారా గాని, ప్రతిపక్షాలుగాని ఏదైనా ప్రధానంగా ఒక అలిగేషన్ చేసినపుడు లెక్కచేయకుండా, ఏదైనా తప్పు చేస్తే

తప్పకుండా బయటకు రావాలనే ఉద్దేశ్యంతో ఎంక్వయిరీలు వేశాము. మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి, మేము ప్రతిపక్షంలో ఆ ప్రక్కన ఉండి ఎన్నిసార్లు ఎన్ని రకాలైన అలిగేషన్స్ చేస్తే, ఒక్క దానిపైన పొరపాటుగా అయినా ఎంక్వయిరీ వేశారా? ఒక్క జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేశారా అని అడుగుతున్నాను. ఒక్క సిబిఐ ఎంక్వయిరీ వేశారా? On the other hand, కోడెల శివప్రసాదరావు మీద సిబిఐ ఎంక్వయిరీ తీసి వేయించికోవడానికి మీరు ఢిల్లీ దగ్గరకు పోయి, కేంద్ర ప్రభుత్వం దగ్గర పడిగాపులు కాసి, సిబిఐ ఎంక్వయిరీ జరగకుండా చూసిన ఘనత మీది కాదా? సిబిఐ ప్రత్యేకంగా కోడెల శివప్రసాదరావును ప్రాసిక్యూట్ చేయాలని అంటే, మీకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ఉందని, మీరు కోడెల శివప్రసాదరావు మీద సిబిఐ ఎంక్వయిరీ జరగకుండా, పర్మిషన్ ఇవ్వకుండా చేసిన ఘనత మీది కాదా? మీరు చేస్తేనేమో మంచిది, మీరు చేసే ప్రతి కార్యక్రమం అభివృద్ధి, మీరు ఐఎన్‌జికు ఎకరం రూ.50 వేలకు ఇస్తే, అది అభివృద్ధి, మేము చేస్తే అవినీతా? మీరు చేసే ప్రతి ఛండాలపు పని అభివృద్ధిగా మీకు కనిపిస్తే........

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

మేము చేసే పనులు అవినీతిగా కనిపిస్తాయా? ఇంతకంటే ఛండాలపు పని మరొకటి ఉందా? అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను ఇవ్వాళ కాదు, ఏ ఒక్కసారైనా, ఏ అర్ధరాత్రి అయినా వాళ్ల నాయకుడిని రమ్మనమని చెప్పండి, వాళ్ల నాయకుడు, నేను ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చాము. వారి నాయకుడికి ఆ రోజున ఉన్న ఆస్థులు ఎన్ని, ఈ రోజున ఉన్న ఆస్థులు ఎన్ని, అలాగే ఆ రోజున నాకు ఉన్న ఆస్థులు, ఈ రోజు నా ఆస్థులు ఎంత ఉన్నాయి,

(అంతరాయం)

మీరు మీ గుండెల మీద చేయి వేసుకుని ప్రశ్నించుకోండి తెలుస్తుంది. కేవలం ప్రతిదీ రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఇంతకంటే ఛండాలమైన పని, పనికి మాలిన పని ఇంకొకటి ఉండదు. మీరు ఇప్పటికైనా పరిస్థితులు మార్చుకుంటే, కనీసం వచ్చే ఎన్నికల్లో అపోజిషన్ పార్టీలో ఉంటారు, లేకపోతే, అక్కడ కూడా ఉండటానికి అర్హులు కారు అని చెపుతున్నాను.

అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి అన్ని పార్టీలు ధన్యవాదాలు తెలియచేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, గ్రామ సేవకులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, గ్రామ సేవకులకు సంబంధించిన విషయం గురించి చెప్పడం మరచిపోయాను. ప్రస్తుతం ఉన్న రూ.25 ల డి.ఏ.ను రూ.50 లకు పెంచాలని గ్రామ సేవకులు కోరుతున్నారు. దాన్ని ప్రభుత్వం ఒప్పుకుంటున్నది. వెంటనే అమలు చేస్తాము.

## ప్రకటన

MR.SPEAKER: I am to announce the House that Sri Tharman Shanmugaratnam, His Excellency the Minister for Education and Second Minister for Finance, Republic of Singapur along with is delegation is witnessing the proceedings of the Assembly. This House wishes them a pleasant stay in Hyderabad.

సా.4.50

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరం (కొనసాగింపు)

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు.)

మిస్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ, గంట సేపు మాట్లాడాలన్నారు. I will come to you. I know the mood of each and every Member. I told I will come to you. Kindly understand. I will come to you. నేను ఏం చెప్పాను? I said 2 -2 minutes I will give to them and lastly I will give to you. You will do the winding up. I will give it to you. You please sit down. Kindly understand. I will come to you. If you want to speak for one hour, it will not be possible. I request all the Members to kindly go back to your seats.

( స్పీకరు పోడియం వద్దకు వెళ్లిన గౌ. సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వచ్చి కూర్చున్నారు.)

MR. SPEAKER : One minute Janardhan Reddy garu. You see there are 6-7 parties. They just need 2 minutes. The idea of calling you last is they will finish and then you can wind up with your clarification. If you want to do earlier then I am saying, you have to be very precise about 5-6 minutes.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇప్పుడు చెప్పారు, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని. ముఖ్యమంత్రి గారిని నేను సూటిగా ఒకటి అడుగుతున్నాను, 2.5 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. దాని మాట ఏమయింది? ఇంకా అదనంగా 50 వేల వేకెన్సీలు రిటైర్‌మెంట్సు వల్ల తర్వాత వచ్చాయి. దానికి సమాధానం చెప్పండి. ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఖాళీలు 70 వేల వరకూ ఉన్నాయి. వాటికి సమాధానం చెప్పండి. రైతులకు 12 గంటల సేపు కరెంటు ఇస్తామన్నారు. 7 గంటలు కాదు. ఆనాడు మేమూ ఇచ్చాం 7 గంటల కరెంటు. 2 గంటలకు డబ్బు వసూలు చేయలేదు. అంచెలంచెలుగా మద్యనిషేధం అన్నారు. బెల్టు షాపులు పెరిగిపోయాయి. పావలా వడ్డీ అన్నారు. మహిళా సంఘాలను నిర్వీర్యం చేశారు. హెల్ప్‌లైన్ అన్నారు. దాని అడ్రసు లేకుండా పోయింది. రైతుల ఆత్మహత్యలు చూస్తే ఇప్పటికి 4,014 మంది చనిపోయారు. అది కూడా ఈ ప్రభుత్వం వచ్చేక. వెరిఫై చేసుకోమనండి. వారికి సరైన రిలీఫ్ ఇవ్వమనే కోరుతున్నాను. మీ సిద్ధాంతం వల్ల ఇ.పి.సి.లు పెరగనే పెరగవన్నారు. ఇ.పి.సి. ద్వారా సిమెంటు ధర పెరిగింది. స్టీల్ ధర, ఫ్యూయెల్ ధర పెరిగాయి. ఎన్ని వేల కోట్లు పెరిగాయి? ఆ రోజు ముఖ్యమంత్రి చెప్పిందేమిటి? ~~ఈ~~ రోజు జరుగుతున్నదేమిటి? పెన్షనర్సుకు రూ.225 ఇస్తామన్నారు. రూ.25 పెంచి, రూ.100 చేశారు. కేంద్ర

ప్రభుత్వం రూ.200 పెంచితే అంతే పెంచారు. మాట ఎక్కడ నిలబెట్టుకున్నాడు? లోకల్‌బాడీస్‌కు అన్ని అధికారాలు ఇస్తామన్నారు. మొత్తం నిర్వీర్యం చేశారు.

ఈ రోజు రూ.500 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ పెట్టి, రైతులకు మద్దతు ధర ఇస్తామన్నారు. ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? మాట నిలబెట్టుకునే ప్రభుత్వమా ఇది?

ఇక, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి. ఈ అవినీతి మీద పెద్ద పెద్ద కట్టల కాగితాలు మీ ద్వారా పంపించాను. ఒక్క దానిమీద కూడా ఎంక్వయిరీ చర్య లేదు. ఈ రోజు కూడా సభలో పంపించాను. ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఒక క్యూబిక్ మీటరు రాయి గాని, మట్టి గాని 100 మీటర్లు ఎత్తితే 2 వేల రూపాయలాండీ? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా?

ఈ రోజు పాదయాత్ర అన్నారు. పాదయాత్రలో ఆనాడు ఇచ్చిన హామీలు గుర్తున్నాయా? ఒక్క బల్బు ఉన్న వారికి కరెంటు ఉచితం అన్నది ఏమయింది? ఎలక్ట్రిసిటీ విషయం మాట్లాడితే, గంగవరం పోర్టు వద్ద మేమేదో చంపేమని చెబుతున్నారు? ఫైరింగ్ ఓపెన్ చేసి ఎందుకు చంపుతారు?

సోనియా గాంధీ బాబ్లీ ప్రాజెక్టు సంగతి చెప్పదంటున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా? ఇంత అన్యాయం జరుగుతూ వుంటే సోనియాగాంధీ పట్టించుకోరా ఈ రాష్ట్రాన్ని?

17 లక్షల ఇళ్లు కట్టేమంటున్నారు. 3 లక్షల ఇళ్లు కూడా కట్టిన పాపాన పోలేదని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. వాళ్ల వెబ్‌సైట్ చూడమనండి. ఎన్ని ఇళ్లు పూర్తి చేశారో. పాలమూరులో ప్రాజెక్టులన్నీ ప్రారంభించింది చంద్రబాబు నాయుడు గారే. మేమే చేశామని మీరంటున్నారు. అది తప్పు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు 2 మీటర్లు ఎత్తి చంద్రబాబు నాయుడు గారు అందరికీ మార్గదర్శకులయ్యారు.

ఇక మైనారిటీలు. ఈ రోజు మైనారిటీ నిధులను ఎంత నిర్లక్ష్యం చేశారు? ఒక్క షాదీఖానా కట్టించారా? మసీదుకు ఒక్క రూపాయి ఇచ్చారా? ఒక్కరికైనా లోన్ ఇచ్చారా?

ఇరిగేషనుకు రూ.20 వేల కోట్లు, 13 వేల కోట్లు పెడుతున్నామన్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. ఇ.పి.సి.లో 30-35 శాతం భోంచేస్తూ వుంటే ఇన్ని వేల కోట్లు ఎక్కడకు పోయాయో చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారికి ఉంది. అగ్రికల్చర్ విషయంలో 12 లక్షల ఎకరాల ఆయకట్టు అదనంగా తెచ్చామంటున్నారు. మరి ఎందుకు ఉత్పత్తి తగ్గింది? దాని విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. దాని విషయం కూడా చెప్పాలి.

సుప్రీం కోర్టు మొట్టమొదట నవగ్రహాల విషయంలో ఛీ కొట్టిందన్నారు. అది తప్పు సార్. హైకోర్టు ప్రభుత్వాన్ని అభిశంసించింది. మిమ్ములను అభిసంశించి, ఛీ కొట్టింది. కావాలంటే కోర్టు ఆర్డరు ముఖ్యమంత్రి గారి వద్దకు తీసుకువస్తాను. సుప్రీం కోర్టులో మమ్మల్ని ఛీ కొట్టినట్లు మాట్లాడుతున్నారు. అది వాస్తవం కాదు. మీరు నవ్వినా కాదు. ఓపెన్ డిస్కషన్ అన్నారు. పేపర్సు, రికార్డులు పెట్టి ఓపెన్ డిస్కషన్ చేశారా? సీతాపతిని ఆంబోతు లెక్క ముందు పెట్టి ఓపెన్ డిస్కషన్ అంటే ఎట్లా?

బాబ్లి ప్రాజెక్టు సార్. మీకు కూడా తెలుసు. అక్కడకు పొన్నాల లక్ష్మయ్య వస్తానని లేఖ రాస్తే, వస్తే అరెస్టు చేస్తామని అంటే నీళ్లులేని బావిలో దూకాలా? అంతకంటే అవమానం వుందా? ఇది ఆంధ్రులకు అవమానం. సోనియాగాంధీ గారు చెప్పాలి ఈ విషయంలో. అల్మట్టి విషయంలో ముఖ్యమంత్రి గారు ఒకసారి చూసుకోండి. 524 మీటర్ల ఎత్తు నుండి 519 మీటర్ల వరకూ సుప్రీం కోర్టు ఆర్డరు ద్వారా మేము తెచ్చాము. ఒకసారి అఫిడవిట్ మీరు చూసుకోండి. వూరికే దుమ్మెత్తిపోయకండి. 100 టిఎంసిల నీరు అక్కడ నిలిచిపోకుండా మనకు వచ్చేట్లు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది.

MR. SPEAKER: It will not be possible to reply. You just finish it.

డా. నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, రెండు నిమిషాలు సార్. వారు 4 గంటలు ఉపన్యాసం ఇస్తే మేము భోజనం కూడా చేయకుండా కూర్చున్నాము. నోట్ చేసుకోమంటే, ఇన్ని పేజీలు నోట్ చేసుకున్నాము.

ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు, బాబ్లిలో 2.7 టిఎంసిలకు మాత్రమే కడుతున్నారని. 65 టిఎంసిలు డ్రా చేసుకునే అవకాశం ఉంది ముఖ్యమంత్రి గారూ. ఈ ప్రాంతం మీద కాస్త దయ చూపించండి సార్. ఇంజనీర్లను సంప్రదించి వాస్తవాలు తెలుసుకోండయ్యా. మమ్మల్ని ఎందుకు అన్యాయం చేస్తారు? వాస్తవాలను తెలుసుకుని పోరాటం చేయండి. కేంద్ర ప్రభుత్వంతోనూ, మహారాష్ట్ర ప్రభుత్వం తోనూ పోరాటం చేస్తే మేము సహకరిస్తాము. మీరు చేసే విధానం తప్పు అంటున్నాము కాని, బాబ్లి ప్రాజెక్టు విషయంలో పూర్తిగా సహకరిస్తాము.

ఈవేళ పోతిరెడ్డిపాడు విషయం ఏమిటి? మీరు కృష్ణా డెల్టాను ఏ విధంగా కాపాడతారు?
సా . 5 . 00

నాగార్జునసాగర్ పరీవాహక ప్రాంతాన్ని కాపాడుతారా ? మీ ప్రాజెక్టులు ఏమిటి ? రాష్ట్రంలో వాటర్‌ఫాల్స్ ఏమిటి ? మేము కడపకు, పులివెందులకు వ్యతిరేకం కాదు . మీకు ఆలోచన ఉండాలి . దీనికి ఎట్లా ప్రొడక్ట్ చేస్తాము, ఎట్లా తీసుకుని పోతాము అనేది చూడాలి . నదులను మళ్లించే విధంగా తీసుకుని పోతే రేపు జిల్లాల మధ్య కొట్లాటలు రావా సార్ ? ముఖ్యమంత్రిగారిని మరొకసారి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను . హౌసింగ్‌కు రు . 5 వేల కోట్లు అన్నారు . రు . 130 లు సిమెంట్ అన్నారు . వాళ్లు ఇచ్చే 30, 35 సంచులతో ఇల్లు అవుతుందా ? మిగిలింది రు . 220 లు పెట్టి బయట కొనాలి కదా .

( అంతరాయం )

నక్కలు కనిపెట్టుకుని ఉన్నట్లు ఉన్నారు మంత్రిపదవుల కోసం .

MR.SPEAKER : It is not possible to reply. There are other Members also. This is only clarification.

డా . ఎన్ జనార్ధన రెడ్డి : జిఎస్‌పి గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు . ఇది కోటీశ్వరుల కోసం పెరిగింది కానీ పేదవాడికి లాభం ఏమిటి ? పెద్దలు ఏ 10 మందో 50 మందో ఆర్జించిపెడితే జిఎస్‌పి పెరిగిందని మనం చంకలు గుద్దుకుంటే పేదవాడికి ఏమి ఒరిగిందో ఆలోచించాల్సిన అవసరం ఉంది . నిమ్స్, రిమ్స్‌కు ఒకేసారి ఫౌండేషన్ వేశారు . భువనగిరి దగ్గర నిమ్స్‌కు వేశారు . పని ప్రారంభం కాలేదు . రిమ్స్ ఐపోయింది, ఇనాగ్యురేషన్ చేసుకున్నారు . రిమ్స్‌ను ఎక్కడ రోడ్ మీద పెట్టలేదు . వూరికి దూరరగా , మరి కడప నుండి ఎవరినైనా తీసుకుని పోయి వైద్యం చేయించాలంటే ఆటోకు రు . 70 లు అవుతుంది . ఉచిత కరంటు బాగా ఇస్తామని అంటున్నారు . 12 గంటలు ఏమయింది ? చేతకాక కుంటిసాకులు చెబుతున్నారు . ' సరస' డిపెప్ లో ఇంతపెద్ద కుంభకోణం జరిగితే, సూర్యుడికి అడ్డంగా పరదాలు లాగినట్లు ఆయనను రక్షించడానికి ఏమిటిసార్, ఈ ముఖ్యమంత్రి తాపత్రయం ? ఎంక్వయిరీలో కూడా క్లియర్‌గా రు . 2 .7 కోట్లు సూరికి ముట్టజెప్పినట్లు విచారణలో మాకు సమాచారం వచ్చింది . దీనిపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

MR.SPEAKER : You have already made mention of all these things. Now Nomula Narsimhaiah garu…

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి ముందుగా గ్రామసేవకులకు డిఏ పెంచినందుకు సిపిఎం శాసనసభా పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను . దీనికి సంబంధంచి మంత్రిగారు కొన్ని అంశాలు ఇంతకుముందే ఒప్పుకున్నారు . దీనిపై తరువాత వారితో మీటింగ్ కండక్ట్‌చేసి ఇవ్వాలని అంటున్నాము . వారిని నాలుగువ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడిగా వున్నప్పుడు చెప్పినమాట . . మీ వెసులుబాటును బట్టి ఖచ్చితంగా చేసి ఉంటే , వారు నవాబు కాలం నుండి, బ్రిటిష్ కాలం నుండి చూసిన హీనస్థితి నుండి కొంత బయటకు రావడానికి అవకాశం ఉంది . అది ఆలోచించమని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తునానను . ఎప్పుడైనా సరే ప్రతిపక్షంలో ఉన్నపుడు ఖచ్చితంగా చేస్తామని అన్నారు . ఆ రకంగా చేయాల్సిన అవసరం, బాధ్యత ఉందని రిక్వెస్ట్ చేస్తున్నాను . మన అసెంబ్లీలోనే అసంఘటిత రంగ కార్మికులకు సంబంధించి ఒక పాలసీ ఏర్పాటుచేస్తారని అన్నారు . రెండవసారి ఏర్పాటుచేసిన గవర్నరుగారి ఉపన్యాసంలో అది వస్తుందని చూశాము . అందుకే ఈ అసంఘటిత రంగ కార్మికుల గురించి సవరణ ఇచ్చాము . కుల వివక్షత పోరాట సంఘానికి సంబంధించి దళితుల సమస్యల మీద రేపు 14వ తేదీ నుండి మేము చేయబోయేది దళితులది అని చెప్పి అ భూ కమిటీకి సంబంధించి నేక రకాలుగా వచ్చింది . వాల్‌పోస్టర్లు, బ్రోచర్లు కులవ్యవస్థకు సంబంధించిన పద్ధతులలో ఉంటుందని మేము అనుకున్నాము . పత్రికలలో వచ్చింది గానీ ముఖ్యమంత్రిగారు చెప్పడంలో ఆ మాట వచ్చినట్లు లేదు . కుల వివక్ష సంఘం యొక్క సైకిల్ రాత్రకు అనేకరకాల సమస్యలు వస్తున్నాయి . పోలీసులు ఫోర్స్ ఉపయోగిస్తున్నారు . వారు కుల వ్యవసఁకు సంబంధించి చేస్తుంటే సున్నితమైన దృక్పధంతో పోలీసు ఉండాలి తప్ప శత్రువులుగా చూడడం, దళితులకు అన్ని రకాలుగా కఠినంగా వ్యవహరించట్లవుతుంది . మహారాష్ట్రకు కమిటీని పంపుతామని అన్నారు . అబ్బర్వేషన్ కమిటీకి కావలసిన అవసరాలు చూడండి . భూ కమిటీ కోనేరు రంగారావు భూ కమిటీకి సంబంధించిన వివరాలు బయట పెట్టి రేపు ప్రజాపథంలో ఆ విధంగా చేస్తే బాగుంటుంది . భూభారతి విఫలం అయింది . నిజామాబాద్‌లో కొంత కాలం క్రిందట చేసిన భూభారతి మెజర్‌మెంట్స్

ఇది పూర్తిగా విఫలం అయింది. సక్సెస్ అయిందని చూపించారు, కొంతమంది కావాలని ప్రభుత్వదృష్టికి ఫెయల్యూర్ అయినదానిని, ఈ భూభారతిలో కోట్ల రూపాయల నష్టం జరిగింది. నిజాంకాలంలో పాతినరాళ్లు ఇంకా ఉన్నాయి. భూభారతిలో తప్పులను గురించి ఆలోచించాలని కోరుతున్నాను. జలవిధానానికి సంబంధించి వివరాలు అన్ని రకాలుగా కావలసినట్లుగా స్టేట్‌మెంట్ వచ్చి ఉంటే బాగుండేది, అది జరగలేదు. రావలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. ఒక అంశం ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా తెలియజేసేది, ముఖ్యమంత్రిగారి కుమారుణ్ణి ప్రతిపక్షంలో ఉన్నపుడు సభలో చర్చకు వచ్చింది. అధికార పార్టీలో వచ్చినా సభలో చర్చకు ఎందుకు రావాలి ? మీరు ఇచ్చేప్పుడు ఓపెన్ ఆక్షన్ అనే ఆలోచనతో చూచి ఉంటే ఇంతవరకు చర్చకు వచ్చేది కాదు. కొన్ని అంశాలకు సంబంధంచి ఆనవాయితీగా వస్తుంది. ముఖ్యమంత్రి కుమారుడికి అప్పుడు ఇవ్వలేదా అని ఓపెన్ ఆక్షన్‌కు వచ్చారు. దానికి ముఖ్యమంత్రి కుమారుడు కూడా ఒప్పుకున్నాడు. చర్చకు తావు ఇవ్వకుండా ప్రభుత్వం ఆ రకమైన సిస్టం పెట్టి ఓపెన్ ఆక్షన్ అని పెడితే బాగుంటుందని అనుకుంటున్నాము, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో వైద్యం అధ్వాన్నంగా ఉంది. నిమ్స్ లో క్యాజుయాలిటి లేకపోవడం వలన రాత్రిపూట పోయిన యాక్సిడెంట్స్ అయిన వారిని, ఇతర రోగులను బయటకు పంపుతున్నారు. బాగా డిలే అవుతుంది. కాబట్టి వెంటనే ఏర్పాటుచేయాలి. ఉన్న కార్పొరేట్ హాస్పిటల్ కాకపోయినా, ప్రభుత్వం నుండి ప్రజలకు కొంత ఉపయోగం జరుగుతున్నది.

గ్రామసేవకులను అరెస్ట్ చేశారు. కేసులు పెట్టారు. వెంటనే పరిశీలించి విత్‌డ్రా చేయడానికి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు, దానిని మేము స్వాగతిస్తున్నాము. దానివలన వాస్తవిక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. భవిష్యత్తులో తప్పు జరగకుండా ఉండేందుకు గుణపాఠం తీసుకుని, గత ప్రభుత్వం చేసింది అని చెప్పడం, చెప్పవచ్చు, కాదని అనడంలేదు. మీ పరిస్థితి ఏమిటి ? అందువలన దానిని గుణపాఠంగా తీసుకుని నష్టం జరగకుండా ఉండాలని చెబుతూ, ముఖ్యమంత్రిగారు, ఈ అంశాలు, కెపిపిఎస్ సంబంధించిన విషయాలు, దళితుల పోస్టర్స్ వంటి అయిదారు విషయాలు దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన అంశాలమీద ఎక్కువగా సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తారని అనుకుంటున్నాను. మేము అడిగిన అనేక అంశాలపైన ఒక్కదానికి సమాధానం రాలేదు. మరి మిత్రపక్షం అని అనుకున్నారో తెలియదు. ప్రధానంగా కొన్ని విషయాలు ఇక్కడ అడగదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు , ఎస్‌సి కమీషన్ ఛైర్మన్‌ను ఏప్రిల్ 14 లోపల నియమిస్తామని చెప్పి, అంబేద్కర్ వర్ధంతి లోపల చేస్తామని అన్నారు. వారికి జ్ఞాపకం ఉందో లేదో చెబుతున్నాను. పున్నయ్యగారి టైం ఐపోయిన తరువాత రద్దయింది. ఆ కమీషన్‌ను త్వరగా నియమించాల్సిన అవసరం ఉందని తమద్వారా అడుగుతున్నాను. డిపెప్‌కు సంబంధించి మేము అడిగాము. సిబి ఐ విచారణకు మేము అడిగితే, జుడీషియల్ విచారణకు వారు నిర్ణయించారు. అది వారి నిర్ణయానికే వదిలివేస్తున్నాము. స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరణకు సంబంధించి ముఖ్యమంత్రిగారు కలగజేసుకుని, ఉపాధ్యాయ సంఘాలు ఉన్నారు, ఎంఎల్‌సిలు కూడా గెలిచి వున్నారు వారిని పిలిపించి సమస్య పరిష్కారం చేసే బాగుంటుందని కోరుతున్నాను. నేను చాలా స్పష్టంగా భూ సంస్కరణ చట్టానికి సంబంధించి

గతంలో ముఖ్యమంత్రిగారికి రికమండ్ చేశాము . గవర్నరు ప్రసంగంలో ఉంది కాబటి ప్రభుత్వం 1973 చట్టానికి సవరణ తేవడానికి మీటింగ్ ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటుందా ?
సా. 5.10

అసైన్‌మెంట్ ల్యాండ్‌కి సంబంధించి ఏమయినా ఇప్పటివరకూ చర్యలు తీసుకున్నారా? దాదాపు 46 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేయడం జరిగింది. దానికి సంబంధించి ఏ చర్యలు చేపడుతున్నారో సదరు సమాచారాన్ని అడిగాము. దాని గురించి స్పష్టమైన సమాధానం రాలేదు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన కాన్సెప్ట్ బాగానే ఉందనే అభిప్రాయం చెప్పాము. యూనిట్ కాస్ట్ గురించి గతంలో చెప్పాము. ఇప్పుడూ చెబుతున్నాము. ఇప్పుడు ఎస్.సి., ఎస్.టి వారు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. రు.32,000 వరకూ చేస్తామన్నారు. రు.10,000 వరకూ పొదుపు సంఘాల ద్వారా గ్రామైక్య సంఘాల ద్వారా ఇప్పిస్తామన్నారు. ఏమి చేసినా, రు.60,000 వరకూ పెరిగిన పరిస్థితి ఉంది. ఎస్.సి., ఎస్.టిలకు ప్రత్యేకంగా వేరే రూపంలో ఇవ్వడానికి ఆలోచన చేస్తారా? ఈ రైతుల రుణాలకు సంబంధించి పావలా వడ్డీ ప్రభుత్వం పరిశీలిస్తుందా ? వీటన్నింటికీ సమాధానం ఇప్పించాలని తమ ద్వారా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, we had raised a few questions and we were expecting reply from the Hon'ble Chief Minister for the same. But, we are very sorry to say that the Hon'ble Chief Minister has replied only to the questions which have been posed by the Main Opposition. The smaller Parties like us were really neglected when the reply was given by the Hon'ble Chief Minister. On behalf of my Party, I want to lodge a strong protest over the proceedings which in this House are going on. It is not right in this House Proceedings, whether it is on the side of the Treasury Benches or the Opposition Parties, this House belongs equally to all the Political Parties representing here. But it is so unfortunate that only two Parties are taking major share of the time of the House. Mostly what is happening is that we don't get a chance to have a healthy discussion or to have a healthy debate on issues. When we get a chance on any debate or discussion, we are really rushing and just want to finish it. When we have to rush it, it is better that we don't have it. Now that I am standing here. Within two minutes, I would be asked to sit down. I don't think I would be really doing justice to the people who have sent me here to raise their issues. So many Demands have just passed out. Appropriation Bill was passed out second time without any discussion. Now that we are discussing. Everybody is in hurry. They just want to leave this House. My humble submission is to please give us some time.

MR. SPEAKER: Since you have mentioned all this, I would like to bring to the notice of all the Floor Leaders. I would like to reiterate my appeal which I have been doing for the last many months. ఈ సభ ఇంకా బాగా నడవడానికి మీకు ఏదైనా ఆలోచనలు ఉంటే, సలహాలు ఉంటే దయచేసి నాకు లేఖ వ్రాయండి. నేను సభలో మార్పులు ఏ విధంగా తీసుకురావాలనే దాని మీద అందరికీ లేఖలు వ్రాసాను. దాని మీద ఇంతవరకూ ఎటువంటి స్పందన రాలేదు. I once again request all the Floor Leaders to look into this and please reply to my letter in the form of your suggestions and they will definitely be examined.

SRI N. KIRANKUMAR REDDY: You have invited suggestions from them. Mere giving their suggestions would not suffice unless they are followed in their letter and spirit. I, therefore, request you to ensure that they are followed by all in the House.

SRI AKBARUDDIN OWAISI: At the end of the Session you are very kind enough to spell out the number of hours spoken by each Political Party. I request you to please

mention also the number of hours wasted by political parties. Let the people know as to how much of time was wasted by all the Political Parties representing here. That would be a very healthy sign.

As regards the clarifications. The Hon'ble Chief Minister was not there when I was giving my speech on the Governor's Address. Nobody has taken note of it. That is the reason why I want to raise the same issues once again and I would request the Hon'ble Chief Minister to clarify my points.

The first clarification is that the average size of credit for Muslims is very low in both the public and private sector Banks. On the advice of the Bankers and Union Finance Ministry, the Reserve Bank of India issued instructions to all the scheduled commercial Banks to ensure that the Minority received equitable share of credit. In this regard the Lead Banks have been asked to keep this in view while preparing the District Credit Plan. In this regard we seek the Hon'ble Chief Minister's personal intervention to use his good office to prevail upon the Banking sector in the State to step up lending substantially for the Muslims. I request that the State Government should also keep this in view in formulating the State Credit Plan and the District Credit Plan in ensuing financial year 2007-08. The priority sector advances amount of Rs. 40 thousand crore per annum in the State. I request the Hon'ble Chief Minister that 15% of such advance amounting to Rs. 5,000 crores should be earmarked for Minorities mainly Muslims. I may recall the State Credit Plan for 2006-07 which envisaged priority sector Rs. 1037 crores and out of which Rs. 103 crore was earmarked for Minorities including 66 crores for Banking sector and Rs. 29.00 crores for margin money from A.P. State Minority Finance Corporation. To monitor this, I request the Hon'ble Chief Minister once again to please use his good offices because the total credit plan earmarked is only 0.17.

Similarly I had requested finalising the 11th Plan Outlay for the State covering financial years 2007-08 to 2011-12. The State Government should earmark substantial outlay for Minority Welfare keeping in view with the proportion of minorities in total population of the State. Though I had mentioned earlier, no clarification was given. I request the Hon'ble Chief Minister to please direct the Hon'ble Finance Minister to ensure that necessary allocations are made in those departments and Ministries where the Prime Minister 15 Point Programme is addressed; and also for the Minority in the State, the Ministry and the Departments concerned should issue the necessary guidelines for implementation of the schemes in so far as Minorities are concerned. I would recall that the Hon'ble Minister assured to convene a high level meeting with the officials for implementation of Sachar Committee Recommendation and Prime Minister's 15 Point Programme for the welfare of Minority. I would request that this meeting should be convened at the earliest.

సా. 5.20

I also request about the Wakf Board to be formed. It has not yet been formed. When would this Wakf Board be formed? Wakf Board is running without any Special Officer. When the Special Officer would be deputed?

میں یہ بھی پوچھنا چاہ رہا ہوں اس سے پہلے بھی میں نے کہا تھا کہ مائنارٹیز فائنانس کارپوریشن کو کمپنی ایکٹ سے نکال کر کو آپریٹیو ایکٹ میں تبدیل کیا جائے۔ اس تعلق سے ہم نے حکومت سے نمائندگی بھی کی تھی' اس کا کیا ہوا۔ تیسری بات یہ ہے کہ اُردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا ہے لیکن ڈسٹرکٹ کے ہیڈ کواٹرس میں اُردو کی درخواستیں قبول کرنے والا کوئی نہیں ہے۔ کوئی مترجم نہیں ہے۔ چوتھی بات یہ ہے کہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی قائم کی گئی ہے۔ گذشتہ سال قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کو 34 کروڑ روپئے دیئے گئے تھے اس سال صرف 5 کروڑ روپئے دیئے گئے ہیں۔

---

I request the Hon'ble Chief Minister to please allocate some funds for Quli Qutub Shah.

Lastly I request the Hon'ble Chief Minister to please initiate talks with Gujarath Government for release of 40 people who are innocent and who were arrested when they were in jail for the last six years. The ACP who had come down from Gujarath and shot dead one Muslim youth - Moulana Naseeruddin. The arrested should be released. In that regard nothing has been done.

Lastly I request the Hon'ble Chief Minister to come on record and say in the House that within six months, GO. Ms. No. 610 should be implemented. Four months have passed out and only two months are there. Injustice which has been caused to Telangana region should be stopped and GO 610 should be implemented.

About Nizam Sugar Factory, the House Committee has given its recommendation about it. Why has this recommendation not been getting implemented? The workers are suffering. They are starving. They are on hunger strike. I request the Government to come for rescue of Nizam Sugar Factory and implement the recommendation of the House Committee.

Thank you very much.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అప్పటి నుండి నేను ఒక్క నిమిషం మాట్లాడడానికి అడుగుతూ ఉంటే, ఇవ్వలేదు. ఇంత అన్యాయమా?

మిస్టర్ స్పీకర్ః రెండు నిమిషాలు ఇస్తాను.

( సభలో నవ్వులు )

శ్రీ జి. కిషన్‌రెడ్డిః మనం రాజకీయ పార్టీలలో ఉన్నాము. ప్రజలందరూ మనలను చూస్తూ ఉంటారు. మనకు ఓట్లు వేసిన వారు మన నడవడిక, వ్యవహారం ఎలా ఉందని చూస్తూ ఉంటారు. ప్రజలు చూడడం లేదని అనుకోరాదు. ఈనాడు ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం ఎలా ఉందంటే, ఎలా అయినా, నా కొడుకుకి భూమి తీసుకుంటాను. ఆక్షన్ పెట్టుకుని అన్నట్లుగా ఉంది. ఇది మంచిది కాదు. ముఖ్యమంత్రిగారికి నా వ్యక్తిగత సలహా ఏమంటే, ఈ భూమి విషయంలోకి వెళ్లకుండా ఉంటే బాగుంటుంది. అవసరమనుకుంటే, ఇంతకుముందు చెప్పినట్లుగా, కర్ణాటకలో వ్యాపారం చేసుకుంటారన్నారు, అలా చేసుకోమనండి. ఈనాడు ప్రజలు చూస్తున్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. వేలం వేసి తీసుకొన్నా, క్యాబినెట్ మీటింగ్‌లో

తీర్మానం చేసుకొని తీసుకొనడం మంచి సాంప్రదాయంగా ఉండదు. ఈ రోజు వారు అధికారంలో ఉన్నారు. రేపు మేము అధికారంలో రావచ్చు. కాబట్టి ఎవరైనాసరే, కొడుకుల పేర్ల మీద ఈ రకంగా భూములు తీసుకోవడం మంచి సాంప్రదాయం కాదు. మేము ఇక్కడ రెండు సీట్లలో ఉన్నాము. అక్కడ కాంగ్రెస్ పార్టీని పడగొట్టి కేంద్రంలో ఆరు సంవత్సరాలు పరిపాలన చేశాము. నిన్న ఢిల్లీలో ఓడించాము. నేను తమ ద్వారా వారికి మంచి సలహా చెబుతున్నాను. రాజకీయంగా ఇది ఒక మంచి సలహా. ముఖ్యమంత్రిగారు స్వచ్ఛందంగా వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులూ నేనూ, నా కొడుకూ భూములు తీసుకోమని చెప్పడం మంచి సాంప్రదాయం. ఆ రకంగా ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది. ప్రజా పథానికి ప్రతిపక్ష పార్టీలందరూ రావాలని అన్నారు. మేము ప్రజా పథంలో ప్రజల మధ్యలో తిరిగే పరిస్థితి లేదు. ఎందుకంటే, కిరోసిన్‌కి సంబంధించి వారు అడిగితే మేము అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేదు. దయచేసి వంట గ్యాస్‌తో సంబంధం లేకుండా, కిరోసిన్‌ని పేద ప్రజలందరికి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. లేకుంటే, ప్రజా పథంకి సంబంధించి హైదరాబాద్ నగరంలో అడుగు తీసి అడుగు పెట్టలేము. 14వ తేదీ నుండి ప్రజా పథం ప్రారంభమవుతుంది. వంటగ్యాస్‌తో లింక్ లేకుండా, పేద ప్రజలందరికీ కిరోసిన్ ఇవ్వవలసిందిగా అలా డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు బాబ్లీ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా పార్టీ తరఫున కోరేదేమంటే, గుజరాత్ ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో ఆ రాష్ట్రానికి సంబంధించిన విషయం కాంగ్రెస్ పార్టీతోసహా ఢిల్లీలో ధర్నా చేశారు. ఈ రకమైన కార్యక్రమం తీసుకుంటేనే కేంద్ర ప్రభుత్వం మీద, మహారాష్ట్ర మీద ఒత్తిడి తీసుకువచ్చేవారమవుతాము. ఆల్‌మట్టి గురించి మాట్లాడవద్దనండి, అది పోయింది. ఇప్పుడు జరుగుతున్న విషయంలో అందరిని కలుపుకొని ఉద్యమం చేయాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను. రాజీవ్ గృహ కల్ప హైదరాబాద్ నగరంలో 52,000 మంది ధరఖాస్తులు పెట్టారు. ఆ పథకం ఉందా, తీసివేశారా? రాజీవ్ గృహ కల్పకి సంబంధించి ఒక్క ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదు. రు.1,000 ధరఖాస్తుతో తీసుకున్నా, అది హైదరాబాదులో ఉంటుందా, ఊడుతుందా చెప్పవలసిందిగా ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: నాగం జనార్ధనరెడ్డిగారు ఉద్యోగాల విషయం గురించి మాట్లాడారు. వేలాది ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాము. నర్సులు, డాక్టర్ల పోస్టులు, యూనివర్సిటి ప్రొఫెసర్స్, ఇంజనీర్స్ మొదలైన పోస్టులను భర్తీ చేస్తున్నాము. ఎక్కడెక్కడ ఏ మేరకు అవసరమో, ప్రతి చోట్లా చేస్తున్నాము. బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ విషయంలో ఇబ్బంది లేదు. అవసరమయిన చోట్ల సూపర్‌న్యూమరీ పోస్టులు చేయడానికి ఏ విధమైన సమస్యా లేదు. డెఫనెట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. 12 గంటలూ పవర్ ఇస్తామని అన్నారు, ఎందుకు వారు ఇవ్వలేదని అన్నారు. మేము అలా ఎప్పుడూ అనలేదే. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి రెండు సంవత్సరాల్లో ఏ మేరకు కరెంటు ఇచ్చారో, అదే కరెంట్, అటువంటి నాణ్యమైన కరెంటు డబ్బులు తీసుకోకుండా ఇస్తామని చెప్పాము. వారు ఇచ్చిన దానికన్నా, మెరుగైన నాణ్యమైన కరెంటు అన్నే గంటలు వారు డబ్బులు తీసుకొని ఇచ్చారు. మేము డబ్బులు తీసుకోకుండా ఇచ్చాము. ఉచితంగా ఇస్తామని అన్నాము. ఆ కార్యక్రమం చేస్తాము. లిక్కర్ షాప్స్ వారు అధికారంలో ఉన్నప్పటికన్నా తగ్గాయి. లెక్క పెట్టలేదు. కావాలంటే, ఆ వివరాలు పంపిస్తాను. రైతుల ఆత్మహత్యలు మేము అధికారంలోకి వచ్చిన కొత్తలోఎక్కువగా ఉండేవి. దానికి కారకులు? వారే చెప్పాలి.

( గౌరవ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం వారుఅని అనసాగారు )

అంతేకదా. మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో బాగా తగ్గాయి. వారు అధికారంలో ఉన్నప్పుడు ఆత్మహత్యలు జరిగాయి, కానీ జరగలేదని చూపించడానికి ప్రయత్నం చేశారు. మాది ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వం, దాచే అలవాటు లేదు కాబట్టి అన్నీ చెప్పాము.

( అంతరాయం )

వారు అధికారంలో ఉన్నప్పటికన్నా, రైతాంగం ఇప్పుడు చాలా, చాలా, చాలా సంతోషంగా ఉన్నారు, ఇది నిర్వివాదం. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ గురించి వారు మాట్లాడారు. 9 సంవత్సరాలు చేసిన మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఖర్చుకన్నా, గడచిన రెండు సంవత్సరాల్లో అంతకన్నా, ఎక్కువగా ఖర్చు చేశాము. కావాలంటే లెక్కలు పంపిస్తాను. పాలమూరు ప్రాజెక్ట్స్ మేము మొదలు పెట్టామని వారు అన్నారు. ' వైట్ లై' అని ఇంగ్లీష్‌లో అంటారు. ఇంతకన్నా తెల్ల అబద్ధం మరొకటి ఉండదు.

( డా. నాగం జనార్ధనరెడ్డి నాకు మైక్ ఇప్పించండిఅని అనసాగారు )

ఇంత అన్యాయంగా ఎలా మాట్లాడతారు. ఎవరైనా వినేవారు నవ్వుతారనే పద్ధతి కూడా ఉండదా? పాలమూరు రు.6,000 కోట్ల ప్రాజెక్ట్. వారు మొదలు పెట్టారా? వారు బండలు వేశారు. పునాదిరాయి వేశారు. అవి సమాధి రాళ్లగా మిగిలితే, మేము చెట్లు నాటాము.

( అంతరాయం )

ఔనమ్మా. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టులు కట్టే కార్యక్రమాలు మొదలుపెట్టాము. దానికి జీవం పోశాము. ఇ.పి.సి.,లో నో హైక్స్. ఇప్పుడు సిమెంట్‌కి, స్టీల్‌కి పెంచుతున్నారని అన్నారు. ఏదైనా అగ్రిమెంట్‌లో ఉన్న క్లాజ్ ప్రకారంగా జరుగుతుంది. లేనిది జరగదు. పోతిరెడ్డిపాడు వస్తే, కృష్ణా డెల్టాకి నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఇబ్బంది అన్నారు. దానికి సంబంధించి డిటేల్డ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. ఏ ఒక్క ప్రాంతానికి ఏ ఇబ్బందీ జరగదు. పోతిరెడ్డిపాడులో కమిట్‌మెంట్ ప్రకారంగా పోవలసిన అష్యూర్డ్ వాటర్ పోతే మిగిలినది అంతా సర్‌ప్లస్ వాటరే.

సా. 5.30

సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన భూముల విషయంలో జుడీషియల్ యింక్వయిరీ వేయడం గురించి నర్సింహయ్య గారు మాట్లాడుతూ, 'అసలు ఇటువంటి పరిస్థితులు రాకుండా, ఆక్షన్‌కి ప్రభుత్వమే ముందు వెళితే బాగుండేదని' అన్నారు. రాష్ట్ర చరిత్రలో, గడచిన 50 సంవత్సరాల్లో, ప్రభుత్వం ఎప్పుడైనా పరిశ్రమకు సంబంధించి ల్యాండ్, గవర్నమెంట్ ల్యాండ్ ఇచ్చే పరిస్థితుల్లో, ఆక్షన్ వేసిన పరిస్థితి ఉందా, లేదు. ఇంత అన్యాయమైనప్రతిపక్షం మరొకటి ఉంటుందని నేను అనుకోవడం లేదు. అటువంటి ప్రతిపక్షం ఉంది, కాబట్టి గవర్నమెంట్ ఇచ్చిన అలాట్‌మెంట్‌ని క్యాన్సిల్ చేసుకొని, ఆక్షన్ లోనే, కొంటే కొందాం లేకపోతే లేదని అన్నారు నా కొడుకు. ఇంత అన్యాయంగా ప్రతిపక్షాలు ఉంటాయని నేను కూడా ఊహించలేదు. అప్పుడప్పుడు మీరైనా వారికి మంచి సలహాలు చెప్పవచ్చు. మీరు మంచి సలహాలు చెప్పినా వారు వినరు. అప్పుడప్పుడు మీరైనా మంచి సలహాలు చెప్పవచ్చు కదా.

నర్సింహయ్య గారు విలేజ్ సర్వెంట్స్ విషయంలో సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న లిమిటేషన్స్‌ని బట్టి రూ. 25లు పెంచాము. ఒక కోటి 5 లక్షలు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. అదీకాక వారు పార్ట్‌టైమ్ ఎంప్లాయిస్. మేము అధికారంలోకి వచ్చిన తరువాత వారి

జీతం రూ.1200 నుండి రూ.1500 చేశాము. ఇప్పుడు డి.ఎ. పెంచాము. ఒకేసారి పెంచాలంటే బడ్జెట్ కన్‌స్ట్రేంట్స్ ఉన్నాయి.

సభ్యులు వెంకటరెడ్డి గారు ఎస్.సి. కమీషన్ గురించి చెప్పారు. 14వ తేదీ లోపు వేస్తామని ఇంతకు ముందు చెప్పాను. ఏర్పాటుచేస్తానని చెపుతున్నాను. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకొంటోంది. మండల్ లెవల్లో అఖిలపక్షాన్ని వేసే కార్యక్రమం చేస్తాము. అలా వేసి, పూర్తి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని చేస్తాము. రైతులకు పావలా వడ్డీకి ఋణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని చెప్పారు. దీనికి గట్టిగా ప్రయత్నం చేస్తాము. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరినందుల్లే, కేంద్ర ప్రభుత్వం 13శాతం నుండి 7 శాతానికి తగ్గించింది. ఇంకా తగ్గించే ప్రయత్నం చేస్తాము.

ల్యాండ్ సీలింగ్‌కి సంబంధించి కూడా, అఖిల పక్షంలో దానిని తీసుకువచ్చి, ఎక్కడెక్కడైతే సీలింగ్ భూములు ఉంటాయో వాటిని బీదవారికి చెందేట్లు గట్టిగా ప్రయత్నం చేస్తాము. హౌసింగ్ విషయంలో పదివేల రూపాయలు డ్వాక్రా సంఘాల ద్వారా బెనిఫిషరీలకు ఇప్పించి, వారికి మూడు శాతం ఇంట్రస్ట్ ఛార్జీ చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. అర్బన్ హౌసింగ్‌లో లేకపోతే అది కూడా చేస్తాము. అర్బన్ హౌసింగ్‌కి కుడా అడీషన్‌గా వచ్చే డ్వాక్రా లోన్స్.... డ్వాక్రా లోన్స్ అర్బన్‌లో కూడా మ్యాగ్జిమం పాజిబుల్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. దీన్ని ప్రత్యేకమైన ప్రోగ్రాంగా పెట్టుకొన్నాం. అర్బన్ ఏరియాల్లో డ్వాక్రా లోన్స్ ఎక్కువగా ఇస్తాము. హౌసింగ్ ఏ మేరకు ఇవ్వగల్గుతామో, దానికి కూడా పావల వడ్డీ వర్తించే విధంగా చేస్తాము. రెండు లక్షల కొత్త గ్రూప్స్ చేయాలని అనుకొంటున్నాము.

అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ, the average size for Minorities, especially Muslims has been restricted in the credit plans - చాలా తక్కువగా ఉందని అందునిమిత్తం డిస్ట్రిక్ట్‌ని క్రెడిట్ ప్లాన్‌లో ప్రత్యేకమైన చర్య తీసుకోవాలని అంటున్నారు. I will see to it that a special effort is made through our good offices in District and State Plans and ensure that credit size is substantially increased for Muslims. అర్బన్ ఏరియాల్లో, ఈ ఉమెన్ గ్రూప్స్‌ని కాన్‌స్టిట్యూట్ చేసే విషయంలో మా డెసిషన్ చెప్పడం జరిగింది. Most of the Muslim minorities concentrated in urban areas కాబట్టి ఈ ఏర్పడే రెండు మూడు లక్షల గ్రూప్స్ చేసే ప్రయత్నం చేస్తే maximum number of Muslims రావడానికి ఆస్కారం ఉంటుంది. వారికి మ్యాక్రో ఫైనాన్స్ ద్వారా ఎంత ముందుకు తీసుకువెళ్లగలమో తీసుకువెళతాము.

ప్రయిమినిస్టర్ 15 పాయింట్స్ ప్రోగ్రాంలో, సచార్ కమిటి యింప్లిమెంటేషన్‌లో ప్రత్యేకమైన చర్యలు తీసుకొంటాము. కూలీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి బడ్జెట్ ప్రొవిజన్ తక్కువగా ఉందని అన్నారు. We will see to it that it is rectified. కూలీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అడీషనల్ గా ఫైనాన్స్ ఇచ్చే ప్రొవిజన్స్ ఏర్పాటు చేస్తాము.

జీ.ఓ. నెం. 610 యింప్లిమెంటేషన్ విషయంలో whatever గవర్నమెంట్ ఎక్కడే గానీ we are leaving no stone unturned to see that 610 G.O., is implemented at the earliest. మా వరకు లేట్ చేయము. We have constituted a House Committee, we have constituted an Officers'

Committee and we have also constituted Cabinet Sub Committee. అన్ని రకాల చర్యలు ఎంత తొందరగా వీలుంటే అంత త్వరగా చేస్తాము. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సమస్యలు ఉన్నాయి. హౌజ్ కమిటి రికమండేషన్స్ ఇచ్చింది. ఆ రికమండేషన్స్ యింప్లిమెంట్ చేయాలంటే చట్ట పరంగా కొన్ని సమస్యలు ఉన్నాయి. చట్టపరంగా ఎగ్జామిన్ చేయమని న్యాయ శాఖ వారిని కోరాము. If something can be done, we will definitely try and do it.

వక్ఫ్ బోర్డు కాన్స్టిట్యూషన్ విషయంలో నేను నోట్ చేసుకొన్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, regarding constitution of wakf board, kindly take action.

DR. Y.S. RAJASEKHARA REDDY: Basically, some sort of legal complications were there earlier. However, I will see to it that it is constituted.

SRI AKBARUDDIN OWAISI: So many wakf lands have been acquired by APIIC and allotted to multi national companies. There are court judgements confirming that those lands belong to wakf board. A meeting should be convened by the Minister for Revenue along with the Minister for Minorities Welfare to immediately transfer these lands in the name of wakf board.

DR. Y.S. RAJASEKHARA REDDY: It will be examined after wakf board gets constituted.

(INTERRUPTIONS)

We will see that Minister for Revenue organizes the meeting along with the Minister for Minorities.

MR. SPEAKER : Today, you got many things done.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కుమారుడు అసలు ల్యాండ్ తీసుకోకుండా ఉంటే బాగుండేదని అన్నారు. నేను ముఖ్యమంత్రిని అయినప్పుడు కాదు, ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడే, నా కొడుకుని ఈ రాష్ట్రంలో ఏ విధమైన వ్యాపారాలు చేయవద్దని, దాదాపు 7,8 సంవత్సరాల క్రితమే చెప్పాను. I sent him to Bangalore. వ్యాపారాలు చేసుకొంటున్నారు. బాగానే ఉన్నారు. ఈ మధ్య కాలంలో అక్కడక్కడా రాజకీయాల్లో తిరగడం మొదలు పెట్టిన తరువాత, ఆ ఎలక్షన్స్, ఈ ఎలక్షన్స్ అని తిరిగినప్పుడు, కమలాపురంలో ఉద్యోగ అవకాశాలు బాగా వస్తాయని ఒక ఫ్యాక్టరీ పెట్టించమని రెచ్చగొట్టారు. దానితో వచ్చేశాడు. నాకు ఇష్టం లేదు. He has gone quite advance. ఇప్పటికే బాగా అడ్వాన్స్ అయ్యాడు. కాబట్టి... ఇది తప్పు ఇంకొటి మిగిలింది పెట్టవద్దని చెపుతున్నాను. కిషన్ రెడ్డి గారు మీరు నాకు చెప్పారు బాగానే ఉంది. కానీ, పోయిన శాసనసభలో, మీ పార్టీ పక్ష నాయకుడు, ప్రస్తుతం బి.జె.పి. ప్రెసిడెంట్‌గా ఉన్నాడో లేడో నాకు తెలియదు. కానీ, ఆయన సంగతి చెప్పనా, వద్దా. పోనీలే వదిలేస్తాను. కిరోసిన్ విషయం చెపుతాను. కిరోసిన్ కోటాని తగ్గించిన ఘనత మీ ఎన్.డి.ఏ. ప్రభుత్వానిదే. 20 వేల కిలో లీటర్స్ తగ్గించారు. అది కూడా మా తప్పు అయినట్లు మాట్లాడితే ఎట్లా. ప్రజా పథంలో పోయి, ఎన్.డి.ఏ. ప్రభుత్వం ఇంతకు ముందు తప్పు చేసింది, పనికిమాలిన ప్రభుత్వం, అని మీరు మేము అందరం కలిసి చెపుదాం. వీలైనంత వరకు కలిసి చెప్పే ప్రయత్నం చేద్దాము.

రాజీవ్ గృహకల్పకి సంబంధించి, ఒరిజినల్‌గా రెండు లక్షల ఇళ్లు అనుకొన్నాము. బ్యాంకర్స్ ఒప్పుకోలేదు. కొన్ని చోట్ల స్థలాలు లేవు. అల్టిమేట్‌గా 77 వేలో ఎన్నో అయ్యాయి. మిగిలిన వాటిని JNNUR లోనో, రెగ్యులర్ వీకర్‌సెక్షన్ హౌసింగ్‌లోనో తీసుకొంటాము. ఎవరైవరైతే రాజీవ్ గృహ కల్పలో, ఒరిజినల్‌గా అనుకొన్న రెండు లక్షల మందిలో రానివారు ఉన్నారో, అటువంటి వారికి వేరే ప్రోగ్రాంలో తీసుకొంటున్నాము. ఆ కట్టిన వెయ్యి రూపాయలు వెనక్కు తీసుకోండి. కాకపోతే నా దగ్గరకి తీసుకు వస్తే, రెగ్యులర్ హౌసింగ్ ప్రోగ్రాంలో ఇస్తాము. తప్పకుండా చేస్తాము. అన్ని అంశాలకు సంబంధించిన క్లారిఫికేషన్స్‌కి సమాధానాలు ఇచ్చాను. ప్రతిపక్షాల వారు, మిత్రపక్షాల వారు అందరూ అబ్జక్షన్స్ పెట్టకుండా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని, పూర్తి స్థాయిలో అందరం కలిసి ఆమోదించాలని కోరుతున్నాను.

## గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై అనధికార సవరణలు

SRI G. KISHAN REDDY: Speaker sir, I beg to move:

Add the following at the end ---

" It is however regretted that intellectuals, people with proven track record in the fields of industry, agriculture, sports literature, culture, films, science and technology did not find representation under the Governor's quota in the A.P. Legislative Council. "

" It is however regretted that premature achievements have been shown in the Governor's Address while it is expected that revenue deficit will come to zero by March 31st, 2009 which is a long way to go. It is already found a mention in the statement. "

" It is however regretted that the address did not spell out any constructive plan to equitably distribute I.T. driven investment all over the State. "

" It is however regretted that semi-urban areas have been completely neglected in terms of the establishment of the I.T. industry. "

" It is however regretted that no concrete and constructive steps and categorical plans have been articulated towards establishment of manufacturing industries in the State. "

" It is however regretted that no promise or programme has been putforth towards welfare of backward communities with a view to ensure scholarships to all eligible students of backward class community. "

" It is however regretted that the Government did not come up with any plan to run ambulances or mobile hospitals at its own expenses without depending on the private sector or the N.G.Os."

" It is however regretted that no concrete measures have been proposed to prevent migration of rural poor to the urban areas. "

" It is however regretted that no plans have been available to reduce increasing traffic congestion in the city of Hyderabad. "

" It is however regretted that the address did not mention any constructive measure which would help to reduce increasing land and flat and house prices in the city of Hyderabad. "

" It is however regretted that no initiation has been taken up to reduce the prices of essential commodities and other items. "

" It is however regretted that there is no plan to make public distribution system more effective to enable the poorest of the poor get the benefit and to rescue those who have been suffering due to improper and irrational and scantly distribution. "

MR. SPEAKER: Non-official amendments moved. The question is :

Add the following at the end ---

" It is however regretted that intellectuals, people with proven track record in the fields of industry, agriculture, sports literature, culture, films, science and technology did not find representation under the Governor's quota in the A.P. Legislative Council. "

" It is however regretted that premature achievements have been shown in the Governor's Address while it is expected that revenue deficit will come to zero by March 31st, 2009 which is a long way to go. It is already found a mention in the statement. "

" It is however regretted that the address did not spell out any constructive plan to equitably distribute I.T. driven investment all over the State. "

" It is however regretted that semi-urban areas have been completely neglected in terms of the establishment of the I.T. industry. "

" It is however regretted that no concrete and constructive steps and categorical plans have been articulated towards establishment of manufacturing industries in the State. "

" It is however regretted that no promise or programme has been putforth towards welfare of backward communities with a view to ensure scholarships to all eligible students of backward class community. "

" It is however regretted that the Government did not come up with any plan to run ambulances or mobile hospitals at its own expenses without depending on the private sector or the N.G.Os."

" It is however regretted that no concrete measures have been proposed to prevent migration of rural poor to the urban areas. "

" It is however regretted that no plans have been available to reduce increasing traffic congestion in the city of Hyderabad. "

" It is however regretted that the address did not mention any constructive measure which would help to reduce increasing land and flat and house prices in the city of Hyderabad. "

" It is however regretted that no initiation has been taken up to reduce the prices of essential commodities and other items. "

" It is however regretted that there is no plan to make public distribution system more effective to enable the poorest of the poor get the benefit and to rescue those who have been suffering due to improper and irrational and scantly distribution. "

(PAUSE)

The amendments were lost.

MR. SPEAKER: The question is :

That an Address be presented to the Governor as follows:

"That the Members of Andhra Pradesh Legislative Assembly are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of the Legislative Assembly on 03-04-2007."

(PAUSE)

The motion was carried and Address to the Governor was presented.

MR. SPEAKER: The Andhra Pradesh Legislative Assembly statistics for the X Session are placed on the Table of the House.

## పన్నెండవ శాసనసభ పదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | |
|---|---|
| 1. No. of days for which the Assembly sat | 2 |
| 2. No. of Hours for which the Assembly worked | 9 Hrs. 20 Mts. |
| 3. No. of Speeches made by the Members | 8 |
| 4. No. of Statements made by the Ministers | 1 |
| 5. No. of Reports presented | 1 |
| 6. No. of Bills referred to the Select Committee | 1 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 09-04-2007**

| | |
|---|---|
| 1. Indian National Congress | 186 |
| 2. Telugu Desam Party | 45 |
| 3. Telangana Rashtra Samithi | 26 |
| 4. Communist Party of India (Marxists) | 9 |
| 5. Communist Party of India | 6 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | 5 |
| 7. Bharatiya Janata Party | 2 |
| 8. Janata Party | 2 |
| 9. Bahujan Samaj Party | 1 |
| 10. Samajwadi Party | 1 |
| 11. Independents | 11 |
| 12. Nominated | 1 |

| | |
|---|---|
| Total | 295 |

MR. SPEAKER: Now, with the consent of the House, I adjourn the House sine die.

(Then the House adjourned sine die at 5.41 p.m.)